ఆదివారం వెన్నెల గత వారంలో ఇంకా ముందే

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

విజయవాడ

fb.com/vaartha Digital

Published from Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

6-4-2025 ఆదివారం సంపుటి: 31 సంచిక: 64 పేజీలు: 12 వెల: 8.00


యుఎస్‌లో 20వేల మంది రెవెన్యూ ఉద్యోగుల కోత

మావోయిస్టులు జనజీవన స్రవంతిలో కలవాలి: అమిత్‌షా 9లో

# బలమైన ఆర్థికశక్తిగా ఏపి




శనివారం ముప్పాళ్ల గ్రామంలో జరిగిన సభలో డ్వాక్రా మహిళలతో చంద్రబాబు

## 10నెలల్లోనే రాష్ట్రాన్ని గాడిలో పెట్టాం

## ఎస్సీల సంక్షేమం కోసం 27 పథకాలను అమలు చేశాం

## పి4తో పేదరికాన్ని తరిమికొడతాం

## ఎన్టీఆర్ జిల్లా ముప్పాళ్లలో బాబూ జగ్జీవన్ రామ్ జయంతి వేడుకల్లో సిఎం చంద్రబాబు

**విజయవాడ.ఏప్రిల్5,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రాభివృద్ధికి ఎప్పటికప్పుడు కొత్త ఆలోచనలు చేస్తున్నామని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు తెలిపారు. పేదరికమనే ఊసు రాని ఒక నిర్మాణాత్మక వ్యవస్థను స్థాపించాలనే లక్ష్యంతో ముందుకు అడుగులు వేస్తున్నామన్నారు. జగ్జీవన్ రామ్ స్ఫూర్తితో కూటమి ప్రభుత్వం పని చేస్తోందని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. రాష్ట్రాభివృద్ధికి ఎప్పటికప్పుడు కొత్త ఆలోచనలు చేస్తున్నామని తెలిపారు. ప్రతి అంశంలోను మన ప్రభుత్వం నూతనంగా ఆలోచిస్తోంది. మేధోమథనం చేస్తోంది, తరువాత కార్యచరణపెడతామన్నా విషయం గుర్తుంచుకోవాలి ఇవాళ్టి రోజుల్లో సెల్‌ఫోన్ అందరికీ అత్యవసర వస్తువుగా మారిందన్నారు. మహిళల కోసం డ్వాక్రా సంఘాలు తీసుకొచ్చామని గుర్తు చేశారు. మొట్టమొదట దీపం పథకం తీసుకొచ్చిన పార్టీ తెలుగుదేశమని చెప్పారు. ఎన్టీఆర్ జిల్లా ముప్పాళ్లలో ఏర్పాటు చేసిన బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. అంతకుముందు బాబు జగ్జీవన్ రామ్ విగ్రహనికి, చిత్రపటాలకు చంద్రబాబు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. పీ4 కార్యక్రమంలో భాగంగా బంగారు కుటుంబాలతో సీఎం మాట్లాడారు. ఈ సందర్భంగా ముప్పాళ్లలో వెంకట్రావమ్మ ఇంటికి ముఖ్యమంత్రి వెళ్లారు. వారి కుటుంబసభ్యుల వివరాలు తెలుసు కున్నారు. ఎస్సీ వర్గీకరణ జరగాలని 30 ఏళ్ల క్రితమే నిర్ణయించాం. అన్ని గ్రామాల్లో రోడ్లు బాగు చేశాం. ఇది మంచి మార్పు అని చంద్రబాబు తెలిపారు. వేదాద్రికంచల ఎత్తిపోతల పునరుద్ధరణ పనులకు రూ.15 కోట్లు ఇస్తామని చంద్రబాబు పేర్కొన్నారు. సుబాబుల్ పంటకు మద్దతుధర ఇచ్చే అంశం సమీక్షిస్తున్నామని చెప్పారు. విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను లాభాల బాట పట్టిస్తున్నామని తెలిపారు. అదేవిధంగా రైల్వే జోన్ సాధించామని గుర్తుచేశారు. పీ4 ద్వారా మరిన్ని మంచి కార్యక్ర మాలు చేపట్టనున్నట్లు చంద్రబాబు వెల్లడించారు. అమరావతి నిర్మాణం జరగాలి, పోలవరం కట్టాలి. సూపర్6 కూడా అమలు చేయాలి. కష్టమైనా ఇష్టంగా పనిచేస్తున్నా అన్ని పరిష్కరిస్తాం. ముప్పాళ్ళలో ఐదుగురు మార్గదర్శులు, 41 బంగారు కుటుంబాలు ఉన్నాయి. ఇంటికి కావాల్సిన అవసరాలు తీర్చే బాధ్యత నాదన్నారు. తలసరి ఆదాయం పెరగాలి 2047 నాటికి ప్రపంచంలోనే భారత్ అగ్రగామిగా ఉంటుంది. ఎంతమంది పిల్లలు ఉంటే అంత మందికీ తల్లికి వందనం అందజేస్తామని సీఎం చంద్రబాబు మాటిచ్చారు. జగ్జీవన్ రామ్ స్ఫూర్తితో అట్టడుగు వర్గాల అభ్యున్నతికి ఎన్డీఏ ప్రభుత్వం కృషి చేస్తోంది. చిన్నతనంలోనే సమాజం లోని అసమానతలపై జగ్జీవన్ రామ్ పోరాడారు. ఆ రోజుల్లో పాఠశాలల్లో రెండు కుండల సిద్ధాంతం ఉంటే కుండలు బద్దలు కొట్టిన ధైర్యశాలి జగ్జీవన్ రామ్. దేశంలో తొలిసారిగా ఎన్టీఆర్ ఆధ్వర్యంలో జగ్గీవన్ రామ్ విగ్రహం హైదరాబాద్ లో ఏర్పాటు చేశాం. ఎస్సీలను ఆర్థికంగా పైకి తెచ్చాంఎస్సీల కోసం రూ. 8,400 కోట్లతో ఆర్థిక చేయూత పథకాలు తీసుకొచ్చాం. ఎన్టీఆర్ ప్రారం భించిన రెసిడెన్షియల్ స్కూళ్లలో ఎస్సీ విద్యార్థులకు నాణ్యమైన విద్య అందిస్తున్నాం. 1997లో స్టడీ సెంటర్లు ఏర్పాటుచేశాం. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 190రెసిడెన్షియల్ స్కూళ్లలో లక్షా 18వేల మంది విద్యార్థులు ఉన్నారు. రెసిడెన్షియల్ హాస్టళ్లలో లక్షమంది ఉన్నారు. నూటికి నూరు శాతం ఎస్సీ, బీసీ పిల్లలను రెసిడెన్షియల్ స్కూళ్లలో చదివించే బాధ్యత తీసుకుంటాం.

**పీ4తో చరిత్ర తిరగరాస్తాం:** పేదరికం నిర్మూలనే లక్ష్యంగా పీ4 కార్యక్రమానికి శ్రీకారం చుట్టాం. పీ4 విధానం ద్వారా సమాజంలో ఆర్థికంగా అగ్రస్థానంలో ఉన్న 10 శాతం మంది...అట్టడుగున ఉన్న 20 శాతం మందికి చేయూతను ఇవ్వడం ద్వారా మంచి ఫలితాలు సాధించవచ్చు. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా 20 లక్షల కుటుంబాలను ఎంపిక చేశాం. ఒకప్పుడు నేనిచ్చిన జన్మభూమి పిలుపుకు స్పందించి ప్రపంచంలోని తెలుగువారు కదిలివచ్చారు. గత పాలకులు రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో భ్రష్టుపట్టించారు. రాష్ట్రాన్ని రాబందుల్లా దోచుకున్నారు. రూ.10 లక్షల కోట్ల అప్పులు మన నెత్తిపై వేశారు. ఎన్నో ఇబ్బందులు ఉన్నాయి. అయినప్పటికీ ప్రజాసేవే పరమావధిగా ముందుకు వెళ్తున్నాను. నేను నిత్యం సమాజాన్ని అధ్యయనం చేస్తూ ఉంటాను. ఏదయినా 20, 30 ఏళ్ల ముందే >>2



# ప్రధాని మోడీకి మిత్రవిభూషణ్

## ఆదేశ అత్యున్నత పురస్కారం అందచేసిన అధ్యక్షుడు దిసనాయకే

**కొలంబో, ఏప్రిల్ 5:** శ్రీలంక అత్యున్నత పురస్కారం మిత్రవిభూషణ్ పురస్కారాన్ని ప్రధానిమోడీ అందుకున్నారు. బ్యాంకాక్‌లోజరిగిన బిమ్‌స్టెక్ సదస్సు నుంచి నేరుగా శ్రీలంక పర్యటనకు వెళ్లిన ప్రధానికి అక్కడి ఎయిర్‌పోర్టులోసాదర స్వాగతం లభించింది. ఆ దేశ అధ్యక్షుడు అనురకుమార దిస్స నాయక ఒక ప్రత్యేకకార్యక్రమంలోప్రధానిమోడీని అత్యున్నత పురస్కారంతో సత్కరించారు. ద్వైపాక్షిక సంబంధాలను బలోపేతంచేయడంలో మోడీ కీలకపాత్రపోషించారని శ్రీలంకఅ ధ్యక్షుడు దిసనాయకే చెప్పారు. శ్రీలంకలో అత్యున్నత పౌరపురస్కారం అయిన మిత్రవిభూషణ్ అవార్డును 2008లో ప్రారంభించారు. ఆనాటి అధ్యక్షుడు మహీంద రాజపక్ష అవార్డును నెలకొల్పారు. గతంలోమాల్దీవుల అధ్యక్షుడు మౌమూన్ అబ్దుల్ గయూమ్, పాలస్తీనా అధినేత యాసర్ అరాఫత్‌లు ఈపురస్కారం అందుకున్నారు. లంక అధ్యక్షుడు దిసనాయకే తనకు మిత్రవిభూషణ్ అందచేయడం గౌరవంగా భావిస్తున్నామన్నారు. ఇది 140 కోట్లమంది భారతీయులకు కూడా గర్వకారణమన్నారు. కొలంబోలోని ప్రెసి డెన్షియల్ సెక్రటేరియట్‌లో జరిగిన కార్యక్రమంలో ఈ అవార్డును ప్రధానం >>2

## మరో మూడు రోజులు వర్షాలు

**విజయవాడ,ఏప్రిల్5,ప్రభాతవార్తప్రతినిధి:** దక్షిణ అండమాన్ పరిసర ప్రాంతాలలో ఏర్పడిన ఉపరితల ఆవర్తనం ఈరోజు ఆగ్నేయ బంగాళాఖాతం పరిసర ప్రాంతాలలో ఉంది. సగటు సముద్ర మట్టానికి 3.1 కి.మీ ఎత్తులో విస్తరించి ఉంది. ఉత్తరదక్షిణ ద్రోణి ఉత్తర మధ్య మహారాష్ట్ర నుండి ఉత్తర తమిళనాడు వరకు అంతర్గత కర్ణాటక మీదుగా సగటు సముద్ర మట్టానికి 0.9 కి.మీ ఎత్తులో ఉంది. ఆంధ్రప్రదేశ్, యానాంలో దిగువ ట్రోపో ఆవరణములో ఆగ్నేయ, నైరుతి గాలులు వీస్తున్నాయి. దీని వలన రాగల మూడు రోజులు తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు కొన్ని చోట్ల కురిసే అవకాశముంది. ఉరుములతో కూడిన మెరుపులు, బలమైన ఈదురు గాలులు గంటకు 3040 కి.మీ. వేగం తో వీచే అవకాశం ఉంది . దక్షిణ కోస్తా ఆంధ్రప్రదేశ్, రాయలసీమల్లోను మూడు రోజులపాటు ఇదే పరిస్థితి ఉంటుంది.కోస్తా ఆంధ్రప్రదేశ్, యానాంలో గరిష్ట ఉష్ణోగ్రతలు రాగాల నాలుగు రోజుల్లో క్రమంగా 2 నుండి 4 డిగ్రీల >>2

# పి4కి అనూహ్య స్పందన

# లిఫ్ట్ ఇరిగేషన్‌కు రూ.10 కోట్ల వితరణ

## కాకుమాను మండలంలో 5,315 ఎకరాల కోసం లిఫ్ట్ నిర్మాణానికి ముందుకు వచ్చిన దాత

**విజయవాడ, ఏప్రిల్5,ప్రభాతవార్తప్రతినిధి:** అట్టడుగున ఉన్న పేదల అభ్యున్నతికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తలపెట్టిన పీ4 కార్యక్రమానికి అనూహ్య స్పందన వస్తోంది. ముఖ్యమంత్రి పిలుపు మేరకు పేదలకు చేయూతను అందించేలా పీ4 కార్యక్రమంలో భాగస్వాములు అయ్యేందుకు సంపన్నవర్గాలు ముందుకొస్తున్నాయి. ఇప్పటికే పలువురు పారిశ్రామిక వేత్తలు మార్గదర్శకులుగా ఉండి బంగారు కుటుంబాలకు సాయంగా నిలుస్తున్నారు. ఈక్రమంలో ఏకంగా సొంత నిధులతో ఒక లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ నిర్మించి ఇవ్వడానికి గుంటూరు జిల్లాలో ఒక పారిశ్రామిక వేత్త ముందుకు వచ్చారు. గుంటూరు జిల్లా కాకమాను మండలంలో రైతులు సాగునీటి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కొమ్మమూరు కెనాల్ ద్వారా నీటి సౌకర్యం ఉన్నా.. చివరి భూములకు నీరు అందడం లేదు. ఇక్కడ లిఫ్ట్ నిర్మిస్తే ఈ ప్రాంత రైతుల కష్టాలు తీరతాయి. దీంతో ఈ సమస్యను పరిష్కరించడానికి పి4పై సిఎం ఇచ్చిన పిలుపును అందుకుని ప్రసాద్ సీడ్స్ అధినేత ప్రసాద్ ముందుకు వచ్చారు. తమ సొంతూరులో రైతులు సాగునీటి ఎద్దడిని ఎదుర్కోవడం ప్రముఖ విత్తన తయారీ సంస్థ ప్రసాద్ సీడ్స్ యాజమాన్యాన్ని కదిలించింది. సమస్య పరిష్కారం కోసం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు నిర్మించేందుకు ప్రభుత్వంతో భాగస్వాములు అవుతామని ఈ మేరకు ప్రసాద్ సీడ్స్ ఛైర్మన్ కారుమంచి ప్రసాద్ ముఖ్యమంత్రిని కలిసి వివరించారు. కొమ్మమూరు లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం నిర్మాణానికి రూ.10 కోట్లు వితరణ ఇస్తామని చెప్పారు. తద్వారా తమ సొంతూరు కాకుమాను గ్రామంతో పాటు ఆ చుట్టుపక్కల గ్రామాల్లో సాగు నీటి సమస్య పరిష్కారం అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రసాద్ వితరణ ఎంతోమందికి స్ఫూర్తి కారుమంచి ప్రసాద్ సూచించిన విధంగా కొమ్మమూరు ప్రాంతంలో లిఫ్ట్ ఇరిగేషన్ స్కీంకు డీపీఆర్ సిద్ధం చేసి, త్వరగా అనుమతులు ఇవ్వాలని జలవనరుల శాఖ అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు. అధికారులు సమన్వయం చేసుకుంటూ ప్రసాద్ అందించే ఆర్థిక సాయం ద్వారా లిఫ్ట్ నిర్మాణం చేపట్టాలని సూచించారు. సొంత గ్రామంలో రైతులకు మేలు చేసేందుకు పెద్దమనసుతో ప్రసాద్ ముందుకు రావడాన్ని ముఖ్యమంత్రి అభినందించారు. తాను ఏ ఆలోచనతో అయితే పి4 విధానాన్ని ప్రకటించానో. దాన్ని అర్థం చేసుకుని వివిధ వర్గాల ప్రజలు ముందుకు >>2



లిఫ్ట్ ఇరిగేషన్ నిర్మాణానికి రూ. 10 కోట్ల వితరణ ఇస్తామని సీఎం చంద్రబాబుకు అంగీకార పత్రం అందిస్తున్న ప్రసాద్ సీడ్స్ చైర్మన్ ప్రసాద్

## సిఐడి విచారణకు సీనియర్ అధికారి

**విజయవాడ ఏప్రిల్ 5 ప్రభాతవార్త ప్రతినిధి:** మాజీ ఎంపీ ప్రస్తుత శాసనసభ ఉపసభాపతి రఘురామకృష్ణరాజును వైకాంగ్రెస్‌పార్టీ ప్రభుత్వహయాంలో సీఐడీ కార్యాలయంలో చిత్రహింసలకు గురి చేసిన కేసులో నాటి గుంటూరు జిల్లా ఉన్నతాదికారిగా పనిచేసిన సీనియర్ ఐఏఎస్ అధికారిని దర్యాప్తు అధికారులు విచారించనున్నారు. తాజాగా మౌఖిక సమాచారం ఇవ్వగా నోటీసు ఇస్తే వస్తానని ఆ అధికారి చెప్పినట్లు తెలిసింది. ఈ మేరకు దర్యాప్తు అధికారులు తాఖీదు పంపనున్నారు. తనపై కస్టోడియల్ టార్చర్ జరిగిందని రఘురామకృష్ణరాజు గతేడాది నగరంపాలెం పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు దర్యాప్తు చేస్తున్న సంగతి తెలిసిందే. ఆ కేసులో నాటి గుంటూరు జిల్లా ఉన్నతాధికారిని విచారించాలని గతంలో ఆయన మీడియా ముఖంగా కోరారు. నా అరెస్టు కన్నా ముందే ఆ ఉన్నతాదికారి గుండె వైద్యులను సిద్దంగా ఉంచాలంటూ అప్పటి జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ ప్రభావతికి సమాచారమిచ్చారు. ఆయన ఎవరి రిఫరెన్స్ మేరకు అలా చేశారో పిలిచి >>2

# మహిళా పారిశ్రామికవేత్తల అభివృద్ధే లక్ష్యం

## రానున్న మూడేళ్లలో లక్షమందికిపైగా అభివృద్ధి

## వర్క్‌షాపును ప్రారంభించిన మంత్రి నారాయణ




శనివారం విజయవాడలో మెప్మా వెబ్‌సైట్‌ను ప్రారంభిస్తున్న మంత్రి నారాయణ, తదితరులు

**విజయవాడ,ఏప్రిల్5,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో ఈ ఆర్థిక సంవత్సరంలో 30వేల మందికి పైగా మహిళా పారిశ్రామికవేత్తలను అభివృద్ధి చేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని పురపాలక, పట్టణాభివృద్ధి శాఖామాత్యులు పొంగూరు నారాయణ అన్నారు.రానున్న మూడేళ్లలో లక్ష మందికి పైగా మహిళా పారిశ్రామికవేత్తలను అభివృద్ధి చేస్తామన్నారు. విజయవాడ లోని ఓ ప్రైవేటు కన్వెన్షన్ లో మహిళా వ్యాపారాభివృద్ధి కార్యాచరణ ప్రణాళికపై ఒక రోజు వర్క్ షాపును మంత్రి నారాయణ శనివారం ప్రారంభించారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి బాబూ జగ్జీవన్ రామ్ జయంతిని పురస్కరించుకుని బాబూ జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగూరు నారాయణ మాట్లాడుతూ ముందుగా వంద రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా ఏర్పాటు చేసుకున్న అన్ని కార్యక్రమాల్లో వంద శాతం ప్రగతి సాధించినందుకు సిబ్బందికి మంత్రి అభినందనలు తెలిపారు. ఈ ఏడాది మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమక్షంలో ఒక్క రోజులో అత్యధిక ఎస్ హెచ్ జీ ఉత్ప త్తులు ఆన్లైన్ ద్వారా అమ్మి గిన్నిస్ రికార్డు, మూడు వరల్డ్ రికార్డు యూనియన్ ద్వారా ప్రపంచ రికార్డులు సాధించినందుకు ప్రతి ఒక్కరికీ మంత్రి శుభాకాంక్షలు తెలిపారు. కేవలం మూడు నెలల్లోనే ఎస్ హెచ్ జీ ప్రొఫైలింగ్‌ను పూర్తిచేసి పట్టణాల్లోని సంఘాల సమగ్ర సమాచారం ఆన్లైన్ చేయడం అభినందనీయమన్నారు. ఈ ఏడాది కనీసం 80వేల సంఘాలకు రూ. 8వేల కోట్ల రుణాలను బ్యాంకు లింకేజీ ద్వారా పట్టణ పేద కుటుంబాలకు అందించాలని మెప్మా సిబ్బందికి మంత్రి పొంగూరు నారాయణ ఆదేశించారు. అలాగే కేంద్ర ప్రభుత్వ ప్రాయో జిత పథకాల ద్వారా లక్ష మందికి లబ్ధినందించాలన్నారు. స్వయం సహాయక సంఘ మహిళల 20వేల ఉత్పత్తులను ఈకామర్స్‌లో అన్బోర్డ్ చేసి ఈ ఏడాది రూ. 10వేల కోట్ల విలువైన విక్రయాలు జరపాలని లక్ష్యాన్ని నిర్దేశి స్తున్నట్లు పేర్కొన్నారు. మెప్మాలో ఖాళీలను త్వరలో పూర్తి చేస్తామన్నారు. మెప్మా సిబ్బందికి ముఖ్యమంత్రి హెచ్‌ఆర్ పాలసీని ఇచ్చారన్నారు. >>2

## కృష్ణా కరకట్ట రోడ్డు నాలుగు వరసలుగా అభివృద్ధి

### - సిఎం చంద్రబాబు

**విజయవాడ,ఏప్రిల్5,ప్రభాతవార్తప్రతినిధి:** కృష్ణా కరకట్ట రోడ్డును నాలుగు వరసలుగా అభివృద్ధి చేసేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు కీలక నిర్ణయం తీసుకున్నారు. ప్రకాశం బ్యారేజీ దిగువన కొండవీడు వాగు నుంచి రాయపూడి వరకు ఈ రహదారి విస్తరణకు అమరావతి అభివృద్ధి సంస్థ (ఏడీసీఎల్) ప్రతిపాదనకు ఆయన మొగ్గు చూపడంతో ఈ ప్రాజెక్టుపై పూర్తి స్పష్టత వచ్చింది. కృష్ణానది వరదను దృష్టిలో ఉంచుకుని భవిష్యత్తులో కరకట్ట రోడ్డు దుర్భేద్యంగా ఉండేలా ఇరువైపులా రిటైనింగ్ వాల్ నిర్మించాలన్న ప్రతిపాదనకు కూడా సీఎం అంగీకారం తెలిపారు. దీనికి సంబంధించి మున్సిపల్ మంత్రి నారాయణ, జలవనరులశాఖ ఉన్నతాధికారులు చర్చించి, తుది నిర్ణయం తీసుకోవాలని >>2



## అట్టడుగు వర్గాల అభివృద్ధే ఎన్డీయే లక్ష్యం

### రాష్ట్ర బిజెపి అధ్యక్షురాలు, ఎంపి పురందేశ్వరి

**విజయవాడ, ఏప్రిల్ 5 ప్రభాతవార్త ప్రతినిధి:** బాబు జగ్జీవన్ రామ్ చూపిన మార్గంలో అట్టడుగు వర్గాలను వృద్ధిలోకి తెచ్చేలా ఎన్డీయే ప్రభుత్వం పని చేస్తోందని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు ఎంపీ పురందేశ్వరి అన్నారు,.రాష్ట్రవ్యాప్తంగా స్వాతంత్ర్య సమరయోధుడు భారత మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు బిజెపి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ప్రముఖులు ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. గొప్ప రాజకీయవేత్తగా సామాజిక సమానత్వం కోసం జీవిత కాలం పోరాడారని పలువురు నాయకులు కొనియాడారు. అనేక పదవులను చేపట్టి తనదైన ముద్రను వేశారని వెల్లడించారు. జగ్జీవన్ రామ్ జీవిత పర్యంతరం బడుగు వర్గాల అభ్యున్నతికై కృషి చేశారని పేర్కొన్నారు. వారిని పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దేందుకు ప్రధాని మోదీ అనేక కార్యక్రమాలు చేపడుతున్నారని తెలిపారు. ట్రిపుల్ తలాక్, ఆర్టికల్ 370 , పౌరసత్వం బిల్లు లాంటివి చేసిందని గుర్తు చేశారు. వక్ఫ్ సవరణ బిల్లు త్వరలో చట్టమవుతుందని పేర్కొన్నారు. విజయవాడ బీజేపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకల్లో పురందేశ్వరి పాల్గొని మాట్లాడారు. అంతకుముందు పురందేశ్వరి జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అట్టడుగు వర్గాల కోసం ఆయన చేసిన కృషిని కొనియాడారు. అప్రజాస్వామికంగా వక్ఫ్ సవరణ బిల్లు తెచ్చారని సోనియా గాంధీ అన్నారని పురందేశ్వరి విమర్శించారు. సోనియా ఆ సమయంలో రాజ్యసభలో ఉన్నారో లేదో తెలియదని రాహుల్, ప్రియాంక కూడా కనిపించలేదన్నారు. వక్ఫ్ బిల్లు ఏప్రిల్ 3న లోక్‌సభలో, 4న రాజ్యసభలో పాస్ అయిందని చెప్పారు. అల్లా మీద విశ్వాసంతో ధార్మిక కార్యక్రమాలకు భూమిని ఇస్తే అది వక్ఫ్ అవుతుందని పురందేశ్వరి అన్నారు. వక్ఫ్ బోర్డులో మాత్రమే సవరణ చేసారని, మతపరమైన అంశంలో కేంద్రం ఏమీ చెప్పలేదని అన్నారు. ముస్లింల మతపరమైన స్వేచ్ఛలో తలదూర్చలేదని స్పష్టం చేశారు. >>2

6-4pg2exHMNWJQE.qxd:6-4pg2exHMNWJQE.qxd 01/01/01 10:17 AM Page 1





శనివారం ఛత్తీస్‌గఢ్‌దంతెవాడలో బస్తర్‌పాండుమ్ సాంస్కృతికవేడుకల్లో కేంద్ర హోంమంత్రి అమిత్‌షాను సత్కరిస్తున్న ముఖ్యమంత్రి విష్ణుదేవ్‌సాయి

# బలమైన ఆర్థిక శక్తిగా ఏపి

>> ఆలోచిస్తాను. నా మాటలు ఆచరణలో పెట్టిన వారు బాగుపడ్డారు. నాటి ప్రధాని పీవీ నరసింహారావు ఆర్థిక సంస్కరణలు తీసుకొస్తే నేను రెండో తరం సంస్కరణలకు శ్రీకారం చుట్టాను. ప్రధాని మోదీ సమర్థ నాయకత్వంలో 2047 నాటికి ప్రపంచంలో భారతదేశం అగ్రస్థానంలో ఉంటుంది. అమెరికా వంటి దేశాల్లో అక్కడి వారికంటే మన భారతీయులదే అత్యధిక తలసరి ఆదాయం నమోదవుతోంది. స్వర్ణాంధ్ర విజన్‌లో బలమైన ఆర్థిక వ్యవస్థగా ఏపీని ఆవిష్కరించాలనేది ఎన్డీఏ ప్రభుత్వ సంకల్పంగా పెట్టుకున్నాం. 2047 నాటికి రూ.54.60 లక్షల తలసరి ఆదాయం లక్ష్యంగా పెట్టుకున్నాం. తలసరి ఆదాయం 2023-24 మధ్య రూ.2.66 లక్షల కాగా 2024-25 మధ్య రూ.2.98 లక్షలకు పెరిగింది.

**సంక్షేమ వసతి గృహాన్ని సందర్శించి విద్యార్థులతో ముచ్చటించిన సీఎం చంద్రబాబు:** ఎన్టీఆర్ జిల్లా, నందిగామ నియోజకవర్గం, ముప్పాళ్లలోని బాలికల గురుకుల సంక్షేమ వసతి గృహాన్ని, పాఠశాలను



తానుపెట్టిన కాఫీని అందరికి అందిస్తున్న సిఎం చంద్రబాబు

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సందర్శించారు. బాబు జగ్జీవన్ రామ్ జయంతి కార్యక్రమంలో పాల్గొనడానికి ముప్పాళ్ల వెళ్లిన సీఎం చంద్రబాబు గురుకుల పాఠశాలకు వెళ్లారు. ఈ సందర్భంగా అక్కడి విద్యార్థులతో కాసేపు ముచ్చటించారు. పాఠశాల అంతా కలియదిరిగారు. వంటశాల, భోజనశాలలో పరిశుభ్రతను పరిశీలించారు. కోడిగుడ్లు, బియ్యం, కూరగాయలు, సరుకుల నాణ్యతను పరిశీలించారు. భోజనం రుచిగా, నాణ్యతతో అందిస్తున్నారా అని విద్యార్థులను అడిగి సీఎం తెలుసుకున్నారు. ప్రభుత్వం నిర్ధేశించిన మెనూ ప్రకారం అల్పాహారం, భోజనం అందిస్తున్నారా అని అడిగారు. అనంతరం డార్మెటరీని పరిశీలిం చారు. చంద్రబాబుతో పాటు ఈ పర్యటనలో హోంమంత్రి అనిత, ఎంపీ కేశినేని చిన్ని ,నియోజకవర్గ ఎంఎల్‌ఏ తంగిరాల సౌమ్య పాల్గొన్నారు.నందిగామ నియోజకవర్గంలో అభివృద్దే కీలకంగా పనిచేస్తున్న ఎంఎల్‌ఏ తంగిరాల సౌమ్యను ఆయన ప్రశంసించారు.ఈ కార్యక్రమానికి ముందు చంద్రబాబు అనేక అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు.డ్వాక్రా స్టాల్స్ ను పరిశీలించారు, మంత్రులు కొల్లురవీంద్ర , సత్యకుమార్ యాదవ్, ప్రభుత్వవిప్ తం గిరాల సౌమ్య ఎంపీ కేశినేని శివనాథ్ కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

# లిఫ్ట్ ఇరిగేషన్‌కు రూ.10 కోట్ల వితరణ

>>రావడం తనకు ఎంతో సంతృప్తిని ఇస్తోందని సిఎం అభిప్రాయ పడ్డారు. 4 దశాబ్దాలు గా సీడ్స్ బిజినెస్ గుంటూరుజిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం కాకు మాను గ్రామానికి చెందిన కారుమంచి ప్రసాద్ 4 దశాబ్దాలుగా విత్తన వ్యాపారంలో ఉన్నారు. 1995 నుంచి ఆ ప్రాంతంలో అభివృద్ధి కార్యక్రమాలకు ఆయన సహాయం చేస్తూ వస్తున్నారు. పెదనందిపాడు లిఫ్ట్ స్కీంను పూర్తి చేయడానికి 1995లో ఆయన ఆర్థిక సాయం అందించారు. **కొమ్మమూరు లిఫ్ట్ ఇలా** 43 కి.మీ పొడ వున్న కొమ్మమూరు కాలువలో చివరి 10కి.మీ. మేర భూములకు ఎన్నాళ్లగానో సాగునీరు సరిగ్గా అందడం లేదు. ఈ సమస్య పరిష్కారానికి కాకమాను దగ్గర కొమ్మమూరు కాలువపై లిఫ్ట్ ను నిర్మించాల్సి ఉంది. ఈ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు సాకారమైతే కాక మాను, బీకే పాలెం, అప్పాపురం, గరికపాడు, కొండపాతూరు గ్రామాల్లోని సుమారు 5,315 ఎకరాలకు పుష్కళంగా నీరు అందు తుంది. అలాగే కాకమాను మండలంలో ప్రజలకు తాగునీటి సమస్య తీరుతుంది. లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు నుంచి 10 కి.మీ. పొడవునా చివరి ఆయకట్టు వరకు 100 క్యూసెక్కుల నీరు ప్రవహించేలా 100 అడుగుల వెడల్పుతో కాలువ అభివృద్ధి చేయాల్సి ఉంటుంది. వ్యక్తిగతంగా ఈ ప్రాజెక్టుకు సాయం చేసేందుకు ప్రసాద్ ముందుకు రావడంతో ప్రభుత్వం కూడా అవసరమైన నిధులు వెచ్చించి పనులు పూర్తి చేయనుంది.

# మహిళా పారిశ్రామికవేత్తల అభివృద్ధే లక్ష్యం

>> ఇప్పుడు మెప్మా సిబ్బందికి హెచ్‌ఆర్‌ఎంఎస్ ను రూపొందిస్తున్నామన్నారు. రాష్ట్రంలోని అన్ని పురపాలక సంఘాలలో సుయోగ్ కేంద్రాలు ఏర్పాటు చేసి సింగల్ విండో సిస్టం ద్వారా కేంద్ర, రాష్ట్ర పథకాలు పట్టణ పేదలకు అందించాలన్నారు. మెప్మాలో అన్ని విభాగాలలో డిజిటల్ ఇనిషియేటివ్ ల ద్వారా పారదర్శకత పెంచుటకు అధికారులు, సిబ్బంది కృషి చేయాలన్నారు. మెప్మా లో ఈకామర్స్ పాలసీని రూపొందించి తద్వారా మన ఉత్పత్తులను దేశ, ప్రపంచ వ్యాప్తంగా విస్తృత మార్కెట్ కల్పించాలన్నారు. పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎస్. సురేష్ కుమార్ మాట్లాడుతూ మన ముఖ్యమంత్రి చెప్పిన విధంగా విజన్2047 లో పేదరిక నిర్మూలన ఒక అంశమని, అలాగే ప్రతి కుటుంబంలో ఒక పారిశ్రామికవేత్త ఉండేలన్నదే లక్ష్యమని మెప్మా సిబ్బంది తమ వంతు పాత్ర పోషించాలన్నారు. ఒక ఏడాదిలో 30వేల మంది మహిళా పారిశ్రామికవేత్తలు అభివృద్ధి చేయడం మన లక్ష్యమని, అయితే అదనంగా మరో 20వేల మంది మహిళా పారిశ్రామికవేత్తలను తయారు చేయాలన్న లక్ష్యంగా ముందుకు వెళ్లాలని పిలుపునిచ్చారు. మహిళా పారిశ్రామికవేత్తల వార్షిక టర్నోవర్ రూ. కోటి కి పైగా ఉండాలా వారిని ప్రోత్సహించాలని, అవసరమైన సహాయ సహకారాలు అందించాలని సూచించారు. అసంఘటిత కార్మికులను ఆదుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతి ఒక్కరూ డిజిటల్ లిట్రసీ, ఫైనాన్షియల్ లిట్రసీ పై అవగాహన పెంచుకోవాలని సిబ్బందిని ఆదేశించారు.అనంతరం స్వయం సహాయక సంఘ మహిళల కోసం మెప్మా అధికారిక వెబ్ సైట్, మహిళా కాశం యాప్, పట్టణ నిరాశ్రయుల వసతి గృహం కోసం నివాసం యాప్, సంఘాలలోని సదుపాయం కోసం మెప్మా లోన్ ఛార్జ్ క్రియేషన్ మెకానిజం, మెప్మా సిబ్బంది కొరకు హెచ్‌ఆర్‌ఎంఎస్ డాష్ బోర్డ్ ను మంత్రి నారాయణ ప్రారంభించారు. అలాగే అసంఘటిత కార్మికుల కోసం ఏర్పాటు చేసిన ఈశ్రమ్ పథకంతో అనుసంధానం చేస్తూ వారికి ఆర్థిక భద్రత కల్పించేందుకు గాను మెప్మా, కార్మిక శాఖ మధ్య అవగాహన ఒప్పందం(ఎంఓయూ) చేసుకున్నారు. ఎస్సీ లబ్ధిదారులకు మార్చి 2025, బ్యాంకు లింకేజీ రుణం రూ. 143.55 కోట్లు, పీఎం స్వానిధి రుణం రూ. 2.21 కోట్లు చెక్ లను మంత్రి నారాయణ చేతుల మీదుగాఅందచేశారు. అత్యుత్తమ ప్రతిభ కలిగిన ఎస్సీ మహిళా వ్యాపారవేత్తలకు ప్రశంసా పత్రాలు, ఎక్స్ లెన్స్ సర్టిఫికెట్లను అందచేశారు కార్యక్రమంలో కార్మిక శాఖ ప్రభుత్వ కార్యదర్శి ఎం.వి. శేషగిరి బాబు, మెప్మా మిషన్ డైరక్టర్ ఎన్. తేజ్ భరత్, ఏడీ ఐ. మాధవి, ఉన్నతాధికారులు, ప్రాజెక్ట్ డైరక్టర్లు, స్వయంసహాయక మహిళలు, స్టేట్‌మిషన్ మేనేజర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అట్టడుగు వర్గాల అభివృద్ధే ఎన్డీయే లక్ష్యం

>> 2013 లో ఎన్నికలకు కొన్ని నెలల ముందువక్ఫ్ బోర్డును సవరణ చేసారన్నారు. మైనారిటీలలోనే విభజన తీసుకొచ్చేలా 2013 లో యూపీఏ ప్రభుత్వం చేసిందని అన్నారు. 9.5 లక్షల ఎకరాల భూమి వక్ఫ్ కలిగి ఉందని, రైల్వే డిఫెన్స్ తరువాత అంత ఎక్కువ భూమి కలిగి ఉన్నది వక్ఫ్ మాత్రమేనని తెలిపారు. వక్ఫ్ బోర్డు వద్ద ఉన్న భూములు సరిగా వినియోగించితే మైనారిటీల ఇబ్బందులు దూరం చేసే అవకాశం ఉందని అన్నారు. వక్ఫ్ బోర్డులో మహిళలకు ప్రాతినిధ్యం కల్పించారన్నారు. ఆర్టికల్ 14ను అనుసరించే సవరణలు చేశారని పురందేశ్వరి వెల్లడించారు. దేశవ్యాప్తంగా అన్ని వర్గాల అభిప్రాయ సేకరణ చేయాలని జాయింట్ పార్లమెంటరీ కమిటీకి రిఫర్ చేశాం. 92 లక్షలకుపైగా పిటిషన్స్ జాయింట్ పార్లమెంటరీ కమిటీకి వచ్చాయి. 25 రాష్ట్రాల నుంచి వక్ఫ్ బోర్డులు వారి రిప్రజెంటేషన్ ఇచ్చారు. 1.25 కోట్ల మందికి పైగా అభిప్రాయాలు తీసుకున్నాం. వక్ఫ్ బోర్డులో మాత్రమే సవరణ చేశారు. ముస్లింల మతపరమైన స్వేచ్ఛలో తలదూర్చలేదు. రైల్వే డిఫెన్స్ తర్వాత వక్ఫ్‌కే ఎక్కువ భూమి ఉంది. వక్ఫ్ బోర్డులో మహిళలకు ప్రాతినిధ్యం కల్పించారు. ఆర్టికల్ 14ను అనుసరించే సవరణలు చేశారు.

# మరో మూడు రోజులు వర్షాలు

>> సెంటీగ్రేడ్ పెరిగే అవకాశముంది. రాయలసీమలో రాగల రెండు రోజుల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలలో గణనీయమైన మార్పు లేదు. తదుపరి రోజుల్లో స్వల్పంగా పెరిగే అవకాశముంది. ఆగ్నేయ బంగాళాఖాతం పరిసర ప్రాంతాలలో సగటు సముద్ర మట్టానికి 3.1 కి.మీ ఎత్తులో విస్తరించి ఉన్న ఉపరితల ఆవర్తనం.ఉత్తర మధ్య మహారాష్ట్ర నుండి ఉత్తర తమిళనాడు వరకు అంతర్గత కర్ణాటక మీదుగా సగటు సముద్ర మట్టానికి 0.9 కి.మీ ఎత్తులో ఉన్న ఉత్తరదక్షిణ ద్రోణి వీటి ప్రభావంతో ఈరోజు రాష్ట్రంలో కొన్ని చోట్ల తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు కురిసే అవకాశం.రేపు ,ఎల్లుండి రాష్ట్రంలో తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు ఒకటి లేదా రెండు చోట్లు కురిసే అవకాశముంది. ఉరుములతో కూడిన మెరుపులు ఒకటి లేదా రెండు చోట్ల సంభవించే అవకాశం.గంటకు 30-40 కి.మీ. వేగం తో గాలులు వీచే అవకాశం ఉంది.

# సిఐడి విచారణకు సీనియర్ అధికారి

>> విచారించాలి. ఒకవేళ నాకు ఆరోగ్యం బాగోలేకపోతే కేసు దర్యాప్తు అధికారి వైద్యులను ఆదుకునేందుకు ఉండాలని కోరడం సహజం. ఏ మాత్రం సంబంధం లేని ఆ ఉన్నతాధికారి జీజీహెచ్ సూపరింటెండెంట్‌ను కోరడం చూస్తే నాపై అప్పట్లో జరిగింది కుట్ర కాక ఏమనాలి అని ఆయన ప్రశ్నించారు. మరోవైపు పూర్వపు జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ ప్రభావతిని ఈ నెల 7,8 తేదీల్లో విచారించేందుకు దర్యాప్తు అధికారులు నోటీసులిచ్చారు. ఇదే కేసులో విచారణకు రావాలంటూ ఐపీఎస్ సునీల్‌నాయక్‌ను నోటీసులు పంపగా ఆయన ఎప్పటికప్పుడు ఏదో కారణం చెప్పి తప్పించుకుంటున్నారు. గత వైకాపా ప్రభుత్వ హయాంలో డిప్యుటేషన్‌పై వచ్చి సీఐడీ డీఐజీగా పనిచేసిన ఆయన్ను విచారణకు హాజరయ్యేలా ఆదేశించాలని బిహార్ రాష్ట్ర ప్రభుత్వానికి లేఖ రాయాలని భావిస్తున్నారు.

# నాలుగు వరసలుగా అభివృద్ధి

>> సూచించారు. దీంతో రెండురోజుల్లో మంత్రి, అధికారులు భేటీ కాబోతున్నారు. ఈ ప్రాజెక్టుకు వారం రోజుల్లో టెండర్లు పిలిచేందుకు సన్నాహకాలు జరుగుతున్నాయి. సీఎంతో చర్చించి అనుమతులు తీసుకున్న మేరకు కరకట్ట రహదారి పొడవు 7కి.మీ సెంట్రల్ డివైడర్‌తో నాలుగు వరసల విధానంలో ఉంటుంది. ముందుగా రిటెయినింగ్ వాల్ నిర్మాణం పూర్తయిన తర్వాత ఎర్త్‌వర్క్, వెట్‌మిక్స్, హాట్ మిక్స్ వంటి పనులు చేపట్టి బీటీ లేయర్ వేస్తారు. సెంట్రల్ మీడియం, సెంట్రల్ లైటింగ్‌తో ఫినిషింగ్ టచ్ ఇస్తారు. ఈ ప్రాజెక్టునిర్మాణానికి రూ.1,200 కోట్లు వ్యయం అవుతుందని ఏడీసీ అధికారులు అంచనా వేశారు.

# ఉద్యోగుల కోసం రియల్ టైమ్ డ్యాష్ బోర్డు

**విజయవాడ,ఏప్రిల్5,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రభుత్వ ఉద్యోగులు సమర్ధంగా సేవలందించేలా కార్యాచరణ చేపట్టనుంది. దీనికోసం ఉద్యోగుల పనితీరు సూచించేలా రియల్ టైమ్ డ్యాష్ బోర్డును ఏర్పాటు చేసేందుకు ఆలోచన చేస్తోంది. ఈ డ్యాష్ బోర్డులో ఉద్యోగుల హాజరు వివరాలతో పాటు దస్త్రాలు వెళ్లిన సంఖ్య, వాటి క్లియరెన్సుకు తీసుకున్న సమయం, పనితీరుకు సంబంధించిన అంశాలు తెలిసేలా వివరాలను డిస్‌ప్లే చేయాలని భావిస్తున్నారు.తద్వారా ఉద్యోగుల పనితీరును ఎప్పటికప్పుడు రియల్ టైమ్ లోనే నిశితంగా పరిశీలించేందుకు అవకాశం ఉంటుందని భావిస్తున్నారు. ఈ డ్యాష్ బోర్డు ద్వారా రోజువారీగా ఉద్యోగులు విధులకు హాజరయ్యే వివరాలతో పాటు దస్త్రాలు వెళ్లిన సంఖ్య, వాటిని క్లియరెన్సు చేసేందుకు తీసుకున్న సమయం లాంటి అంశాలను కూడా నమోదు చేయాలని భావిస్తున్నారు. ఉద్యోగుల పనితీరును రియల్ టైమ్ లోనే వారివారి విభాగాధిపతులు పరిశీలించి ఆదేశాలిచ్చే విధంగా ఈ కార్యాచరణ ప్రణాళిక చేపట్టాలని ప్రభుత్వం భావిస్తోంది. వాస్తవానికి ప్రభుత్వంపై ప్రజల్లో సంతృప్తి స్థాయి పెంచేందుకు ఈ సరికొత్త విధానం అమలు చేయాలన్నది ఆలోచన. ఉద్యోగులకూ కొన్ని బెంచ్ మార్క్స్: ప్రజలకు మెరుగైన సేవలందించేందుకు సాంకేతికను పెద్ద ఎత్తున వినియోగించాలని నిర్ణయించిన ప్రభుత్వం ఇప్పటికే వాట్సప్ గవర్నెన్స్ అంటూ సంస్కరణలు తెచ్చింది. వీటితో పాటు పౌరసేవలను సులభతరంగా ప్రజలకు అందాలన్న లక్ష్యంతో అటు ఉద్యోగులకూ కొన్ని బెంచ్ మార్క్స్ పెట్టాలని భావిస్తున్నారు. తద్వారా వేగంగా పౌరసేవలు అందటంతో పాటు సులువుగా వారికి అందుబాటులోకి వచ్చే అవకాశం ఉంటుందని ప్రభుత్వం ఆలోచన చేస్తోంది. దీనికోసం ఉద్యోగుల పనితీరును సూచించేలా ఓ రియల్ టైమ్ డ్యాష్ బోర్డును ప్రభుత్వం రూపొందించాలని ఆలోచన చేస్తోంది.

తద్వారా ఉద్యోగుల పనితీరును ఎప్పటికప్పుడు రియల్ టైమ్ లోనే నిశితంగా పరిశీలించేందుకు అవకాశం ఉంటుందని భావిస్తున్నారు. ఈ డ్యాష్ బోర్డు ద్వారా రోజువారీగా ఉద్యోగులు విధులకు హాజరయ్యే వివరాలతో పాటు దస్త్రాలు వెళ్లిన సంఖ్య, వాటిని క్లియరెన్సు చేసేందుకు తీసుకున్న సమయం లాంటి అంశాలను కూడా నమోదు చేయాలని భావిస్తున్నారు. ఉద్యోగుల పనితీరును రియల్ టైమ్‌లోనే వారివారి విభాగాధిపతులు పరిశీలించి ఆదేశాలిచ్చే విధంగా ఈ కార్యాచరణ ప్రణాళిక చేపట్టాలని ప్రభుత్వం భావిస్తోంది. వాస్తవానికి ప్రభుత్వంపై ప్రజల్లో సంతృప్తి స్థాయి పెంచేందుకు ఈ సరికొత్త విధానం అమలు చేయాలన్నది ఆలోచన. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పుడు ఉద్యోగుల పని సామర్ధంపైనా నిశితంగా దృష్టి సారించింది.. దీనికితోడు ఉద్యోగుల్లో జవాబుదారీ తనం పెంచేందుకు కూడా ఈ రియల్ టైమ్ డ్యాష్ బోర్డు ఉపకరించనుంది. పౌరసేవలను సులభతరం చేస్తూ సాంకేతికతను జోడించిన రాష్ట్ర ప్రభుత్వం ఇప్పుడు ఉద్యోగుల పని సామర్ధంపైనా నిశితంగా దృష్టి సారించింది. ప్రభుత్వ ఉద్యోగులు సమర్ధంగా సేవలందించేలా కార్యాచరణ చేపట్టనుంది. దీనికోసం ఉద్యోగుల పనితీరు సూచించేలా రియల్ టైమ్ డ్యాష్ బోర్డును ఏర్పాటు చేసేందుకు ఆలోచన చేస్తోంది. ఈ డ్యాష్ బోర్డులో ఉద్యోగుల హాజరు వివరాలతో పాటు దస్త్రాలు వెళ్లిన సంఖ్య, వాటి క్లియరెన్సుకు తీసుకున్న సమయం, పనితీరుకు సంబంధించిన అంశాలు తెలిసేలా వివరాలను డిస్‌ప్లే చేయాలని భావిస్తున్నారు. దీనికితోడు ఉద్యోగుల్లో జవాబుదారీ తనం పెంచేందుకు కూడా ఈ రియల్ టైమ్ డ్యాష్ బోర్డు ఉపకరించనున్నది. ప్రజలకు మెరుగైన సేవలందించేందుకు సాంకేతికను పెద్ద ఎత్తున వినియోగించాలని నిర్ణయించిన ప్రభుత్వం ఇప్పటికే వాట్సప్ గవర్నెన్స్ అంటూ సంస్కరణలు తెచ్చింది. వీటితో పాటు పౌరసేవలను సులభతరంగా ప్రజలకు అందాలన్న లక్ష్యంతో అటు ఉద్యోగులకూ కొన్ని బెంచ్ మార్క్స్ పెట్టాలని భావిస్తున్నారు. తద్వారా వేగంగా పౌరసేవలు అందటంతో పాటు సులువుగా వారికి అందుబాటులోకి వచ్చే అవకాశం ఉంటుందని ప్రభుత్వం ఆలోచన చేస్తోంది. దీనికోసం ఉద్యోగుల పనితీరును సూచించేలా ఓ రియల్ టైమ్ డ్యాష్ బోర్డును ప్రభుత్వం రూపొందించాలని ఆలోచన చేస్తోంది. పాలనకు అత్యంత కీలకమైన రాష్ట్ర సచివాలయంలో ఉద్యోగులకు సంబంధించిన వివరాలను సాధారణ పరిపాలన శాఖ ప్రస్తుతం నమోదు చేస్తోంది. అయితే ఇందులో ఉద్యోగుల హాజరు వివరాలు వరకూ మాత్రమే డ్యాష్ బోర్డులో నమోదు అవుతున్నాయి. ఇక నుంచి వారి వద్దకు వెళ్లిన ఇఫైళ్లు, ఇతర వివరాలను కూడా నమోదు చేయనున్నారు. హెచ్ఓడీ కార్యాలయాలు, జిల్లా కలెక్టరేట్లు, వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో ఈ తరహా వ్యవస్థను రూపకల్పన చేసేలా రియల్ టైమ్ డ్యాష్ బోర్డును సిద్ధం చేస్తున్నారు. రియల్ టైమ్‌లోనే ఉద్యోగుల పనితీరును బేరీజు వేసి నిర్లక్ష్యంగా వ్యవహరించిన వారిపై కఠినంగా వ్యవహరించాలనేది ప్రభుత్వ ఆలోచన. ప్రత్యేకించి ఉద్యోగుల్లో జవాబుదారీ తనం పెంచేందుకు వీలుగా ఈ డ్యాష్ బోర్డు ఉపకరిస్తుందని ప్రభుత్వం భావిస్తోంది.

# కచ్చతీవులో పట్టుకున్న తమిళజాలర్లను విడిచిపెట్టాలి

## శ్రీలంక అధ్యక్షుడికి ప్రధాని మోడీ విజ్ఞప్తి

**కొలంబో, ఏప్రిల్ 5:** శ్రీలంక పర్యటనలో ఉన్న ప్రధానిమోడీ తమిళ జాలర్ల సమస్యను లేవనెత్తారు. ద్వైపాక్షిక చర్చల్లోభాగంగా అధ్యక్షుడు అనురకుమార దిస్సనాయకే వద్ద ఈ అంశాన్ని ప్రస్తావించారు. తమిళజాలర్లను వెంటనే విడుదలచేయాలని వారి పడవలను విడిచిపెట్టాలనికోరారు. రెండుదేశాలమధ్య ఎన్నో ఏళ్లుగా ఈ అంశం నలుగుతోంది. దానికి పరిష్కారం చూపేదిశగా తాజా పర్యటనలో చర్చలుజరిగాయి. మత్స్యకారుల సమస్యలకు పరిష్కారంచూపే బాధ్యత కేంద్ర ప్రభుత్వానికే ఉందని ఇప్పటికే తమిళనాడుప్రభుత్వం పలుసార్లు వెల్లడించింది. మోడీ శ్రీలంక పర్యటన నేపథ్యంలో ఇటీవల దీనిపై అభ్యర్థనలుచేసిన సంగతి తెలిసిందే. కచ్చతీవు వద్ద రాష్ట్ర జాలర్లు చేపలు పట్టేందుకు అనుమతించేలా చర్యలు తీసుకోవాలని తమిళనాడు సీఎం స్టాలిన్ తెలిపారు. తమ రాష్ట్ర మత్స్యకారులను భారతీయ జాలర్లుగా కేంద్రంచూడాలన్నారు. కచనచతీవులో చేపలు పట్టడానికి వీలుగా శ్రీలంకతో కొత్త ఒప్పందం అవసరమని అన్నారు. 2010 తర్వాత శ్రీలంక భారత్‌మధ్య జాలర్ల అంశంపై చర్చలు లేవన్నారు. ఈక్రమంలోనే తాజాగామోడీ దీనిపై అభ్యర్థించడం జరిగింది. ప్రధానిమోడీకి శ్రీలంక ప్రభుత్వం అత్యున్నత పురస్కారాన్ని ప్రధానంచేసింది. ద్వీపదేశ అధ్యక్షుడు అనురకకుమార దిసనాయకే శ్రీలంక మిత్రవిభూషణ పురాస్కరం అందచేసారు. మూడురోజులపర్యటనలోభాగంగాప్రధాని ఆదేశంలో పర్యటిస్తున్నారు. థాయిలాండ్‌లో బిమ్‌స్టెక్ సదస్సు ఉ ముగిసిన అనంతరం ప్రధానిమోడీ నేరుగా అక్కడకు చేరుకున్నారు. బండారునాయకే అంతర్జాతీయ ఎయిర్‌పోర్టులో దిగిన ఆయనను లంక ప్రభుత్వం ఘనంగా స్వాగతించింది. శనివారం ఉదయం ఇండిపెండెన్స్ స్క్వేర్‌వద్ద అధ్యక్షుడు సాంప్రదాయ పద్ధతుల్లోఆహ్వానం పలికారు. ఇరుదేశాలమధ్య ఉన్న చరిత్రాత్మక సంబంధాలకు ప్రతీకగా ఈ స్వాగతం నిలిచింది. రెండుదేశాలమధ్య కీలకరక్షణ ఒప్పందం కుదిరింది. రెండుదేశాలమధ్య కీలక రక్షణ ఒప్పందం కుదిరింది. సంతకాలుకూడా జరిగాయి. ట్రింకోమలిని ఇంధనకేంద్రంగా అభివృద్ధిచేయడం, శ్రీలంక తూర్పుప్రాంతానికి భారత్‌గ్రాంట్ అందించడం వంటి ఒప్పందాలుజరిగాయి. అలాగే ఇద్దరునేతలు సాంపూర్ సౌరవిద్యుత్‌ప్రాజెక్టును వర్చువల్‌గా ప్రారంభించారు. ద్వైపాక్షిక చర్చల అనంతరం మోడీ మాట్లాడుతూ 2019లో జరిగిన ఉగ్రదాడి కొవిడ్ మహమ్మారి ఇటీవలి ఆరినతక సంక్షోభం ఎలాంటి క్లిష్టసమయంలో అయినా భారత్ శ్రీలంక వెంట ఉంది. రెండుదేశాల భద్రతా ప్రయోజనాలు ఒకదానితో ఒకటి ముడిపడి ఉన్నాయి.ఈ దిశగాజరిగిన రక్షణ సహకారం ఒప్పందాన్ని స్వాగతిస్తున్నామని మత్స్యకారుల సమస్యపై మానవతా ధృక్పథంతో వ్యవహరించాలని అంగీకారానికి వచ్చామన్నారు. శ్రీలంకప్రభుత్వం తమిళన ప్రజల ఆకాంక్షలు నెరవేరుస్తుందనిఆశిస్తున్నామన్నారు. భారతప్రయోజనలపరంగా అధ్యక్షుడుసానుకూలంగా స్పందించినందుకు కృతజ్ఞతలు అని తెలిపారు. భారత ప్రయోజనాలకు విరుద్ధంగా శ్రీలంక భూభాగాన్ని వినియోగించనివ్వబోమని ఆదేశాధ్యక్షుడు వెల్లడించారు. క్లిష్టసమయాల్లో న్యూఢిల్లీ అందిస్తున్న సహకారం ఎంతో విలువైనదని అన్నారు.



# నేడే భద్రాచలంలో సీతారాముల కల్యాణం

## ముత్యాల తలంబ్రాలు,పట్టువస్త్రసాలు సమర్పించనున్న టిఎస్ ముఖ్యమంత్రి రేవంత్

**భద్రాచలం, ప్రభాతవార్త :** శ్రీరామనవమి పర్వదినం సందర్భంగా దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో ఆదివారం సీతారాముల తిరుకళ్యాణ మహోత్సవం వైభవోపేతంగా జరగనుంది. రామయ్య కళ్యాణం కోసం భద్రాద్రి అంగరంగవైభవంగా ముస్తాబైంది. రామాలయంలో మూలవరులకు ఏకతంగా తిరుకళ్యాణం నిర్వహిస్తారు. అనంతరం స్వామి వారి సన్నిధి నుంచి మంగళవాయిద్యాలతో మిథిలా కళ్యాణ మండపంనకు ఉత్సవమూర్తులను ఊరేగింపుగా తీసుకుని వస్తారు. ఆదివారం ఉదయం 10.30 గంటల నుంచి 12.30 గంటల వరకు కళ్యాణ క్రతువు జరుగుతుంది. అభిజిత్ లగ్నంలో శ్రీసీతారాముల కళ్యాణంలో భాగంగా మాంగళ్యధారణ జరగనుంది. సుమారు 40వేల మంది భక్తులు ప్రత్యక్షంగా కళ్యాణం వీక్షించే విధంగా అధికారులు ఏర్పాట్లు చేశారు. అయితే రాష్ట్ర ప్రభుత్వం తరుపున ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దంపతులు ముత్యాల తలంబ్రాలు, పట్టువస్త్రాలు సమర్పించనున్నారు. ముఖ్యమంత్రి, రాష్ట్ర మంత్రులు రాకతో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు చోటులేకుండా సుమారు 2వేల మంది పోలీసులతో కట్టుదిట్టమైన బందోబస్తును ఏర్పాటు చేశారు. రాములోరి, సీతమ్మ కళ్యాణ శుభముహూర్తం శ్రీరామనవమి సందర్భంగా మహాద్భుతఘట్టాన్ని వీక్షించేందుకు తెలుగు రాష్ట్రాల నుంచే కాక ఇతర రాష్ట్రాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు ఇప్పటికే భద్రాద్రికి చేరుకున్నారు. ఆదివారం ఉదయానికి భక్తుల రాక మరింత పెరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి. శ్రీరామనవమి సందర్భంగా బ్రహ్మోత్సవాల ప్రారంభం నుంచే రామాలయం విద్యుత్ దీపాల అలంకరణతో దేదీప్యమానంగా వెలుగొందుతుంది. కళ్యాణం వేడుక జరిగే మిథిలా స్టేడియంలో శిల్పకళాశోభితమైన మండపాన్ని చక్కగా అలకరించారు. కళ్యాణాన్ని కన్నులారా చూసి తరించే భక్తులకు ఎండ, ఉక్కపోతతో ఇబ్బందులు పడకుండా మునుపెన్నడూ లేని విధంగా జిల్లా కలెక్టర్ జితేష్ వీ.పాటిల్ చొరవతో ఫాగ్‌మిస్ట్ (చల్లని మంచుపొగ)ను ఏర్పాటు చేసి ఆహ్లాదకర వాతావరణాన్ని కల్పించారు. అంతేకాకుండా సెక్టార్‌లలో కూలర్‌లు, ఫ్యాన్‌లు ఏర్పాటు చేశారు. అంతేకాకుండా భక్తులకు వేసవి తాపాన్ని దృష్టిలో ఉంచుకుని మంచినీరు, మజ్జిగ ప్యాకెట్లు అందుబాటులో ఉంచుతున్నట్లు అధికారులు ప్రకటించారు. అదేవిధంగా స్వామి వారి తలంబ్రాలు 200ల క్వింటాలను విక్రయించేందుకు 80 క్వింటర్లు, లడ్డూ ప్రసాదాలను 19 క్వింటర్లను భక్తులకు అందుబాటులో ఉంచనున్నారు.

రాములోరి కళ్యాణానికి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రభుత్వం తరుపున ముత్యాల తలంబ్రాలు, పట్టువస్త్రాలతో ఆదివారం ఉదయం 11 గంటలకు శ్రీసీతారామచంద్రస్వామి వారి సన్నిధికి చేరుకుంటారు. రాములోరి కళ్యాణ క్రతువును నిర్వహించే మిథిలాస్టేడియంలో వేదపండితుల చేతులమీదుగా ముఖ్యమంత్రి దంపతులు పట్టువస్త్రాలను సమర్పించనున్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 11 సంవత్సరాల కాలంలో కేవలం 2015వ సంవత్సరంలో మాత్రమే నాటి ముఖ్యమంత్రి కేసిఆర్ కళ్యాణమహోత్సవానికి హాజరై పట్టువస్త్రాలు సమర్పించడం జరిగింది. ఆనాటి నుంచి ఇప్పటి వరకు ప్రభుత్వం తరుపున ఒక్క పర్యాయమే రావడం కావడం జరిగింది. నూతన ప్రభుత్వం ఏర్పడిన తరువాత మొదటి సంవత్సరం పార్లమెంట్ ఎన్నికల కోడ్ అమలులో ఉండడంతో గత కళ్యాణానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హాజరు కాలేదు. కానీ నేడు జరిగే శ్రీరామనవమి తిరుకళ్యాణ మహోత్సవానికి భారీ భద్రత నడుమ ముఖ్యమంత్రి పట్టువస్త్రాలతో హాజరు కావడం మరొకసారి భద్రాచల అభివృద్ధికి దోహదం చేస్తుందని, రాష్ట్ర విభజన అనంతరం అన్ని విధాలుగా నష్టపోయిన భద్రాచలంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి ఆదుకోవాలని భద్రాద్రి వాసులు కోరుతున్నారు. ఇప్పటికే రామాలయ మాఢవీధుల అభివృద్ధికి సుమారు రూ.35కోట్ల నిధులు విడుదల చేసి రామాలయంపై రేవంత్ ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధిని చాటుకున్నారని మంత్రులు తెలియజేశారు. నేడు సీఎం రాక సందర్భంగా రాష్ట్రానికి చెందిన అనేకమంది మంత్రులు, ప్రజాప్రతినిధులు, అధిక సంఖ్యలో పాల్గొననున్నట్లు అధికారులు తెలియజేశారు. భద్రాద్రికి రాజకీయ శోభ సంతరించుకుంది.

**సందడిగా ఎదుర్కోలు ఉత్సవం**

భద్రాచలంలోని శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వసంతపక్ష ప్రయుక్త శ్రీరామనవమి తిరుకళ్యాణ బ్రహ్మోత్సవాల్లో భాగంగా శ్రీసీతారామచంద్ర స్వామి వారికి శనివారం రాత్రి ఎదుర్కోలు ఉత్సవం సాంప్రదాయబద్ధంగా నిర్వహించారు. ఉదయం దేవస్థానంలోని యాగశాలలో



విద్యుత్‌దీపకాంతులతో భద్రాచలం

యాగశాలపూజ, చతుఃస్థానార్చనం శాస్త్రోక్తంగా జరపారు. రాత్రి ఎదుర్కోలు ఉత్సవాన్ని కన్నులపండువగా నిర్వహించారు.ఈ క్రతవులో భాగంగా ఉత్సవమూర్తులను పల్లకీపై ఆశీనులను చేసి ప్రధాన ఆలయం నుంచి మంగళ వాయిద్యాలతో మిథిలా స్టేడియం ముఖద్వారం వద్దకు తీసుకుని వచ్చారు. వైకుంఠ ద్వారం వద్ద రామచంద్రుడిని, మిథిలా స్టేడియం ద్వారం వైపు సీతమ్మను ఎదురెదురుగా ఆశీనులను చేశారు. రామచంద్రుడు వైపు దేవస్థానం ఉపప్రధానార్చకులు కోటి శ్రీమన్నారాయణాచార్యులు, సీతమ్మ వైపు స్థానాచార్యులు వివరించారు. వర్ణనా కార్యక్రమం తరువాత రామయ్య, సీతమ్మల తరుపున అర్చకస్వాములు సన్నాయి, మంగళవాయిద్యాలకు అనుగుణంగా నృత్యం చేస్తూ మాలికా పరివర్తనం కార్యక్రమాన్ని ఆహ్లాదంగా నిర్వహించారు. ఈ సమయంలో భక్తుల కరతాల ధ్వనులు అంబురాన్నంటాయి. అనంతరం సీతారామచంద్రులను పక్కపక్కన ఆశీనులను చేసి ప్రత్యేక హారతిని సమర్పి చారు. చివరగా శ్రీసీతారామచంద్రస్వామి వారిని గరుఢ వాహనంపై ఆశీనులను చేసి తిరువీధి సేవకు తీసుకుని వెళ్లారు.

# ప్రధాని మోడీకి మిత్రవిభూషణ్

>> చేసారు. ప్రశంసా పత్రంతోపాటు రజత పతకాన్ని అందచేస్తారు. ఆ సిల్వర్ మెడల్‌లో తొమ్మిది రకాల లంక ముత్యాలు ఉంటాయి. కమలం, విశ్వం, సూర్యుడు, చంద్రుడు, వరి కంకి గుర్తులుంటాయి. మెడల్‌పై ధర్మచక్రం బౌద్ధ సాంప్రదాయాన్ని ప్రతిబింబిస్తున్నది. వరి కంకులతో ఉన్నపూర్ణ కలశం సమృద్ధికి చిహ్నం.

## వారం - వర్జ్యం

తేది : 06-04-2025, ఆదివారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
చైత్రమాసం, ఉత్తరాయణం,
వసంత ఋతువు, శుక్లపక్షం,
శుక్ల శ్రీరామనవమి రా. 7.28
పుష్యమి పూర్తి
వర్జ్యం మ. 1.37 - 3.17
దు.సా. 4.38 - 5.27
శుభసమయం : ఉ. 6.10-6.40, సా. 7.30-8.30
రాహుకాలం - సా. 4.30-6.00

## వార్తాఫలం

**మేషం :** మిత్రులతో ఏర్పడిన మాటపట్టింపులు తొలుగుతాయి. ఆరోగ్యంపట్ల శ్రద్ధ చాలా అవసరం.

**వృషభం :** ఆకస్మిక ప్రయాణాలలో తొందరపాటు వద్దు. బంధువులతో ఏర్పడిన వివాదాలు పరిష్కారించుకుంటారు.

**మిథునం:** ఉద్యోగాలలో మార్పులు పొందుతారు. ముఖ్యమైన పనులు సకాలంలో పూర్తి చేస్తారు.

**కర్కాటకం :** బంధువులను కలుసుకొని కష్టసుఖాలను పంచుకుంటారు. సంఘంలో గౌరవం పొందుతారు.

**సింహం:** మిత్రుల నుండి విలువైన సమాచారం అందుకుంటారు. శుభకార్యాలలో చురుకుగా పాల్గొంటారు.

**కన్య :** మీ అంచనాలు తప్పుతాయి. శ్రమాధికం. పనులలో జాప్యం జరిగినా నిదానంగా పూర్తి చేస్తారు.

**తుల :** ఋణ బాధలు ఎదురై చికాకులు పెడతాయి. ఆరోగ్యం పట్ల మెలుకువ చాలా అవసరం.

**వృశ్చికం:** నూతన యత్నాలు అనుకూలిస్తాయి. సంఘంలో మీ మాటకు విలువ పెరుగుతుంది. వస్తులాభం.

**ధనుస్సు:** ప్రముఖుల నుండి విలువైన సమాచారం అందుకుంటారు. జీవిత భాగస్వామి నుండి ధనలాభం.

**మకరం:** బంధువులతో ఏర్పడిన వివాదాలు పరిష్కారించుకుంటారు. ఖర్చులు పెరుగుతాయి. వాహనసౌఖ్యం.

**కుంభం:** కుటుంబ సభ్యులతో ఏర్పడిన వివాదాలు అధిగమించి ముందుకు సాగరతారు. ఆరోగ్య సమస్యలు.

**మీనం :** ఊహించని విధంగా ధన లాభం పొందుతారు.వృత్తి, వ్యాపారాలు లాభసాటిగా సాగుతాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

3vja.qxd:06-04Pg3exHMNWJQETKP.qxd 01/01/01 10:47 AM Page 1



# రాష్ట్ర రాజధాని పరిధిలో పలుచోట్ల వినోద, క్రీడలు, తదితర హబ్‌లు

**విజయవాడ,ఏప్రిల్5,ప్రభాతవార్తప్రతినిధి:**ఏపీ రాజధాని అమరావతికి చుట్టు పక్కల ఉన్న ఉమ్మడి కృష్ణా, గుంటూరు జిల్లాల్లో పలుచోట్ల వినోద, క్రీడలు, తదితర వాటికి హబ్‌లుగా తీర్చిదిద్దేందుకు సీఆర్డీఏ సన్నద్ధమవుతోంది. ఎక్కువ విస్తీర్ణంలో అటవీ భూములు తీసుకునేందుకు సీఆర్డీఏ ప్రయత్నాలను ప్రారంభించింది. భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకుని ఈ నిర్ణయం తీసుకుంది. మళ్లింపు (డైవర్షన్) విధానంలో ఈ భూములను తీసుకుని ఇతర ప్రాంతాల్లో ఇంతే విస్తీర్ణంలో బదలాయించేందుకు దృష్టి సారించింది. డైవర్షన్ విధానంలో అటవీ భూమి: రాజధాని ప్రాంతంలోని వివిధ అటవీ బ్లాక్‌లలో పలు కార్యకలాపాలు చేపట్టేందుకు సీఆర్డీఏ నిర్ణయించింది. ఉమ్మడి జిల్లాల్లో సుమారు 10,357 ఎకరాల అటవీ భూమి ఇతర అవసరాల రీత్యా మళ్లించనున్నారు. డీనోటిఫికేషన్ కంటే డైవర్షన్ విధానం మేలన్న నిర్ణయానికి వచ్చారు. దీని కోసం సీఆర్డీఏ అధికారులు ఏలూరు, గుంటూరు, పల్నాడు, ఎన్టీఆర్, కృష్ణా జిల్లాల అటవీ అధికారుల నుంచి వివరాలను తీసుకున్నారు. ఎన్టీఆర్ జిల్లాలోని గుడిమెట్ల, కొత్తూరు, చంద్రగూడెం, దాసుళ్లపాలెం, టి.గన్నవరం, తోలుకోడు, వెల్వడం, కొండపల్లి, జంగాలపల్లి. కృష్ణా జిల్లోలోని మెట్లపల్లి. ఏలూరు జిల్లాలోని కాట్రేనిపాడు, వట్టిగుడిపాడు నుంచి 5,090.52 ఎకరాలు తీసుకోనున్నారు. గుంటూరు, పల్నాడులో కర్లపూడి, కొండవీడు, మోతడక, నిడుముక్కల, పెదమద్దూరు, వెంకటాయపాలెం ఎక్స్‌టెన్షన్1, 4, 5, 7, 8 బ్లాక్‌ల్లో 5,267.28 ఎకరాల భూమి అవసరమని అధికారులు గుర్తించారు. ఈ భూములకు సంబంధించి గతంలో సర్వే చేసిన వివరాలు, పటాలను సీఆర్డీఏ అధికారులు తీసుకున్నారు. సర్వతోముఖాభివృద్ధి దిశగా: అటవీశాఖ నుంచి తీసుకునే భూములను దశల వారీగా అభివృద్ధి చేయాలని సీఆర్డీఏ తలపోస్తోంది. గోల్ఫ్ కోర్టు, జూ పార్కు, సైన్స్ సిటీ, క్రీడా అకాడమీలు, పర్యాటక ప్రాజెక్టులను అభివృద్ధి చేయాలన్నది ప్రణాళిక. ఎన్టీఆర్ జిల్లాలోని కొండపల్లి అటవీ బ్లాక్‌లో గోల్ఫ్‌కోర్టు ఏర్పాటుకు అనుకూలంగా ఉందని భావిస్తున్నారు. ఇప్పటికే పల్నాడు జిల్లా పరిధిలోకి వచ్చే వెంకటాయపాలెం బ్లాక్‌ల నుంచి దాదాపు 2 వేల ఎకరాలకు సంబంధించి స్పష్టత వచ్చింది. వేద్రాది హిల్ వేతో పాటు, అక్కడ నుంచి విజయవాడ భవాని పురం వరకు బోట్ షేరింగ్ ఏర్పాటు చేయనున్నది.



01పిఎన్‌డిజి05రైటప్: డా. బాబూ జగ్జీవన్ రామ్‌కు సీఎం

# మాజీ ఉప ప్రధాని డా. బాబూ జగ్జీవన్ రామ్‌కు సీఎం చంద్రబాబు నివాళి

**విజయవాడ.ఏప్రిల్5,ప్రభాతవార్తప్రతినిధి:**భారత మాజీ ఉప ప్రధాని డా. బాబూ జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నివాళి అర్పించారు. తన వ్యక్తిగత కార్యాలయ ప్రాంగంలోని బాబు జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. భారతదేశ స్వాతంత్ర్య ఉద్యమంలోనూ... స్వరాజ్యం వచ్చాక ఆధునిక భారత దేశ నిర్మాణంలోనూ స్ఫూర్తివంతమైన సేవలు అందించారని కొనియాడారు. ఈ మేరకు సోషల్ మాధ్యమంలో సీఎం చంద్రబాబు ఓ ట్వీట్ చేశారు. తన జీవితమంతా సమసమాజ స్థాపన కోసం కృషిచేసిన బాబూ జగ్జీవన్ రామ్ స్ఫూర్తిగా మనందరం బడుగువర్గాల అభ్యున్నతి కోసం కృషి చేద్దామని పిలుపునిచ్చారు. జగ్జీవన్ రామ్ ఆశించిన సమాజాన్ని నిర్మిద్దామని సీఎం చంద్రబాబు తెలిపారు. భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ఆ మహనీయునికి ఘన నివాళి అర్పిస్తున్నానని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ వ్యాఖ్యానించారు. ఈ మేరకు సోషల్ మాధ్యమం ఎక్స్ వేదికగా మంత్రి నారా లోకేష్ ఓ ట్వీట్ చేశారు. దేశ స్వాతంత్ర్యం కోసం, సామాజిక సమానత్వం కోసం పోరాడిన ఆదర్శనేత జగ్జీవన్ రామ్ అని కొనియాడారు. దేశానికి ఆయన చేసిన సేవలు నిరుపమానవని అభివర్ణించారు. దళితుల అభ్యున్నతికి జగ్గీవన్ రామ్ ఎనలేని కృషిచేశారని ఉద్ఘాటించారు. ఆయన ఆశయ సాధన కోసం ప్రతిఒక్కరం కృషిచేద్దామని నారా లోకేష్ పేర్కొన్నారు.

# తిరుమల సమాచారం

## వెంకన్న ఆలయంలో నేడు శ్రీరామనవమి ఆస్థానం



**తిరుమల,ఏప్రిల్ 5ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగవైకుంఠం తిరుమలలో ఆదివారం శ్రీరామనవమి ఆస్థానం శాస్త్రోక్తంగా జరగనుంది. ఉదయం 9గంటల నుండి 11గంటల వరకు రంగనాయకుల మండపంలో శ్రీసీతాలక్ష్మణ ఆంజనేయ సమేత శ్రీరామచంద్రమూర్తి ఉత్స వర్లకు స్నపన తిరుమంజనం నిర్వహిస్తారు. సాయంత్రం6.30గంటల నుండి 8గంటలవరకు హనుమంతవాహనసేవ ఊరేగిస్తారు. ఆ తరువాత రాత్రి 9గంటల నుంచి 10గంటలవరకు బంగారువాకిలిలో శ్రీరామనవమి ఆస్థానం జరుగుతుంది. ఈ సందర్భంగా నేటి సాయంత్రం సహస్రదీపాలంకారసేవ రద్దయ్యింది. త్రేతాయుగంలో సాక్షాత్తు శ్రీరామచంద్రమూర్తి కలియుగంలో శ్రీవేంకటేశ్వరునిగా ఆవిర్భవించారనే పురాణగ్రంధాల ఆధారంగా తిరుమలలో శ్రీరామనవమి ఆస్థానం శాస్త్రోక్తంగా జరిపించడం ఆనవాయితీగా వస్తోంది. నేడు విఐపి బ్రేక్ దర్శనాలు రద్దయ్యాయి.

ఇన్‌ల్యాండ్ వాటర్‌వేస్ అథారిటీ ఆఫ్ ఇండియా
ఓడరేవులు, షిప్పింగ్ & జలమార్గాల మంత్రిత్వశాఖ, భారత ప్రభుత్వం
ఇరిగేషన్ సర్కిల్ ఆఫీస్ కాంప్లెక్స్, గవర్నర్‌పేట్, విజయవాడ, ఎన్టీఆర్ జిల్లా, ఎ.పి. పిన్: 520 002.
ఫోన్: 0866-2575123, ఇ-మెయిల్: dirvijayawada@iwai.gov.in, iwainw4@gamail.com

టెండర్ ఆహ్వానిస్తూ ప్రకటన

ఇ-టెండర్ నం: IWAI/VJA/NW-4/11/టెండర్లు/2024

ఇన్‌ల్యాండ్ వాటర్‌వేస్ అథారిటీ ఆఫ్ ఇండియా (IWAI) ప్రాజెక్ట్‌ల అమలు, పర్యవేక్షణ & పనిచేయుటకు IWAI, విజయవాడకు అవుట్‌సోర్సింగ్ ప్రాతిపదికన అవసరమైన సాంకేతిక మానవ వనరుల సరఫరా మరియు విస్తరణకు వర్క్ కాంట్రాక్ట్ కొరకు అనుభవజ్ఞులైన, ప్రఖ్యాత మ్యాన్‌పవర్ సప్లై ఏజెన్సీల నుండి ఆన్‌లైన్ బిడ్లు/టెండర్లను ఆహ్వానిస్తుంది. వివరాలు మరియు టెండర్ డాక్యుమెంట్‌ను మా వెబ్‌సైట్ 'www.iwai.nic.in' మరియు CPPP పోర్టల్ 'https://eprocure.gov.in/eprocure/app' నుండి 03.04.2025 నుండి 16.04.2025 వరకు డౌన్‌లోడ్ చేసుకోవచ్చును. ఆన్‌లైన్ బిడ్‌ల సమర్పణకు చివరి తేదీ: 16.04.2025 15.00 గంటల వరకు మరియు టెండర్ తెరచు తేది: 17.04.2025న 15.30 గంటలకు. ఆన్‌లైన్ బిడ్‌లు https://eprocure.gov.in/eprocure/app ద్వారా సమర్పించవలెను.

డైరెక్టర్

# ఆర్ట్‌గ్యాలరీ విజేతలకు బహుమతి ప్రదానం



**విజయవాడ, ఏప్రిల్ 5, ప్రభాతవార్త :** విజయవాడ ఐటిఐ కాలేజ్, స్కూల్‌ఆఫ్ ప్లానింగ్ అండ్ ఆర్కిటెక్చర్ ఆవరణలో ఇండియా ఆర్ట్ వన్‌డే వర్క్‌షాపులో పాల్గొన్న విజేతలకు శనివారం బహుమతి ప్రధానోత్సవం చేశారు. డ్రీం వర్క్ ఆర్ట్‌గ్యాలరీ, విజయవాడ స్కూల్‌ఆఫ్ ఆర్కిటెక్చర్ , ఏపి ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్ సంయుక్తంగా ఈ ప్రదర్శన వర్క్‌షాప్ నిర్వహించారు. రాష్ట్రం నలుమూలల నుండి, మరియు ఇతర రాష్ట్రాల నుండి 300 మంది కళాకారులు, 2,500 మంది పిల్లలు పాల్గొన్నారు. కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా స్కూల్‌ఆఫ్ ప్లానింగ్ అండ్ ఆర్కిటెక్చర్ డైరెక్టర్ కొండ రమేష్, బిబిఏ ప్రెసిడెంట్ భాషా, కళారత్న జయన్న, నగర ప్రముఖులు పాల్గొన్నారు.

# అమరావతిలో ప్రైవేట్ సంస్థలతో స్థిరాస్తి ప్రాజెక్టుల అభివృద్ధి

**విజయవాడ ఏప్రిల్ 05 ప్రభాతవార్త ప్రతినిధి:** రాజధాని అమరావతిలో ప్రైవేట్ సంస్థల ద్వారా రియల్ ఎస్టేట్ ప్రాజెక్టులను అభివృద్ధి చేసే విషయాన్ని ప్రభుత్వం పరిశీలిస్తోంది. రాజధానిలో భూములు కేటాయిస్తే రియల్ ఎస్టేట్ ప్రాజెక్టులు చేపట్టేందుకు సిద్ధమని ఇప్పటికే నరెడ్కో ప్రకటించింది. ఇందులో భాగంగా పురపాలక పట్టణాభివృద్ధిశాఖ మంత్రి నారాయణ, సీఆర్‌డీఏ కమిషనర్ కన్నబాబు, పురపాలకశాఖ కమిషనర్ సంపత్‌కుమార్ తదితరులు శుక్రవారం బెంగళూరులో పర్యటించారు. స్థిరాస్తి వ్యాపార రంగం అభివృద్ధి కోసం కర్ణాటక ప్రభుత్వం అమలు చేస్తున్న విధానాలను పరిశీలించారు. అక్కడి ప్రముఖ రియల్ ఎస్టేట్ అసోసియేషన్ల ప్రతినిధులు , స్థిరాస్తి వ్యాపారులతోనూ మంత్రి సమావేశమయ్యారు. పలు రియల్ ఎస్టేట్ ప్రాజెక్టులను పరిశీలించారు. అమరావతిలో ప్రైవేట్ సంస్థల ఆధ్వర్యంలో రియల్ ఎస్టేట్ ప్రాజెక్టుల అభివృద్ధికి సంబంధించి మరింత అధ్యయనం తర్వాత ప్రభుత్వం అధికారికంగా వెల్లడించే అవకాశం ఉంది.

# అయిదేళ్ల చిన్నారిపై 15 ఏళ్ల బాలుడు అత్యాచారం - పోక్సో కేసు నమోదు

**లక్కవరపుకోట, ఏప్రిల్ 5 ప్రభాతవార్త** (ఉమ్మడి విజయనగరం జిల్లా)మండలములోని రంగరాయపురం గ్రామములో ఐదేళ్ల చిన్నారి పై15 ఏళ్ల మైనర్ బాలుడు అత్యాచారానికి పాల్పడ్డాడు. విజయనగరం డి ఎస్ పీ ఎం శ్రీనివాసరావు తెలిపిన వివరాల ప్రకారం శుక్రవారం రాత్రి ప్రక్క ఇంటిలో ఉండే మైనర్ అబ్బాయి టి వి చూసేందుకు చిన్నారి ఇంటికి 9 గంటల ప్రాంతం లో రాగా చిన్నారి తల్లి పాపని ఇంట్లో వదిలేసి ఇంటిబయట గిన్నెలు తోముకుని తిరిగి వచ్చే లోపు చిన్నారి పై బాలుడు అఘాయిత్యానికి పాల్పడ్డాడు. ఈ దృశ్యాన్ని ఇంట్లోకి వచ్చిన తల్లి చూసి శుక్రవారం రాత్రే ఎల్ కోట పోలీసులకు పిర్యాదు చేయగా కేసునమోదు చేసి దర్యాప్తు మొదలు పెట్టామని బాధిత చిన్నారిని ఎస్ కోట ప్రభుత్వ హాస్పిటల్ కి చికిత్స నిమిత్తం వేపాడ ఎస్ ఐ బి దేవి ఆధ్వర్యములో పంపించామని చిన్నారి ఆరోగ్యం నిలకడగా ఉందన్నారు. క్లూస్ టీమ్ అలాగే డాక్టర్స ఇచ్చిన రిపోర్ట్ మేరకు అత్యాచారం జరిగినట్లు ప్రాథమిక విచారణలో తేలిందని నిందితుడి పై అత్యాచారం, పోక్సో కేసు నమోదు చేశామని మైనర్ కావడం తో నిందిత బాలుడ్ని జువైనల్ కోర్టులో హాజరు పరుస్తామని అన్నారు.

బాధిత చిన్నారిని ఆర్ డి ఓ దాట్ల కీర్తి, ఎల్ కోట తహసీల్దార్ ప్రసాద్ రావు లు ఎస్ కోట ప్రభుత్వ హాస్పిటల్ కి వెళ్లి పరామర్శించారు. ప్రభుత్వం తరుపున సహాయాన్ని అందిస్తామని తెలిపారు. ఈ సమావేశం లో సి ఐ ఎల్ అప్పలనాయుడు, ఎస్ ఐ సి హెచ్ నవీన్ పడాల్ పాల్గొన్నారు.

# రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టులకు ఉచిత వైద్య శిబిరాలకు యోచన

**విజయవాడ, ఏప్రిల్ 5, ప్రభాతవార్త :** రాష్ట్రవ్యాప్తంగా 23 జిల్లాలోని జర్నలిస్టులకు ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటుకై యోచన చేస్తున్నట్లు ఈఎస్ఐ సూపరింటెండెంట్ డా వజ్రా జ్యోతి అన్నారు. శనివారం ఏపియుడబ్ల్యుజె విజయవాడ యూనిట్, ప్రెస్‌క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో విజయవాడలోని ప్రెస్‌క్లబ్‌లో జర్నలిస్టులు, నాన్ జర్నలిస్టులు, వారి కుటుంబ సభ్యులకు ఉచిత వైద్య శిబిరం నిర్వహించి మందులు అందజేశారు. ఐఎస్ఐ గుణదల ఆసుపత్రి జనరల్ మెడిసన్, సర్జికల్, గైనకాలజీ, గుండె వైద్య నిపుణులు, రమేష్, కామినేని ఆసుపత్రికి చెందిన డాక్టర్లు, అమరావతి కంటి వైద్య నిపుణులు పాల్గొని వైద్య పరీక్షలు చేశారు. ఏపియుడబ్ల్యుజె విజయవాడ అధ్యక్షుడు చావా రవి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో డా జ్యోతి మాట్లాడుతూ నామమాత్రపు చందాతో కార్మికునికి ఇఎస్ఐలో లక్ష వైద్య సదుపాయం అందిస్తున్నామన్నారు. కార్మికులు, వారి కుటుంబసభ్యులకు ఈఎస్ఐ ద్వారా అందిస్తున్న వైద్య సేవలను వివరించారు. ఈఎస్ఐ వర్తించే సంస్థలో పనిచేసే కార్మికులు, వారి కుటుంబసభ్యులు సంస్థలో చేరిన రోజు నుండి వైద్య సౌకర్యం అందుకునే అర్హత పొందుతారని, అవసరమైతే సూపర్‌స్పెషాలిటీ వైద్య సేవలందుకోవచ్చున్నారు. కార్మికులు పనిచేస్తుండగా అస్వస్తతకు, ప్రమాదాలకు గురైతే వారు చెల్లించిన చందాతో నిమిత్తం లేకుండా ఎటువంటి పరిమితులు లేకుండా వైద్య సదుపాయం కల్పిస్తామన్నారు. తమ వద్ద పనిచేసే కార్మికుల యాజమాన్యాలు ఈఎస్ఐ కార్డులు ఇవ్వాలన్నారు. చందా గోరంత అయితే కార్మికునికి లభించే భద్రత కొండంత అని ఈఎస్ఐ గుణదల డా.పూజారి రాజేష్ తెలిపారు. కార్యక్రమంలో ఐజెయు జాతీయ సమితి సభ్యులు షేక్‌బాబు, ఏపియుడబ్ల్యుజె విజయవాడ కార్యదర్శి దారం వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.


# యువతిపై దాడి ఘటన బాధాకరం

## బాధితురాలికి అండగా ఉంటాం - జిల్లా టిడిపి అధ్యక్షుడు కిమిడి నాగార్జున, ఎంపి కలిశెట్టి అప్పలనాయుడు

**గరివిడి ఏప్రిల్ 5 ప్రభాతవార్త** (ఉమ్మడి విజయనగరం జిల్లా )ప్రశాంతమైన పల్లెల్లో యువత ల పై దాడులు జరిగే విష సంస్కృతి రావడం బాధాకరమని టీడీపీ జిల్లా అధ్యక్షుడు కిమిడి నాగార్జున, విజయనగరం ఎంపీ కలశెట్టి అప్పలనాయుడు అన్నారు. శనివారం గరివిడి మండలం శివరాం గ్రామంలో కోండ్రు అఖిల అనే యువతి పై దాడి జరిగిన ఘటనపై నేతలు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. విజయనగరం లోగల ఓ ప్రయివేట్ ఆసుపత్రి లో చికిత్స పొందుతున్న బాధితురాలను వారు పరామర్శించారు. ఈ సందర్భంగా నాగార్జున, అప్పలనాయుడు మాట్లాడుతూ నిందితుడినికి కఠిన శిక్ష తప్పదని తెలిపారు. మహిళలపై దాడులు చేసే వారి పట్ల కూటమి ప్రభుత్వం ఉపేక్షి ంచబోదని స్పష్టం చేశారు.

చట్టాలు ఎంత కఠినంగా అమలవుతున్నప్పటికీ.. ఇటువంటి ఘటనలు జరగడం దురదృష్టకరమన్నారు. బాధితురాలికి మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్యులను కోరారు. ఆమెకు అన్ని విధాలా అండగా ఉంటామన్నారు. అధైర్యపడవద్దని ఆ కుటుంబానికి భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమం లో టిడిపి నేతలు సువ్వాడ వనజాక్షి , కుమిలి శ్రీనివాసరావు,గవిడి సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఉన్నతంగా ఎదిగేందుకు ప్రభుత్వ భరోసా - ప్రతిభావంతులకు ఉపకరణాలను అందించిన ముఖ్యమంత్రి



**విజయవాడ,ఏప్రిల్5,ప్రభాతవార్తప్రతినిధి:** బాబూ జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా చందర్లపాడు మండలం, ముప్పాళ్లలో శనివారం నిర్వహించిన ప్రజా వేదిక కార్యక్రమం సందర్భంగా సాంఘిక సంక్షేమ శాఖ, ఎస్సీ కార్పొరేషన్, విభిన్న ప్రతిభావంతుల శాఖ తదితర శాఖలు ఏర్పాటుచేసిన స్టాళ్లను రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సందర్శించారు. ఎస్సీ కార్పొరేషన్ సబ్సిడీతో కూడిన సెర్ప్ ఉన్నతి వడ్డీలేని రుణాల మంజూరుకు సంబంధించిన స్టాల్‌ను సందర్శించి.. మహిళలతో మాట్లాడారు. మహిళా సాధికారత దిశగా ప్రభుత్వం అమలుచేస్తున్న కార్యక్రమాలు, పథకాలను సద్వినియోగం చేసుకొని ఉన్నతంగా ఎదగాలని సూచించారు. విభిన్న ప్రతిభావంతులు, హిజ్రాలు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ద్వారా వివిధ కేటగిరీలకు చెందిన పదిమంది లబ్ధిదారులకు రూ. 3,40,200 విలువైన ఉపకరణాలు అందించారు. ఒక్కో ట్రై సైకిల్ రూ. 60 వేలు కాగా.. రూ. 1,80,000 విలువైన మూడు బ్యాటరీ ట్రైసైకిళ్లను లబ్ధిదారులకు అందజేశారు. డిగ్రీ కోర్సులు చేస్తున్న నలుగురు విభిన్న ప్రతిభావంతులకు ఒక్కొక్కటి రూ. 35 వేలు విలువైన ల్యాప్‌ట్యాప్‌లను అందజేశారు. ఒక్కొక్కటి రూ. 8,500 విలువైన రెండు వీల్‌ఛైర్‌లను లబ్ధిదారులకు అందజేశారు. అదేవిధంగా రూ. 3,200 విలువైన వినికిడి యంత్రాన్ని లబ్ధిదారునికి అందించారు.

# తెలుగు రాష్ట్రాల మీదుగా మరికొన్ని వేసవి ప్రత్యేక రైళ్లు

**గుంతకల్లు రైల్వే,ఏప్రిల్ 5,ప్రభాతవార్త** ప్రస్తుత వేసవి సీజన్‌లో ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని రైల్వే శాఖ తెలుగు రాష్ట్రాల మీదుగా మరికొన్ని వేసవి ప్రత్యేక రైలు సర్వీసులను నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. కోయంబత్తూరు నుంచి భగత్‌కి కోఠి(జోధ్‌పూర్)వెళ్లే నెంబర్ 06181ప్రత్యేక వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలు ఈనెల 10వ తేదీ నుంచి జూలై 3వరకు ప్రతి గురువారం తెల్లవారుజామున 2.30గంటలకు కోయంబత్తూరు నుంచి బయలుదేరి శనివారం ఉదయం 11-30గంటలకు భగత్‌కి కోఠి చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో భగత్‌కి కోఠి నుంచి కోయంబత్తూరు వెళ్లే నెంబర్ 06182ప్రత్యేక వీక్లీ ఎక్స్‌ప్రెస్ ఈ నెల 13నుంచి జూలై 6వ తేదీ వరకు ప్రతి ఆదివారం రాత్రి 11గంటలకు భగత్‌కి కోఠి నుంచి బయలుదేరి, బుధవారం ఉదయం 9.30గంటలకు కోయంబత్తూరు చేరుకుంటుంది. ఈ రైళ్లు మార్గమధ్యలో తెలుగు రాష్ట్రాల్లో రేణిగుంట, కడప, ఎర్రగుంట్ల, గుత్తి, డోన్, కర్నూలు సిటీ, మహబూబ్ నగర్, కాచిగూడ, కామారెడ్డి, నిజామాబాద్, ముద్ఖేడ్ స్టేషన్లతో పాటు ముఖ్యమైన స్టేషన్లలో నిలుస్తాయి. బెంగళూరు-గుల్బర్గా ప్రత్యేక రైళ్లు : బెంగళూరు నుంచి గుల్బర్గా వెళ్లే నెంబర్ 06519 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ ఈ నెల 5 నుంచి 26వ తేదీ వరకు ప్రతి శనివారం రాత్రి 9-15గంటలకు బయలుదేరి ఆదివారం ఉదయం 7-40గంటలకు గుల్బర్గా చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో గుల్బర్గా నుంచి బెంగళూరు వెళ్లే నెంబర్ 06520ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ ఈ నెల 6 నుంచి 27వరకు ప్రతి ఆదివారం ఉదయం

గుల్బర్గా నుంచి 9-35గంటలకు బయలుదేరి అదేరోజు రాత్రి 8గంటలకు బెంగళూరు చేరుకుంటుంది.

మార్గమధ్యలో ఈ రైళ్లు యలహంక, ధర్మవరం, అనంతపురం, గుంతకల్లు, ఆదోని, మంత్రాలయం, రాయచూరు, క్రిష్ణా, యాద్గీర్, షాహ్‌బాద్ స్టేషన్‌లలో నిలుస్తాయి.

# అభివృద్ధివైపు అడుగులు - భక్తులకు మెరుగైన సౌకర్యాలు, - ఎమ్మెల్సీ సోమువీర్రాజు

**తిరుమల,ఏప్రిల్ 5ప్రభాతవార్తప్రతినిధి:** కేంద్రంలోని నరేంద్రమోదీ ప్రభుత్వం, రాష్ట్రంలో చంద్రబాబునాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం సుపరిపాలన సాగిస్తున్నాయని బిజెపి ఎంఎల్‌సి సోమువీర్రాజు తెలిపారు. హిందూ ధర్మప్రచారానికి, ఆలయాల నిర్మాణానికి టిటిడి చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. అభివృద్ధివైపు రాష్ట్రం అడుగులు వేస్తోందని అన్నారు. తిరుమలలో భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడంతో భక్తులు ఆనందం వ్యక్తం చేస్తున్నారన్నారు. ప్రజల ఆకాంక్ష మేరకు పాలనసాగుతుందని తెలిపారు. రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని శ్రీవేంకటేశ్వరస్వామిని వేడుకున్నట్లు ఆయన చెప్పారు. శనివారం ఉదయం టిటిడి బోర్డు సభ్యుడు భానుప్రకాశ్‌రెడ్డి, తిరుపతి జిల్లా అధ్యక్షుడు సామంచి శ్రీనివాస్, రాష్ట్రఅధికారప్రతినిధి కోలా ఆనంద్‌తో కలసి ఆయన ఆలయంలోనికి చేరుకుని శ్రీవారిని దర్శించుకున్నారు.



# వెంకన్న ఆశీస్సులతో అంతా శుభాలు కలగాలి

## - ప్రధాని ముఖ్యకార్యదర్శి శక్తికాంత్‌దాస్

**తిరుమల,ఏప్రిల్ 5ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంక టేశ్వరస్వామి ఆశీస్సులతో మనసు సంతోషంగా ఉందని, దేశ ప్రజలందరికీ మంచి జరగాలని, అందరూ సంతోషంగా ఉండాలని ప్రధానమంత్రి ముఖ్యకార్యదర్శి శక్తికాంత్‌దాస్ ఆకాంక్షించారు. నుదుటిన తిరునామం ధరించి భక్తితో, సాంప్రదాయ దుస్తుల్లో శనివారం ఉదయం విఐపి బ్రేక్ దర్శనంలో కుటుంబంతో కలసి ఆలయంలోనికి చేరుకున్నారు. టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి ,ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం సాధరస్వాగతం పలికారు. ఆనందనిలయంలో శ్రీవారిని దర్శించుకున్నారు. వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. అదనపు ఇఒ వెంకయ్యచౌదరి శక్తికాంత్‌దాస్ కుటుంబానికి దర్శనం చేయించి తీర్థప్రసాదాలు అందజేశారు.

# తిరుమలలో ఇక గదుల పరిశుభ్రత కేటాయింపుకు ప్రత్యేక యాప్

**తిరుమల,ఏప్రిల్ 5 ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవం శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనానికి వచ్చే భక్తులకు మరింత సులభంగా దర్శనం, వసతి కల్పించేందుకు టిటిడి చర్యలు తీసుకుంటుందని టిటిడి ఇఒ జె.శ్యామలరావు తెలిపారు. తిరుమలలోని అతిధిగృహాలు, కాటేజీ గదులు పరిశుభ్రతను పెంచేందుకు సిబ్బందికి ప్రత్యేకంగా ఒక యాప్‌ను రూపొందించి. ఈ యాప్‌పై అవగాహన కల్పించి తద్వారా వచ్చే ఫిర్యాదుల ద్వారా సమస్యలను పరిష్కరించి పరిసరాలు మరింత శుభ్రంగా ఉంచుకునే వీలు కలుగుతుందన్నారు. టిటిడిలో భక్తులకు కల్పించాల్సిన సత్వర సేవలపై టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరితో కలసి ఆయన సమీక్షించారు. ప్రత్యేక ప్రవేశ దర్శనాలు, సర్వదర్శనాలు, టైమ్‌స్లాట్ దర్శనాలకు పడుతున్న సమయంపై అధ్యయనం చేయాలని ఆదేశించారు. రాత్రి వేళల్లో భక్తులకు ఇబ్బంది లేకుండా ఉచిత బస్సులను పెంచాలని సూచించారు.

# ఆద్యంతం భక్తిభావంతోనే శ్రీవారి దర్శనం

**తిరుమల,ఏప్రిల్ 5ప్రభాతవార్తప్రతినిధి:** ఆద్యంతం భక్తిభావంతోనే గడుపుతూ సాంప్రదాయదుస్తుల్లో రాష్ట్రపౌరసరఫరాల శాఖమంత్రి నాదెండ్ల మనోహర్ కుటుంబంతో కలసి ఏడుకొండల వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. శనివారం ఉదయం విఐపి బ్రేక్‌లో వైకుంఠమ్ 1క్యూకాంప్లెక్స్ మీదుగా ఆలయంలోనికి చేరుకున్నారు. ఆలయ సాంప్రదాయాలతో సాధారణరీతిలోనే మంత్రిగా శ్రీవారిని దర్శించుకుని ఆశీస్సులందుకున్నారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు. స్వామివారి దర్శనం బాగా జరిగిందని అన్నారు. శ్రీవారి దర్శనానంతరం నాదెండ్ల మనోహర్ కుటుంబంతో కలసి సామాన్యభక్తుడిగా తరిగొండ వెంగమాంబ అన్నప్రసాదం భవనానికి వెళ్ళారు. అక్కడ సామాన్యభక్తులతో కలసి ఆయన అన్నప్రసాదాలు స్వీకరించారు. టిటిడి తీసుకువచ్చినమార్పులతో నాణ్యతగా, రుచిగా అన్నప్రసాదం ఉండటం అభినందనీయమని తెలిపారు.

# వెంకన్న ఆశీస్సులతో అంతా శుభాలు కలగాలి

**తిరుమల,ఏప్రిల్ 5ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో అందరూ సంతోషంగా ఉండాలని పలువురు ప్రముఖులు ఆకాంక్షించారు. శనివారం ఉదయం విఐపి బ్రేక్ దర్శనంలో హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ రవి, ఎంపి రఘునందనరావు, సుప్రభాతసేవలో సినీ దర్శకుడు నాగఅశ్విన్ కుటుంబంతో కలసి ఆలయంలోనికి చేరుకున్నారు. దేవదేవుడిని దర్శించుకున్నారు. కానుకలు సమర్పించారు. ఆలయ అధికారులు వీరికి దర్శనం చేయించి తీర్థప్రసాదాలు అందజేశారు.

దక్షిణ మధ్య రైల్వే
Follow us on @SCRailwayindia
మా వెబ్‌సైట్ www.scr.indianrailways.gov.in
పై ద.మ. రైల్వే యొక్క టెండరు ప్రకటనల వివరాలను చూడవచ్చును.

ఇ-టెండర్ ఆహ్వానిస్తూ ప్రకటన (https://ireps.gov.in ద్వారా) PUB/0345

చీఫ్ ఎలక్ట్రికల్ ఇంజనీర్, కన్‌స్ట్రక్షన్, దక్షిణ మధ్య రైల్వే, సికింద్రాబాద్, రెండు ప్యాకెట్ల టెండరింగ్ విధానంలో కింది పనుల కోసం భారత రాష్ట్రపతి తరపున ఇ-టెండర్‌ను ఆహ్వానిస్తున్నారు.

క్ర.సం.: 1, నిట్ నెం: E29CTrDSC_01-2025-26 తేది: 02.04.2025, పని పేరు: టెండర్ నెం.E29CTrDSC_01-2025-26 తేది: 02.04.2025. దక్షిణ మధ్య రైల్వే క్రింద సికిందరాబాద్ డివిజన్‌లో కాజీపేట-కొండపల్లి సెక్షన్ మధ్య ట్రిప్లింగ్ ప్రతిపాదిత డోర్నకల్ యార్డులో ప్రస్తుత OHE కు మార్పుతో సహా L.T సప్లై ట్రాన్స్‌ఫార్మర్ స్టేషన్లు, 150/107చ.మిమీ కాంటాక్ట్ వైర్ మరియు 65 చ.మిమీ క్యాటెనరీ వైర్‌తో A.C. ట్రాక్షన్ ఓవర్ హెడ్ పరికరం, సింగిల్ ఫేజ్, 2x25 kV, 50 Hz, యొక్క డిజైన్, సరఫరా, స్థాపన. పరీక్షించుట మరియు కమిషనింగ్. వివరాలు: అంచనా ధర : రూ. 13,88,88,072.05/-, బయానా/బిడ్ సెక్యూరిటీ : రూ. 8,44,500.00/-. డాక్యుమెంట్ ధర: ఆన్‌లైన్‌లో టెండర్ డాక్యుమెంట్ ఉచితంగా డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. పూర్తి చేయు కాలం : 09 నెలలు, ముగింపు తేది: 02.05.2025, 15.00 గంటలకు.

1) బిడ్ డాక్యుమెంట్ మరియు ఇతర వివరాల కోసం, దయచేసి http://ireps.gov.in వెబ్‌సైట్‌కి లాగిన్ చేయండి.

2) బిడ్డర్ http://ireps.gov.in లాగిన్ ద్వారా బిడ్ సెక్యూరిటీ ఏర్పాటు లేదా షెడ్యూల్డ్ కమర్షియల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నుండి బ్యాంక్ గ్యారెంటీ బాండ్‌ను సమర్పించాలి. బ్యాంక్ గ్యారెంటీ బాండ్ అనుబంధం-VII ప్రకారం మరియు బిడ్ చెల్లుబాటు వ్యవధి కంటే 90 రోజుల పాటు చెల్లుబాటు అవుతుంది. డిమాండ్ డ్రాఫ్ట్, బ్యాంకర్స్ చెక్, డిపాజిట్ రసీదులు, FDR మొదలైన వాటి ద్వారా మాన్యువల్ చెల్లింపు అనుమతించబడదు.

3) టెండర్ సమర్పణ వ్యవధిలో టెండరుదారు వారి ఆఫర్‌లను ఆన్‌లైన్‌లో సమర్పించవచ్చు. ఇది టెండర్ ముగిసే పదిహేను రోజుల వ్యవధిలో.

4) టెండర్ సమర్పణ వ్యవధి ప్రారంభమయ్యే తేదీ వరకు ఏదైనా సవరణ (ఆన్‌లైన్‌లో మాత్రమే జారీ చేయబడుతుంది) కోసం టెండరుదారు గమనించాలి.

డిప్యూటీ చీఫ్ ఎలక్ట్రికల్ ఇంజనీర్-I/Con/సికింద్రాబాద్.

ఇ-టెండర్ నోటీసు నం. 40-Dy.CE/GS/GNT కి సవరణ PUB/0346

దిగువ సంతకందారు క్రింద పేర్కొన్న పని కోసం 07.04.2025, 15.30 గంటల వరకు ఆహ్వానిస్తూ చేసిన ఇ-టెండర్‌లు ఇక్కడ రద్దు చేయబడ్డాయి.

క్ర.సం. 1, టెండర్ ID : 79, సెక్షన్: DY.CE/GS/GNT, పని వివరణ : గుంటూరు డివిజన్ : వేమూరు (VMU) గూడ్స్ షెడ్ వద్ద సౌకర్యాల అభివృద్ధి.

ఇ-పోర్టల్ www.ireps.gov.inలో సవరణ అప్‌లోడ్ చేయబడింది.

డిప్యూటీ చీఫ్ ఇంజనీర్, గతిశక్తి, గుంటూరు.

టెండరు నం. GTL-EM-01-2025-26 తేది: 04.04.2025 PUB/0347

భారత రాష్ట్రపతి తరపున సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్/మెయింటెనెన్స్/ గుంతకల్ వారు కింది పనుల కోసం ఇ-టెండర్లను ఆహ్వానిస్తున్నారు.

టెండర్ నంబర్ : GTL-EM-01-2025-26, పనిపేరు : గుంతకల్ డివిజన్: డివిజన్‌లో సామర్థ్యంలేని నాన్-స్టార్ రేటింగ్ ఉన్న ఓవరేజ్ ఎయిర్ కండీషనర్ల స్థానంలో స్టార్ రేటెడ్ ఇన్వర్టర్ ఎయిర్ కండీషనర్ల ఏర్పాటు. సుమారు విలువ : రూ.92,49,517.60/-.

ముగింపు తేదీ మరియు సమయం : 25.04.2025, 15.00 గంటలకు.

ఇతర వివరాలు మరియు టెండర్ బిడ్డింగ్ కోసం http://www.ireps.gov.inకు లాగిన్ చేయండి. టెండర్ యొక్క సవరణ ఏదైనా ఉంటే ఆన్‌లైన్‌లో మాత్రమే జారీ చేయబడుతుంది. టెండర్ డాక్యుమెంట్‌ను టెండరుదారులు http://www.ireps.gov.in నుండి ఉచితంగా డౌన్‌లోడ్ చేసుకోవచ్చును.

గమనిక: ఈ ఇ-టెండర్‌లో పాల్గొనడానికి/బిడ్ చేయడానికి, టెండరుదారు చెల్లుబాటు అయ్యే DSC (డిజిటల్ సిగ్నేచర్ సర్టిఫికేట్)ను కలిగి ఉండాలి.

సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్, మెయింటెనెన్స్, గుంతకల్.

A0435

తదుపరి టెండరు నిబంధనలు /వివరములు మరియు టెండరు డాక్యుమెంట్ల డౌన్‌లోడింగ్‌కు, దయచేసి వెబ్‌సైట్లు http://www.ireps.gov.in లేదా www.scr.indianrailways.gov.in చూడవచ్చును.

# ముందుకు సాగని ఎస్‌ఎల్‌బిసి టన్నెల్ పనులు

**నెలవెట్ల సతీష్‌కుమార్ రెడ్డి**

శ్రీశైలం ఎడమ గట్టు కాలువ (ఎస్‌ఎల్‌బిసి) సొరంగ మార్గంలో జరిగిన ప్రమాదంలో ఎనిమిది మంది చిక్కుకుపోయారు. వీరిని రక్షించేందుకు ప్రభుత్వం అన్ని విధాలా ప్రయత్నాలు చేస్తున్న సంగతితెలిసిందే. ఇప్పటికి రెండు మృతదేహాలను బయటకు తీసి వారి సొంత గ్రామాలకు పంపించారు. బాధిత కుటుంబ సభ్యులకు రూ.25లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా కూడా పంపించారు. కేంద్ర రాష్ట్ర,ప్రత్యేక బలగాలను కూడా రంగంలోకిదింపి రెస్క్యూ చర్యలను ముమ్మరంచేసింది. అయితే వీరిజాడను పట్టుకోవటం అతిపెద్ద సవాల్‌గామారింది. సొరంగం లోపల నీళ్లు, బురద పేరుకుపోవటంతో ప్రమాదం జరిగిన ప్రాంతానికి చేరుకోవడం అత్యంత క్లిష్టంగా మారిందని చెప్పవచ్చు. ఎస్‌ఎల్‌బిసి ప్రమాద ఘటనతో ఈ ప్రాజెక్ట్‌పై దేశవ్యాప్తంగా చర్చ మొదలైంది. దశాబ్దాలు గడుస్తున్నాప్రాజెక్ట్ పనులు మాత్రం పూర్తి కావటం లేదు. అసలు ఈ ప్రాజెక్ట్ స్వరూపం ఏంటి? సొరంగం అవసరం ఎందుకు? లాంటి అంశాలను ఒకసారి తెలుసుకుందాం.. ఎస్‌ఎల్‌బీసీ ( శ్రీశైలం ఎడమగట్టు బ్రాంచ్ కెనాల్ ప్రాజెక్టు) తెలంగాణలోని పెండింగ్ ప్రాజెక్టుల్లో ఒకటి, ఈప్రాజెక్ట్ పూర్తి కోసం20ఏళ్లుగా ఎదురు చూపులు తప్పడం లేదు. ఉమ్మడి నల్గొండ జిల్లాకు సాగునీరు అందించాలన్న లక్ష్యంతో ఈ ప్రాజెక్ట్‌కు శ్రీకారం చుట్టారు. శ్రీశైలం బ్యాక్ వాటర్‌ను వినియోగించుకుని నల్గొండ జిల్లాలో ప్రధానంగా దేవరకొండ, మునుగోడు నియోజకవర్గాలకు సాగు నీటిని, ఫ్లోరైడ్ పీడిత ప్రాంతాలకు తాగునీటి అందించేందుకు శ్రీశైలం ఎడమగట్టు బ్రాంచ్ కెనాల్ (ఎస్.ఎల్.బి.సి) ప్రాజెక్ట్‌ను తీసుకొచ్చారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో 2004లో వైఎస్ రాజశేఖర్ రెడ్డి సీఎంగా బాధ్యతలు చేపట్టాక మొదలైన సాగు నీటి ప్రాజెక్టుల జలయజ్ఞంలో భాగంగా ఎస్‌ఎల్‌బిసి కార్యరూపం దాల్చింది. మూడులక్షల ఎకరాలకు సాగునీటిని అందించే లక్ష్యంతో సుమారు రెండువేలకోట్ల అంచనాతో2007లో పనులు మొదలయ్యాయి. అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆమోదంఇచ్చింది. ప్రాజెక్టుకు అప్పటి సీఎంవై.ఎస్. రాజశేఖర్ రెడ్డి శంకుస్థాపన చేయగా 2007లో నిర్మాణపనులు ప్రారంభమయ్యాయి. నిర్ణీత గడువు మేరకు ప్రాజెక్టు పనులు మొదలయ్యాక నాలుగేళ్లకు పూర్తికావాల్సి ఉండాలి. కానీ ఇప్పటికీ పనులు మాత్రం పూర్తి కాలేదు. ఈ ప్రాజెక్టులో 43.93 కిలోమీటర్ల సొరంగం (టన్నెల్)మార్గం నిర్మించడంకీలకమైనది. టన్నెల్ బోరింగ్ మిషన్ (టీబీఎం)తో నిర్మాణ సంస్థ పనులు చేపట్టింది. రెండు చోట్ల సొరంగాలు, హెడ్ రెగ్యులేటర్,రెండు లింక్ కెనాల్స్, బ్యాలెన్సింగ్ రిజర్వాయర్లు సహా మరికొన్ని పనులు ప్రాజెక్టులో భాగంగా చేయాల్సి ఉంది. ఈ ప్రాజెక్టులో కాల్వలు తవ్వాల్సిన ప్రాంతమంతా నల్లమల రిజర్వ్ అటవీ ప్రాంతంలో ఉండడంతో ప్రాజెక్టు పట్టాలు ఎక్కడానికి ప్రతిబంధకంగా మారింది. దీంతో సొరంగ మార్గాల నిర్మాణాలకు



కార్యాచరణ రూపొందించారు. శ్రీశైలం బ్యాక్ వాటర్ నుంచి సొరంగం ద్వారా నీటిని తీసుకుని నల్గొండ జిల్లా పరిధిలోని చందంపేట మండలం తెల్దేవర్ పల్లి వద్ద నీటిని బయటకు పోయడానికి మొత్తంగా సుమారు 44కిలోమీటర్ల మేర సొరంగం తవ్వాల్సిన అవసరం ఏర్పడింది. శ్రీశైలం వైపు ఇన్‌లెట్ 13.9కి.మీ నిడివిలో నల్గొండ జిల్లా చందంపేట మండలంలో ఔట్ లెట్‌కు 20.4 కిమీటర్ల నిడివిలో సొరంగాలు తవ్వాలి. దీనికికోసం కోట్లాది రూపాయలను ప్రభుత్వం వెచ్చింది.టన్నెల్ బోర్ మిషన్ (టీబీఎం)ను తెప్పించింది. ఇది రెండు సార్లు శ్రీశైలానికి భారీ వరదలు వచ్చిన సమయంలో నీటిలో మునిగిపోయి మర్మమతులకు గురైంది. ఎస్.ఎల్.బి.సి ప్రాజెక్టును రూ.1925 కోట్ల అంచనాతో మొదలు పెడితే అదిప్పుడు రూ.4 వేలకోట్లను దాటిపోయింది. ఈప్రాజెక్ట్ పూర్తికోసంమరో 2వేల కోట్ల వరకు నిధులు అవసరమవుతాయి. ఏళ్లతరబడిగా టన్నెల్ పనులు జరుగుతుండటంతో సమస్యలు పెరగటమే కాకుండా బడ్జెట్ పెరుగుతూ వచ్చింది. ప్రస్తుతం రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ఈ ప్రాజెక్ట్ పై ప్రత్యేకంగా దృష్టి పెట్టింది. 2026 జూన్ లోపు పూర్తిచేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. జిల్లా మంత్రులతోపాటు సీఎం రేవంత్‌రెడ్డి పలుమార్లు సమీక్షలు నిర్వహించారు. దాదాపు మూడేళ్ల విరామం తర్వాత ఈ మధ్యనే పనులు మొదలైనట్లుగా నీటి పారుదలశాఖ అధికారులు చెబుతున్నారు.అంతలోనే టన్నెల్ ప్రమాదంజరిగింది. తెలంగాణలో సుదీర్ఘకాలంగా నిర్మాణం జరుగుతున్న ప్రాజెక్టుగా ఎస్‌ఎల్‌బీసీ టన్నెల్ ప్రాజెక్టును చెప్పుకోవచ్చు. దీని నిర్మాణానికి సుమారు 42 ఏళ్ల కిందట ఆలోచన మొదలుకాగా, 20 ఏళ్ల కిందట నిధుల ఆమోదంతో పనులు కొనసాగుతూ వస్తున్నాయి. దాదాపు 44 కిలోమీటర్ల మేర ఎందుకు సొరంగం తవ్వుతున్నారు. టన్నెల్ బోరింగ్ మిషన్ (టీబీఎం)తో నిర్మాణ సంస్థ పనులు చేపట్టింది. రెండుచోట్ల సొరంగాలు, హెడ్ రెగ్యులేటర్, రెండు లింక్ కెనాల్స్, బ్యాలెన్సింగ్ రిజర్వాయర్లు సహా మరికొన్ని పనులు ప్రాజెక్టులో భాగంగా చేయాల్సి ఉంది. శ్రీశైలం ప్రాజెక్టు ఎగువన మొదటి సొరంగం (టన్నెల్1) 9.2 మీటర్ల వ్యాసంతో 43.93 కిలోమీటర్లు నిర్మించాల్సి ఉండగా 34.37 కిలోమీటర్లు పూర్తయినట్లుగా నీటిపారుదల శాఖ ప్రకటించింది. దీనికి సంబంధించి రెండు వైపుల నుంచి అంటే ఇన్‌లెట్, అవుట్‌లెట్ వైపు నుంచి పనులు చేసుకుంటూ వచ్చారు. నాగర్‌కర్నూలు జిల్లాలోని అమ్రాబాద్ మండలం దోమలపెంట వద్ద పనులు చేపట్టి అచ్చంపేట మండలం మన్నెవారి పల్లి వద్ద టన్నెల్ పనులు పూర్తి చేయాల్సి ఉంది. ఇంకా 9.56 కిలోమీటర్ల టన్నెల్ నిర్మించాల్సి ఉంది. మరో సొరంగం (టన్నెల్ 2) 8.75 మీటర్ల వ్యాసంతో 7.13 కిలోమీటర్ల నిర్మాణం పూర్తయ్యింది. ఇది నల్లగొండ జిల్లా చందంపేట మండల తెల్‌దేవరపల్లి నుంచి నేరెడుగొమ్మ వరకు ఉంది. డిండి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్, పెండ్లిపాకాల, ఉదయ సముద్రం రిజర్వాయర్ నిర్మించాల్సి ఉంది. ఈ ఎస్‌ఎల్‌బీసీ టన్నెల్ ప్రాజెక్టు ద్వారా సుమా రు 30 టీఎంసీల నీటిని కృష్ణానది నుంచి తరలించాలనేది ప్రణాళిక. దీనిద్వారా నల్లగొండ,సూర్యాపేట, యాదాద్రి భువ నగిరి జిల్లాలోని నాలుగు లక్షలఎకరాలకు సాగునీరు అందిం చాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. అలాగే హైదరాబాద్ తాగునీటి అవసరాలకు నీటిని తరలించాలని నిర్ణయించారు. 2010 నాటికే పనులు పూర్తికావాల్సి ఉండగా, కొనసాగుతూ వచ్చాయి. ఈ విషయంపై తెలంగాణ జల సాధన సమితి కన్వీనర్ నైనాల గోవర్ధన్ బీబీసీతో మాట్లాడారు. ఈ ప్రాజెక్టు ఉమ్మడి ఏపీలోనే 52 శాతం పనులుపూర్తయ్యాయి. ఆ తర్వాత గత పదిన్నరేళ్లలో 23శాతం పనులు అయ్యాయని చెప్పారు. ఈప్రాజెక్టు నుంచి నీటిని తరలించే ప్రాంతం పూర్తిగా నల్లమల అటవీ ప్రాంతం. పర్యావరణ నిబంధనల మేరకు ఓపెన్ కాలువ తవ్వి పనులు చేయాలంటే కష్టమైనపని. అనుమతులు లభించే పరిస్థితిలేదని నీటిపారుదల నిపుణులు చెబుతున్నారు. దీనికితోడు గ్రావిటీ దృష్ట్యా కూడా టన్నెల్ ద్వారా నీటిని తరలించాలనేది ఎన్నో ఏళ్లనుంచి ఉన్న ప్రతి పాదన. ఈ ప్రాజెక్టు ప్రతిపాదిత రూట్లో వన్యప్రాణి సంరక్షణ కేంద్రంఉంది. దీనివల్ల అటవీ,వన్యప్రాణి సంరక్షణ కేంద్రానికి ఎలాంటి ఆటంకం లేకుండా పనులుచేసుకోవచ్చని కేంద్ర పర్యా వరణశాఖ గతంలో అనుమతులు ఇచ్చింది. రక్షిత అటవీ ప్రాంతంకావడంతో మొదట్లో ప్రతిపాదించినప్పటి నుంచికూడా సొరంగం ద్వారానే నీటిని తరలించాలనే ప్రణాళిక ఉంది. 40 సంవత్సరాల కిందటే బీజం ఈ శ్రీశైలం ఎడమగట్టు కాలువ టన్నెల్‌కు దాదాపు నాలుగు దశాబ్దాల కిందటే బీజం పడింది. ఇప్పటివరకు ఆరుసార్లు ప్రాజెక్టు పూర్తికి గడువులు పొడిగించు కుంటూవచ్చారు. ప్రస్తుతం 2026 జూన్ లోపు పూర్తి చేయా లనేది లక్ష్యంగా ముందుకు సాగుతున్నారు. ఇన్‌లెట్ వైపు టన్నెల్ నుంచి పెద్దఎత్తున సీపేజీ (ఊట) వస్తుండటంతో పనులు చేపట్టడం ఇబ్బందికరంగా మారినట్లు అధికారులు చెబుతున్నారు. డీవాటరింగ్, డీ సిల్టింగ్ చేసుకుంటూ పనులు చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. ప్రాజెక్టులో సీపేజీని నియంత్రించడం చాలా కష్టంతో కూడుకున్నది. ముఖ్యంగా శ్రీశైలం ప్రాజెక్టు సమీపంలో జరుగుతున్న పనుల్లో ఊట భారీగా ఉంటుంది. ఆ నీటిని తోడిపోస్తూ పనులు చేయడం సవాలుగా మారింది. ●

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రాజెక్టు అంచనా మరోసారి కూడా పెంచింది. 2017లో రూ. 3,152 కోట్లకు అంచనా వ్యయం పెరగగా.. దాన్నిరూ.4,637 కోట్లకు పెంచింది కాంగ్రెస్ ప్రభుత్వం. నీటి పారుదల శాఖ ఇంజినీర్ ఇన్ చీఫ్ (ఈఎన్సీ)అనిల్ కుమార్ సారథ్యంలో ప్రభుత్వం ఓ కమిటీవేసింది. తిరిగిప్రాజెక్టు (సొరంగం) పనులు ప్రారంభించాలంటే సీపేజీ నివారణ, బోరింగ్ మెషిన్ బేరింగులు ఏర్పాటు చేయాల్సి ఉందని కమిటీ భావించింది. ఇందుకు ముందస్తుగా రూ.50కోట్లను నిర్మాణ సంస్థకు కేటాయించేందుకు ప్రతిపాదించింది. ఈ మేరకు నిరుడు ప్రభుత్వం నిధులు విడుదలచేసింది. అలాగే 2024-25 బడ్జెట్‌లో రూ.800కోట్లు ప్రభుత్వంకేటాయించింది. రెండేళ్లలో పూర్తి చేసేలా చర్యలు చేస్తామని నిరుడు జులైలో నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రకటించారు. ప్రస్తుతం నెలకు 300మీటర్ల చొప్పున టన్నెల్ తవ్వాలనేది నిర్మాణ సంస్థ ప్రణాళిక.దానికి తగ్గట్టుగా రెండు, రెండున్నరేళ్లలో ప్రాజెక్టు పూర్తవుతుందని ఇటీవల మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రకటించారు. ఎస్‌ఎల్‌బీసీ టన్నెల్‌లో దోమల పెంట వద్ద జరిగిన ప్రమాదంలో చిక్కుకున్న వారిని వెలికితీయడానికి కేంద్ర, రాష్ట్ర విపత్తు బృందాలతో పాటు ఆర్మీ,నేవీ,సింగరేణి,కేంద్ర ప్రభుత్వ రహదారుల విభాగం, జేపీ, నవయుగలకు చెందిన ఉన్నతాధికారుల బృందం సహాయక చర్యల్లోపాల్గొంటున్నారు. వీరితో పాటు 14మంది ర్యాట మైనర్స్‌ల సేవలను ముమ్మరంగా ఉపయోగిస్తున్నారు. వీరితో పాటు, టన్నెల్‌లో ఉన్నవారి ఆచూకి తెలుసుకునేందుకు స్నిప్పర్ డాగ్స్‌లను కూడా రప్పించారు. ఇప్పటికే డ్యామేజి అయిన కన్వేయర్ బెల్ట్‌కు మరమ్మత్తులు చేప ట్టారు.టన్నెల్‌లో చిక్కుకున్న వారిని వెలికితీ యడానికి అన్ని ప్రయత్నాలను చేస్తున్నట్టు సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించారు. సహాయక చర్యలను మరింత వేగవంతం చేయాలని ఆదేశాలిచ్చారు.

# ఈ 'న్యాయం' ఏ సిరాతో?

ఉత్తరప్రదేశ్

**ఎ.వి.వి ప్రసాద్**

ఒక వ్యక్తి నేరం చేస్తే, చేసినట్లు సాక్ష్యాధారాలతో రుజువైతే ఆ వ్యక్తిని శిక్షించాలా! లేక అతడికి చెందిన కుటుంబ సభ్యులందరిని కూడా శిక్షించాలా? ఇప్పటి సంక్షుభిత సమాజంలో ఇదో పెద్ద ధర్మ సందేహం. చట్టాలకు, న్యాయానికి అతీతంగా 'సొంత న్యాయం' అమలు చేసే ప్రభుత్వాలు, రాజకీయ నేతలు ఉన్న చోట మరింత పెద్దగా వినిపించే 'ధర్మసంకటం'. ఈ కృత్రిమ న్యాయానికి అపోహలు, ఆరోపణలే ఆధారాలు. ఇటువంటి అమానవీయ 'న్యాయా'నికేబుల్డోజర్‌న న్యాయం' అనే ముద్దుపేరు కూడా ఉంది. నేరస్తుడో కాదో తేలకుండానే ఆ ఆరోపణలకు గురైన వ్యక్తి ఇంటిని బుల్డోజర్‌తో కూల్చివేయడం ఇటీవల చాలా చోట్ల కనిపిస్తున్న దృశ్యమే. ఈ మధ్య మీడియాలో వచ్చిన ఓ ఫొటో దేశంలో సున్నిత మనస్కులందరిని ఎంతో కలచివేసింది. ఉత్తరప్రదేశ్‌లో ఆక్రమణల తొలగింపు కార్యక్రమంలో భాగంగా బుల్డోజర్లు తమ పూరిల్లు వైపు దూసుకొస్తుండగా ఓ ఎనిమిదేళ్ల బాలిక ఇంట్లోంచి తన పుస్తకాలు తీసుకొని పరుగులు పెట్టిన విడియో, చిత్రం మీడియాలో హల్‌చల్ చేసే సరికి హృదయం ఉన్నవారంతా నోళ్లు నొక్కుకున్నారు. ఇంత అన్యాయమా? అంటూ మెటికలు విరిచారు. 'తప్పు తప్పు' అంటూ చీదరించుకొన్నారు. అది ఆక్రమణో, కాదో అది తేల్చడానికి కోర్టు ఏమంటుందో, చట్టం ఏం చెబుతుందో! అన్నీ వదిలేసి బుల్డోజర్‌ను పంపించేస్తే ఎలా? ఈ ప్రశ్నే అందరి నుంచి వ్యక్తమైంది. అలాగే ఒక వ్యక్తి ఏదో నేరం చేశాడని చెప్పి అతడు ఉండే ఇంటిని బుల్డోజర్‌తో కూల్చివేయడం అదెక్కడి న్యాయం? నేరం చేసింది ఒక రైతే, ఇంటిని కూల్చివేయడం వల్ల అతడి కుటుంబ సభ్యులంతా నిలువనీడ కోల్పోతారు. అంటే నేరం ఒకరిది, శిక్ష మరో నలుగురికి అన్నమాట. ఇలా చేయమని ఏ 'క్రిమినల్ ప్రొసీజర్ కోడ్' చెబుతుంది? ఏ శిక్షా స్మృతిలో ఉంది. చెప్పనప్పుడు కొన్ని ప్రభుత్వాలు, కొందరు పోలీసులు అలా వ్యవహరిస్తే అది చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకోవడమే అనుకోవాలి కదా! ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్ రాజ్‌లో ఇళ్ల కూల్చివేతపై గత మంగళవారం (1,ఏప్రిల్) సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేస్తూ ప్రభుత్వ తీరు అమానుషమనీ, చట్టవిరుద్ధమనీ తీర్పు చెప్పింది. బాధిత కుటుంబాలకు ఆరు వారాల లోగా రూ. 10లక్షల చొప్పున పరిహారం చెల్లించాలని కూడా ఆదేశించింది. ప్రభుత్వ తీరు దిగ్భ్రాంతికి గురి చేసిందని అంటూ నివాస భవనాల కూల్చివేత ఒక ఫ్యాషన్ కాకూడదని హితవు పలికింది. బాధితులు కోర్టుకు వెళ్లి, విచారణలు జరిగి, నిజం నిరూపణ అయితే ఇలాంటి తీర్పులే వస్తాయి. కానీ కొందరు బాధితులకు న్యాయసహాయం కోరే అవకాశమైనా ఉండదు. మరి వారేం చేయాలి? బుల్డోజర్ల కింద చితికి పోవలసిందేనా? రాజకీయ నాయకుడుగా మారిన గ్యాంగ్‌స్టర్ అతీక్ అహ్మద్ ఇంటిని ప్రభుత్వం 2021లో బుల్డోజర్‌తో కూల్చివేసింది.



కూల్చివేతలు


అతడిపై వచ్చిన ఆరో పణలు న్యాయమో, అన్యాయమో చర్చించడం లేదు. అది కోర్టులు చేయవలసిన పని. కానీ ఒక లాయర్, ఒక ప్రొఫెసర్, మరో ఇద్దరు మహిళలు కూడా ఆ ఘటనలో నిర్వాసితులయ్యారు. వారికి అతీక్‌కు ఎలాంటి సంబంధం లేదు. తర్వాత అతీక్‌ను పోలీసులు ఎన్‌కౌంటర్ చేశారు. అయితే అది వేరే విషయం. బాధితులందరూ విద్యావంతులు కావడంతో సుప్రీంకోర్టు దాకా వెళ్లారు. చివరికి న్యాయం జరిగింది కానీ 'బుల్డోజర్ న్యాయం' ఆగుతుందా? అనేది మరో ధర్మసందేహం. నిజానికి ఈ బుల్డోజర్ జాడ్యం ఇప్పుడు దేశమంతా కలకలం సృష్టిస్తోంది. అధికారంలో ఉన్న రాజకీయ నాయకులకు ఎవరైనా వ్యతిరేకమైతే వారి ఇళ్ల వైపు బుల్డోజర్లు కదులుతాయనే భయం కూడా పెరిగిపోతోంది. గుజరాత్, తర్వాత ఉత్తరప్రదేశ్, ఆ తర్వాత మహారాష్ట్ర, బీహార్ ఇలా.. అనేక రాష్ట్రాలలో ఈ బుల్డోజర్ ఉదంతాలు తరచుగా వెలుగు చూస్తూనే ఉన్నాయి. యుపి సిఎం యోగి ఆదిత్యనాథ్ కైతే 'బుల్డోజర్ బాబా' అనే పేరు కూడా వచ్చేసింది. అటువంటి బాబాలు ఇప్పుడు చాలా రాష్ట్రాల్లోనే కనిపిస్తున్నారు. నేరాలకు శిక్షణా బుల్డోజర్లు ఉపయోగించడాన్ని సుప్రీంకోర్టు ఇంతకుముందు కూడా పలుమార్లు తప్పుపట్టింది. నిర్మాణరంగానికి పరిమితమైన సాధనాన్ని రాజకీయ ఆయుధంగా ప్రయోగించడం అమానుషమని సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డివై చంద్రచూడ్ కూడా గతంలో పలుమార్లు పేర్కొన్నారు.చట్టబద్ధమైన పాలన జరుగుతున్న సమాజంలో బుల్డోజర్ న్యాయం ఆమోదయోగ్యం కాదని కూడా ఆయన హితవు పలికారు. ప్రజల నివాసాల రక్షణ, భద్రతవారి ప్రాథమిక హక్కుల కిందకు వస్తాయనీ, వాటిని కూల్చివేసే అధికారం ప్రభుత్వాలకు లేదనీ, ఓ కేసువిషయంలో ఆయన తీర్పుచెప్పారు. అనుమతి ఇచ్చిన అధికారులపై కూడా చర్యలు తీసుకోవాలని ఆ తీర్పులో ఆయన చెప్పారు. ఇటు ఇలాంటి తీర్పులు, విచారణలు జరుగుతూనే ఉన్నాయి. అటు బుల్డోజర్లు కూడా కదులుతూనే ఉన్నాయి. ఢిల్లీలోని జహంగీర్ పురి, మధ్యప్రదేశ్‌లోని ఖర్గోస్, బీహార్‌లోని పాట్నా, ఇంకా మరికొన్ని చోట్ల గతంలో సంచలనాత్మక కూల్చివేత ఘటనలు వెలుగు చూశాయి. నేరానికి తగిన శిక్షవిధించడం వేరు, కక్షసాధింపు చర్యవేరు. ఈ రెండింటి మధ్య వ్యత్యాసం చాలా ఉంది. కానీ ఆ రెండూ ఒక్కటే అనుకునేలా చేయడమే బాధాకరం. సమాజంలోని వ్యక్తులకు జీవించే, నివాసం ఉండే చట్టబద్ధమైన హక్కులకు గండికొడితే అశాంతి పెరిగిపోయి అల్లర్లకు దారితీయడం అనాగరికమే కదా! పాలకులు, అధికారులు ఆలోచించాలి. మానవహక్కుల ఉల్లంఘన ఏ కోణం నుంచి చూసినా అవాంఛనీయమే. బుల్డో జర్ న్యాయానికి ఎంత త్వరగా స్వస్తి పలికితే సమాజానికి అంత మంచిదని గ్రహించాలి. ప్రజాప్రతినిధులు ప్రజలయోగక్షేమాల కోసం పనిచేయాలి గాని వారిని మరింత సంక్షోభంలోకి నెట్టివేయకూడదు కదా! ●

# పుతిన్‌తో దోస్తీకి ట్రంప్ తహతహ!

అమెరికా

**గన్ని మోహన్**

ప్రపంచ దేశాల్లో ప్రకంపనలు సృష్టిస్తూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ జాన్ ట్రంప్ సుంకాలుషురూ చేసారు. ఈక్రమంలో ఆయన మిత్ర దేశాలను సైతం వదలలేదన్నది తెలిసిందే. అసలు జనమే లేని పదికిపైగా దీవులపైనా ట్రంప్ యంత్రాంగం 10శాతం సుంకాలను ప్రకటించిందంటే ఎంతటి వాణిజ్యాపేక్ష కనిపిస్తున్నదో అర్థం అవుతుంది. ఈక్రమంలో భారత్‌పై కొంత మెతక వైఖరి చూపించినట్లు కనిపిస్తున్నా ఇతర ప్రపంచ దేశాలపై అమెరికా సుంకాలు విధించడం బహుశా ప్రపంచ చరిత్రలో ఇదే మొదటి సారేమోనని అనిపిస్తోంది. అన్నింటికంటే వింతగొలిపే అంశం ఏమిటంటే జనావాసాలులేని పది ద్వీపకల్ప దేశాలపైనా 10శాతం సుంకాలు విధించారంటే ట్రంప్ కార్యాచరణ మొత్తం ఆయన సన్నిహితుడు డోజ్ చీఫ్ ఎలాన్ మస్క్ మార్గదర్శకత్వంలోనే నడుస్తున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే కోతలతో దడపుట్టిస్తున్నమస్క్ వైఖరి రానురాను పాలనలో జోక్యం చేసుకుంటే భారీ ముప్పు తప్పదన్న సంకేతాలు ఉన్నప్పటికీ ట్రంప్ మాత్రం మస్క్ కనుసన్నల్లోనే కొనసాగుతున్నారు. అలాగే గడచిన వంద సంవత్సరాల చరిత్రలో అమెరికాను పాలించిన ఏ రిపబ్లికన్,డెమొక్రాట్ అధ్యక్షుడు కూడా ఇలాంటి సుంకాల కార్యాచరణ అమలు చేయలేదు. ఇప్పుడు అందరికీ భిన్నంగా వ్యవహరిస్తూ డొనాల్డ్ ట్రంప్ ఈసుంకాలను ప్రకటించారు. అంతే కాకుండా యేయే దేశంపై ఎంతెంత వసూలు చేస్తామన్నది కూడా టేబుల్‌ను స్వయంగా ప్రదర్శించడం గమనార్హం. అన్నింటికంటే ఆశ్చర్యం కలిగించే అంశం ఏమిటంటే శాశ్వత శత్రువుగా కొనసాగుతున్న దేశాల్లో అత్యంత కీలకమైన రష్యాపై ఈ ట్రేడ్‌వార్‌లో ఎలాంటి సుంకాలు ప్రకటించకపోవడం గమనార్హం. ట్రంప్ ప్రకటించిన జాబితాలో పుతిన్‌కు మినహాయింపు నిచ్చారు.దీనికి వైట్‌హౌస్ వర్గాలుకూడా కొత్త భాష్యం చెపుతున్నాయి. ఉక్రెయిన్ యుద్ధంపై మధ్యవర్తిత్వం వహించడం ఒకటి. మరోవైపు ఇప్పటికే రష్యాపై ఆంక్షలు కొనసాగుతున్నాయని అందువల్ల కొత్తగా విధించాల్సిన అత్యవసరం ఏమిలేదని పేర్కొంటున్నాయి. వినడానికి సర్దుబాటు ధోరణిగానే కనిపిస్తున్నా ట్రంప్ రెండోసారి ఎన్నికైనప్పటి నుంచి పుతిన్ దోస్తీ కోసం తహతహలాడిపోతున్నారన్నది సత్యం. అన్నింటికంటే భిన్నంగా ఉక్రెయిన్‌లో యుద్ధం ముగించేందుకు సిద్ధపడకపోతే రష్యా నుంచి వచ్చే చమురుపై అదనపు సుంకాలు ఉంటాయని కూడా హెచ్చరించిన ట్రంప్ అసలు రష్యా ప్రస్తావనే తీసుకురాలేదు.ఇప్పటికిప్పుడు జాబితాను చూస్తే చైనా, భారత్, జపాన్,యూరోపియన్ యూనియన్లు ఉన్నాయి. వీటితోపాటు రష్యా నుంచి కూడా కొన్ని దిగుమతులున్నాయి. బద్ధశత్రువులుగా ఉన్నప్పటికీ రష్యా నుంచి అమెరికా మరింతగాఎక్కువ వాణిజ్యం చేస్తోంది. మారిషస్ లేదా బ్రూనే దేశాలకు సైతం సుంకాలు విధించిన ట్రంప్‌రష్యాను మినహాయించడం వెనుక అంతుబట్టని రహస్యం ఏమిటన్న అంశంపై



డొనాల్డ్ ట్రంప్

ఇప్పుడు ఆయన ప్రత్యర్థులు దుర్భిణీవేసి మరీ శోధిస్తున్నారు. యుద్ధం ఎదుర్కొంటున్న ఉక్రెయిన్‌పైనా అమెరికా 10శాతం సుంకాలువిధించింది. అటువంటిది రష్యాపై ఎందుకు విధించలేదన్న వాదన ఇప్పుడు అమెరికాలోనే కాకుండా ప్రపంచ దేశాల్లో చర్చకు వచ్చింది. ఉక్రెయిన్‌తోపాటు రష్యా సమాఖ్య మాజీ దేశాలు ఉజ్బెకిస్థాన్, కజికిస్థాన్ వంటి వాటిపైనా ఈ ఆంక్షలుప్రకటించిన ట్రంప్ రష్యాను పక్కనపెట్టారు. యుద్ధం ముగించి శాంతి చర్చలకు రాకపోతే అమెరికాకు వచ్చే రష్యా దిగుమతులపై 25శాతం సుంకాలు అదనంగా విధిస్తామని హెచ్చరించారు.ఇప్పటికే ఉన్న సుంకాలకు అదనంగా ఈ సుంకాలుంటాయని కూడా చెప్పారు. అలా కాకూడదంటే నెలరోజుల లోపు రష్యా కాల్పుల విరమణకు సిద్ధం కావాలన్న షరతును కూడా విధించిన ట్రంప్ హఠాత్తుగా ఇలా మారిపోయాంరెందుకన్న ప్రశ్నలు ఇప్పుడు అన్నివర్గాలను చుట్టుముడుతున్నాయి. వాస్తవానికి ఎన్నికలైన మరుక్షణం నుంచీ ట్రంప్ పుతిన్ జపం చేయడం మనం చూస్తూనేఉన్నాం. పుతిన్‌తో తనకు మంచి సంబంధాలున్నాయని, తనకు మంచి మిత్రుడని, తాను గంటసేపుపైగా పుతిన్‌తో మాట్లాడానని ఆయనే స్వయంగా తన సోషల్ మీడియా ట్రూత్‌లో నిజాలు వెల్లడించారు. అప్పటి నుంచి సమయం సందర్భం వచ్చినపుడల్లా పుతిన్‌ను వెనకేసుకు వస్తూనే ఉన్నారు. అయితే పుతిన్ మాత్రం ఏమాత్రం బెణకలేదు. సరికదా మరికొన్ని షరతులు విధిస్తూ అల్టీమేటం ఇచ్చారు. దీనితో ట్రంప్‌కు కోపం వచ్చినా ఉక్రెయిన్ కారణంగా కొంతమెతక వైఖరితోనే కొనసాగారు. మరీవిచిత్రం ఏమిటంటే అమెరికాను తరచూ హెచ్చరిస్తూ వస్తున్న నియంత కిమ్‌జాంగ్ ఉన్ దేశం ఉత్తర కొరియా కూడా ఈ జాబితాలో లేదు. బెలారస్,క్యూబాలపై ఆంక్షలు ఉన్నప్పటికీ ప్రస్తుతం ఈ ప్రతీకార సుంకాల జాబితాలోలేవు. ఇరాన్, సిరియాల్లో మాత్రం అధిక సుంకాల వత్తిడిని ఎదుర్కొంటున్నాయి.ప్రతీకార సుంకాల పరంగా ఇరాన్‌పై పదిశాతం, సిరియాపై 40 శాతం సుంకాలు విధించినట్లు ట్రంప్‌చెప్పుకొచ్చారు. అధ్యక్ష పగ్గాలు చేపట్టక ముందు నుంచి ట్రంప్ చెపుతున్న కెనడా, మెక్సికో దేశాలపై 25 శాతం ప్రతీకార సుంకాలని ప్రకటించిన ట్రంప్ కెనడా ఇంధనంపై కొంతమేర తగ్గించారు. ముఖ్యంగా అమెరికాను ముందు నుంచీ కూడా నువ్వెంత అంటే నువ్వెంత అన్నట్లు ఢీకొంటున్న చైనాపై ప్రతీకార సుంకాల రూపంలో మొత్తం 54 శాతం విధించారు. ఇప్పటికే 20శాతం సుంకాలు ఎదుర్కొంటున్న చైనా అక్రమ ఫెంటనిల్ సరఫరా చేస్తున్నదని నిర్ధారణ కావడంతో అదనంగా 34శాతం సుంకం విధించింది. దీనితో చైనాపై అమెరికా విధించే మొత్తం ప్రతీకార సుంకం 54 శాతానికి పెరిగింది. రష్యా పట్ల పుతిన్ అనుసరిస్తున్న వైఖరిని చూస్తుంటే అధ్యక్ష ఎన్నికల్లో రష్యా ప్రమేయం ఉందన్న డెమొక్రాట్ల వాదనకు మరింత బలం చేకూర్చేదిగా ఉంది. ప్రత్యర్థుల దాడులకు ఒక్క అమెరికా అధ్యక్షుడే జవాబుదారి కాక తప్పదు. ●

# 'ట్రంపరితనం'లో కొత్త పుంతలు!

**బి.లలితానంద ప్రసాద్**

అగ్రరాజ్యం అమెరికాను అభాసుపాలు గావించడంలో టెంపర్ ట్రంపు తన రెండవ టర్మ్‌లో అనుదినం కొత్త పుంతలు తొక్కుతున్నారు. ఈరెండున్నర నెలలోనే యావత్ ప్రపంచానికి తన విరాట్ వికృతరూపం వివిధ రూపాల ప్రదర్శించారు. ఇకముందు ఎన్నెన్నో విధాల ప్రదర్శిస్తారనటంలో సందేహంలేదు.వివరణ చర్విత చరణం అవుతుంది. అయితే ప్రతిదీ ప్రపంచాన్ని అంతటినీ కకావికలు గావించేది, ప్రకంపనలు సృష్టించేది గావటం ఆయనకే ప్రత్యేకం. ఈ నడుమ ప్రతి సందర్భంలో మీడియాలో వచ్చే ఏకపక్ష వార్తలు, వ్యాఖ్యలు, సంపాదకీయాలు, కార్టూన్లు, చర్చోప చర్చలు వగైరాలు అన్ని ప్రతికూలంగానే ఉండడం గమనార్హం. అవి చాలావరకు వాస్తవాలే. వివరించాల్సిన అవసరం లేదు. అవన్నీ పచ్చినిజాలు కాబట్టి. ఇదే సందర్భంలో అనేకులు పూర్తిగా విస్మరించిన ట్రంప్ మరో పార్శ్వాన్ని కూడా తప్పక పరిగణలోకి తీసుకోవాలి. తద్వారానే నిష్పాక్షికంగా ఆయన్ని, ఆయనపాలన తీరును రాగద్వేషాలకు అతీతంగా, వాస్తవాల ప్రాతిపదికపై అంచనా వేయడానికి వీలవుతుంది. ఈ క్రమంలో ముందుగా గమనంలోకి తీసుకోవాల్సింది అతని ఎన్నికల ప్రణాళిక, వాగ్దానాలు. ప్రజాస్వామ్యంలో ఏ ఎన్నికైన నేతకైనా తొలి ప్రాధాన్యత తన పార్టీ ప్రణాళిక అమలుపరచడం. ఎన్నికలప్పుడు ఆయన ఇచ్చిన హామీలు, వాగ్దానాలు అమలుపరిచే ప్రయత్నాన్ని ఎవరైనాఎలా తప్పు పట్టగలరు?.అక్కడి ప్రజలు ఆయన్ని ఎన్నుకున్నది అందుకే కదా!.ఉదాహరణకి అక్రమ వలసదారుల తరలింపు. అందులో తప్పేముంది? అందుకు పాటించిన విధానం ఆమోద యోగ్యమైనది కాకపోవచ్చు. వీరి కారణంగా దేశీయంగా ఉద్యోగ అవకాశాలకు గండిపడి అక్కడే నిరుద్యోగుల బ్రతుకులు బజారుపాలు అవ్వడం నిజమేకదా!. వారిని ఆదుకోవాల్సిన బాధ్యత అక్కడ ప్రభుత్వ నేతగా ఆయనపై ఉంటుంది కదా!. ఆ బాధ్యత నెరవేర్చడం తప్పు ఎలా అవుతుంది?.ఇలాంటివే మిగతావి. అలాగే సుంకాలకు సంబంధించి ఏ దేశ పాలనాధినేత అయినా ముందుగా తన దేశ ప్రయోజనాలనే కదా చూసేది. ఈ ప్రక్రియలో ఎన్నికల వాగ్దానంలోనే చెప్పారు కదా! ఆయన సుంకాల గురించి తాను చేపట్టబోయే చర్యల గురించి. తన దేశీయ, విదేశీ వాణిజ్య, ఆర్థిక వ్యవస్థల్ని చక్కదిద్దుకునే, కాపాడుకోవడానికి తగిన చర్యలు గైకొనటం అందుకు సంబంధించిన విధానం నిర్ణయాలు తీసుకోవటం అన్నివైపుల నుండి ఆరోపిస్తున్నట్లు తప్పు ఎలాఅవుతుంది? ఏ దేశాన్ని ఆ దేశం తనని తాను కాపాడుకోకుంటే ఎవరు వచ్చి కాపాడతారు?. నిర్ణయాల పరిణామాలకి ప్రతిఫల సానుకూల, ప్రతికూలతలని తప్పక ఆయనతోపాటు ఆ దేశ ప్రజలు అనుభవిస్తారు.ఈ సందర్భంగా అమెరికా విదేశీ వాణిజ్యం అన్ని ఖండాల్లోని వివిధ దేశాల తోటి కలిగిన లోటు,మిగులు వస్తువులకు సంబంధించిన 2024 సంవత్సర యూఎస్ సెన్సెస్ బ్యూరో వారి గణాంకాలు దీనిని స్పష్టం చేస్తున్నాయి. ఇవి ఆయా దేశాలతో అమెరికా వాణిజ్యానికి సంబంధించిన గణాంకాలు అక్కడ వాస్తవ పరిస్థితులకు అద్దంపడతాయి. తూర్పు ఏషియా దేశాలైన చైనాతో 295 బిలియన్ డాలర్లు(బి.డా), తైవాన్తో 74 బి,డా, జపాన్తో 68 బి.డా, దక్షిణ కొరియా 66, థాయిలాండ్ 46, మలేషియా 25, ఇండోనేషియా 18, వియత్నం 123 బిలియన్ డాలర్లు. ఒక్క హాంకాంగ్ 22 బి. డాలర్లు,ఆస్ట్రేలియా 18 బిలియన్ డాలర్లు మాత్రమే మిగులు. అతి పెద్ద ప్రాంతీయ భాగస్వామ్య దేశాలతోనూ అమెరికా వాణిజ్య లోటు గణనీయమైనది. లోటులో రెండో స్థానం గల మెక్సికోతో 172, కెనడాతో 63, మధ్యప్రాచ్యం/ ఆఫ్రికా/ సౌత్ ఏషియా దేశాలైన ఇజ్రాయిల్, ఇరాక్‌తోను లోటు వాణిజ్యమే. ఒక యూఏఈతో మాత్రం 19 బిలియన్ డాలర్లమిగులు. ఇండియా 46.ఇక యూరోప్ మధ్య ఆసియా, ప్రాంతీయ భాగస్వామ్య దేశాలతో లోటు స్విట్జర్లాండ్తో 38, ఇటలీ 44, ఐర్లాండ్ 87, ఫ్రాన్స్ 16, జర్మనీ 85 బి. డా. అక్కడ ఒక్క నెదర్లాండ్తోనే 56 బి. డాలర్ల విదేశీ వాణిజ్య మిగులు. ఇంతటి తీవ్ర విదేశీ వస్తు వాణిజ్య లోటును అమెరికా తట్టుకోగలుగుతుంది అంటే కొంతమేరకైనా అక్కడి సర్వీస్ సెంటర్ ప్రాబల్యం




వలన మాత్రమే సాధ్యమవుతుంది. అయినప్పటికీ అక్కడ మొత్తం మీద 2024లో విదేశీ వాణిజ్యలోటు 918 బిలియన్ డాలర్లు. ఇలాంటి ఆర్థిక వాణిజ్య గడ్డ పరిస్థితులు సహజంగానే అక్కడ పాలకులపై వారి అధినేతపై విపరీతమైన ఒత్తిడి తెస్తాయి. పరిష్కార మార్గాలపై అన్వేషణకై నిరంతరం ప్రయత్నిస్తూనే ఉంటారు. సంక్షోభాలు, విపత్కర పరిస్థితులలో నిర్ణయాలు కఠోరంగానే ఉంటూ ఉంటాయి. ఎలాంటి పరిస్థితుల్లోనైనా, ఎంతటి అనివార్య కఠిన నిర్ణయాలు తీసుకున్నా అవి ఉభయ దేశాలలోని సామాన్య ప్రజల దీర్ఘకాల ప్రయోజనాలకు ఏమాత్రం హాని కలిగించ రాదు అనేది విస్మరించకూడదు. అసలు లోటు అంటేనే ఆ దేశీయులు విదేశీయుల వాస్తు సామాగ్రివిశేషంగా కొంటున్నారని. ప్రపంచంలో ఎక్కడ ఏ యుద్ధం ప్రారంభమైనా, జరిగినా,జరుగుతున్నా అందుకు ప్రత్యక్ష పరోక్షహస్తం అమెరికాదే అనేది బహిరంగ రహస్యం. అసలు అక్కడపాలన సాగించేది వెపన్స్‌లాబీ అంటుంటారు. పరస్పర యుద్ధాల్లో ఇరుపక్షాలకు ఆయుధాల సామాగ్రి సరఫరాచేసి తమ పబ్బం గడుపుకుంటూ తమాషాలు చూసే నైజం ఆ దేశానికి అనాదిగా వెన్నతో పెట్టిన విద్య. అయినప్పటికీ ఇంత చరిత్ర కలిగి తన ఎన్నికల సందర్భంగా దీర్ఘకాలంగా కొనసాగుతున్న రష్యా, ఉక్రెయిన్ల మధ్య యుద్ధం తానుఎన్నికైన 24 గంటల లోపల ఆపుతాను అనటం ఎవరైనా ఊహించగలరా?. అలా అనడం, అన గలగటం ఒక్క ట్రంప్కేసాధ్యం. అందుకు తన వంతు ప్రయత్నాలు చేస్తూనే ఉన్నాడు. అవి ఎంతవరకు సఫలీకృతం అవుతాయనేది వేరే విషయం. యుద్ధాలు సమసిపోవాలని శాంతి వెల్లివిరియాలని ఆశించటం ఆ దేశపు అనాదిగా గల తాత్విక పునాదులు ఎరిగిన ఎవరైనా కలలోనైనా ఊహించగలరా?. అందులో పూర్తి నిజాయితీ ఎంత వరకు అన్నది ఆయన అంతరంగానికి తెలియాలి. పైగాఒక ప్రక్క గ్రీన్‌ల్యాండ్, గాజా, పనామా, ఉక్రెయిన్ ఖనిజ వన రులు లాంటి అనేకంపై కన్నేసి, పొరుగు దేశాలైన మెక్సికో, కెనడాలపై కలిపేస్తానని దాష్టికం చలాయిస్తూ ప్రవచనాలు ప్రబోధించడం ట్రంప్ నిజాయితీకి కొలబద్ద. అన్నింట అగ్రరాజ్యాన్ని ఢీకొనే చైనా సైతం ఈ విషయంలో తక్కువేమీ తినలేదు. చైనా కనీసం 18 దేశాలతో పేచీలు పెట్టుకుంది. ఇండియా సరిహద్దుల్లో ఉద్రిక్తతలకు నిరంతరం ఆజ్యం పో స్తూనే ఉంది. 2027 కల్లా తైవాన్ను చేజిక్కించుకోవడానికి, ఏషియాలో అమెరికా దాని మిత్రరాజ్యాల ప్రాబల్యానికిగండి కొట్టాలని తీవ్రంగా ప్రయత్నిస్తోంది. ఇందుకోసం వేగంగా సైన్యాన్ని సన్నద్ధం చేస్తుంది. గత 12 సంవత్సరాలలో తన రక్షణ బడ్జెట్‌ను రెట్టింపుకు మించి పెంచటం ప్రపంచ ఆధి పత్యం కోసం చైనా ఎంతగా తహతహలాడుతుందో కళ్లకు కడుతుంది. పైపెచ్చు చైనా దాని చంకలోని పాకిస్తాన్ వలన భారత్‌కు రెండు వైపులా ప్రమాదకర పరిస్థితులు పొంచి ఉండడంతో ఇటీవల బడ్జెట్ కేటాయింపులు 9.53 శాతం పెంచక తప్పలేదు. మన ఆయుధాల ఆధునీకరణకు 1.48 లక్షలకోట్లు ప్రత్యేకిస్తే అందులో 75శాతం దేశీయంగా ఖర్చుచేయడానికి నిర్ణయించడం గమనార్హం. ప్రజాస్వామ్యంలో ఎలాంటి ప్రజలకు అలాంటి ప్రభుత్వాలు లభిస్తాయి అనేది నానుడి. అగ్రరాజ్యంగా ఎంతో ఖ్యాతిగాంచిన అమెరికాలో 75 ఏళ్ల పైబడిన వారు గత రెండు మూడుసార్లు అధ్యక్షుడిగా ఎన్నిక అవుతున్నప్పుడు అక్కడి మధ్య వయస్కులు, యువత, విద్యావంతుల, మేధావులకు రాజకీయాలలో ఎంతగా భాగస్వామ్యం ఉన్నదో, అది ఎటువంటి,ఎంతటి పురాతనప్రజాస్వామ్య దేశమో,వారి విజ్ఞత ఏపాటిదో తెలుపుతుంది. రాజకీయాలంటేనే ఎందుకు పనికిరాని వారికి చివరి అవకాశం అని ఎవరోఅన్నది బాగా వంట పట్టించుకున్నట్లు అనుదినం విశ్వవ్యాప్తంగా ఏరికోరి ఎంచుకున్న ప్రభుత్వాలు ప్రతి చోట ఎవరికి వారు తమదైన ప్రత్యేకతీరులో నిరూపి స్తూనే ఉన్నారు. మంచి చెడ్డలు ఆలోచించి దిశానిర్దేశం చేయగల నిజమైన ఆలోచనాపరులు పౌర సమాజం పోకడల గురించి పట్టించుకోకపోవటం వలన ఎందుకు కొరగానివారంతాఅన్ని చోట్ల రాణిస్తున్నారు. రాజకీయాలను వెనక నుండి నడిపేస్తూ, సంపాదన కోసం అర్రులుచాస్తున్నారు కానీ మానవాళి దైనందిన విపత్కర జీవనాన్ని, శ్రేయస్సు ను కాపాడగల రాజకీయాలకు దూరంగా ఉంటున్నారు. ఫలితంగా మానవాళి అంతా అపరిమితంగా అవస్థల పాలవుతోంది అంతకంతకు అనుదినం.వీటినుండి విముక్తికివేయికళ్లతో నిరీక్షిస్తుంది అనుక్షణం.ఈనిరీక్షణ ఏనాటికైనా ఫలించేనా!?. ●

## విజయవాడ వార్త



# ఘనంగా బాబూ జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలు

**ఎ కొండూరు, ఏప్రిల్ 5, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా తిరువూరు నియోజకవర్గం ఎ కొండూరు మండలం కంభంపాడు టౌన్‌లో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో శనివారం ఫ్రీడం ఫైటర్ భారతరత్న భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబూ జగ్జీవన్‌రామ్ గొప్ప దేశభక్తుడని దళితుల ఆశాజ్యోతి అని జయంతి వేడుకలను ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా ఎపి స్టేట్ ఆర్గానిక్స్ ప్రోడక్ట్స్ సర్టిఫికేషన్ అథారిటీ చైర్మన్ శావల దేవదత్ చీఫ్ గెస్ట్‌గా పాల్గొని మాట్లాడుతూ డాక్టర్ బాబూ జగ్జీవన్‌రామ్ స్వాతంత్ర్య పోరాటంలో అలాగే భారతదేశ ఉప ప్రధానిగా కేంద్రమంత్రిగా దేశానికి ప్రజలకు ఎన్నో సేవలందించారని వారి బాటలో ప్రతి ఒక్క భారతీయుడు నడవాలని దేవదత్ కోరారు. ఇంకా ఈ కార్యక్రమంలో తిరువూరు ఎఎంసి మాజీ చైర్మన్ అలవాల రమేష్ రెడ్డి పార్టీ సీనియర్ నాయకులు ఎలినేని చంద్రశేఖర్, పిన్నమనేని శ్రీనివాసరావు, అబ్బు, పీక్లా నాయక్, భీమా నాయక్, జిల్లయ్య, అడ్వకేట్ రామ్‌ప్రసాద్ రెడ్డి, కృష్ణ, బెజవాడ శంకర్, శౌరి, శ్రీనివాసరెడ్డి, పంబా గిరిబాబు, సర్పంచ్ బి చిట్టిబాబు, రంగబాబు, ఏలియా బాబు పార్టీ సీనియర్ లీడర్లు కార్యకర్తలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. బాబూ జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం దళిత వయోవృద్ధులను సీనియర్లకు శాలువలతో సత్కరించి, స్వీట్లు పంపిణీ చేశారు.




## తిరువూరు పోలీస్‌స్టేషన్‌లో బాబు జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలు

**తిరువూరు, ఏప్రిల్ 5, ప్రభాతవార్త :** తిరువూరు పోలీస్‌స్టేషన్‌లో బాబు జగ్జీవన్‌రామ్ జయంతి నిర్వహించి ఆయన చిత్రపటానికి ఎస్సై సత్యనారాయణ పూలమాల వేసి సిబ్బందితో కలిసి ఘనంగా నివాళులర్పించారు.



# 3వంతెనల రోడ్డు విస్తరణ

**-45 అడుగుల నుంచి 60 అడుగుల మేర నిర్మాణం**

**-శంకుస్థాపన చేసిన గుంటూరు తూర్పు ఎమ్మెల్యే మొహమ్మద్ నసీర్ అహ్మద్**

**గుంటూరుతూర్పు,ఏప్రిల్5,ప్రభాతవార్త:** వర్షాలు కురిస్తే చాలు సముద్రాన్ని చూడాలంటే మూడు వంతెనల వద్దకు వెళితే సరిపోతుందని గుంటూరు ప్రజలు వెటకారం చేసే వారని, ఇప్పుడు మూడు వంతెనల రోడ్డును చూసి ముచ్చట పడుతున్నారని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే మొహమ్మద్ నసీర్ అహ్మద్ అన్నారు. శనివారం గుంటూరులోని మూడు వంతెనల వద్ద 45 అడుగుల రోడ్డును 60 అడుగుల మేర విస్తరించేందుకు ఎమ్మెల్యే నసీర్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా మూడు వంతెనల బ్రిడ్జి వైపు వెళ్లాలంటే ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొనే వారని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే గుంటూరు తూర్పు నియోజకవర్గంలోని సమస్యలను సీఎం చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకున్నామన్నారు. ఇందులో భాగంగా మూడు వంతెనల బ్రిడ్జి వద్ద మరమ్మతులు చేపట్టామని, తాజాగా రోడ్డును 45 అడుగుల నుంచి 60 అడుగుల మేర విస్తరించామని వెల్లడించారు. దీంతో ట్రాఫిక్ కు ఇబ్బందులు తొలగ బోతున్నాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ మేయర్ సజీలా, కార్పొరేటర్ భారతి, కార్పొరేటర్ సమత, గుడిపల్లి వాణి, గొల్ల ప్రభాకర్, చిట్టిబాబు, సొపాటి రత్నం, వంగర ఏడుకొండలు, బలరాం, నాయుడు మధు తదితరులు పాల్గొన్నారు.

## కాలేజీ యువకులు, విద్యార్థులు టార్గెట్‌గా గంజాయి విక్రయం

**-పోలీసుల అదుపులో నలుగురు నిందితులు -జిల్లా అడిషనల్ ఎస్పీ రవికుమార్**

**మంగళగిరి,ఏప్రిల్5,ప్రభాతవార్త :** గంజాయి విక్రయించిన సేవించిన చట్ట ప్రకారం కట్టిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా అడిషనల్ ఎస్పీ రవికుమార్ హెచ్చరించారు. శనివారం మంగళగిరి గ్రామీణ పోలీస్ స్టేషన్లో విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి గుంటూరు అర్బన్ అదనపు ఎస్పీ రవికుమార్ హాజరయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గంజాయి విక్రయిస్తున్న నలుగురు నిందితులను అరెస్ట్ చేసినట్లు ఆయన తెలిపారు. మరో ఇద్దరూ పరారీలో ఉన్నట్లు చెప్పారు. త్వరలో వారిని కూడా అదుపులోకి తీసుకుంటామని అడిషనల్ ఎస్పీ రవికుమార్ అన్నారు. 1.2 కేజీల గంజాయి, ఎండిఎంఏ సింథటిక్ డ్రగ్ 8.71 గ్రాములను వారి వద్ద నుంచి స్వాధీనం చేసుకున్నట్లు ఆయన తెలిపారు. పట్టుబడిన సరుకు మొత్తం విలువ రూ.1,10,000 వరకు ఉంటుందని అన్నారు. నిందితుల వద్ద నుంచి ఒక కెటిఎమ్ బైకు ను స్వాధీనం చేసుకున్నట్లు ఆయన తెలిపారు .ఎవరైనా గంజాయి విక్రయించిన సేవించిన చట్ట ప్రకారంగా కఠిన చర్యలు తీసుకోబడతాయని ఆయన హెచ్చరించారు. కేసు దర్యాప్తులో పాల్గొని నిందితులను చాకచక్యంగా పట్టుకున్న మంగళగిరి గ్రామీణ సీఐ శ్రీనివాసరావు, గ్రామీణ ఎస్ఐ చిరుమామిళ్ల వెంకట్ లను, ఎస్పీ అభినందించారని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో హెడ్ కానిస్టేబుల్ శ్యామ్ కుమార్, శేఖర్, చలమారావు, సాగర బాబు పాల్గొన్నారు.




## సోషల్ మీడియా సీమ రాజాపై చర్యలు తీసుకోండి

**మంగళగిరి, ఏప్రిల్ 5 ప్రభాతవార్త :** మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి, ఆయన కుటుంబ సభ్యులు మీద అసభ్యకర పోస్టులు పెట్టిన సోషల్ మీడియా సీమ రాజా పై చర్యలు తీసుకోవాలని కోరుతూ వైఎస్సార్సీపీ నేతలు శనివారం మంగళగిరి పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేశారు. మంగళగిరి నియోజకవర్గ సమన్వయకర్త దొంతి రెడ్డి వేమారెడ్డి ఆధ్వర్యంలో పార్టీ నేతలు ఈ ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ గుంటూరు జిల్లా అధికార ప్రతినిధి కసినేడి బాజీ గంగాధర్,మంగళగిరి మండల అధ్యక్షులు నాలి వెంకటకృష్ణ, నియోజక వర్గ యువజన విభాగ అధ్యక్షులు సయ్యద్ గౌస్ మొహిద్దిన్, నియోజకవర్గ లీగల్ సెల్ అధ్యక్షులు కలకోటి సునీల్ కుమార్, మంగళగిరి మండల ప్రధాన కార్యదర్శి ఆర్దల మనీష్ కుమార్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## క్రైస్తవ సమాజం సంయమనం పాటించాలి

**విజయవాడ, ఏప్రిల్ 5, ప్రభాతవార్త :** ఫాస్టర్ ప్రవీణ్ పగడాల మృతి పై ప్రభుత్వం దర్యాప్తు చేస్తున్న తరుణంలో క్రైస్తవ సమాజం సంయమనం పాటించాలంటూ ఫాస్టర్స్ జెఎసి, ఫాస్టర్స్ ఫెడరేషన్ ప్రెసిడెంట్ రెవ. గోవాడ రాబర్ట్ సునీల్ కోరారు. శనివారం విజయవాడలో ఆయన మీడియాతో మాట్లాడుతూ ప్రవీణ పగడాల మృతిపై తెలిసీ, తెలియని విషయాలను పలు మాధ్యమాల ద్వారా ప్రచారం చేస్తూ క్రైస్తవ సంఘాలను, ప్రజలను తప్పుదారి పట్టిస్తు గందరగోళం చేస్తున్నారన్నారు. దర్యాప్తు పూర్తయ్యే వరకు విశ్లేషణలను ఆపేయాలన్నారు. ఒకవేళ కేసును తప్పుదోవ పట్టిస్తే న్యాయపరంగా పోరాటం చేయవచ్చున్నారు. క్రైస్తవ మతంపై అనుచిత వ్యాఖ్యలు చేస్తున్న వారిపై హోంమంత్రిని కలిసి తగు ఆధారాలు అందించి చర్యలు తీసుకోవాలని కోరనున్నామన్నారు. త్వరలో సిఎంను కలిసి ప్రవీణ్ మృతిపై నిజనిర్ధారణ కమిటీ వేయాలని కోరుతామన్నారు.





# జగజ్జీవన్‌రామ్ జీవితం ఆదర్శనీయం

**-మేయర్ రాయన భాగ్యలక్ష్మి**

**విజయవాడ కార్పొరేషన్,ఏప్రిల్ 5,ప్రభాతవార్త :** జగజ్జీవన్‌రాం జీవితం ఆదర్శనీయమని నగరపాలక సంస్థ మేయర్ రాయన భాగ్యలక్ష్మి పేర్కొన్నారు. శనివారం ఉదయం నగరపాలక సంస్థ ప్రదాన కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ రూం వద్ద బాబూ జగజ్జీవన్‌రాం జయంతి సందర్భంగా విఎంసి అధికారులు,సిబ్బందితో ఆయన ఫొటోకు పూమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాబు జగజ్జీవన్‌రాం దేశ సేవకునిగా భారత చరిత్రలో చిరస్థాయిగా నిలిచారన్నారు. ఆయన దళితుల హక్కుల కోసం జీవితాంతం పోరాడి,సమానత్వం,సామాజిక న్యాయం కోసం చేసిన కృషి ఎనలేనిదన్నారు. ఆయన ఆశయాలు,సిద్ధాంతాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమన్నారు. సమాజంలో ప్రతి ఒక్కరు సమానంగా ఎదగాలన్నది ఆయన లక్ష్యమని గుర్తు చేశారు. కార్యక్రమంలో అడిషనల్ కమీషనర్ ప్రాజెక్ట్స్ డాక్టర్ డి.చంద్రశేఖర్,చీఫ్ ఇంజనీర్ ఆర్.శ్రీనాథ్‌రెడ్డి,చీఫ్ సిటీ ప్లానర్ సంజయ్ రత్నకుమార్,సూపరింటెండింగ్ ఇంజనీర్ ప్రాజెక్ట్స్ పి.సత్యకుమారి,డిప్యూటీ డైరెక్టర్ హార్టికల్చర్ రామ్మోహన్,విఎంసి సిబ్బంది పాల్గొన్నారు.

## దేశం గర్వించదగ్గ మహనీయుడు బాబూ జగజ్జీవన్ రామ్

**బాపట్ల,ఏప్రిల్05,ప్రభాతవార్త:** దేశం గర్వించదగ్గ మహనీయుడు డాక్టర్ బాబూ జగజ్జీవన్ రామ్ అని జిల్లా ఎస్పీ తుషార్ డూడి తెలిపారు. జగజ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా జిల్లా ఎస్పీ స్థానిక పోలీస్ ప్రధాన కార్యాలయంలో స్వాతంత్ర సమరయోధుడు, సంఘసంస్కర్త, భారతదేశానికి విశేష సేవలందించిన మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబూ జగజ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా శనివారం జిల్లా ఎస్పీ ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాబూ జగజ్జీవన్ రామ్ సామాజిక సమానత్వం కోసం పోరాడిన మహనీయుడన్నారు. స్వాతంత్ర్య సమరయోధుడని, సంఘసంస్కర్తగా, భారత ఉప ప్రధానిగా బాబూ జగ్జీవన్ రామ్ జీవితం నేటి యువతకు స్ఫూర్తి దాయకమన్నారు. అంటరాని వారికి సమానత్వం కల్పించడం కోసం అంకితమైన ఆల్ ఇండియా డిప్రెస్డ్ క్లాసెస్ లీగ్ యొక్క స్థాపనలో కీలకపాత్ర పోషించారన్నారు. జవహర్‌లాల్ నెహ్రూ యొక్క తాత్కాలిక ప్రభుత్వంలో అతి పిన్న వయస్కుడైన మంత్రి అయ్యాడని, తరువాతి 30 సంవత్సరాల పాటు వివిధ శాఖలలో మంత్రిగా పనిచేశారని, ఉప ప్రధానిగా పనిచేశారని సమాజ హితం కోసం చేసిన సేవలు మహోన్నతమైనవని దేశం గర్వించదగ్గ మహనీయుడు జగ్జీవన్ రామ్ అని తెలిపారు. ఈ కార్యక్రంలో ఏఆర్ డిఎస్పీ విజయసారధి, బాపట్ల డిఎస్పీ రామాంజనేయులు, ఎస్.బి ఇన్స్పెక్టర్ నారాయణ, అడ్మిన్ ఆర్.ఐ మోలుద్దీన్ ఇతర పోలీస్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.



# నేటి యువతకు బాబూ జగ్జీవన్ రామ్ ఆదర్శనీయం

**గుంటూరుకార్పొరేషన్,ఏప్రిల్5,ప్రభాతవార్త :** అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం అవిశ్రాంతంగా కృషి చేసిన భారత మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్ రామ్ ఆదర్శనీయులని నగరపాలక సంస్థ ఇంచార్జి మేయర్ షేక్ సజిలా, కమిషనర్ పులి శ్రీనివాసులు ఐఏఎస్, ఎంఎల్సీ చంద్రగిరి ఏసురత్నం అన్నారు. శనివారం జగ్జీవన్ రామ్ 118వ జయంతి సందర్భంగా తొలుత జీఎంసి కౌన్సిల్ సమావేశ మందిరంలో ఆయన చిత్ర పటానికి, అనంతరం విజ్ఞాన మందిరం దగ్గరలోని విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాబూ జగ్జీవన్ రామ్ స్వాతంత్ర్య ఉద్యమంలోను, అనంతరం ఆధునిక భారత నిర్మాణంలోనూ అవిశ్రాంతంగా కృషి చేశారన్నారు. కేంద్రంలో ఉపా ప్రధానితో పాటు 30ఏళ్ల కాలంలో వివిధ పదవులు నిర్వహించినా మచ్చలేని నేత, బడుగు వర్గాల ఉన్నతి కృషి చేశారన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ సిహెచ్.శ్రీనివాస్, ఎస్ఈ నాగ మల్లేశ్వరరావు, సిటి ప్లానర్ రాంబాబు, సిఎంహెచ్ఓ డాక్టర్ అమృతం, మేనేజర్ బాలాజి బాష, వివిధ డివిజన్ల కార్పొరేటర్లు, సిబ్బంది పాల్గొన్నారు.



## నేటి నుండి 7వరకు సీతారాముల కళ్యాణ మహోత్సవ వేడుకలు

**పామర్రు,ఏప్రిల్5,ప్రభాతవార్త :** కృష్ణాజిల్లా పామర్రు మండల పరిధిలోని ఉండ్రపూడి శ్రీ వీరాంజనేయ స్వామి వారి దేవస్థానంలో శ్రీరామనవమి కళ్యాణ మహోత్సవ వేడుకలకు సంబంధించిన ఏర్పాట్లపై ఆలయ కార్యనిర్వాహక అధికారి పి వీ ఎన్ వి ప్రసాద్ వివరించారు. ఈనెల 5వ తేదీ నుండి ఏడో తేదీ వరకు కళ్యాణ మహోత్సవ వేడుకలు నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా 7వతేదీ సోమవారం భారీ అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా ముఖ్యఅతిథిగా పాల్గొననున్నారు. కావున అన్నదాన కార్యక్రమానికి భక్తులు భారీ స్థాయిలో పాల్గొని అన్న ప్రసాదాన్ని స్వీకరించాల్సిందిగా ఆయన భక్తులను కోరారు. ఇంకా ఈ కార్యక్రమానికి దేవాదాయ శాఖ సంబంధించిన పలువురు అధికారులు పాల్గొంటారని చెప్పారు. ఉత్సవ కమిటీ సభ్యులు తాడిశెట్టి వెంకటేశ్వరరావు, వెన్న శ్రీనివాసరావు, కోనపురెడ్డి సుబ్బారావు, మట్ట వెంకటేశ్వరరావు, దాడి పవన్ కుమార్, ఈడే గంటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## కన్నా స్కూల్లో బాబూ జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలు

**గుంటూరు విద్య,ఏప్రిల్ 5,ప్రభాతవార్త :** స్థానిక రైలుపేటలోని కన్నా ఇంగ్లీషు మీడియం హైస్కూల్లో శనివారం మాజీ ఉపప్రధాని బాబూ జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కన్నా విద్యాసంస్థల అధినేత కన్నా మాస్టారు మాట్లాడుతూ అణగారిన వర్గాలకు చెందినా ఎంతో పట్టుదలతో ఉన్నతస్థాయికి ఎదిగిన మహోన్నత వ్యక్తి బాబు జగ్జీవన్‌రామ్ జీవితం మనందరికి ఎంతో ఆదర్శమని తెలిపారు. కార్యక్రమంలో విద్యార్థిని,విద్యార్థులు ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు పాల్గొని జయప్రదం చేశారు.




# ఏక మొత్తంలో ఇంటిపన్ను చెల్లిస్తే 5 శాతం రాయితీ : కమిషనర్ ధ్యానచంద్ర

**విజయవాడ కార్పొరేషన్,ఏప్రిల్ 5,ప్రభాతవార్త:** 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి మొదటి,రెండవ అర్థ సంవత్సర పన్ను,ఖాళీ స్థలాల పన్నును ఏకమొత్తంలో చెల్లిస్తే ఐదు శాతం రిబేట్ వర్తిస్తుందని మున్సిపల్ కమీషనర్ ధ్యానచంద్ర పేర్కొన్నారు. 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన పన్నులను ఏకమొత్తంగా చెల్లించిన పౌరులకు ఈ రాయితీ వర్తించనుందని ఆయన తెలిపారు. ఈ అవకాశం ఈ నెల 30 వరకు మాత్రమే అందుబాటులో ఉంటుందని ఆయన పేర్కొన్నారు. పౌరులందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకొని ముందస్తుగా పన్నులు చెల్లించి రాయితీ పొందాలని ఆయన ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.



## ఘనంగా జగజ్జీవన్‌రామ్ 117వ జయంతి వేడుకలు



**తిరువూరు, ఏప్రిల్ 5, ప్రభాతవార్త :** తిరువూరు ఫ్యాక్టరీ సెంటర్‌లో ఎమ్మార్పీఎస్, ఎంఈఎఫ్ ఆధ్వర్యంలో ఘనంగా భారత మాజీ ఉప ప్రధాని డా.బాబూ జగజ్జీవన్‌రామ్ 117వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్, ఎంఈఎఫ్ వివిధ ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## ఎంఈవో-2 ఏకపక్ష నిర్ణయాలపై తీవ్ర విమర్శలు

**ఎ కొండూరు, ఏప్రిల్ 5, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా తిరువూరు నియోజకవర్గం ఎ కొండూరు ఎంఈవో-2, ఎంఈవో-1 9 (డిడివో)కు తెలియపర్చకుండా ఎస్సీ ఎస్టీ బిసి మైనార్టీ వర్గాలకు చెందిన ఉపాధ్యాయుల విధి నిర్వాహణలో షోకాజ్ నోటీసులు జారీ చేయడం ఎంఈవో-2 ఏకపక్ష నిర్ణయాలను ఎస్ఎంసి చైర్మన్‌లు విద్యార్థుల పేరెంట్స్ తీవ్రంగా ఆక్షేపిస్తున్నారు. ఈ ఉపాధ్యాయుల షోకాజ్ నోటీసులను జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయానికి పంపే సమయంలో డిఈవో ఆఫీస్ సిబ్బందికి కొంత లంచం డబ్బులు ముట్ట చెప్పాలంటూ డిఈవో కార్యాలయ సిబ్బంది ద్వారా ఈ దందాకు ఎంఈవో-2 తెరలేపాడు. అలాగే ఎ కొండూరులోని కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయంలో ఎంఈవో సతీమణి లెక్చరర్‌గా చేస్తుండటంతో ఆ పాఠశాలలో జరిగిన నాడు నేడుమన బడి పనుల్లో నాణ్యత లేదనే సాకుతో మైనార్టీ మహిళ ప్రిన్సిపాల్‌కు తరచూ షోకాజ్ ఇచ్చి అక్రమంగా డిఈవో ఆఫీస్ సిబ్బంది ద్వారా డబ్బులు లంచంగా తీసుకునే చెడు సాంప్రదాయానికి పాల్పడుతున్నాడని పలువురు ఉపాధ్యాయులు లబోదిబోమంటున్నారు. అసలు ఈ విద్యా శాఖలో ఎంఈవో పోస్టులను గత ప్రభుత్వం సృష్టించి వారిని నియమించడాన్ని పలువురు ఖండించారు. ఈ ఎంఈవో-2 పోస్టులను వెంటనే రద్దు చేయాలని ఎస్ఎంసి చైర్మన్‌లు, విద్యార్థులు, తల్లిదండ్రులు ఈ కూటమి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ ఎంఈవో-2పై వెంటనే విచారణ జరిపి శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని వీరు ప్రభుత్వాన్ని కోరారు.

# కొల్లిపరలో భారీ వర్షం

**- తడిచిన జొన్న,మొక్కజొన్న పంటలు - ఆందోళనలో అన్నదాతలు**

**కొల్లిపర,ఏప్రిల్ 5 ప్రభాతవార్త:** అన్నదాతల కష్టం నేలపాలైంది..శనివారం సాయంత్రం సమయంలో కారుమబ్బులు కమ్ముకోవటంతో పంట పొలాలలో చేతికొచ్చిన పంటలను అసలు పంట చేతికి అందకుండా పోతుందోనని అన్నదాతలు భయపడ్డారు.ఇదిలా ఉంటే ఇప్పటికే కొంత భాగం మొక్కజొన్న కండెలను ట్రాక్టర్ల ద్వారా గ్రామాల్లోకి చేరవేసి ఆరబెట్టిన వాటిని



రక్షించుకునేందుకు అన్నదాత పొలాల వెంట పరుగులు పెట్టారు...పంట పొలాల్లో కోతకు వచ్చిన జొన్న..మొక్కజొన్న పంటలను కూలీలతో విరిపించి వాటిని ఆరబెట్టటం..కొన్ని పంటలు పట్టాలు కప్పి రైతులు రక్షించుకున్నారు.జొన్న పంటలకు అయితే ఎక్కువ భాగం వాతావరణం బాగున్న సమయంలో హడావుడిగా నూర్పిడి చేయించి ఇళ్ళకు చేర్చుకున్నారు. మొక్కజొన్న,




కోత దశలో..పసుపు పంటను ఉడికించి ఆరబెట్టి ఉన్న పంటలను రైతులు ఆరుగాలం పండించి చేతికికొచ్చే సమయానికి అకాల వర్షం పడటంతో రైతులు పంట ఎక్కడ దెబ్బతింటుందోనని ఆందోళనలో ఉన్నారు.ఎక్కువ వర్షం పడితే పసుపు,జొన్న పంటలకు పట్టాలు కప్పినప్పటికీ కొంత మేర వర్షానికి పట్టాలపై నీరు నిలిచాయి. ఇటుక పరిశ్రమదారులకు అపార నష్టం వాటిల్లిందని లక్షలాది రూపాయలు నష్టం వాటిందని ఇటుక పరిశ్రమదారులు చెబుతున్నారు.

## జనసేన ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు

**మాచర్లటౌన్, ఏప్రిల్ 5 ప్రభాతవార్త:** మాచర్ల పట్టణంలోని నెహ్రూ నగర్‌లో మాచర్ల నియోజకవర్గ జనసేన పార్టీ అధికార ప్రతినిధి నక్షత్రపు ప్రసాదరావు ఆధ్వర్యంలో చలి వేంద్రం శనివారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో ఉష్ణోగ్రతలు అధికమవుతున్న దృష్ట్యా దాహార్తిని తీర్చడానికి ప్రధాన కూడలిలో చలివేంద్రం ఏర్పాటు చేశామన్నారు.






## బాబు జగ్జీవన్‌రామ్ అందరికీ ఆదర్శం : ఎమ్మెల్యే కన్నా



**సత్తెనపల్లి, ఏప్రిల్ 5 ప్రభాతవార్త :** బాబు జగ్జీవన్‌రామ్ జీవితం అందరికీ ఆదర్శమని ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ అన్నారు. ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి జయంతి కార్యక్రమంలో నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం, సామాజిక సమానత్వం కోసం పోరాడిన ఆదర్శ నేత అన్నారు. దేశానికి ఆయన చేసిన సేవలు ఎన్నడూ మరువలేదన్నారు. దళితుల అభ్యున్నతికి ఎంతో కృషి చేశారని ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ హోదాలలో ఉన్న రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ నాయకులు పాల్గొన్నారు.

## స్వయం ఉపాధి కోసం కుట్టు శిక్షణ

**రేపల్లె(నిజాంపట్నం), ఏప్రిల్ 5, ప్రభాతవార్త:** మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు కుట్టు శిక్షణా



కేంద్రం ఉపయోగపడుతుందని మంత్రి సోదరుడు అనగాని శివప్రసాద్ అన్నారు. శనివారం పట్టణంలోని ప్రకాశం మున్సిపల్ పాఠశాలలో మహిళల కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన కుట్టు శిక్షణా కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో నిరుపేద మహిళలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. 3 నెలలు శిక్షణ ఇస్తారని చెప్పారు. శిక్షణ కోసం 187 మంది దరఖాస్తు చేసుకున్నారని ఆయన తెలియజేశారు. మొదటి విడత కుట్టు శిక్షణా కేంద్రాన్ని ప్రారంభిస్తున్నామని మహిళలకు, యువతులు ఈ కుట్టు శిక్షణా కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మహిళలు, శిక్షకురాలు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆధార్ క్యాంప్‌లను సద్వినియోగం చేసుకోవాలి

**నిజాంపట్నం, ఏప్రిల్ 3, ప్రభాతవార్త:** మండలంలోని పల్లపట్ల, అడవులదీవి, గరువుపాలెంలలో జిఎస్‌డబ్ల్యు ఆధార్ మొబైల్ క్యాంప్‌లు నిర్వహిస్తున్నామని ఎంపిడిఓ నాగలక్ష్మి తెలిపారు. గురువారం ఆమె మాట్లాడుతూ ఈనెల 8వ తేదీ నుంచి 11వ తేదీ వరకు ఆధార్ క్యాంప్‌లు నిర్వహిస్తారని , ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

## రాష్ట్ర బ్రాహ్మణ సమైక్య సేవా సంఘం కార్యదర్శిగా రావూరి ఎన్నిక ఆనందదాయకం

**చెరుకుపల్లి, ఏప్రిల్ 5, ప్రభాతవార్త:** రాష్ట్ర బ్రాహ్మణ సమైఖ్య సేవా సంఘం కార్యదర్శిగా రావూరి ఆంజనేయులు ఎన్నిక బ్రాహ్మణ



సంఘానికి మరింత వన్నె తెస్తుందని మండలంలోని సంఘ సభ్యులు విశ్వాసం వ్యక్తం చేశారు. మండల స్థాయి నుంచి జిల్లా స్థాయికి,రాష్ట్ర స్థాయికి ఎన్నికవుతూ గత 10 సంవత్సరాలుగా బ్రాహ్మణ సంఘానికి రావూరి ఆంజనేయులు చేసిన సేవలు ఎంతో విలువైనవని పలువురు కొనియాడారు. ఈ సందర్భంగా మండల కేంద్రమైన చెరుకుపల్లిలో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. రావూరి ఆంజనేయులుకు పూలమాలలువేసి దుశ్శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా రావూరి ఆంజనేయులు మాట్లాడుతూ బ్రాహ్మణ సంఘం అభివృద్ధికి మరింతగా కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో చావలి శ్రీధర్ శర్మ, మల్లెల కృష్ణమూర్తి, నూతలపాటి భాను, రంగనాధాచారిలు, అచ్యుతమణి, అన్నదాన సత్యనారాయణ, టివిఎస్ ఆంజనేయశర్మ,బొమ్మిడి శ్రీనివాసరావు, కర్రి శ్రీనివాసరావు పలువురు పాల్గొన్నారు.

## అర్చక విభాగం రాష్ట్ర కార్యదర్శిగా చిలకపాటి



**పొన్నూరు, ఏప్రిల్ 5,ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సేవా సంఘం సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు కోనూరు సతీష్ శర్మ ఆదేశాల మేరకు అర్చక విభాగం రాష్ట్ర కార్యదర్శిగా పొన్నూరు పట్టణానికి చెందిన చిలకపాటి లక్ష్మణరామాచార్యులును నియమిస్తూ బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య రాష్ట్ర ప్రధానకార్యదర్శి హెచ్‌కె మనోహర్ ఉత్తర్వులు జారీ చేశారు. చిలకపాటి లక్ష్మణ రామాచార్యులు తెలగపాలెం శ్రీ కోదండ రామాలయం ప్రధాన అర్చకులుగా పనిచేస్తున్నారు. ఆధ్యాత్మికంగా, అర్చక సమాఖ్యకు ఎనలేని సేవలు చేస్తున్న నేపథ్యంలో అర్చక విభాగంలో రాష్ట్రస్థాయిలో ఈయన సేవలు కొనసాగించేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిసింది. ఈ సందర్భంగా రామాచార్యులను స్థానిక బ్రాహ్మణ మహాసభ అధ్యక్షుడు గణవరపు రామశాస్త్రి, పూర్వాధ్యక్షుడు పులిపాక వెంకట సత్యసాయి వరప్రసాద్, డిబిజి తిలక్, యాజీకస్వామి శ్రీనివాసుల శ్రీనివాస దీక్షిత అయ్యంగార్, తెలగపాలెం కోదండ రామాలయం శాశ్విత ధర్మకర్త ఆకుల వేంకటేశ్వరరావు, అధ్యక్షుడు అల్లం సాంబశివరావు, అమిరినేని సాంబశివరావు, శింగంశెట్టి శివ శంకర్ తదితరులు అభినందించారు.

## భారతదేశపు మొట్టమొదటి క్యాబినెట్ మంత్రి జగ్జీవన్‌రామ్

### -ఎంపిపి భవనం పద్మలీల

**పొన్నూరు, ఏప్రిల్ 5,ప్రభాతవార్త:** భారతదేశం గర్వించదగ్గ వ్యక్తులలో స్వర్గీయ డాక్టర్ బాబూ జగ్జీవన్‌రామ్ ఒకరని ఎంపిపి భవనం పద్మలీల అన్నారు. స్థానిక వైకాపా కార్యాలయంలో శనివారం జరిగిన బాబూ జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకల్లో ఆమె పాల్గొని మాట్లాడారు. 1946లో



జవహర్‌లాల్ నెహ్రూ తాత్కాలిక ప్రభుత్వంలో అతి పిన్న వయస్సులోనే మంత్రిగా బాధ్యతలు చేపట్టిన ఘనత జగ్జీవన్‌రామ్‌కే దక్కుతుందన్నారు. భారత జాతీయ కాంగ్రెస్ సభ్యుడిగా నలభై సంవత్సరాలకుపైగా వివిధ శాఖల క్యాబినెట్ మంత్రిగా పనిచేశారన్నారు. భారతదేశంలో హరిత విప్లవం, భారత వ్యవసాయాన్ని ఆధునీకరించడంలో అందించిన సహకారం, కేంద్ర వ్యవసాయ మంత్రిగా తన రెండు పదవీకాలాల్లో 1974 కరువు సమయంలో ఆహార సంక్షోభాన్ని నివారించడానికి ప్రత్యేకంగా అదనపు మంత్రిత్వ శాఖను నిర్వహించమని కోరినప్పుడు అంగీకారం తెలియజేయడం ఎప్పటికీ గుర్తుంచుకోవలసిన విషయమన్నారు. వైకాపా జిల్లా ఉపాధ్యక్షురాలు, మునిసిపల్ మాజీ ఛైర్‌పర్సన్ డాక్టర్ నల్లమోతు రూత్‌రాణి మాట్లాడుతూ అంటరానితనం నిర్మూలనకు, సామాజికాభివృద్ధికి విశేషంగా కృషిచేసిన ఘనత జగ్జీవన్‌రామ్‌కే దక్కుతుందన్నారు. తొలుత జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్‌యార్డు మాజీ అధ్యక్షుడు ఆకుల వెంకటేశ్వరరావు, జిల్లా అధికార ప్రతినిధి యందేటి వెంకటసుబ్బయ్య, దేవరకొండ గోపి, పల్లికల శ్యామ్‌బాబు తదితరులున్నారు.

## సంప్రదాయం సాంకేతికతల మేళవింపు ఇంద్రియ : సినీనటి హన్సిక



**విజయవాడ, ఏప్రిల్ 5, ప్రభాతవార్త :** సంప్రదాయం, సాంకేతికతల మేళవింపుతో ఇంద్రియ అద్భుతమైన జ్యువెలరీని అందిస్తున్నట్లు ప్రముఖ సినీ నటి హన్సిక మోత్వాని అన్నారు. శనివారం విజయవాడ ఎంజిరోడ్డులో ఆదిత్య బిర్లా గ్రూప్‌కు చెందిన ప్రీమియం జువెల్లరీ బ్రాండ్ ఇంద్రియ స్టోర్‌ను ఆమె ప్రారంభించిన అనంతరం మాట్లాడుతూ భారత ఆభరణాల పట్ల వినియోగదారులకు వున్న ప్రేమను మరింత చేరువ చేస్తుందన్నారు. ఇంద్రియ సిఇఓ సందీప్ కొహ్లి మాట్లాడుతూ ఆభరణాలు పెట్టుండి గమ్యంగా కాకుండా వ్యక్తిత్వాన్ని ప్రతిబింబిస్తాయన్నారు. దక్షిణ భారతంలో తమ 4వ స్టోర్‌గా విజయవాడలోని ఈ స్టోర్ నిలుస్తుందన్నారు. కార్యక్రమంలో ఆదిత్య బిర్లా జువెలరీ, ఇంద్రియ హెడ్ రిటైల్, మర్చండైజింగ్ అనంతనారాయణన్ హరిహరన్, సిఎంఓ శాంతి స్వరూప్ పాండా పాల్గొన్నారు.

## ఏప్రిల్ 7న దీర్ఘసుమంగళీభవ ప్రారంభం

**విజయవాడ, ఏప్రిల్ 5, ప్రభాతవార్త :** సోమవారం నుండి శనివారం వరకు మధ్యాహ్నం 1 గంటలకు జి తెలుగులో ప్రసారమవబోతున్న దీర్ఘసుమంగళీభవ ఈనెల 7న ప్రారంభిస్తున్నట్లు జి తెలుగు ప్రతినిధులు తెలిపారు. మహిగౌతమి, ప్రతాప్ ప్రధాన పాత్రల్లోనూ, పవన్‌రవీంద్ర, శ్రీలక్ష్మి, జాకీ, ఆశారాణి, సుమిత్ కీలక పాత్రల్లోనూ నటిస్తున్నారన్నారు. ఇతర సీరియల్స్ ప్రసార సమయాలు కూడా మారుస్తున్నామన్నారు.

## ఐటిసి ఆశీర్వాద్ మసాల బ్రాండ్ అంబాసిడర్‌గా నాని

**విజయవాడ, ఏప్రిల్ 5, ప్రభాతవార్త :** టాలివుడ్ నేచురల్‌స్టార్ నాని ఇకపై ఐటిసి ఆశీర్వాద్ మసాల బ్రాండ్‌కు ప్రచారకర్తగా వ్యవహరిస్తారని సంస్థ బిజినెస్ హెడ్ పీయూష్ మిశ్రా ప్రకటించారు. దమ్ము మీదే, స్టార్ మీరే అంటూ కొత్త టివి వాణిజ్య ప్రకటనను ప్రారంభించామన్నారు. తరతరాల తెలుగు వంటకాల ఆకర్షణీయ రుచులు, సుగంధ ద్రవ్యాలు, సిగ్నేచర్ తెలుగు కారంతో వృద్ధి చెందాయని ఆ వారసత్వాన్ని ఆశీర్వాద్ కొనసాగిస్తుందన్నారు.

## డాక్టర్ బాబూ జగ్జీవన్‌రామ్ సేవలు మరువలేనివి

### -ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్

**పొన్నూరు, ఏప్రిల్ 5,ప్రభాతవార్త:** డాక్టర్ బాబూ జగ్జీవన్‌రామ్ ఈ దేశానికి చేసిన సేవలు మరువలేనివని ఎమ్మెల్యే ధూళిపాళ్ళ



నరేంద్రకుమార్ అన్నారు. స్థానిక రేపల్లె బస్టాండ్‌లోని బాబూ జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నరేంద్రకుమార్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ జగ్జీవన్ రామ్ ఆశయ సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. భారతదేశానికి ఉప ప్రధానమంత్రిగా సేవలందించిన జగ్జీవన్‌రామ్‌ను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఉప ప్రధానమంత్రికి ఎన్నో సేవలు అందించారన్నారు. దేశ స్వాతంత్ర్యం కోసం, సామాజిక సమానత్వం కోసం పరితపించిన వ్యకి జగ్జీవన్‌రామ్ అని కొనియాడారు. తొలుత టిడిపి కార్యాలయంలో జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం రేపల్లె బస్టాండ్ వద్ద జరిగిన సభలో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బండ్లమూడి బాబూరావు, ఆకుల సాంబశివరావు, యరసాని శ్రీరామమూర్తి, పఠాన్ ఫిరోజ్‌ఖాన్, షేక్ బాజిసాహెబ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పార్టీ కార్యాలయంలో జయంతిని పురస్కరించుకొని కేక్ కట్ చేశారు. కార్యకర్తలకు, నాయకులకు పంపిణీ చేశారు.

## మహనీయుల జయంతి ఉత్సవాలను ఘనంగా జరుపుకోవాలి



**పొన్నూరు, ఏప్రిల్ 5,ప్రభాతవార్త:** మహాత్మాజ్యోతి బాపూలే జయంతి(ఏప్రిల్ 11)నుడి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి(ఏప్రిల్14) వరకు దళిత పీడిత కులాల ఆత్మగౌరవ పోరాట దినాలుగా పాటించాలని కులనిర్మూలనా పోరాట సమితి కెఎన్‌పిఎస్ రాష్ట్ర కార్యదర్శి కె.కృష్ణ పిలుపునిచ్చారు. స్థానిక మానవ హక్కుల వేదిక కార్యాలయంలో శనివారం అందుకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పౌరహక్కుల సంఘం రాష్ట్ర కోశాధికారి డాక్టర్ తుమాటి రాజారావు మాట్లాడుతూ పూలే, అంబేద్కర్‌లను కులచట్రంలో బిగించి ఉంచిన అగ్రకుల పాలకులు, బీసీ, దళిత నాయకులతో జయంతి కమిటీలు వేసి పుట్టిన రోజు వేడుకలు జరుపుతూ ఆయా కులాల ప్రజలను మురిపిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అదే సమయంలో తమ జీవిత కాలం అంతా అగ్రకుల మనువాదానికి, వారి దోపిడీ పీడనలకు, అణచివేతకు వ్యతిరేకంగా పోరాడిన సామాజిక విప్లవ కారులైన పూలే, అంబేద్కర్ త్యాగాలను, సమసమాజం కోసం వారు చేసిన కృషిని కనుమరుగు చేసేందుకు ప్రయత్నిస్తున్నారని మండిపడ్డారు. అనంతరం కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కెఎన్‌పిఎస్ సభ్యులు తోడేటి శ్రీనివాస్, మన్నుం కిషోర్, కళాకారులు గంటా రాజేంద్ర, కొప్పుపల విజయహకుమార్, న్యాయవాది బేతాళ ప్రకాష్, అజయ్ తదితరులున్నారు.

## విద్యార్థులకు నోట్ పుస్తకాల పంపిణీ



**నరసరావుపేట, ఏప్రిల్ 5 ప్రభాతవార్త :** స్థానిక కెజిబివిలో విద్యార్థినులకు పుస్తకాల పంపిణీ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ప్రిన్సిపాల్ ఎం.ప్రమీలారాణి ఈ సందర్భంగా మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు 2025-2026 విద్యా సంవత్సరానికి సీనియర్ ఇంటర్ విద్యార్థినులకు నోట్ పుస్తకాలను అందజేశా మన్నారు. అదే విధంగా 6,11 తరగతులకు ఈ నెల 11వతేదీ వరకు దరఖాస్తులు స్వీకరిస్తున్నామన్నారు. అర్హులైన వారు వెబ్‌సైట్ నందు దరఖాస్తు చేయాలని సూచించారు. ముఖ్యంగా ముస్లిం మైనార్టీ బాలికలు, ఎస్సీ, ఎస్టీ, బిసి, బిపిఎల్ పరిధిలో ఉండే బాలికలు దరఖాస్తు చేసుకోవాలని ప్రధానోపాధ్యాయురాలు ప్రమీలారాణి కోరారు.

## పట్టణంలో ఘనంగా జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలు

**నరసరావుపేట, ఏప్రిల్ 5 ప్రభాతవార్త :**

**ఎమ్మార్పీయస్ ఆధ్వర్యంలో...**

అణగారిన కులాల జీవితాల్లో వెలుగులు నింపిన మహనీయుడు బాబు జగ్జీవన్‌రామ్ అని నాయకులు గూండాల ఆనంద్ అన్నారు. జగ్జీవన్‌రామ్ జయంతిని నాయకులు ఉసురుపాటి బ్రహ్మయ్య, గూండాల సుకుమార్, విజయకుమార్, నందిగం సాగర్, రాజు,రేపూడి కుమారి, మహేష్,మధు, నాగార్జున, గూండాల నగేష్ తదితరులు పాల్గొని జగ్జీవన్‌రామ్‌కు నివాళులర్పించారు. దేశానికి వారు అందించిన సేవలను గుర్తు చేశారు. ఎమ్మార్పీయస్‌యస్ ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్‌రామ్‌కు ఘనంగా గుంటూరు, పల్నాడు జిల్లాల అధ్యక్షులు చింతిరాల మీరయ్య నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బలహీన వర్గాల ఆశాజ్యోతి జయంతిని ఘనంగా నిర్వహించామన్నారు. ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీలకు రిజర్వేషన్లు అందేందుకు వారి కృషి ఎంతో ఉందన్నారు. వారు తమకు ఆదర్శమన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు ఎం.గురవయ్య, రామకృష్ణ, మల్లెల మధు, శామ్యూల్, లాజర్ పాల్గొన్నారు.

## డాక్టర్ కోడెల ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమం



**నరసరావుపేట టౌన్, ఏప్రిల్ 5 ప్రభాతవార్త :** డాక్టర్ కోడెల శివప్రసాదరావు ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని శనివారం నిర్వహించారు. స్థానిక కోటలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి యువ నాయకులు, తెలుగుదేశంపార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ కోడెల శివరామ్ నాయకత్వం వహించారు. ప్రముఖులు షేక్.మీరావలి, నరసింహారావు, మాజీ కౌన్సిలర్లు శిబిరాన్ని పర్యవేక్షించారు. ఈ సందర్భంగా యువనేత డాక్టర్ కోడెల శివరామ్ మాట్లాడుతూ మాజీ స్పీకర్ డాక్టర్ కోడెల ఆశయసాధనకు సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలియజేశారు. వైద్య శిబిరాలకు సహకారం అందిస్తున్న డాక్టర్లకు అభినందనలు తెలిపారు. ఉచిత కంటి పరీక్షలతో పాటు అవసరమైన వారికి ట్రస్ట్ తరపున కళ్ళజోళ్ళను ఉచితంగా అందజేశామని తెలియజేశారు.

## ఈశ్వర్ కళాశాల విద్యార్థులకు ఉద్యోగాలు

**నరసరావుపేట టౌన్, ఏప్రిల్ 5 ప్రభాతవార్త :** ఈశ్వర్ ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన 93 మంది



విద్యార్థులు కియా మోటార్స్ ఇండియా లిమిటెడ్ సంస్థలో ఉద్యోగాలు సాధించారు. ఏపి ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ అకాడమి, కియా మోటార్స్ ఇండియా లిమిటెడ్ సంయుక్త ఆధ్వర్యంలో ప్రాంగణ ఎంపికలను శనివారం నిర్వహించినట్లు కళాశాల కార్యదర్శి షేక్.కరీమ్ మొహిద్దీన్, డైరెక్టర్ షేక్.మస్తాన్‌షరీఫ్‌లు తెలియజేశారు. సంస్థ ప్రతినిధి ఉమాశంకర్ పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా కంపెనీ విధి విధానాలను తెలియజేశారు. రాష్ట్రంలోని వివిధ కళాశాలల నుండి 323 మంది విద్యార్థులు పాల్గొన్నట్లు తెలిపారు. కళాశాల ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ షేక్.నజీమా మాట్లాడుతూ కియా వంటి అత్యున్నత సంస్థలో 93 మంది తమ కళాశాల విద్యార్థులు ఉద్యోగాలు సాధించడం సంతోషమన్నారు. కార్యక్రమంలో ఏపి ఐటిఏ డైరెక్టర్ సత్యారత్నం, కోఆర్డినేటర్ రోశిరెడ్డి పాల్గొన్నారు.

## రహదారి విస్తరణతో రూపురేఖలు మారనున్న రెంటచింతల

**రెంటచింతల, ఏప్రిల్ 5 ప్రభాతవార్త:** మండల కేంద్రమైన రెంటచింతలకు త్వరలో మహర్దశ పట్టనుంది. జాతీయ రహదారి 167 ఏడీ విస్తరణలో భాగంగా మాచర్ల, రెంటచింతల, గురజాల గ్రామాల రహదారి అభివృద్ధి పనులకు రూ.54.09 కోట్లు కేటాయించిన క్రమంలో రెంటచింతల రహదారి విస్తరణ పనులకు రూ.8 కోట్లు కేటాయించడంతో గత కొన్నేళ్లుగా నెలకొన్న రహదారి ట్రాఫిక్ సమస్యలకు త్వరలో



చెక్ పడనుంది. రహదారి విస్తరణలో భాగంగా హెచ్‌పీ గ్యాస్ కంపెనీ నుంచి వైఆర్‌ఎస్ హైస్కూల్ వరకు గల రెండు కి.మీ. పరిధిలో రెండు లైన్లతో తారు రోడ్డు నిర్మాణం చేపట్టనున్నారు. రోడ్డు నిర్మాణంలో డివైడర్ ఏర్పాటు, సెంట్రల్ లైటింగ్ సిస్టమ్ ఏర్పాటు చేయనున్నారు. ఇరువైపులా 7 మీటర్ల రహదారి ఏర్పాటులో 1.5 మీటర్ల డివైడర్, లైటింగ్ ఏర్పాటుతో రహదారి అభివృద్ధి పనులు జరిగేలా ప్రణాళిక రూపొందించారు. డ్రైనేజీ నిర్మాణం 1.5 మీటర్ల మేర రహదారి ఇరువైపులా చేపట్టేలా కార్యాచరణ సిద్ధం చేశారు. ప్రధాన రహదారి అభివృద్ధితో రెంటచింతల రూపురేఖలు త్వరలోనే మారనున్నాయి. ప్రధాన రహదారి ఇరువైపులా ఆక్రమణలకు గురికావడంతో ఇప్పటివరకు ట్రాఫిక్ సమస్యలు ఎదుర్కొంటున్న గ్రామస్థుల ఇబ్బందులు త్వరలో తొలగనున్నాయి. ఎన్నాళ్లగానో ఎదురుచూసిన కల రహదారి విస్తరణతో సాకారం కానుంది.

## అట్టడుగు వర్గాల సంక్షేమమే లక్ష్యంగా సీఎం చంద్రబాబు పాలన : మాజీ ఎమ్మెల్యే మక్కెన

**వినుకొండ,ఏప్రిల్5,ప్రభాతవార్త:** స్వాతంత్ర్య సమరయోధులు, సంఘసంస్కర్త, దేశ మాజీ ఉపప్రధాని బాబూ జగ్జీవన్‌రామ్ జీవితం ఎంతో స్ఫూర్తిదాయకమని తెదేపా సీనియర్ నాయకులు, మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు అన్నారు. శనివారం



జగ్జీవన్‌రామ్ 118వ జయంతి పురస్కరించుకొని ప్రభుత్వ చీఫ్ విప్, స్థానిక ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు ఆదేశాల మేరకు మక్కెన, కూటమి నాయకులతో కలిసి నర్సరావుపేట రోడ్డులోని బాబు జగ్జీవన్‌రాం కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా మక్కెన మాట్లాడుతూ నిమ్నజాతులు, బలహీన వర్గాల హక్కులు, సామాజిక రుగ్మతలపై అలుపెరుగని పోరాటం చేసిన మహానుభావులు బాబూ జగ్జీవన్‌రాం అని కొనియాడారు. ఆయన అడుగు జాడల్లో సీఎం చంద్రబాబునాయుడు పాలన కొనసాగిస్తున్నారని పేర్కొన్నారు. ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనార్టీల సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్రంలో కూటమి పాలన చేస్తుందన్నారు. కార్యక్రమంలో కూటమి నాయకులు లెనిన్, నిశ్శంకరావు శ్రీనివాసరావు, పెమ్మసాని నాగేశ్వరరావు, పి.వి సురేష్‌బాబు, దాసయ్య తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ మద్యం కలిగిన వ్యక్తి అరెస్టు



**వినుకొండ,ఏప్రిల్5,ప్రభాతవార్త:** శావల్యాపురం మండలం పిచికలపాలెం గ్రామం బొడ్రాయి వద్ద అక్రమ మద్యం సీసాలు కలిగి ఉన్న వై. శ్రీను అనే వ్యక్తిని అరెస్ట్ చేయడం జరిగినట్లు వినుకొండ ఎక్సైజ్ ఇన్స్‌పెక్టర్ తెలిపారు. అతని వద్ద గల అక్రమ మద్యం సీసాలు స్వాధీనం చేసుకోవడం జరిగిందని పేర్కొన్నారు.

## జగ్జీవన్‌రామ్‌కు నివాళులర్పించిన హౌసింగ్ అసిస్టెంట్ ఇంజనీర్



**రాజుపాలెం, ఏప్రిల్ 5 ప్రభాతవార్త :** మండల కేంద్రమైన రాజుపాలెంలో జగ్జీవన్‌రామ్ జయంతి కార్యక్రమాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. జగ్జీవన్‌రామ్ విగ్రహానికి హౌసింగ్ అసిస్టెంట్ ఇంజనీర్ చింతపల్లి మురళీ మనోహర్ జోషి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జగ్జీవన్‌రామ్ అందించిన సేవలను ఆయన కొనియాడారు. కేంద్ర వ్యవసాయశాఖ మంత్రిగా ఆయన ఎన్నో సంస్కరణలు వ్యవసాయంలో తీసుకురావడం జరిగిందన్నారు. ఆయన నేటి యువతకు ఆదర్శమని తెలిపారు. ఆయనను యువత ఆదర్శంగా తీసుకొని ఆయన బాటలో పయనించాలని హౌసింగ్ అసిస్టెంట్ ఇంజనీర్ చింతపల్లి మురళీ మనోహర్ జోషి పిలుపునిచ్చారు.

## ఘనంగా బాబు జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలు

**సత్తెనపల్లి, ఏప్రిల్ 5 ప్రభాతవార్త :**

**మాదిగ ఉద్యోగ సంఘాల ఆధ్వర్యంలో...**

పట్టణంలో శనివారం బాబు జగ్జీవన్‌రామ్ 117వ జయంతి వేడుకలను మాదిగ ఉద్యోగ సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ప్రేమ్‌కుమార్, ప్రభుదాస్, దేవానంద్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళుర్పించారు. అనంతరం వారు జగ్జీవన్‌రామ్ దేశానికి అందించిన సేవలను గుర్తు చేశారు.



**బిసి సంఘాల ఆధ్వర్యంలో...**

బిసి సంఘం నాయకులు పి.శివ ఆధ్వర్యంలో జగ్జీవన్‌రామ్ విగ్రహానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బిసి నాయకులు గార్లపాటి ప్రభాకర్, ఆలేటి భూషణం, గరికపాటి వజ్రగిరి విజయవర్ధన్ అధ్యక్షత వహించారు. నాయకులు గరికపాటి హిట్లర్, జొన్నలగడ్డ మణిదాస్, గుజ్జర్లపూడి శ్యామ్‌బాబు, పి.రమేష్, చిలకా జాన్సన్,రమణయ్య, దేవదానం, బెన్ని, అంకమ్మరావు, భానూజీ, షరీఫ్, చావల వెంకటేశ్వర్లు, గోవిందు, దస్తగిరి, అశోక్, బాబ్జి పాల్గొన్నారు. కేంద్రమంత్రిగా, ఉప ప్రధానిగా ఆయన అందించిన సేవలను గుర్తు చేశారు.

## క్రికెట్ మ్యాచ్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే కన్నా



**సత్తెనపల్లి, ఏప్రిల్ 5 ప్రభాతవార్త :** పట్టణంలోని శరభయ్య హైస్కూల్ గ్రౌండ్ నందు శనివారం పోలీస్‌శాఖ, బార్ అసోసియేషన్ సభ్యుల మధ్య జరిగిన క్రికెట్ మ్యాచ్‌ని ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీసులు, న్యాయవాదులు ప్రతి రోజూ విధుల నిర్వహణలో ఎంతో ఒత్తిడికి గురవుతారని తెలిపారు. ఇటువంటి క్రికెట్ మ్యాచ్‌లు వారికి ఒత్తిడి నుండి ఉపశమనం కలుగజేస్తాయన్నారు. అలాగే మానసిక, శారీరక ఆరోగ్యానికి క్రీడలు దోహదపడతాయని ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ తెలియజేశారు. కార్యక్రమంలో కన్నా వెంట పార్టీ నాయకులు ఉన్నారు.

## అమ్మచేయూత ఛారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో భోజన ప్యాకెట్ల పంపిణీ



**సత్తెనపల్లి, ఏప్రిల్ 5 ప్రభాతవార్త :** అమ్మచేయూత ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో భోజన ప్యాకెట్ల పంపిణీ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. రైల్వేస్టేషన్ సమీపంలోని వృద్ధులకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. దాత క్యాలిబర్ జాని - ముంతాజ్ బేగం దంపతుల సహకారంతో ఈ కార్యక్రమం జరిగిందని సంస్థ సభ్యులు తెలియజేశారు. షేక్.ఖాజా - మున్నా దంపతుల కుమార్తె ఇనారా పుట్టినరోజు ఈ సందర్భంగా ఈ కార్యక్రమం జరిగిందన్నారు. సంఘం మాజీ అధ్యక్షులు భూషణం మాట్లాడుతూ పేదరికంలోని సమాజం కోసం కృషి చేయాలన్నారు. ఇటువంటి కార్యక్రమాలను భవిష్యత్తులోనూ కొనసాగిస్తామని అమ్మ చేయూత ఛారిటబుల్ ట్రస్ట్ సభ్యులు కుమ్మరి దస్తగిరి, అంకమ్మరావు, నాగేశ్వరరావు, బాబ్జి అన్నారు.

## ఆర్యవైశ్యుల ఆందోళన

సత్తెనపల్లి, ఏప్రిల్ 5 ప్రభాతవార్త : పట్టణంలోని గీతామందిరం దేవాలయం ఎదుట మద్యం దుకాణం ఏర్పాటు చేయడానికి జరుగుతున్న పనులను ఆర్యవైశ్యులు అభ్యంతరం తెలిపారు. మద్యం దుకాణం ఏర్పాటు చేస్తే నియోజకవర్గ వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమం చేస్తామని హెచ్చరించారు. తమ మనోభావాలను దెబ్బతీయవద్దన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడేందుకు తాము సహకరించామని గుర్తు చేశారు. ఈ మేరకు నాయకులు అన్నం సుబ్రహ్మణ్యం, శ్రీను, రాధాకృష్ణ,గోపాల్, రాము,చెంచయ్య, మహిళలు పాల్గొని ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణకు, ఆర్డీవోకు, ఎక్సైజ్ సి.ఐ.కు, తహశీల్దార్‌కు వినతిపత్రాలు అందజేశారు.

## సీతారామకల్యాణ మహోత్సవంలో పాల్గొనాలి



**చెరుకుపల్లి, ఏప్రిల్ 5, ప్రభాతవార్త:** నేడు ఆదివారం చెరుకుపల్లి సంతబజార్‌లో నిర్వహిస్తున్న సీతారామకల్యాణ మహోత్సవంలో భక్త మహాశయులందరూ పాల్గొనాలని నిర్వాహకులు నేరెళ్ళ కాశి, క్షేమంకరిలు తెలిపారు. గత నెల 30 ఉగాది సందర్భంగా శ్రీరామనవమి ఉత్సవాలను ప్రారంభించి నిత్యం షోడసోపచార పూజలు భజన సంకీర్తన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. 6న సీతారామ కల్యాణ మహోత్సవాన్ని, 7న స్వామివారి పట్టాభిషేకం, 8న శ్రీసత్యనారాయణ స్వామి వ్రతాన్ని చెరుకుపల్లి ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో సంతబజారు సత్రంలో నిర్వహిస్తున్నట్లు సంఘ అధ్యక్షుడు విస్సంశెట్టి శ్రీనివాసరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో భక్తులు పాల్గొని భగవంతుని కృపకు పాల్గొనాలని నేరెళ్ళ కాశి క్షేమంకరి దంపతులు విజ్ఞప్తి చేశారు.

# సుందరయ్య పురస్కారంతో సత్బాజుకు ఘన సత్కారం

## -కళలకు కాంతులు తెచ్చిన అహుతులు -కిటకిట లాడిన కళాప్రాంగణం

**యడ్లపాడు, ఏప్రిల్ 5, ప్రభాతవార్త :** యడ్లపాడు గ్రామంలోని పుచ్చలపల్లి సుందరయ్య కళానిలయంలో శుక్రవారం 22వ జాతీయస్థాయి అహ్వాన నాటికల పోటీలు ఘనంగా ప్రారంభమైనాయి. తొలుత స్వర్గీయ కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య గారి చిత్రపటావిష్కరణ గావించారు. ప్రారంభకులు కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి యర్రా రాధాకృష్ణ, సిపియం నాయకులు పోపూరి సుబ్బారావు నిర్వహించారు. అనంతరం అమరావతి అర్ట్స్ వారి చిగురుమేఘం నాటిక ప్రదర్శన నిర్వహించారు. తదుపరి సభా అహ్వానం కార్యక్రమాన్ని డైరెక్టర్ పీపుల్స్ మెడికేర్ మరియు పుడమి మైన్స్ నిర్వాహకులు ముత్తవరపు అరుణకుమారి అహ్వానం పలికారు. సభాకార్యక్రమాన్ని అధ్యక్షులు పుచ్చలపల్లి సుందరయ్య కళానిలయం మరియు వేదిక అధ్యక్షులు డాక్టర్ ముత్తవరపు సురేష్‌బాబు స్వాగతోపన్యాసం నిర్వహించుతూ గత 22సంవత్సరాల నుండి క్రమం తప్పకుండా నాటకోత్సవాలను నిర్వహించుతూ వస్తున్నామని, దీనికి ఎవరికి తగిన విధంగా వారు దాతలు ముందుకు వచ్చి సహాయ సహకారాలు అందించటం అభినందనీయమని, అంతే కాకుండా ప్రతి సంవత్సరం ప్రముఖులకు పుచ్చలపల్లి సుందరయ్య పురస్కారం అందజేయటం జరుగుతుందని, ఈ సంవత్సరం సత్బాజు బాలచందర్‌గారికి ఇవ్వటం ఎంతగానో అనందం కలుగుతుందని, వారు ఇటువంటి పురస్కారాలు లెక్కలేనన్ని తీసుకోని ఉంటారని, అయినా విషయం వారి దృష్టికి తీసుకు వెళ్ళటమే వారు వెంటనే వస్తాను అని తెలపటం చాలా సంతోషమని, అంతే కాకుండా ఇక్కడికి వచ్చిన ప్రతి ఒక్కరూ వారి వారి కార్యక్రమాలలో ఎంతగానో బిజీగా ఉండికూడా రమ్మని అడగటమే రావటం జరిగిందన్నారు. అనంతరం పుచ్చలపల్లి సుందరయ్య పురస్కారాన్ని సంస్కృతి వ్యవస్థాపకులు గుంటూరుకు చెందిన సత్బాజు బాలచందర్‌కు అందజేసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పురస్కార గ్రహిత ప్రసంగిస్తూ ఈ అవార్డు అందుకోవాలంలో అయన చూపిన



మార్గంలో కనీసం పదిశాతం అయినా మనం నడిచి ఉండాలని, అలా ఉన్నానని అనుకోవటంలేదని, అయితే ఈ గ్రామంతో ఉన్న అనుభందం కారణంగా అహ్వానాన్ని అందుకోవటం జరిగిందని, దీనిని ఇచ్చిన నిర్వాహకులకు మరియు అధ్యక్షులు ముత్తవరపు సురేష్‌బాబుకు ప్రత్యేక అభినందనలు తెలుపుతున్నానన్నారు. తొలుత రచయిత నందిరాజు విజయకుమార్



రచించిన బాల చంద్రావ లోకనం పుస్తకాన్ని అవిష్కరించారు. కార్యక్రమంలో ముఖ్యఅతిధి అజో, విభో, కంధాళం ఫౌండేషన్ నిర్వాహకులు అప్పాజోస్యుల సత్యనారాయణ, విశిష్ఠఅతిథి ప్రముఖ నాటక రచయిత పిన్నమనేని మృత్యుంజయరావు, అత్మీయ అతిధులు ప్రముఖ నటులు, రచయిత, దర్శకులు జరుగుల రామారావు, అధ్యక్షులు గుంటూరు కళాపరిషత్ మరియు వేదిక ఉపాధ్యక్షులు పివి మల్లికార్జునరావు, అధ్యక్షులు కవిరాజు సాహితీ సమితి అలోకం పెద్దఅబ్బయ్య, ప్రజా గాయకులు పివి రమణ, మాజీ జిల్లా కార్యదర్శి ప్రజా నాట్యమండలి నూతలపాటి కాళిదాసు, అనంతరం వందన సమర్పణ కార్యక్రమాన్ని ఉపాధ్యక్షులు పుచ్చలపల్లి సుందరయ్య కళానిలయం జరుగుల శంకరరావు నిర్వహించారు. అహుతుల రాక మరియు కళాకారులు తమ ప్రతిభా పాఠవాలను తిలకించటానికి సభాప్రాంగణం అంతయూ కిటకిట లాడింది.

# ప్రజా సమస్యలపై అలుపెరగని పోరాటం చేసిన వ్యక్తి శ్రీధర్

**బాపట్ల,ఏప్రిల్05,ప్రభాతవార్త:** ప్రజా సమస్యలపై అలుపెరగని పోరాటం చేసిన వ్యక్తి జెబి శ్రీధర్ అని బాపట్ల శాసన సభ్యులు వేగేశన నరేంద్ర వర్మ అన్నారు.శనివారం బాపట్ల పట్టణం లోని అంబేద్కర్ భవన్ లో సిపిఐ సీనియర్ నాయకులు జెబి శ్రీధర్ సంస్మరణ సభలో పాల్గొని వారి చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ,జనసేన పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త నామన వెంకట శివన్నారాయణ తదితరులు పాల్గొన్నారు.




# ఇదే నా పల్లెలో రహదారులకు మరమ్మత్తులు చేసే విధానం

**కర్లపాలెం,ఏప్రిల్05,ప్రభాతవార్త:** బాపట్ల నియోజకవర్గంలో రహదారులకు మరమ్మత్తుల పేరుతో బాగా ఉన్న రోడ్లను పగలగొట్టి బాగు చేస్తామని గులకరాళ్ల పోసి వదిలేశారు. ఇంతవరకు వాటి మీద తారు పోయలేదు. దాదాపు నెలరోజుల పైగా అవుతున్న కూడా వాటి మీద తారు పోయకపోవడంతో ద్విచక్ర వాహనాల టైర్లు రాళ్ల దెబ్బకు పగిలిపోతున్నాయి. అధికారులు పనుల ఆలస్యంపై ఎందుకు పట్టించుకోవడం లేదో అర్థం కావటం లేదు. వెంటనే స్పందించి తారుపోసేటట్లు చర్యలు తీసుకోవాలని వాహనదారులు విజ్ఞప్తి చేస్తున్నారు. మండల పరిధిలోని నర్రావారిపాలెం గ్రామంలో ఈ సమస్య ఇంత విపరీతంగా ఉంది అసలు రోడ్డు పగలగొట్టుకుండా ఉంటే బాగుండేది బాగా ఉన్న రోడ్డు ఇలా పగలకొట్టి నెలలు తరబడి ఇలా గులక రాళ్ల మీద ప్రయాణం చేయాల్సి వస్తుంది అని వాహనదారులు వాపోతున్నారు.



# ఉత్కంఠ మ్యాచ్ లో మార్పు చెన్నెయ్యగారిపాలెం భారీ విజయం

**కర్లపాలెం,ఏప్రిల్05,ప్రభాతవార్త:** కర్లపాలెం మండలం నర్రావారిపాలెం గ్రామంలో జరుగుతున్న కోన ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ లో శనివారం జరిగిన ఉత్కంఠ భరిత మ్యాచ్లో పాత నందాయపాలెం టీం పై మార్పు చెన్నెయ్యగారి పాలెం టీం విజయం సాధించింది. మొదట బ్యాటింగ్ చేసిన మార్పు చెన్నెయ్యపాలెం నిర్ణీత 10 ఓవర్లలో 113 పరుగులు సాధించారు. అనంతరం బ్యాటింగ్ ప్రారంభించిన పాత నందాయపాలెం టీం 50 పరుగులకు ఆలౌట్ అయ్యారు. ఈ మ్యాచ్లో ఉత్తమ ప్రదర్శన కనపర్చిన ప్యార్రి ఆనంద్ కు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు లభించింది. ఇతను మొత్తం 38 పరుగులు సాధించి మూడు వికెట్లు తీశారు. అలాగే ఈ టీం సభ్యుల్లైన మార్పు సత్యం హ్యాట్రిక్ వికెట్లు తీసి ఉత్తమ ప్రదర్శన చేశారు. అతనికి నర్రా మణికంఠ వ్యక్తిగత బహుమతిని అందజేశారు. నర్ర నాగరాజు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ ప్రత్యేక బహుమతిని అందజేశారు.



# ఘనంగా బాబు జగజీవన్ రామ్ జయంతి వేడుకలు

**కర్లపాలెం,ఏప్రిల్05,ప్రభాతవార్త:** కర్లపాలెం సెంటర్లో శనివారం మాజీ ఉపప్రధాని, సంస్కర్త బాబు జగజీవన్ రామ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ సేవా సమాజం గౌరవ అధ్యక్షులు ముంజవరపు పరమానంద కుమార్ అధ్యక్షతన ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సమాజానికి, దేశానికి ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఎన్నో గొప్ప సంస్కరణ తీసుకొని వచ్చి అట్టడుగు వర్గాలకు ఆదర్శంగా నిలిచి భారతదేశానికి ఎంతో గొప్ప సేవలు చేసిన ఆయన జీవితం పలువురికి ఆదర్శమని ఈ సందర్భంగా వక్తలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో బాపట్ల నియోజకవర్గ మైనార్టీ కన్వీనర్ తాజ్ మాజీ ఎంపీటీసీ సుజాత టిడిపి ఎస్సీ సెల్ అధ్యక్షుడు దాస్, మాజీ సర్పంచ్ కనకరత్నం, ఉపాధ్యాయులు జకర్యా, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



# విప్రో ఐటీ కంపెనీకి ఎంపికైన కృష్ణవేణి డిగ్రీ విద్యార్థులు

**నరసరావుపేట, ఏప్రిల్ 5 ప్రభాతవార్త :** కృష్ణవేణి డిగ్రీ కళాశాల విద్యార్థులు విప్రో ఐటి కంపెనీకి ఎంపికయ్యారు. ప్రిన్సిపాల్ నాతాని వెంకటేశ్వర్లు శనివారం మాట్లాడారు. ఆన్‌లైన్ ఎగ్జామ్ ద్వారా తమ విద్యార్థులు కమ్యూనికేషన్ లాంగ్వేజ్ లోనూ, టెక్నికల్ రౌండ్స్ లోను మంచి ప్రతిభ చూపారన్నారు. విప్రో సంస్థ విడుదల చేసిన ఫలితాలలో తమ కళాశాల నుండి ఇద్దరు విద్యార్థినులు మంచి వేతనాలతో ఉద్యోగాలు సాధించడం సంతోషమని ప్రిన్సిపాల్ నాతాని వెంకటేశ్వర్లు తెలియజేశారు. కార్యక్రమంలో టిపిఎ బాలకోటేశ్వరరావు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్‌ను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలి

**బాపట్ల,ఏప్రిల్05,ప్రభాతవార్త:** గొప్ప సామాజిక సంఘసంస్కర్త, స్వాతంత్ర్య సమరయోధుడైన డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ ను ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలని జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్ తెలిపారు.డా. బాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతి సందర్భంగా సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ బాలికల వసతి గృహంలో శనివారం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్, బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ, బుడా చైర్మన్ సలగల రాజశేఖర్ బాబు, ఆర్డీవో పి గ్లోరియా, తదితరులు పుష్పమాలలతో ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా సంయుక్త కలెక్టర్ మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ ను ప్రేరణగా తీసుకుని విద్యార్థినీలు ముందుకు సాగాలన్నారు. ఎస్సీల నుంచి తొలి రాజకీయ నాయకుడు, భారత ఉప ప్రధానిగా ఎదిగిన గొప్ప వ్యక్తిగా ఆయన అభివర్ణించారు. మంత్రి పదవులను సమర్ధంగా నిర్వహించారని, మంత్రిగా ఆయన పనిచేసిన కాలంలో హరిత విప్లవం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిందన్నారు. పేదరికం నుండి వచ్చిన జగ్జీవన్ రామ్ ఎంతో ఉన్నత స్థాయికి ఎదిగారని,



భారత దేశ సంక్షేమ కొరకు ఎన్నో సంస్కరణలు చేశారన్నారు. బాబు జగ్జీవన్ రామ్, అంబేద్కర్ సాధించిన విజయాలను భావితరాలకు వివరించాలని ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం వారి జయంతి కార్యక్రమాలను ప్రభుత్వ వసతి గృహాలలోనే నిర్వహించాలని ఉత్తర్వులు ఇచ్చిందన్నారు. ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాలయాలను ప్రభుత్వం దేవాలయాలుగా భావిస్తున్నందున ఇక్కడే నిర్వహిస్తామన్నారు.బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ మాట్లాడుతూ భారతమాత ముద్దుబిడ్డ జగ్జీవన్ రామ్ ను ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకుని ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. 40 సంవత్సరాలు పార్లమెంటు సభ్యుడిగా, 34 ఏళ్ల పాటు కేంద్ర క్యాబినెట్ మంత్రిగా పనిచేసి చరిత్రలో నిలిచిన గొప్ప నాయకుడన్నారు. ఏ శాఖను కేటాయించినప్పటికీ తన ప్రతిభా పాటవాలను చాటుకుని, ఉన్నత విలువలతో మంచి పాలన అందించారన్నారు. దేశ స్వాతంత్రం కొరకు విరోచితంగా పోరాడిన యోధుడని ఆయన చెప్పారు.బుడా చైర్మన్ సలగల రాజశేఖర్ బాబు మాట్లాడుతూ విద్యతోనే పేదరికాన్ని జయించవచ్చని చాటి చెప్పిన మహనీయుడు బాబు జగ్జీవన్ రామ్ అని తెలిపారు. విద్య, ఆర్థిక రంగాలలో అడుగులు ముందుకు వేసినప్పుడే నిజమైన స్వాతంత్రం సాధించినట్లు అవుతుందన్నారు.జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా నిర్వహించిన వివిధ పోటీలలో విజేతలైన విద్యార్థినీలకు జిల్లా సంయుక్త కలెక్టర్, శాసనసభ్యులు చేతుల మీదుగా బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో పి గ్లోరియా, జిల్లా ఎస్సీ సంక్షేమ శాఖ సాధికారత అధికారి రాజా దెబోరా, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని ఎస్ విజయమ్మ, ఎస్సీ, ఎస్టీ నాయకులు చారువాక, ఎన్ ధర్మానాయక్, జి నాగమణి, తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక సమానత్వమే బాబూ జగ్జీవన్‌రామ్ ఊపిరి

**విజయపురిసౌత్, ఏప్రిల్ 5 ప్రభాతవార్త:** అంటరానితనం నిర్మూలన కోసం, పీడిత, తాడిత ప్రజల కోసం తన జీవితాన్ని అంకితం చేసిన దళిత చిహ్నం బాబూ జగ్జీవన్‌రామ్ సామాజిక సమానత్వమే ఊపిరిగా జీవించారని అన్నారు. మానవ సేవ సహాయ సమితి అధ్యక్షులు పలుకూరి జోసెఫ్‌బాబు, చర్మకారుల సంఘ అధ్యక్షుడు బీర్నీడి కుమార్‌ల ఆధ్వర్యంలో భారత ఉపప్రధాని డా॥ బాబూ జగ్జీవన్‌రామ్ 118వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. విజయపురిసౌత్‌లోని అంబేద్కర్ సెంటర్లో జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అణగారిన వర్గాల అభ్యున్నతికై ఎన్నో పోరాటాలు చేసిన సంఘ సంస్కర్త జగ్జీవన్‌రామ్ అని కొనియాడారు. జీవితంలో ఎదురైన అవమానాలను, ఆటంకాలను విజయాలుగా మలుచుకున్న గొప్ప దేశభక్తుడు జగ్జీవన్‌రామ్ అని, నేటి యువత ఆయనను ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. అనంతరం లడ్డూలు పంచిపెట్టారు. ముందుగా డప్పులతో ఊరేగింపుగా వచ్చి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేశారు. ఈ కార్యక్రమంలో నెలటూరి మోహన్, కుక్కమూడి జీవన్, కుక్కమూడి కుమారి, నెలటూరి అహరోను, వంకాయలపాటి రామదాసు, గోనె మోషే, కొండయ్య, గొల్ల శుభాష్, నల్లూరి అరుణ్‌కుమార్, సువర్ణబాబు, మస్తాన్, నాగరాజు, వంకాయలపాటి రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



# అంబేద్కర్,బాబూజీ పేదల సంక్షేమం, సామాజిక సమానత్వం కోసం తమ జీవితాలను త్యాగం చేశారు : మాజీమంత్రి, ఎమ్మెల్యే ప్రత్తిపాటి

చిలకలూరిపేట,ఏప్రిల్5,ప్రభాతవార్త: సమసమాజ స్థాపన, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం పాటుపడిన అతికొద్ది మంది మహనీయుల్లో



బాబూ జగజ్జీవన్‌రామ్ ఒకరని, బడుగు, బలహీనవర్గాల హృదయాలలో ఆయన స్థానం సుస్థిరమని మాజీమంత్రి,నియోజకవర్గ శాసన సభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. శనివారం పట్టణంలోని టిడిపి కార్యాలయంలో బాబు జగజ్జీవన్‌రామ్ 118వ జయంతిని పురస్కరించుకొని జగజ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ప్రత్తిపాటి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్, జగజ్జీవన్‌రామ్‌లు పేద ప్రజల సంక్షేమం, సామాజిక సమానత్వం కోసం తమ జీవితాలనే త్యాగం చేశారని అన్నారు. నేటితరం ఆదర్శంగా తీసుకొని దేశహితం కోసం పాటుపడాలని ప్రత్తిపాటి తెలిపారు. భారత ఉపప్రధానిగా బాబు జగజ్జీవన్‌రామ్ దేశానికి ఎనలేని సేవలు అందించారని, హరిత విప్లవం, భారత వ్యవసాయరంగ ఆధునీకరణలో బాబు జగజ్జీవన్‌రామ్ పాత్ర ఎంతో ఉందని అన్నారు. అంబేద్కర్, జగజ్జీవన్‌రామ్ ఆశయసాధనే స్ఫూర్తిగా కూటమి ప్రభుత్వం బడుగు, బలహీనవర్గాల సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి చంద్రబాబు అమలుచేసిన, చేస్తున్న పథకాలు దేశంలో మరే రాష్ట్రంలోనూ లేని ప్రత్తిపాటి తెలిపారు. ఎన్టీఆర్ విదేశీ విద్య పథకం ద్వారా ఎందరో దళిత యువత విదేశాలలో ఉన్నత విద్య అభ్యసించేలా చేసిన ఏకైక వ్యక్తి చంద్రబాబేనని ప్రత్తిపాటి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గంలోని వివిధ హోదాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గంలో 100తెదేపా శాశ్వత సభ్యత్వాలు నమోదు కావటం గర్వకారణం : ఎమ్మెల్యే ప్రత్తిపాటి

**చిలకలూరిపేట,ఏప్రిల్5,ప్రభాతవార్త:** రాష్ట్ర వ్యాప్తంగా తెలుగుదేశం పార్టీ సభ్యత్వాల పట్ల ప్రజలు అత్యంత ఉత్సాహం చూపుతున్నారని, అందుకు నిదర్శనం చిలకలూరిపేటలో శాశ్వత సభ్యత్వాల సంఖ్య 100కు చేరుకోవడం గర్వకారణమని రాష్ట్ర వ్యాప్తంగా సభ్యత్వాల సంఖ్య స్వల్పకాలంలోనే ఒక కోటికి చేరుకోవడం టిడిపి పట్ల ప్రజలలో ఉన్న ఆదరణకు నిదర్శనమని మాజీమంత్రి, నియోజకవర్గ శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. శనివారం రూరల్ మండల టిడిపి అధ్యక్షులు జవ్వాజి మదన్‌మోహన్ ఆధ్వర్యంలో టిడిపి శాశ్వత సభ్యత్వం తీసుకున్న మండలానికి చెందిన గొట్టిపాటి బాబు, తాళ్లూరి సాంబశివరావులను ప్రత్తిపాటి అభినందించారు. నిజాయితీ, నిబద్ధత, గౌరవం, ధైర్యంతో కూడిన ఒకరకమైన గుర్తింపు టిడిపినుంచి మాత్రమే వస్తుందని ప్రత్తిపాటి అన్నారు. దేశంలో ఏ రాజకీయపార్టీకి లేని కార్యకర్తల బలం తెలుగుదేశం పార్టీకి ఉండటం గర్వించదగిన అంశమని అన్నారు. కార్యకర్తల మనోభావాలను గౌరవిస్తూ వారి అభిప్రాయాలకు విలువనిస్తూ వారిలో ఒకరిగా కలిసిపోయే పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ తెలుగుదేశం పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్నారని ప్రత్తిపాటి కొనియాడారు. నారా లోకేష్ స్ఫూర్తి, చొరవతో సభ్యత్వ ప్రక్రియ ఊరువాడ పండుగలా సాగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నెల్లూరి సదాశివరావు, షేక్ కరిముల్లా, తోట బ్రహ్మస్వాములు, జవ్వాజి మదన్‌మోహన్, పిల్లి కోటి, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# అంటరానితనం నిర్మూళనలో జగజ్జీవన్‌రామ్ కీలకపాత్ర

## -వైసీపీ సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి చిన కోటేశ్వరరావు

గురజాల, ఏప్రిల్ 5 ప్రభాతవార్తః అంటరానితనం నిర్మూళనలో దేశ ఉప ప్రధాని బాబు జగజ్జీవన్‌రామ్ కీలకపాత్ర పోషించారని వైసీపీ సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి కర్రా చిన కోటేశ్వరరావు అన్నారు. పట్టణంలోని జీవిసీ కాలనీలో శనివారం జగజ్జీవన్‌రామ్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జగజ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పి ంచారు. చిన కోటేశ్వరరావు మాట్లాడుతూ పోస్టల్ శాఖలో పనిచేస్తున్న సిబ్బందికి సైకిల్, యూనిఫాం, గొడుగు ఇప్పించడం, ఆకలితో అల్లాడుతున్న పేదలకు ఫుడ్ కార్పొరేషన్ ఏర్పాటు చేసి రేషన్ షాపు ద్వారా రేషన్ బియ్యం అందించిన ఘనత జగజ్జీవన్‌రామ్‌దే అన్నారు. జగజ్జీవన్‌రామ్‌ను ఆదర్శంగా తీసుకొని దివంగత వైఎస్ఆర్, మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిలు పేదలకు ఎంతో సేవ చేశారన్నారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో చాగంటి సురేష్, కోటా చందు, కిన్నెర మోహన్‌గాంధీ, పిచ్చయ్య, కలకండ సంపత్ తదితరులు పాల్గొన్నారు.



**కూటమి నేతల ఆధ్వర్యాన :** గురజాల పట్టణంలో కూటమి నేతల ఆధ్వర్యాన జగజ్జీవన్‌రామ్ జయంతిని ఘనంగా నిర్వహించారు. మాచర్ల రోడ్డులోని జగజ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా కూటమి నేతలు మాట్లాడుతూ జగజ్జీవన్‌రామ్ నాయకత్వం నేటితరం యువత ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ కన్వీనర్ రాంబాబు, న్యాయవాది కత్తి చలమరాజు, మున్సిపల్ ఇన్‌చార్జి చైర్మన్ బడేజాని, కౌన్సిలర్ బొల్లయ్య, శరమాల హనుమంతురావు, చింతకాయల కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు నిర్మాణంతో ఇరు గ్రామాల ప్రజల ప్రయాణ కష్టాలకు చెక్ : ప్రత్తిపాటి

**యడ్లపాడు, ఏప్రిల్ 5, ప్రభాతవార్త :** నూతన బీటీ రోడ్డు నిర్మాణంతో సంగం గోపాలపురం, చెంఘీస్‌ఖాన్‌పేట గ్రామాల వాసుల ప్రయాణ కష్టాలు తీరునున్నాయని, దీనిని 6.15కోట్లతో ప్రభుత్వం కొత్తరోడ్డు నిర్మాణం చేపట్టిందని మాజీ మంత్రి ప్రస్తుత శాసన సభ్యులు ప్రత్తిపాటి పుల్లారావురు తెలిపారు. మండల పరిధిలోని బోయపాలెం నుండి నిర్మిత మవతున్న రోడ్డు పనులను అయన శనివారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా అర్ అండ్ బీ అధికారులు, కాంట్రాక్టర్‌కు పలు సూచనలు చేశారు. రోడ్డు నాణ్యతలో తేడా రాకూడదని, మంచి రోడ్డు వేశారని ప్రజలు చెప్పుకునేలా పనులు చేయాలన్నారు. భారీవర్షాలకు తట్టుకునేలా రోడ్డు వేయాలని, పనులనాణ్యతపై ప్రజల నుంచి ఫిర్యాదులు వస్తే, బాధ్యులపై కఠిన చర్యలు ఉంటాయన్నారు. కూటమి ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా యుద్ధప్రాతిపదికన రోడ్డు నిర్మాణ, మర్మమత్తులు పూర్తిచేసిందని తెలిపారు. గత ప్రభుత్వం జాతీయ రహదారులు సహా గ్రామీణ రోడ్లను గుంతలమయం చేసిందని, ప్రజల ప్రాణాలు పోతున్నా నిర్లక్ష్యంగా వ్యవహరించిందన్నారు. కార్యక్రమంలో జనసేన ఇంచార్జీ తోట రాజా రమేష్, టీడీపీ నాయకులు నెల్లూరి సదాశివరావు, కామినేని సాయిబాబు, జువ్వాజి మధన్ మోహన్, భాషా, రత్తయ్య, గ్రామ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# సోమవారం చిలకలూరిపేట పట్టణం ప్రత్తిపాటి గార్డెన్స్‌లో ప్రజా పిర్యాదుల పరిష్కార వేదిక : జిల్లా కలెక్టర్ పి అరుణ్‌బాబు

చిలకలూరిపేట,ఏప్రిల్5,ప్రభాతవార్త: ప్రజా పిర్యాదుల పరిష్కార వేదికను ఈనెల 7వ తేది సోమవారం చిలకలూరిపేట పట్టణంలో నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ పి అరుణ్‌బాబు తెలిపారు. పట్టణంలోని ప్రత్తిపాటి గార్డెన్స్ నందు ఉదయం 10 గంటలకు పిజిఆర్ఎస్ ప్రారంభమవుతుందని తెలిపారు. పిజిఆర్ఎస్ కార్యక్రమాన్ని బలోపేతం చేస్తూ ప్రజలకు మరింత చేరువ చేసేందుకు నియోజకవర్గస్థాయిలో ఈ వేదిక నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. అందులో బాగంగా తొలిసారిగా చిలకలూరిపేట నియోజకవర్గాన్ని ఎంపిక చేయడం జరిగిందన్నారు. జిల్లా అధికారులతో కలసి ప్రజల వద్దనుండి పిర్యాదులు స్వీకరించడం జరుగుతుందని, అదే సమయంలో జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లో సైతం పిర్యాదులు స్వీకరించేందుకు ఒక అధికారి అందుబాటులో ఉంటారని ఆయన తెలిపారు. కావున ఈ అవకాశాన్ని నియోజకవర్గ ప్రజలు వినియోగించుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# గ్రంధాలయంలో బాబు జగజ్జీవన్‌రామ్ జయంతి వేడుకలు

**నాదెండ్ల,ఏప్రిల్5,ప్రభాతవార్త:** మండల కేంద్రమైన నాదెండ్ల శాఖ గ్రంధాలయంలో మాజీ ఉపప్రధాని బాబూ జగజ్జీవన్‌రామ్ జయంతి వేడుకలను శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఉపప్రధాని బాబు జగజ్జీవన్‌రామ్ చిత్రపటానికి సిబ్బంది పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా లైబ్రేరియన్ రావూరి శ్రీనివాసరావు జగజ్జీవన్‌రామ్ దేశానికి చేసిన సేవలు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రంధాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# యువకుని ఆత్మహత్య



**చిలకలూరిపేట,ఏప్రిల్5,ప్రభాతవార్త:** పట్టణంలోని గుండయ్యతోటలో ఉరివేసుకొని యువకుడు మరణించిన సంఘటన చోటుచేసుకుంది. శనివారం అర్బన్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గుండయ్యతోట 4వ లైన్‌లో నివాసం ఉంటున్న గేరా రాజేష్ (25) తన ఇంటిలో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడన్న సమాచారం అందుకొని సంఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. పూర్తి వివరాలు తెలియవలసి ఉన్నట్లు వారు తెలిపారు.

# బాబు జగజ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించిన ఎంఈఓ శ్రీనివాసరావు

**చిలకలూరిపేట,ఏప్రిల్5,ప్రభాతవార్త:** భారతదేశ మాజీ ఉపప్రధాని బాబు జగజ్జీవన్‌రామ్ జయంతిని పురస్కరించుకొని పట్టణంలోని మండల విద్యాశాఖాధికారి కార్యలయంలో శనివారం బాబు జగజ్జీవన్‌రామ్ చిత్రపటానికి మండల విద్యాశాఖాధికారి ఎ శ్రీనివాసరావు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాబు జగజ్జీవన్‌రామ్ బాబూజీగా భారతదేశంలో పిలవబడ్డారని, భారత పార్లమెంట్‌లో సుధీర్ఘకాలం వ్యవసాయ, కార్మిక శాఖలను ఆయన సమర్ధవంతంగా నిర్వహించారని పేర్కొన్నారు. అణగారిన వర్గాల వారి కోసం ఆయన చేసిన కృషి ఎనలేనిదని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# ఘనంగా బాబు జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలు

**వెల్దుర్తి, ఏప్రిల్ 5 ప్రభాతవార్త:** స్వాతంత్ర్య సమరయోధుడు, మాజీ ప్రధాని డాక్టర్ బాబు



జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలు శనివారం వెల్దుర్తిలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి స్వర్గీయ జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుడుగా, కేంద్ర కేబినెట్లో ఎక్కువ కాలం పనిచేసిన మంత్రిగా, అణగారిన వర్గాల హక్కుల కోసం పోరాడిన బాబు జగ్జీవన్‌రామ్ లాంటి సహనీయులను స్మరించుకుంటూ, వారి మార్గాలను అనుసరిస్తే సామాజిక వ్యవస్థ ఎంతో బలోపేతమవుతుందని ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వెల్దుర్తి మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# తహశీల్దారు కార్యాలయంలో జగ్జీవన్‌రామ్ జయంతి

**కారంపూడి, ఏప్రిల్ 5 ప్రభాతవార్త:** వ్యవసాయ రంగ అభివృద్ధికి మాజీ ఉప ప్రధాని డా॥ బాబు జగ్జీవన్‌రామ్ చేసిన సేవలు అనిర్వచనీయమని కారంపూడి మండల తహశీల్దారు ఆర్.వెంకటేశ్వర్లు నాయక్ అన్నారు. శనివారం తహశీల్దారు కార్యాలయంలో జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ వేముల శ్రీనివాసరావు, ఒప్పిచర్ల వీఆర్వో భూక్యా శ్రీనివాసరావునాయక్, వీఆర్ఏ కొమ్ము కిషోర్, చెన్నయ్య, అంజమ్మ, అటెండవర్ వలి తదితరులు పాల్గొన్నారు.



# 'పెద్ది' ఫస్ట్ షాట్ వర్క్ కంప్లీట్



గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ ప్రధాన పాత్రలో సంచలనాత్మక దర్శకుడు బుచ్చి బాబు సానా తెరకెక్కిస్తున్నచిత్రం 'పెద్ది'. శ్రీరామ నవమి సందర్భంగా పెద్ది ఫస్ట్ షాట్‌ను రిలీజ్ చేయబోతూన్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం ఈ ఫస్ట్ షాట్‌కు సంబంధించిన పనుల్ని పూర్తి చేశారు. ఇక ఏప్రిల్ 6న ఈ ఫస్ట్ షాట్‌ను రిలీజ్ చేసేందుకు ముహూర్తం ఫిక్స్ చేశారు. ఈ ఫస్ట్ షాట్ ఏప్రిల్ 6న ఉదయం 11:45 గంటలకు విడుదల కానుంది. ఫస్ట్ షాట్ విడుదలకు కేవలం రెండురోజులు మాత్రమే మిగిలి ఉండగా బుచ్చి బాబు సానా, సంగీత దర్శకుడు ఎ.ఆర్.రెహమాన్ తుది మిక్సింగ్ పనిని పూర్తి చేశారు. ఈ ఆదివారం ఫస్ట్ షాట్ గ్రాండ్‌గా విడుదల కానుంది. అభిమానులు ఇప్పుడు ఏప్రిల్ 6న ఈ గ్లింప్స్‌ను చూడటానికి సిద్ధంగా ఉన్నారు. ఈ ఫస్ట్ షాట్ తెలుగు, హిందీ, తమిళం, కన్నడ, మలయాళ భాషలలో విడుదల కానుంది. మైత్రి మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ సమర్పణలో వృద్ధి సినిమాస్ బ్యానర్‌పై వెంకట సతీష్ కిలారు భారీ బడ్జెట్ తో ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. పెద్ది చిత్రం టెక్నికల్‌గా హై స్టాండర్డ్స్‌లో అభిమానుల అంచనాల్ని పెంచేలా పెద్ది ఫస్ట్ షాట్ పవర్‌ప్యాక్డ్ విజువల్ ట్రీట్ ఇస్తుందని చిత్రయూనిట్ హామీ ఇస్తోంది. ఈ చిత్రంలో యువ నటి జాన్వీ కపూర్ కథానాయికగా నటిస్తుండగా.. కన్నడ నటుడు శివ రాజ్ కుమార్ అద్భుతమైన పాత్రను పోషిస్తున్నారు. ఈ చిత్రంలో జగపతి బాబు, దివ్యేందు కీలక పాత్రలు పోషిస్తున్నారు. ప్రముఖ సినిమాటోగ్రాఫర్ ఆర్. రత్నవేలు డైరెక్టర్ ఆఫ్ ఫోటోగ్రఫీగా పనిచేస్తున్నారు. నవీన్ నూలి ఎడిటింగ్ బాధ్యతలు నిర్వహిస్తున్నారు. అవినాష్ కొల్లా ప్రొడక్షన్ డిజైనర్‌గా ఉన్నారు. ఈ చిత్రం గురించి మరిన్ని అప్‌డేట్‌లు త్వరలో రానున్నాయి. ప్రస్తుతం పెద్ది ఫస్ట్ షాట్ కోసం అభిమానులు, సినీ ప్రేమికులు ఎంతోఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.

# 'మ్యాడ్ స్క్వేర్' విజయోత్సవం

ఈ వేసవికి ప్రేక్షకులకు వినోదాల విందుని అందిస్తూ, సంచలన విజయం సాధించిన చిత్రం మ్యాడ్ స్క్వేర్. భారీ అంచనాల నడుమ మ్యాడ్ స్క్వేర్ చిత్రం మార్చి 28న ప్రేక్షకుల ముందుకు వచ్చింది. థియేటర్లలో నవ్వుల జల్లు కురిపిస్తున్న ఈ చిత్రం, భారీ వసూళ్లతో అఖండ విజయాన్ని సొంతం చేసుకుంది. ఈ నేపథ్యంలో హైదరాబాద్‌లోని శిల్పకళా వేదికలో విజయోత్సవ వేడుకను నిర్వహించారు నిర్మాతలు. ఈ వేడుకకు మ్యాన్ ఆఫ్ మాసెస్ ఎన్టీఆర్, ప్రముఖ దర్శకులు త్రివిక్రమ్ శ్రీనివాస్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. మ్యాన్ ఆఫ్ మాసెస్ ఎన్టీఆర్ మాట్లాడుతూ, "అభిమాన సోదరులందరికీ నమస్కారం. చాలాకాలం అయిపోయింది మిమ్మల్ని ఇలా కలిసి. ఈరోజు నాగవంశీ పుణ్యాన మనం ఇలా కలుసుకోగలిగాం. నవ్వించడం అనేది చాలా గొప్ప వరం. మనకు ఎన్నో బాధలున్నా, ఎన్ని కష్టాలున్నా ఒక మనిషి వచ్చి మనల్ని నవ్వించగలిగితే ఈ కష్టాల నుంచి బయటకు వెళ్ళి పోదాం కదా అనే ఆలోచన మన అందరికీ ఉంటుంది. అలా నవ్వించగలిగిన మనిషి చాలా అరుదుగా దొరుకుతారు. ఈరోజు దర్శకుడు కళ్యాణ్ శంకర్‌గా మనకు దొరికాడు ఇక్కడ. మ్యాడ్ 2



తో ఇంతటి భారీ విజయాన్ని అందుకున్న కళ్యాణ్‌కి కంగ్రాచులేషన్స్. ఒక చిత్రాన్ని హిట్‌చేసిన తర్వాత సీక్వెల్‌గా అంతకంటే గొప్పగా ప్రేక్షకులను రంజింపజేయడం చాలా కష్టం. కానీ కళ్యాణ్ సాధించగలిగాడు. ఎందుకంటే ఆయనది స్వచ్ఛమైన హృదయం అన్నారు. ప్రముఖ దర్శకులు త్రివిక్రమ్ శ్రీనివాస్ మాట్లాడుతూ, "అందరికీ నమస్కారం. ముందుగా మ్యాడ్ టీంకి యాక్టర్లకి, టెక్నీషియన్స్‌కి అందరికీ పేరుపేరునా కంగ్రాచులేషన్స్. మన ఇంటి ఫంక్షన్‌లో మన వాళ్ళని మనమే పొగొడుకోవడం అనేది కొంచెం ఇబ్బందిగా ఉంటుంది. అందుకే నేను ఎక్కువగా మాట్లాడట్లేదు అన్నారు. చిత్ర కథానాయకుడు నార్నె నితిన్ మాట్లాడుతూ, "మా ఈవెంట్‌కి వచ్చిన బావ(ఎన్టీఆర్) అభిమానులు థాంక్యూ సో మచ్. నాకు జనతా గ్యారేజ్‌లోని ఒక డైలాగ్ చెప్పాలని ఉంది. ఫర్ ఏ చేంజ్.. ఆ బలహీనుడి పక్కన ఒక బలముంది. ఈ మాట నేను ఊరికే చెప్పట్లేదు. మా మ్యాడ్1 షూటింగ్ పూర్తయింది. కానీ అప్పటికి సినిమాపై బజ్ లేదు. అప్పుడు బావ ట్రైలర్ లాంచ్ చేశారు. కావాల్సినంత బజ్ వచ్చింది అన్నారు.

# 'మహాకాళి'లో అక్షయ్ ఖన్నా

ప్రశాంత్ వర్మ సినిమాటిక్ యూనివర్స్ (పివిసియు)ను ప్రేక్షకులను పరిచయం చేసిన హనుమాన్ పాన్‌ఇండియా విజయం తర్వాత, ఈ ఫ్రాంచైజీలోని నెక్స్ట్ ప్రాజెక్టుల కోసం దేశవ్యాప్తంగా అంచనాలు పెరుగుతున్నాయి. ఇంతకుముందు ప్రకటించిన మూడవ ప్రాజెక్ట్ మహాకాళి పివిసియులో కొత్త అధ్యాయానికి నాంది పలుకుతుంది. ఆర్‌కెడి స్టూడియోస్ నిర్మిస్తున్న ఈ చిత్రం నెక్స్ట్ లెవల్‌కి తీసుకెళ్లడానికి సిద్ధంగా ఉంది. లేటెస్ట్ అప్‌డేట్ ఏమిటంటే, ఇటీవల చావాలో తన పవర్ ఫుల్ నటనతో చెరగని ముద్ర వేసిన బాలీవుడ్ స్టార్ అక్షయ్ ఖన్నా మహాకాళి తారాగణంలో చేరబోతున్నారు. ఈ చిత్రంలో అతని సూపర్ హీరో యూనివర్స్‌కి కొత్త కోణాన్ని, డెప్త్ యాడ్ చేయ బోతోంది. ప్రశాంత్ వర్మ సినిమాటిక్ యూనివర్స్‌లో మహాకాళి ప్రతిష్టాత్మకంగా రూపొందు తోంది, పౌరాణిక ఇతివృత్తాలను వినూత్నమైన సూపర్ హీరో కథలతో బ్లెండ్ చేస్తుంది. దర్శకుడు, కీలక తారాగణం, సహా మరిన్ని వివరాలను మేకర్స్ త్వరలో రివిల్ చేయనున్నారు. తారాగణం: అక్షయ్ ఖన్నా

సాంకేతిక సిబ్బంది:
షోరన్నర్: ప్రశాంత్ వర్మ
బ్యానర్: ఆర్‌కెడి స్టూడియోస్
పీఆర్వో: వంశీ శేఖర్.



## మన్నారా చోప్రా నయా లుక్



# అవార్డ్ విన్నింగ్ మూవీ 'ముత్తయ్య'

అవార్డు విన్నింగ్ మూవీ ముత్తయ్య త్వరలో ఓటిటిలో ప్రీమియర్‌కు రెడీ అవుతోంది. సినిమాల్లో నటించాలనే కలగనే 70 ఏళ్ల వృద్ధుడి కథను తెరపై హృద్యంగా ఆవిష్కరించిందీ సినిమా. తన కలను నెరవేర్చుకునే క్రమంలో ఎన్నో అడ్డంకులు అధిగమించిన అతని జర్నీ ఎంతో స్ఫూర్తిని పంచుతుంది. ముత్తయ్య సినిమాను దర్శకుడు భాస్కర్ మౌర్య రూపొందించారు. ఈ చిత్రాన్ని హైలైఫ్ ఎంటర్టైన్మెంట్ ప్రైవేట్ లిమిటెడ్, ఫిక్షనరీ ఎంటర్టైన్మెంట్ ఎల్ఎల్పి బ్యానర్లపై వంశీ కారుమంచి, వృందా ప్రసాద్ సంయుక్తంగా నిర్మించారు. దివాకర్ మణి ఈ చిత్రానికి సినిమాటోగ్రాఫర్ మరియు సహ నిర్మాతగా కూడా వ్యవహరించారు. బాలగం, బాపు వంటి చిత్రాలతో మంచి గుర్తింపు తెచ్చుకున్న



కె. సుధాకర్ రెడ్డి, అరుణ్ రాజ్, పూర్ణ చంద్ర, మోనికా బొమ్మ ఈ చిత్రంలో కీలక పాత్రలు పోషించారు. కామెడీ డ్రామాగా తెరకెక్కిన ముత్తయ్య సినిమా లండన్ లోని యుకె ఏషియన్ ఫిల్మ్ ఫెస్టివల్లో వరల్డ్ ప్రీమియర్‌గా ప్రదర్శితమైంది. 28వ కోల్ కతా అంతర్జాతీయ చలన చిత్రోత్సవంలో ఇండియన్ లాంగ్వేజెస్ కేటగిరీలో ఉత్తమ ఫీచర్ ఫిల్మ్, దుబాయ్‌లోని మెటా ఫిల్మ్ ఫెస్టివల్లో ఉత్తమ తొలి దర్శకుడు, ఇండిక్ చిత్రోత్సవాల్లో ఉత్తమ చిత్రం అవార్డులను గెలుచుకుంది. ఇది సౌత్ ఏషియన్ ఫిల్మ్ ఫెస్టివల్ ఆఫ్ మాంట్రియల్ (కెనడా), హ్యాబిటాట్ ఫిల్మ్ ఫెస్టివల్ (న్యూ ఢిల్లీ) ఇండియా, ఫిల్మ్ ఫెస్టివల్ ఆఫ్ అల్బెర్టా (కెనడా), థర్డ్ యాక్షన్ ఫిల్మ్ ఫెస్టివల్ (కెనడా), సినిమాకింగ్ ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్ (బంగ్లాదేశ్), ఇస్చియా గ్లోబల్ ఫెస్టివల్ (ఇటలీ)లలో కూడా ప్రదర్శించబడింది. ఈటీవీ విన్‌లో ఈ చిత్రం ప్రీమియర్ కాబోతున్న సందర్భంగా దర్శకుడు భాస్కర్ మౌర్య మాట్లాడుతూ, ఈటీవీ విన్ ద్వారా ముత్తయ్య చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకురావడం సంతోషంగా ఉంది. నా మొదటి సినిమా ముత్తయ్య అనేక చలన చిత్రోత్సవాలలో గొప్ప గుర్తింపు పొందినందుకు ఆనందంగా ఉంది. పలు అవార్డ్స్ మా మూవీకి దక్కాయి. ప్రేక్షకులు ముత్తయ్య సినిమాను ఆదరిస్తారని నమ్మకం ఉంది. కె సుధాకర్ రెడ్డి, కొత్త నటుడు అరుణ్ రాజ్ అద్భుతంగా నటించారు అన్నారు. నిర్మాత వంశీ కారుమంచి మాట్లాడుతూ, తెలుగు ప్రేక్షకులు మంచి కంటెంట్ ఓరియెంటెడ్ సినిమాలను ఎప్పుడూ ఆదరిస్తారు. ఈటీవీ విన్ రీసెంట్‌గా ఎన్నో క్లాసిక్ మూవీస్ స్ట్రీమింగ్ చేసింది. ఈ వేసవి చివరలో ముత్తయ్య ఈటీవీ విన్‌లో ప్రీమియర్ కానుండటం సంతోషంగా ఉంది అని అన్నారు. నిర్మాత వృందా ప్రసాద్ మాట్లాడుతూ, ముత్తయ్య ఒక గొప్ప మూవీ. ఈ స్క్రిప్ట్ మమ్మల్ని ఎంతగానో ఆకట్టుకుంది. డైరెక్టర్ భాస్కర్ మౌర్యతో కలిసి పనిచేయడం మంచి ఎక్స్‌పీరియన్స్ ఇచ్చింది.

# 'ది గర్ల్ ఫ్రెండ్' టీజర్ రిలీజ్

నేషనల్ క్రష్ రశ్మిక మందన్న, టాలెంటెడ్ హీరో దీక్షిత్ శెట్టి జంటగా నటిస్తున్న సినిమా "ది గర్ల్ ఫ్రెండ్". ఈ సినిమాను ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్ సమర్పణలో గీతా ఆర్ట్స్, మాస్ మూవీ మేకర్స్, ధీరజ్ మొగిలినేని ఎంటర్‌టైన్ మెంట్ బ్యానర్స్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. బ్యూటిఫుల్ లవ్ స్టోరీతో దర్శకుడు రాహుల్ రవీంద్రన్ రూపొందిస్తున్నారు. ధీరజ్ మొగిలినేని, విద్య కొప్పినీడి నిర్మాతలుగా వ్యవహిస్తున్నారు. రశ్మిక మందన్న బర్త్ డే సందర్భంగా "ది గర్ల్ ఫ్రెండ్" సినిమా నుంచి విశెస్ చెబుతూ కొత్త పోస్టర్, టీజర్ సాంగ్ రేయి లోలోతుల రిలీజ్ చేశారు. ఈ పోస్టర్‌లో రశ్మిక వారియర్ లుక్‌లో గన్, కత్తితో పవర్ ఫుల్‌గా కనిపిస్తోంది. రేయి లోలోతుల పాటను మ్యూజిక్ డైరెక్టర్ హేషమ్ అబ్దుల్ వాహబ్ బ్యూటిఫుల్‌గా కంపోజ్ చేయగా, రాకేందు మౌళి క్యాచీ లిరిక్స్ అందించారు. విజయ్ దేవరకొండ, హేషమ్ అబ్దుల్ వాహబ్, చిన్మయి శ్రీపాద ఆకట్టుకునేలా పాడారు. ఈ పాటలో వచ్చే పోయెమ్ ను డైరెక్టర్ రాహుల్ రవీంద్రన్ రాశారు. రేయి లోలోతుల పాట ఎలా ఉందో చూస్తే రేయి లోలోతుల సితార, జాబిలి జాతర, కన్నులలో వెన్నెలలే కురిసే,మదిమోసే తలవాకిట తడిసే, యెద జారెనే మనసు ఊగెనే, చెలి చెంతలో జగమాగెనే, యెద జారెనే మనసా.. అంటూ మంచి లవ్ ఫీల్‌తో సాగుతుందీ పాట. పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాల్లో ఉన్న "ది గర్ల్ ఫ్రెండ్" సినిమా త్వరలోనే గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రెడీ అవుతోంది.

నటీనటులు: రశ్మిక మందన్న, దీక్షిత్ శెట్టి, తదితరులు. టెక్నికల్ టీమ్: సినిమాటోగ్రఫీ కృష్ణన్ వసంత్, సంగీతం: హేషమ్ అబ్దుల్ వాహబ్, కాస్ట్యూమ్స్: శ్రావ్య వర్మ ప్రొడక్షన్ డిజైన్ ఎస్ రామకృష్ణ, మోనిక నిగోత్రి, పీఆర్‌ఓ వంశీ కాక, జీఎస్ కే మీడియా, మార్కెటింగ్: ఫస్ట్ షో, సమర్పణ: అల్లు అరవింద్, బ్యానర్స్: గీతా ఆర్ట్స్, మాస్ మూవీ మేకర్స్, ధీరజ్ మొగిలినేని ఎంటర్ టైన్‌మెంట్, నిర్మాతలు: ధీరజ్ మొగిలినేని, విద్య కొప్పినీడి, రచన-దర్శకత్వం: రాహుల్ రవీంద్రన్.



# 'అక్కడ అమ్మాయి ఇక్కడ అబ్బాయి' సాంగ్ రిలీజ్

టీవీ యాంకర్ టర్న్డ్ హీరో ప్రదీప్ మాచిరాజు మోస్ట్ ఎవైటెడ్ మూవీ అక్కడ అమ్మాయి ఇక్కడ అబ్బాయి వేసవిలో వన్ ఆఫ్ ది బిగ్గెస్ట్ ఎట్రాక్షన్‌గా ఏప్రిల్ 11న థియేటర్లలోకి రావడానికి సిద్ధంగా ఉంది. ఈ యూనిక్ లవ్ అండ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌ను యంగ్ ట్యాలంటెడ్ డైరెక్టర్స్ దుయో నితిన్, భరత్ దర్శకత్వం వహిస్తున్నారు. మాంక్స్ అండ్ మంకీస్ బ్యానర్ నిర్మిస్తున్న ఈ ఎగ్జైటింగ్ ఎంటర్‌టైనర్‌లో దీపికా పిల్లి కథానాయికగా నటిస్తోంది. ఇప్పటికే విడుదలైన టీజర్, ట్రైలర్, సాంగ్స్‌కి మంచి రెస్పాన్స్ వచ్చింది. మేకర్స్ ప్రియమార సాంగ్ రిలీజ్ చేశారు. రధన్ సాంగ్ లవ్లీ మెలోడీ కంపోజ్ చేశారు. రాకేందు మౌళి రాసిన సాహిత్యం అద్భుతంగా వుంది. శరత్ సంతోష్, లిప్సిక భాష్యం వోకల్స్ మెలోడీని మరింత ఎలివేట్ చేశాయి. ప్రదీప్ దీపికల కెమిస్ట్రీ, ఆన్‌స్క్రీన్ లవ్లీగా వుంది. ప్రదీప్ తొలి చిత్రం లాగానే, అక్కడ అమ్మాయి ఇక్కడ అబ్బాయి విడుదలకు ముందే మ్యూజికల్ హిట్‌గా సంచలనాలు సృష్టిస్తోంది. ఈ చిత్రంలో వెన్నెల కిషోర్, సత్య, గెటప్ శ్రీను కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఎంఎన్ బాలరెడ్డి కెమెరా మ్యాన్ గా పని చేస్తున్నారు, కోదాటి పవనకల్యాణ్ ఎడిటర్. సందీప్ బొల్లా కథ, డైలాగ్స్ అందించగా, ఆశిస్తేజ పులాల ప్రొడక్షన్ డిజైనర్. తారాగణం: ప్రదీప్ మాచిరాజు, దీపికా పిల్లి, వెన్నెల కిషోర్, సత్య, గెటప్ శ్రీను, మురళీధర్ గౌడ్, జి ఎం సుందర్, జాన్ విజయ్, రోహిణి, ఝాన్సీ, తదితరులు. సాంకేతిక సిబ్బంది: ప్రొడక్షన్ బ్యానర్: మాంక్స్ అండ్ మంకీస్, స్క్రీన్ ప్లే అండ్ దర్శకత్వం: నితిన్ - భరత్, సంగీతం: రధన్, డిఓపి: ఎంఎన్ బాలరెడ్డి, ఎడిటర్: కోదాటి పవనకల్యాణ్, ప్రొడక్షన్ డిజైనర్: ఆశిస్తేజ పులాల, కథ అండ్ మాటలు: సందీప్ బొల్లా, కోడైరెక్టర్: సంఘమిత్ర గడ్డం, కాస్ట్యూమ్ డిజైనర్: మానస నున్న, కొరియోగ్రఫీ: శేఖర్ విజె, విశ్వ రఘు, యష్, రామ్, సాహిత్యం: చంద్రబోస్, రాకేందు మౌళి, శ్రీధర్ ఆవునూరి, విఎఫ్ఎక్స్: దక్కన్ డ్రీమ్స్ విఎఫ్ఎక్స్ సూపర్‌వైజర్: అరుణ్ పవార్, డి అండ్ ఎస్ఎఫ్ఎక్స్ అండ్ మిక్సింగ్: అన్నపూర్ణ స్టూడియోస్ డైరెక్షన్ టీం: కొలను కార్తీక్ దబ్బెట, బొక్క గౌతమి రెడ్డి, హిమవంత్, వీజే మద్దాల, అసోసియేట్ ఎడిటర్: లిఖిత్ లీ, ప్రొడక్షన్ మేనేజర్: ఏరోళ్ల ప్రమోద్ కుమార్, మేకప్ చీఫ్: ప్రవీణ్ (పాండు).



# 18న 'డియర్ ఉమ' విడుదల

ఆడియన్స్ ప్రస్తుతం రెగ్యులర్ ఫార్మాట్ చిత్రాల కంటే.. డిఫరెంట్ కంటెంట్, కాన్సెప్ట్ చిత్రాలను చూసేందుకు ఇష్టపడుతున్నారు. కొత్త పాయింట్‌ను ప్రేక్షకులు కోరుకుంటున్నారు. అలాంటి ఓ కొత్త పాయింట్‌తో ఫీల్ గుడ్ ఎమోషనల్ లవ్ స్టోరీగా 'డియర్ ఉమ' చిత్రం తెరకెక్కింది. తెలుగమ్మాయి అయిన సుమయ రెడ్డి హీరోయిన్‌గా, నిర్మాతగా, రచయితగా చేసిన ఈ చిత్రం ప్రస్తుతం ఆడియెన్స్ ముందుకు రానుంది. అలా మల్టీ టాలెంటెడ్ తెలుగమ్మాయి సుమయ రెడ్డి ఈ మూవీని సుమ చిత్ర ఆర్ట్స్ బ్యానర్ మీద నిర్మించారు. ఇందులో సుమయ రెడ్డి, పృథ్వీ అంబర్ జంటగా నటించారు. ఈ మూవీకి నిర్మాతగా సుమయ రెడ్డి.. లైన్ ప్రొడ్యూసర్‌గా నగేష్, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్‌గా నితిన్ రెడ్డి వ్యవహరించారు. ఇక ఈ సినిమాకు సాయి రాజేష్ మహాదేవ్ స్క్రీన్ ప్లే, మాటలు, దర్శకత్వ బాధ్యతలు నిర్వర్తించారు. ఇక ఎన్నో చిత్రాలకు అద్భుతమైన విజువల్స్ అందించిన రాజ్ తోట కెమెరామెన్‌గా, బ్లాక్ బస్టర్ చిత్రాలకు మ్యూజిక్ అందించిన రదన్ సంగీత దర్శకుడిగా పనిచేశారు. ఇప్పటికే డియర్ ఉమ నుంచి వచ్చిన పోస్టర్లు, గ్లింప్స్, పాటలు, టీజర్ సినిమా మీద అంచనాలు పెంచేసిన సంగతి తెలిసిందే. ఓ ఫీల్ గుడ్ ఎమోషనల్ లవ్ స్టోరీని చూడబోతోన్నామని ఇప్పటి వరకు వచ్చిన కంటెంట్ చెబుతోంది. మరి ఈ ప్రేమ కథను చూసే టైం వచ్చింది. ఈ చిత్రానికి సంబంధించిన రిలీజ్ డేట్‌ను మేకర్లు తాజాగా ప్రకటించారు. ఫీల్ గుడ్ లవ్ స్టోరీతో పాటు చక్కని సందేశాన్ని ఇవ్వబోతోన్న ఈ చిత్రాన్ని ఏప్రిల్ 18న రిలీజ్ చేయబోతోన్నారు. హై టెక్నికల్ స్టాండర్డ్స్‌తో ఈసినిమాను లవ్, ఫ్యామిలీ, యాక్షన్ డ్రామా ఇలా అన్ని వర్గాల ప్రేక్షకులను ఆకట్టుకునేలా తెరకెక్కించారు. 18న ఈమూవీని భారీఎత్తున విడుదల చేయనున్నారు. ఈ చిత్రంలో కమల్ కామ రాజు, సప్తగిరి, అజయ్ ఘోష్, ఆమని, రాజీవ్ కనకాల, పృథ్వీ రాజ్, రూప లక్ష్మీ.



# 'హృదయ కాలేయం' 11వ యానివర్సరీ మీట్

హృదయ కాలేయం సినిమాతో బర్నింగ్ స్టార్‌గా ప్రేక్షకుల అభిమానం పొందారు సంపూర్ణేష్ బాబు. దర్శకుడు సాయి రాజేశ్ రూపొందించిన ఈ సినిమా 11 ఏళ్లకిందట రిలీజై సూపర్ హిట్ అందుకుంది. ఈ సినిమా 11వ యానివర్సరీ సందర్భంగా హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో హీరో సంపూర్ణేష్ బాబు మీడియా మిత్రులతో మాట్లాడారు. బర్నింగ్ స్టార్ సంపూర్ణేష్ బాబు మాట్లాడుతూ, సినిమా కల సాకారం చేసుకునేందుకు వందలాది మంది ప్రయత్నిస్తుంటారు. వారిలో నాకు ఒకరిగా అవకాశం, గుర్తింపు దక్కడం అదృష్టంగా భావిస్తున్నా. నరసింహా చారిగా చిన్న పల్లెటూరి నుంచి వచ్చిన నన్ను హృదయకాలేయం సినిమాతో సంపూర్ణేష్ బాబుగా మార్చారు సాయి రాజేశ్ అన్న. ఆయనకు రుణపడి ఉంటాను. సాయి రాజేశ్ అన్న, ఆయన అమృత ప్రొడక్షన్స్ నాకు ఎప్పుడూ అండగా ఉంటాయి. సాయి రాజేశ్ అన్న కొంత టైమ్ పట్టినా నాతో మూవీ చేస్తా అన్నారు. హృదయ కాలేయం రిలీజ్ టైమ్‌లో దర్శకులు రాజమౌళి చేసిన ట్వీట్ వల్ల నాకు ఎంతో గుర్తింపు దక్కింది. ఎప్పుడు కలిసినా రాజమౌళి సంపూ ఎలా ఉన్నావు అని పలకరిస్తారు. ఆయన సినిమాలో అవకాశం వస్తే అంతకంటే కావాల్సింది ఏముంది. హృదయ కాలేయం టైమ్‌లో సందీప్ కిషన్ అన్న, మారుతి, తమ్మారెడ్డి భరద్వాజ ఎంతో సపోర్ట్ చేశారు. 11 ఏళ్లయినా ఇప్పటికీ హృదయ కాలేయం సినిమా గురించి ప్రేక్షకులు మాట్లాడుకోవడం సంతోషంగా ఉంది. ఈ 11 ఏళ్లలో హీరోగా, క్యారెక్టర్ ఆర్టిస్టుగా పలు చిత్రాల్లో నటించాను. త్వరలో సోదరా అనే మూవీతో మీ ముందుకు రాబోతున్నా. ఈ సినిమా ఈ నెల 25న రిలీజ్ కు వస్తోంది. మరో రెండు సినిమాలు రిలీజ్‌కు ఉన్నాయి. కామెడీతో పాటు సీరియస్ క్యారెక్టర్స్ కూడా చేయాలని అనుకుంటున్నా. బిగ్ బాస్ నుంచి బయటకు వచ్చినప్పుడు చాలామంది ఆ షోలో ఉంటే బాగుండేది కదా అన్నారు.కానీ నా లైఫ్ స్టైల్ కు అక్కడి పరిస్థితికి సరిపోక ఉండలేకపోయాను. నా సంపాదనలో కొంత ఛారిటీకి ఇవ్వడం ఎంతో సంతృప్తిని కలిగిస్తోంది. సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండను. ఎవరైనా విమర్శించినా వాటిని సీరియస్‌గా తీసుకోను. కనీసం కారులో తిరగగలనా అని అనుకున్న నన్ను హృదయ కాలేయం సినిమా, సాయి రాజేశ్ అన్న ఇచ్చిన అవకాశంవల్ల ఫ్లైట్స్ లో తిరిగాను. త్వరలో మరిన్ని మంచి మూవీస్‌తో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నా అన్నారు.



# యుఎస్‌లో 20 వేలమంది రెవెన్యూ ఉద్యోగుల కోత

**వాషింగ్టన్, ఏప్రిల్ 5:** అమెరికాలో ప్రభుత్వ ఉద్యోగుల సంఖ్యను తగ్గించడమే లక్ష్యంగా పెట్టుకున్న ట్రంప్ యంత్రాంగం తాజాగా రెవెన్యూ విభాగంలో సంస్కరణలకు సిద్ధమైంది. పునర్ వ్యవస్థీకరణలో భాగంగా 20 నుంచి 25శాతం సిబ్బందికి లేఆఫ్‌లు ఇవ్వనున్నట్లు యుఎస్ ఇంటర్నల్ రెవెన్యూ సర్వీస్ అధికారులు వెల్లడించారు. వీరిలో ముందుగా పౌర హక్కుల కార్యాలయ ఉద్యోగులపై వేటు పడుతున్నట్లు తెలిపారు. ఈమేరకు సిబ్బందికి మెయిల్స్ వెళ్లాయన్నారు. ఖర్చులు తగ్గించుకోవడంలో భాగంగా వివిధ ప్రభుత్వ రంగాల్లో ఉద్యోగాలకు కోత విధిస్తున్న అమెరికా సర్కారు ఆదేశాలమేరకు యుఎస్ ఇంటర్నల్‌రెవెన్యూ సర్వీస్ ఉద్యోగాల తొలగింపునకు సిద్ధమయింది. ఫలితంగా రెవెన్యూ విభాగానికి చెందిన బహుళ కార్యాలయాలు ఉద్యోగాల్లోని సిబ్బందిపై వేటుపడనుందని రెవెన్యూ ఉద్యోగులకు పంపిన మెయిల్స్‌లో పేర్కొన్నారు. పౌర హక్కుల కార్యాలయంలోని 75శాతం మందిని తొల గిస్తామని మిగిలిన ఉద్యోగులనుప్రత్యేక కార్యాలయం కిందకు మారుస్తామని దశలవారీగా తొల గింపులు జరుగుతాయని అందులో తెలిపారు. కాగా ఫెడరల్ వర్క్‌ఫోర్స్‌నుంచి ఇప్పటికే రెండులక్షలమంది కార్మికులు ఉద్యోగాలు కోల్పోయారు. ప్రభుత్వ ఉద్యోగాల కోతల్లో భాగంగా ట్రంప్ యంత్రాంగం ఇటీవల అక్కడి ఆరోగ్య విభాగాన్ని కొరడా ఝళిపించింది. ఇందులో భాగంగా 10వేల మంది ఉద్యోగులను తొలగించనున్నట్లు ఆరోగ్యశాఖమంత్రి రాబర్ట్ ఎఫ్ కెన్నడీజూనియర్ ప్రకటించారు. తద్వారా ఏడాదికి దాదాపు 1.8 బిలియన్ డాలర్లు ఆదా అవుతుందన్నారు. కార్మికశక్తిని 82 వేలనుంచి 62 వేలకు తగ్గించనున్నట్లు తెలుస్తోంది. మరోవైపు ఉద్యోగాల తొలగింపునకు ట్రంప్ సర్కారు బై అవుట్‌ను అస్త్రంగాచేసుకుంది. ఈ మేరకు ఒక ఈ మెయిల్ 20 లక్షలమంది ఉద్యోగులకు వెళ్లింది. స్వచ్ఛందంగా ఉద్యోగాలను వదులుకొంటే ఎనిమిదినెలల జీతం ఇస్తారని అందులో ఉంది. ఉద్యోగాలు మానేద్దామని అనుకున్నవారు దీనిని ఎంచుకోవచ్చు అని విజయవంతంగా అమలయితే అమెరికా ప్రభుత్వ ఖర్చులు ఏటా 100 బిలియన్ డాలర్ల వరకూ తగ్గుతాయని నిపుణులు విశ్లేషిస్తున్నారు.



## మరేం పర్వాలేదు.. బిలియనీర్లమైపోతాం..

### మార్కెట్లపతనంపై డొనాల్డ్ ట్రంప్

డొనాల్డ్‌ట్రంప్ ట్యారిఫ్‌ల ధాటికి ప్రపంచ వ్యాప్తంగా స్టాక్ మార్కెట్లు కుదేలయ్యాయి. అగ్రరాజ్యమార్కెట్లుకూడా వీటిలో భాగమే. మరోవైపు ఈ ఆర్థిక అనిశ్చితులతో మాంద్యం తప్పదన్న భయాలు కూడా వెంటాడుతున్నాయి. అధ్యక్షుడు ఈపరిణామాలపై స్పందిస్తూ ట్యారిఫ్‌లపై తన నిర్ణయం మరోసారి సమర్థించుకున్నారు. అమెరికా సుసంపన్నం కావడానికి ఇదే సరైన తరుణమన్నారు. మార్కెట్లపటనంపై ఆయన ట్రూత్‌సోషల్‌మీడియా ఖాతాలో పోస్టు పెట్టారు. అమెరికాలోకి చాలా మంది ఇన్వెస్టర్లు వస్తున్నారు. పెదనద మొత్తంలో పెట్టుబడులు పెడుతున్నారు. దీనిపై నా విధానాల్లో ఎలాంటి మార్పుఉండదు. మునుపెన్నడూలేనివిధంగా ధనవంతులు కావడానికి ఇదే గొప్ప సమయం అని ట్రంప్ అన్నారు. పెద్ద వ్యాపారులు ఎవరికీ ఆందోళనలేదు. వారు ఇక్కడే ఉంటారని వారికి తెలుసు. మన ఆర్థికవ్యవస్థను మరింత బలోపేతంచేసే అంవంపై వారు దృష్టిపెట్టారు. ఇదే చాలాముఖ్యం అని ట్రంప్ మరోపోస్ట్‌లో వెల్లడించారు. భారత్‌స హా పలుదేశాలపై ట్రంప్ సుంకాలమోతమోగించిన సంగతి తెలిసిందే. దీనితో ట్రేడింగ్‌లోభారీగా క్షీణించాయి. డోజోన్స్ 5.5శాతం, ఎస్‌అండ్‌పి 500 సూచీ 5.97 శాతం మేర నష్టాలపాలయ్యాయి. ఈరెండు రోజుల్లో అమెరికా మార్కెట్ విలువ ఏకంగా ఐదు లక్షలకోట్ల డాలర్లమేర తగ్గిపోయింది. ఈ పరిణామాలు ఆర్థిక మాంద్యానికి దారితీస్తాయని ఇప్పటికే పలువురు నిపుణులు అంచనా వేస్తున్నారు.

## ధరల బెంగతో స్టోర్లకు అమెరికన్లు పరుగులు

చిన్నా, పెద్దా తేడా లేకుండా ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాలపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రతీకార సుంకాల మోత మోగించిన సంగతి తెలిసిందే. ఇప్పటికే అధిక ద్రవ్యోల్బణాన్ని ఎదుర్కొంటున్న అగ్రరాజ్యంలో ఈ నిర్ణయంతో అనేక వస్తువుల ధరలు మరింత ప్రియం కానున్నాయి. దీంతో అమెరికన్లు స్టోర్లకు క్యూ కడుతున్నారు. ధరలు పెరగకముందే వస్తువులు కొనుగోళ్లు చేపడుతున్నారు. ముఖ్యంగా ఎలక్ట్రానిక్ ఉత్పత్తులకు గిరాకీ పెరిగింది. తైవాన్‌పై ట్రంప్ 32 శాతం సుంకాలు విధించడంతో ఆ దేశం నుంచి దిగుమతి అయ్యే ఎలక్ట్రా నిక్ ఉత్పత్తుల ధరలు పెరగనున్నాయి. దీంతో ల్యాప్‌టాప్‌లు, కంప్యూటర్లు, కెమెరాలకు ప్రస్తుతం డిమాండ్ పెరిగింది. కార్లు, ఇతర గృహోపకరణాలకు కూడా పెద్దఎత్తున ఆర్డర్లు



వస్తున్నాయని ఆయా కంపెనీలు చెబుతున్నాయి. 'యేడాది కాలంగా కొత్త ల్యాప్‌టాప్ కొనాలని చూశా. తైవాన్ బ్రాండ్ కావాలని ఆశపడ్డా. ఇప్పుడు ధర పెరగనుండటంతో అధ్యక్షుడు సుంకాలలు ప్రకటించిన రోజే ల్యాప్‌టాప్‌కు ఆర్డర్ పెట్టా' అని టెక్సాస్‌కు చెందిన యువకుడు జాన్ గుటిరెచ్ వెల్లడించారు. ఈ సుంకాల కారణంగా అమెరికాలో నిత్యావసర వస్తువుల ధరలు భారీగా పెరుగుతాయని ఇప్పటికే ఆర్థికవేత్తలు హెచ్చరిస్తున్నారు. ఇప్పటికే నిరుద్యోగ సమస్య, ద్రవ్యోల్బణం వల్ల కుదేలవుతున్న అగ్రరాజ్య ఆర్థిక వ్యవస్థకు ఇది మరింత విఘాతం కలిగించనుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ పరిణామాలు మాం ద్యానికి దారితీయొచ్చని అనుమానిస్తున్నారు.

ఇదిలా ఉండగా ట్రంప్ ప్రకటించిన టారిఫ్‌లు ఇప్పటికే అమలులోకి వచ్చాయి. అమెరికా కాలమానం ప్రకారం ఏప్రిల్ 5వ తేదీ ప్రారంభమయ్యే 12 గంటల నుంచి ఈ సుంకాల వసూలు ప్రారంభించారు. ప్రస్తుతం ఆయా దేశాలపై విధించిన టారిఫ్‌ల్లో బేస్‌లైన్ 10 శాతాన్ని నేటి నుంచి అమలు చేస్తున్నారు. మిగతా మొత్తాన్ని ఈ నెల 10 నుంచి విధిస్తా మని ఇప్పటికే అగ్రరాజ్య సర్కారు వెల్లడించింది. ఈ క్రమంలోనే యుఎస్ సముద్ర పోర్టులు, ఎయిర్‌పోర్టులు, కస్టమ్స్ వేర్‌హౌస్‌ల వద్ద ఈ అర్ధరాత్రి నుంచి (అమెరికా కాలమానం ప్రకారం) దిగుమతులపై సుంకాల వసూలు చేపట్టి నట్లు సంబంధిత అధికారులు వెల్లడించారు.

అయితే, యుఎస్‌కస్టమ్స్, బోర్డర్ ప్రొటెక్షన్ బులిటెన్ ప్రకారం కొన్ని దిగుమతులకు 51 గ్రేస్ పీరియడ్ వర్తించనుంది. టారిఫ్‌ల అము సమయానికి ముందే నౌకలు, విమానాల్లోలోడ్ అయి, రవాణామధ్యలో ఉన్న కార్గోలకు ఈ మినహాయింపు కల్పించారు. అయితే, ఈ కార్గోలన్నీ మే 27లోగా అమెరికాకు వస్తే 10 శాతం సుంకం వర్తించదని అధికారులు వెల్లడించారు.

## జెలెన్‌స్కీ సొంతనగరంపై రష్యా దాడులు


**క్కీవ్, ఏప్రిల్ 5:** ఉక్రెయిన్‌పై రష్యా మరోసారి భీకర దాడులకు పాల్పడింది. ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ సొంత నగరం క్రైవీరీపై మాస్కో క్షిపణి ప్రయోగించిందని ఉక్రెయిన్ అధికారులు ప్రకటించారు. పిల్లల ఆటస్థలం సమీపంలో ఈ దాడులు జరగడంతో తొమ్మిదిమంది చిన్నారులు సహా మొత్తం 18 మంది మరణించారని 60 మందికి పైగా గాయపడ్డారని తెలిపారు. ఐదు అపార్టుమెంట్ భవనాలు దెబ్బతిన్నాయన్నారు. ఎక్కడ దాడిచేస్తున్నామనే విషయం తెలిసే



రష్యా ఈ దురాగతానికి పాల్పడిందని జెలెన్‌స్కీ ఆగ్రహం వ్యక్తంచేసారు. ఇవిప్రమాదవశాతూనత జరిగిన దాడులు కావని, ఎక్కడ దాడులుచేస్తున్నారనే అంశం వారికి కచ్చితంగా తెలుసు అన్నారు. రష్యా ఉద్దేశ్యపూర్వకంగానే క్రైవీరీలోని ఇంధన సౌకర్యాలున్న ప్రాంతంపైక్షిపణిని ప్రయోగించింది. ఈ చర్యలతోమాస్కో అమెరికాతో చేసుకున్న కాల్పుల విరమణ ఒప్పందాన్ని విస్మరించిందన్నారు. ఉక్రెయిన్‌లో శాంతిస్థాపనకు కృషిచేస్తామని రష్యన్లు చేసిన వాగ్దానాలు ఈదాడులతో ముగిసాయి. దౌత్యం అంటే ఏమిటో వారికి ఎప్పటికీ అర్థం కాదని జెలెన్‌స్కీ మాస్కోపై మండిపడ్డారు. తమతో జరుగుతున్న యుద్ధాన్ని ముగించేఉద్దేశ్యం రష్యాకులేదనే సమాచారం ప్రపంచం మొత్తానికి తెలుస్తోందన్నారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ రష్యా అధినేత పుతిన్‌తో ఫోన్‌లోజరిపిన చర్చల్లో భాగంగా వారు పలునిర్ణయాలు తీసుకున్నారు. యుద్ధాన్ని విరమింపచేయడంలో భాగంగా ఉక్రెయిన్ ఇంధన, మౌలిక సదుపాయాలపై నెల రోజులపాటు దాడులు నిలిపివేసేలాచూడాలని అమెరికా రష్యా ఒప్పందంచేసుకున్నాయి. ముందుగా ఈరెండు రంగాలవరకూ దాడులు ఆపాలని ట్రంప్‌సూచించారు. పుతిన్ అంగీకరించారని, శాంతి దిశగా ఇది తొలి అడుగు అని అమెరికా అధ్యక్ష కార్యాలయం తెలిపింది. నల్ల సముద్రంలో దాడుల విరమణకు ఆ తర్వాత పూర్తిగా యుద్ధం అంతానికి ఇది దారితీస్తుందని ఆశాభావం వ్యక్తంచేసింది. అయితే ఉక్రెయిన్ మాత్రం తమపై మాస్కో దాడులు కొనసాగుతూనే ఉన్నాయని చెపుతోంది.

## అంతరిక్షంలో పరిశోధన ముగించుకుని తిరిగి వచ్చిన పోయం-4

**శ్రీహరికోట (తడ), ఏప్రిల్ 5 ప్రభాతవార్త:** అంతరిక్షంలో పరిశోధనలు ముగించుకుని పిఎస్ఎల్‌వి ఆర్బిటల్ ఎక్స్‌పెరిమెంటల్ మాడ్యూల్ పోయం-4 క్షేమంగా హిందూ మహాసముద్రంలో పడిపోయింది. ఇస్రో మరో ఘనత పరిశోధనలు ఈ పోయం-4తో పూర్తి చేసింది. గత ఏడాది డిసెంబర్ 30న పిఎస్‌ఎల్‌వి-సి60 రాకెట్ ద్వారా శ్రీహరికోట అంతరిక్ష ప్రయోగ కేంద్రం నుంచి స్పేడెక్స్ జంట ఉపగ్రహాలను ప్రయోగించారు. ఈ ఉపగ్రహాలను భూమికి 475 కిలో మీటర్ల ఎత్తులో ప్రవేశపెట్టిన తర్వాత పిఎస్ఎల్‌వి-సి60 రాకెట్లోని ప్రత్యేకంగా రూపొందించిన ఎగువ దశ (పిఎస్4) మరో 24 పేలోడ్లతో ఒక అంతరిక్ష కక్ష్యను చేరుకుంది. పిఎస్ఎల్‌వి ఆర్బిటల్ ఎక్స్‌పెరిమెంటల్ మాడ్యూల్‌గా పోయం-4గా కూడా దీన్ని పిలుస్తారు. పోయం-4 55.2 డిగ్రీల వంపుతో 350 కిలోమీటర్ల ఎత్తులో వృత్తాకార కక్ష్యకు చేరి తన పరిశోధన ప్రారంభించింది. ఇందులో మొత్తం 24 పేలోడ్లను ఉంచుకుని వివిధ రూపాలలో అంతరిక్ష పరిశోధన చేసి భూకేంద్రాలకు విలువైన సమాచారం అందించగలిగింది. ఈ పేలోడ్లలో 14 ఇస్రో రూపొందించగా, మిగిలినవి ఇతర ఇన్‌స్టిట్యూట్లు, పరిశ్రమలు రూపొందించాయి. ఈ అన్ని ఉపకరణాలు ఇప్పటిదాకా పోయం-4లోనే ఉండి తమ పనితీరు కనబరిచిన తర్వాత శుక్రవారం క్రమేణా అంతరిక్షం నుంచి దిగి భూ వాతావరణంలోకి




పోయం-4 యొక్క చివరి జాడలు

ప్రవేశించి అనంతరం హిందూ మహా సముద్రంలో పడినట్లు ఇస్రో ప్రకటించింది. పోయం-4 కక్ష్యలో ఉన్నప్పుడు ఇస్రో రాడార్ సౌకర్యాలు మరియు యునైటెడ్ స్టేట్స్ స్పేస్ కమాండ్ సౌకర్యాల ద్వారా నిరంతరం ట్రాక్ చేయబడింది. ట్రాకింగ్ డేటా రీఎంట్రీలో కూడా ఉపయోగపడింది. చివరిగా భూమికి 174 కిలో మీటర్లు/165 కిలోమీటర్లకు చేరిన తర్వాత ఇస్రో భూకేంద్రాల నుంచి దీన్ని పరిశీలించింది. అనంతరం ఇస్రో సిస్టం ఫర్ సేఫ్ అండ్ సస్టయినబుల్ స్పేస్ ఆపరేషన్స్ మేనేజ్‌మెంట్ నిశితంగా దీన్ని పరిశీలించింది. పోయం-4 మాడ్యూల్ వాతావరణంలోకి ప్రవేశించిన తర్వాత శుక్రవారం హిందూ మహాసముద్రంలో క్షేమంగా పడిందని, అయితే దీన్ని ప్రయోగించిన లక్ష్యం నెరవేరిందని ఇస్రో శాస్త్రవేత్తలు అంటున్నారు. ఇది ఇస్రోయొక్క నిబద్ధతతకు నిదర్శనమని, బాహ్య అంతరిక్ష వాతావరణంతో పాటు అంతరిక్ష వ్యర్థాల నిర్మూలనకు కూడా ఇటువంటి ప్రయోగాలు,పరిశోధనలు అవసరమని చెప్తున్నారు.

## ఉక్రెయిన్ వాసులకు హోంల్యాండ్ మెసేజ్ టెర్రర్

### తర్వాత ఎర్రర్ మెసేజ్ అని దిద్దుబాటు

**వాషింగ్టన్,ఏప్రిల్ 5:** అమెరికా అధ్యక్షుడుగా రెండోసారి డొనాల్డ్‌ట్రంప్ అధికారంలోకి వచ్చిన




ప్పటినుంచి వలసల పరంగా అమెరికా కఠినంగా వ్యవహరిస్తోంది. ఇప్పటికే అక్రమవలసదారులపై ఉక్కుపాదంమోపి వారిని దేశంనుంచి పంపిస్తున్న సంగతి తెలిసిందే. ఇక తాత్కాలిక వలసదారులుగా వచ్చిన వారిపైనా కన్నెర్రచేస్తోంది. ఇలాంటిపరిణామాలవేళ అగ్రరాజ్యంలోని ఉక్రెయిన్ పౌరులకు వచ్చిన ఒక సందేశం వారిని హడలెత్తించింది. వారంరోజుల్లోగా దేశాన్ని వీడాలని మెయిల్ వచ్చింది. అయితే అది పొరపాటు అని చెప్పడంతో వారంతా ఊపిరిపీల్చుకున్నారు. 2022లో ఉక్రెయిన్‌పై రష్యా యుద్ధం ప్రారంభించిన తర్వాత ఆదేశానికి చెందిన పౌరులను ఆదుకునేందుకు అమెరికా ముందుకొచ్చింది. మానవతా పెరోల్‌ప్రోగ్రావ్ కింద వారికి అగ్రరాజ్యంలో తాత్కాలిక నివాసం కల్పించారు. ఇటీవలే వీరందరికీ ఒక మెయిల్ వచినచంది. మీ పెరోల్‌ను రద్దుచేస్తున్నామని, ఇంకా అమెరికాలోనే ఉండాలని అనుకోవద్దు. ఏడురోజుల్లోగా దేశం విడిచివెళ్లిపోవాలి లేదంటే ఫెడరల్ ప్రభుత్వమే వెతికి పట్టుకుంటుంది. ఆ తర్వాత చట్టపరమైన చర్యలు ఎదుర్కొనాలిసి ఉంటుంది. యుఎస్‌నుంచి మిమ్మల్ని వెళ్లగొట్టేస్తాం అని ఆసందేశంలో ఉంది. ఈక్రమంలోనే తాజాగా డిపార్టుమెంట్ ఆఫ్ హోంల్యాండ్ సెక్యూరిటీ ప్రతినిది స్పందించారు. అది పొరపాటుగా వెళ్లిన సందేశం అన్నారు. ఉక్రెయిన్‌పౌరులకు కల్పించిన పెరోల్‌ను రద్దుచేయలేదని పేరొనకన్నారు. ఎర్రర్ మెసేజ్‌లు వచ్చినవారందరికీ మళ్లీ మెయిల్స్ పంపించినట్లు తెలిపారు. వారి తాత్కాలిక నివాస హోదాలో ఎలాంటి మార్పులేదన్నారు. 2022 అక్టోబరు తన్వాత నాలుగుదేశాలనుంచి అమెరికాకు వలసవచ్చిన సుమారు 5.32 లక్షలమందికి తాత్కాలిక హోదాను కల్పించింది. అదేసమయంలో ఉక్రెయిన్‌ఋంచి వచ్చిన 2.40 లక్షలమంది తాత్కాలిక చట్టహోదాను కూడా రద్దుచేయాలని ట్రంప్ యంత్రాంగం ప్రణాళిక చేస్తున్నట్లు వార్తలువచ్చాయి. అనుకున్నట్లుగానే ఎర్రర్‌మెసేజ్ రావడంతో ఉక్రెయిన్ వలసవాదులందరూ భయపడిపోయారు.



## స్నైపర్ షూటర్‌గా కిమ్‌జోంగ్

**ప్యాంగ్‌యాంగ్, ఏప్రిల్ 5:** ఉత్తరకొరియా నియంత కిమ్ జోంగ్ ఉన్ తుపాకీ ఎక్కుపెట్టారు. స్నైపర్ రైఫిల్‌ను పేల్చారు. కొత్తగా అభివృద్ధి చేసిన దానిని పరిశీలించారు. మిలిటరీకి చెందిన ప్రత్యేక ఆపరేషన్ నిర్వహించే యూనిట్లకు వీటిని సరఫరా చేయడం కోసం స్వదేశం సిద్ధం చేసిన స్నైపర్‌ను కిమ్ పేల్చారు. తర్వాత తన ప్రదర్శన ఎలా ఉందో చెక్ చేసుకొని సంతృప్తి వ్యక్తం చేశారని ప్రభుత్వరంగ మీడియా వెల్ల డించింది. ఈ నేపథ్యంలో బలగాల శిక్షణ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. ప్రస్తుతం కిమ్ మిలిటరీ వ్యూహంలో ప్రత్యేక యూనిట్లను బలో పేతం చేయటం ఒకటి. ఉక్రెయిన్-రష్యా యు ద్ధంలో పుతిన్ సేనలకు అనుకూలంగా ఉ. కొరియా తన బలగాలను పంపిన సంగతి తెలి సిందే. వారిలో ఈ ప్రత్యేక యూనిట్లకు చెందిన సభ్యులు కూడా ఉన్నారని ద.కొరియా వెల్లడించింది. రష్యా తరఫున ఉక్రెయిన్ యుద్ధం చేయడానికి ఉత్తర కొరియా నుంచి విడతల వారీగా 14,000 మంది సైనికులు వెళ్లినట్లు తెలుస్తోంది. వారిలో 4,000 మంది మరణించడమో.. గాయపడడటమో జరిగిందని దక్షిణ కొరియా జాయింట్ చీఫ్స్ ఆఫ్ స్టాఫ్ వెల్లడించారు. ఇదిలా ఉంటే.. కిమ్ సమక్షంలో ఇటీవల ఆత్మాహుతి డ్రోన్లను పరీక్షించారు. ఈ విషయాన్ని అక్కడి ప్రభుత్వ రంగ మీడియా సంస్థలు వెల్లడించాయి. కృత్రిమ మేధతో ఇవి పనిచేస్తాయని పేర్కొన్నాయి. తమ సేనల డ్రోన్ల సామర్థ్యాన్ని కిమ్ తనిఖీ చేసినట్లు వెల్లడించాయి. ఈ సందర్భంగా మానవరహిత విమానాలు నిర్దేశిత లక్ష్యాలను ఛేదించాయి. తమ దేశ అత్యాధునిక డ్రోన్లు శత్రువుపై నిఘా వేయ డంతోపాటు భూమి, సముద్రంపై కూడా దాడులు చేయగలవని తెలిపాయి.



## నేడు పంబన్‌లో రైల్వే వంతెన ప్రారంభం

**రామేశ్వరం(తమిళనాడు), ఏప్రిల్ 5:** రామేశ్వరాన్ని తమిళనాడుతో కలుపుతూ నిర్మించిన పంబన్‌రైల్ బ్రిడ్జిని ఆదివారం ప్రధాని మోడీ ప్రారంభించనున్నారు. ఓడలు వచ్చినపుడు బ్రిడ్జిని పైకిలేపి దారిచ్చేలా అద్భుతమైన ఇంజనీరింగ్ టెక్నాలజీతో ఈవంతెన నిర్మించారు. దేశంలో ఇలాంటి బ్రిడ్జిని నిర్మించడం ఇదే తొలిసారి. శ్రీరామనవమి సందర్భంగా భారత ఇంజనీరింగ్ అద్భుతానికి ప్రతీక అయిన ఈ వారధి ప్రారంభం అవుతోంది. ఈ బ్రిడ్జిని ప్రారంభించేందుకు ప్రధానిమోడీ తమిళనాడులో పర్యటించనున్నారు. సుమారు 2.5 కిలోమీటర్ల పొడవున ఈ పంబన్ బ్రిడ్జిని నిర్మించారు. బ్రిడ్జిమధ్యలో షిప్ వెళ్లేందుకు వీలుగా వర్టికల్ లిఫ్ట్‌ను ఏర్పాటుచేసారు. స్టెయిన్‌లెస్ స్టీల్‌తో ఇంజనిర్లు బ్రిడ్జి నిర్మాణం చేపట్టారు. తుప్పుపట్టకుండా బ్రిడ్జి మొత్తం స్పెషల్‌కెమికల్‌తో కోటింగ్ చేసారు. ఆదివారం శ్రీరామనవమి సందర్భంగా ప్రధాని మోడీ తమిళనాడు పర్యటనలో రామేశ్వరం నుంచి మెయిన్‌ల్యాండ్‌కు అనుసంధానించే నూతన పంబన్‌రైలు వంతెన ప్రారంభిస్తారు. అలాగే తమిళనాడులో రూ.8300 కోట్లకుపైగా వివిధ రైలు, రోడ్డు ప్రాజెక్టులకు శంకుస్థాపన, పలు ప్రాజెక్టులు జాతికి అంకితంచేస్తారు. రామేశ్వరం తాంబరం మధ్య కొత్త రైలు సర్వీసును కూడా జెండా ఊపి ప్రారంభిస్తారు.

## అలహాబాద్ హైకోర్టు న్యాయమూర్తిగా జస్టిస్ యశ్వంత్ వర్మ ప్రమాణం



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 5:** ఇంట్లో నోట్లకట్టల వివాదంలో చిక్కుకున్న ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ యశ్వంత్‌శర్మ శనివారం అలహాబాద్ హైకోర్టు న్యాయమూర్తిగా ప్రమాణస్వీకారం చేసారు. ఎలాంటి ఆర్భాటంలేకుండా ప్రైవేటు ఛాంబర్‌లో ఆయన ప్రమాణస్వీకారంజరిగింది. సుప్రీంకోర్టు నియమించిన త్రిసభ్య కమిటీ విచారణను ఆయన ఎదుర్కొంటున్నందున అలహాబాద్ హైకోర్టులోఎలాంటి న్యాయవిధులను అప్పగించలేదు. ప్రస్తుతం అలహాబాద్ చీఫ్ జస్టిస్ తర్వాత సీనియారిటీలో జస్టిస్ వర్మ ఆరో స్థానంలోఉన్నారు. అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న జస్టిస్ వర్మను అలహాబాద్ హైకోర్టుకు బదలీచేయాలని సుప్రీంకోర్టు కొల్లిజియం ఇటీవల సిఫారసుచేసింది. అలహాబాద్ హైకోర్టు బార్ అసోసియేషన్ వ్యతిరేకించినా కొల్లీజియం సిఫారసును మార్చి 28న కేంద్రం ఆమోదించింది. బార్ అసోసియేషన్ డిమాండ్‌ను పరిశీలిస్తామని సిజెఐ సంజీవ్‌ఖన్నా హామీ ఇవ్వడంతో ఆందోళనను బార్ అసోసియేషన్ విరమించింది. జస్టిస్ వర్మపై ఎఫ్‌ఐఆర్ నమోదు చేయాలంటూ గతవారంలో సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలయింది దీనిని ప్రీమెచ్యూర్ పిటిషన్‌గా సుప్రీం బెంచ్ భావిస్తూ కొట్టివేసింది. త్రిసభ్య కమిటీ విచారణచేస్తున్నందున పూరికాగానే ఎఫ్‌ఐఆర్ నమోదు చేయడంలో నిర్ణయం ప్రకటిస్తామని అత్యున్నత న్యాయస్థానం తెలిపింది. గతనెల14న జస్టిస్ వర్మ నివాసంలో అగ్నిప్రమాదం జరిగింది. ఆ సమయంలో ఆయన నగరంలో లేరు. అగ్నిమాపక సిబ్బంది అక్కడికి చేరుకుని మంటలు ఆర్పారు. ఆ సమయంలో స్టోర్‌రూమ్‌లో పెద్ద ఎత్తున కాలిన నోట్లకట్టలు బయటపడ్డాయి. ఆ నోట్లకట్టలతో తనకు సంబంధంలేదని జస్టిస్ వర్మ వివరణ ఇచ్చారు. ఈ ఘటన పెద్ద ఎత్తున విమర్శలకు దారి తీయడంతో నిజానిజాలు వెలికి తీసేందుకు ముగ్గురు సభ్యులతో కూడిన విచారణ కమిటీని సిజెఐ నియమించిన సంగతి తెలిసిందే.

## మావోయిస్టులు జనజీవన స్రవంతిలో కలవాలి

### ఛత్తీస్‌గఢ్‌లో కేంద్ర హోంమంత్రి అమిత్‌షా పిలుపు

**ఛత్తీస్‌గఢ్,ఏప్రిల్ 5:** మావోయిస్టులు ఆయుధాలు వీడి జనజీవన స్రవంతిలో కలవాలని కేంద్ర హోంమంత్రి అమిత్‌షా పిలుపునిచ్చారు. ఛత్తీస్‌గఢ్‌లోని దంతెవాడలో పర్యటిస్తున్న ఆయన రాష్ట్రప్రభుత్వం నిర్వహించిన బస్తర్ పణ్‌డూమ్ వేడుకల్లో పాల్గొన్నారు. అమిత్‌షా మాట్లాడుతూ బస్తర్ గిరిజనుల అభివృద్ధిని మావోలు ఆపలేరన్నారు. మార్చి 2026నాటికి నక్సల్ సమస్య అంతం అవుతుందని అమిత్‌షా ఉద్ఘాటించారు. బస్తర్‌లో బుల్లెట్ కాల్పులు, బాంబు పేలుళ్ల రోజులు ముగిసాయి. ఆయుధాలు వీడి జనజీవన స్రవంతిలో కలిసిపోవాలని మావోయిస్టు సోదరులకు విజ్ఞప్తి చేస్తున్నట్లు అమిత్‌షా ప్రకటించారు. మీరు కూడా మాలో భాగమే. ఏ మావోయిస్టు చనిపోయినా ఎవరిలోనూ సంతోషం లేదు. ఆయుధాలు అడ్డంపెట్టుకుని స్థానిక గిరిజనుల అభివృద్ధిని ఆపలేరని అమిత్‌షా అన్నారు. లొంగిపోయి అభివృద్ధిలో భాగం అయిన వారికి కేంద్ర రాష్ట్రప్రభుత్వాల నుంచి పూర్తి రక్షణ ఉంటుందన్నారు. గత ఏడాది మొత్తంగా 881 మంది మావోయిస్టులు లొంగిపోగా ఈ



ఏడాది తొలిమూడునెలల్లోనే 521 మంది లొంగిపోయినట్లు చెప్పారు. 50 ఏళ్లుగా బస్తర్ అభివృద్ధికి దూరం అయిందన్న అమిత్‌షా వచ్చే ఐదేళ్లలో ఈప్రాంతాన్ని అభివృద్ధి చేయాలన్న నిశ్చయంతో ప్రధాని మోడీ ఉన్నారన్నారు. అయితే స్థానికులు, వైద్య, విద్య సదుపాయాలతోపాటు ఆధార్, రేషన్‌కార్డుల, ఆరోగ్యబీమా పొందినపుడే ఇది సాధ్యం అవుతుందన్న అమిత్‌షా నక్సల్స్ సమస్య తొలగిపోతేనే బస్తర్ అభివృద్ధిచెందుతుం దన్నారు. ఇక మావోయిస్టు రహిత గ్రామాల్లో రూ.కోటి విలువైన అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని ఛతీస్‌గఢ్ సీఎం విష్ణుదేవ్‌సాయ్ హామీ ఇచ్చారు.



## మయన్మార్‌కు క్వాడ్‌దేశాలు 20 మిలియన్ డాలర్ల సాయం

**నాయ్‌పైథా,(మైన్మార్), ఏప్రిల్ 5:** భూకంపం కారణంగా అతలాకుతలమైన మయన్మార్‌ను ఆదుకునేందుకు క్వాడ్‌దేశాలుముందుకువచ్చాయి. భారత్, అమెరికా, ఆస్ట్రేలియా, జపాన్‌దేశాలు కలిసి 20 మిలియన్ డాలర్ల మానవతా సాయం ప్రకటించాయి. భారత ప్రతినిధి రణధీర్‌జైస్వాల్ ఈ సమాచారం ప్రకటించారు. గతనెల 28న వచ్చిన భూకంపం కారణంగా మయన్మార్ తీవ్రంగా దెబ్బతిన్నదని మయన్మార్ థాయ్‌లాండ్ ప్రజలకు అండగా నిలిచేందుకు క్వాడ్‌దేశాలు ముందుకువచ్చాయని, 20 మిలియన్లకుపైగా మానవతా సాయాన్ని అందించేందుకు నిర్ణయించాయన్నారు. అంతేకాకుండా ప్రాణాధార సాయం కూడా అందిస్తారని ఎక్స్‌లో పోస్టు పెట్టారు. ఇప్పటికే ఆపరేషన్‌బ్రహ్మ కింద భారత్ అందిస్తున్న సాయానికి ఇది అదనం అని ఆయన ప్రకటించారు. బిమ్‌స్టెక్ సదస్సు సందర్భంగా థాయిలాండ్‌కు వెళ్లిన ప్రధానిమోడీ బర్మా సైనిక ప్రభుత్వ అధినేత జనరల్‌మిన్ ఆంగ్ హ్లాయింగ్‌తో భేటీ అయ్యారు. ఈసందర్భంగా ఆదేశప్రజలను ఆదుకునేందుకు భారత్‌తరపున అన్నివిధాలా సాయం చేస్తామని హామీ ఇచ్చారు. అదే సమయంలో అక్కడ సాధ్యమైనంతగా త్వరగా విశ్వసనీయ రీతిలో ఎన్నికలు జరిపించి ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరించాలని హ్లాయింగ్‌కు మోడీ సూచించారు. ఇరుదేశాల ద్వైపాక్షిక సంబంధాలపైనా చర్చించారు. గతనెల 28 వ తేదీ సంభవించిన భూకంపానికి మయన్మార్ పూర్తిగా దెబ్బతిన్నది.

ఈప్రకృతి విపత్తుకారణంగా ఇక్కడ మృతిచెందినవారి సంఖ్య 3వేలు దాటేసింది. ఈ క్రమంలో దేశానికి సాయం చేసేందుకు పలుదేశాలు ముందుకు వచ్చాయి. భారత్ ఆపరేషన్ బ్రహ్మ పేరుతో పెద్దఎత్తున మానవతా సాయం పంపిస్తోంది. ఎన్డీఆర్ఎఫ్ బృందాలు సైతం సహాయక చర్యలు చేపట్టాయి.

# ఎక్కువ మంది పిల్లల్ని కనమని ముఖ్య మంత్రి చంద్ర బాబు చెప్పడం విడ్డూరం

### కాంగ్రెస్ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్. తులసి రెడ్డి

**విజయవాడ.ఏప్రిల్5.ప్రభాతవార్తప్రతినిధి:** ఎక్కువ మంది పిల్లల్ని కనండి, జనాభా పెరగాలి, ఇది అత్యంత అవసరం అని ముఖ్య మంత్రి చంద్ర బాబు నాయుడు గారు పదేపదే చెప్పడం విడ్డూరం,హాస్యాస్పదమని రాజ్య సభ మాజీ సభ్యులు, ఏపీసీసీ ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్ తులసి రెడ్డి అన్నారు. సోమవారం విజయవాడలో ఆంధ్ర రత్న భవన్ లో మీడియా సమావేశంలో మాట్లాడుతూ ప్రపంచం లో 242 దేశాలున్నాయని,ప్రపంచ జనాభా 809 కోట్లని తులసి రెడ్డి అన్నారు. ఇందులో భారత దేశ జనాభా 144 కోట్లు, చైనా జనాభా 142 కోట్లు,అమెరికా జనాభా 35 కోట్లు. ఇప్పటికే చైనాను దాటాము.ప్రపంచం లో నెంబర్ వన్ స్థానం లో ఉన్నాము. ప్రపంచ జనాభాలో భారత్ జనాభా 18 శాతం. ప్రపంచ విస్తీర్ణం లో భారత్ విస్తీర్ణం 2.4 శాతం. జన సాంద్రత (చదరపు కిలోమీటర్ కు జనాభా) కూడా మన దేశంలో నే ఎక్కువ. జనాభా చదరపు కిలో మీటరు కు ప్రపంచ స్థాయిలో 55,భారత్ లో488,చైనాలో151,అమెరికా లో 38,రష్యాలో9, రాష్ట్రం లో,దేశం లో వున్న జనాభా కే, ప్రత్యేకించి యువతకు ఉపాధి, ఉద్యోగాలు లేవు.మద్యం, డ్రగ్స్, గంజాయి కి బానిసలై యువత సంఘ వ్యతిరేక శక్తులుగా తయారై తల్లి దండ్రులకు భారమవుతున్నారు. ప్రపంచ వ్యాప్తంగా, దేశ వ్యాప్తంగా స్థానికులకే ఉద్యోగాలు, ఉపాధి అన్న భావన రోజురోజుకూ పెరిగిపోతోంది.అమెరికా,తదితర దేశాలలో వున్న ప్రవాస భారతీయులు ఉద్యోగాలు, ఉపాధి వదులుకొని దేశానికి తిరిగి వచ్చే పరిస్థితులున్నాయి. దేశం లో, రాష్ట్రం లో నిరుద్యోగం, నిరక్షరాస్యత,పేదరికం ఎక్కువగా వున్నాయి. ఆకలి సూచికలో,సంతోష సూచిక లో అట్టడుగు స్థాయి లో ఉన్నాము.మన పొరుగు దేశాలు పై సూచికలలో మన కంటే బాగున్నాయి. పులిని చూసి నక్క వాతలు పెట్టుకున్నట్లుంది.జపాన్, మరికొన్ని అభివృద్ధి చెందిన దేశాల్లో జనాభా తగ్గిపోతూ వుంది.యువత తగ్గిపోతూ వుంది. వృద్ధులు ఎక్కువై పోతున్నారు.మనకు కూడా ఆ పరిస్థితి రాకూడదు అనుకుంటే ఎక్కువమంది పిల్లల్ని కనాలని ముఖ్య మంత్రి చెప్పడం సమర్థనీయం కాదని తులసి రెడ్డి అన్నారు.జపాన్ ఇప్పటికే అభివృద్ధి చెందిన దేశం.ఆ దేశ జనాభా కేవలం 12 కోట్లు మాత్రమే.జన సాంద్రత కూడా 340 మాత్రమే. ముఖ్య మంత్రి గారు ఈ విషయం లో పునరాలోచించాలని తులసి రెడ్డి అన్నారు. మీడియా సమావేశంలో ఏపీసీసీ ఉపాధ్యక్షులు వి.గురునాథం ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు బొర్రా కిరణ్ నగర కాంగ్రెస్ అధ్యక్షులు నరహరిశెట్టి నరసింహారావు మాజీ ప్రధాన కార్యదర్శి పినై దాసు అమరావతి నాయకులు కొమ్మినేని సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# పవన్ చొరవతో మారుతున్న పిఠాపురం దశ

### ఒకే రోజు రూ.3.7 కోట్ల అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు

### నూతన సీసీ రోడ్లు, డ్రెయిన్లను ప్రారంభించిన్న నాగబాబు



**ఉమ్మడితూర్పుగోదావరిజిల్లా బ్యూరో , ఏప్రిల్ 5 ప్రభాత వార్త** ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చొరవతో పిఠాపురం దశ మారుతుందని, శాసనమండలి సభ్యుడు కొణిదల నాగబాబు అన్నారు.శనివారం మండలం పరిధిలోని పలు అభివృద్ధి పనులను ఆయన ప్రారంభించారు.పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా, చేపట్టిన అభివృద్ధి పనులు పూర్తి కాగా, ఎంఎల్సి నాగబాబు నూతన రహదారులు, డ్రెయిన్లను ప్రారంభించారు.శాసన మండలిలో ప్రభుత్వ విప్ పిడుగు హరిప్రసాద్ తో కలసి రెండో రోజు పర్యటనలో నిర్మాణం పూర్తి చేసుకున్న రూ.3.70 కోట్ల విలువైన అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా నాగబాబు మాట్లాడుతూ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సారథ్యంలో నియోజకవర్గంలో అభివృద్ధిని మరింత పరుగులు పెట్టిస్తామని హామీ ఇచ్చారు.నియోజకవర్గంలో ప్రతి సమస్యను పరిష్కరించేందుకు సిద్ధంగా ఉన్నట్టు స్పష్టం చేశారు. ఎన్నికల సమయంలో పిఠాపురం నియోజక వర్గాన్ని దేశంలోనే మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చిన పవన్ కళ్యాణ్ గారు.. శాసన సభ్యునిగా విజయం సాధించిన మొదట రోజు నుంచే మాటను నిలబెట్టుకున్నారన్నారు. తాను నిర్వహిస్తున్న పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖతో ఇతర శాఖల అధికారులతో ఎప్పటికప్పుడు సమీక్షలు జరుపుతూ ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి ప్రణాళికలకు రూపకల్పన చేశారు.ఇప్పటికే నియోజకవర్గ వ్యాప్తంగా మినీ గోకులాలు, చెత్త నుంచి సంపద సృష్టి కేంద్రాలు, రహదారుల నిర్మాణం వంటి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టి చాలా వరకు పూర్తి చేశారు.మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా గ్రామాల్లో అంతర్గత సిమెంటు రోడ్లు, డ్రెయిన్లు, గ్రామాల మధ్య అనుసంధాన రహదారుల నిర్మాణం చేపట్టారు.శనివారం కుమారపురం గ్రామం నుంచి అమరవిల్లి వరకు మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులతో చేపట్టిన 21 పనులను ఎమ్మెల్సీ కొణిదెల నాగబాబు ప్రారంభించారు. పిఠాపురం మండలం, కుమారపురం హౌసింగ్ లే అవుట్ 1 లో రూ. 15.70 లక్షల అంచనా వ్యయంతో నిర్మించిన సీసీ రోడ్డును శాసన మండలిలో ప్రభుత్వ విప్ పిడుగు హరిప్రసాద్ తో కలిసి ప్రారంభించారు.అనంతరం విరవ గ్రామం నుంచి గోకివాడ బ్రిడ్జి వరకు యంజీఎన్ఆర్ఈజీఎస్ నిధుల నుంచి రూ. 75 లక్షల అంచనా వ్యయంతో నిర్మించిన తారు రోడ్డును ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చారు.ఈ రహదారి విరవ నుంచి కోలంక, గోకివాడలను కలుపుకుంటూ ఈ రహదారి వెళ్తుంది. గోకవాడ గ్రామంలో రూ. 20 లక్షల అంచనా వ్యయంతో నిర్మించన సీసీ రోడ్డుని ప్రారంభించారు. చిన్న జగ్గంపేటలో రూ. 28.95 లక్షల అంచనా వ్యయంతో నిర్మించిన సీసీ రోడ్డు.. వన్నెపూడిలో జిల్లా పరిషత్ రోడ్డు నుంచి తుమ్మ చెరువుగట్టు వరకు రూ. 29.65 లక్షల అంచనా వ్యయంతో నిర్మించిన సీసీ రోడ్డు.. కొత్తపల్లి గ్రామంలో ప్రధాన రహదారి నుంచి బరియల్ గ్రౌండ్ వరకు రూ. 11 లక్షల అంచనా వ్యయంతో నిర్మించిన సిమెంటు రోడ్డు. ఉప్పాడ గ్రామం, కొత్తమాయపట్నం వద్ద రూ. 152 లక్షల అంచనా వ్యయంతో నిర్మించిన డ్రెయిన్లు, అంతర్గత సిమెంటు రోడ్లు.. రామన్నపాలెం ప్రధాన రహదారి నుంచి అమరవిల్లి రోడ్డు వరకు రూ. 38 లక్షల అంచనా వ్యయంతో నిర్మించిన సీసీ రోడ్డు శ్రీ నాగబాబు గారి చేతుల మీదుగా ప్రారంభించిన వాటిలో ఉన్నాయి.

# సిఎం చంద్రబాబునాయుడు అధ్యక్షతన సిఆర్ డిఎ 46వ అథారిటీ సమావేశం

**విజయవాడ,ఏప్రిల్5,ప్రభాతవార్తప్రతినిధి:** నిర్దిష్ట వ్యవధిలో అమరావతి నిర్మాణం పూర్తి చేద్దామని సీఎం చంద్రబాబు అన్నారు.మహానగర నిర్మాణం భాగస్వామ్యమయ్యే వారిని కలుపుకుని వెళ్ళాలన్నారు.సిఎం చంద్రబాబునాయుడు గారి అధ్యక్షతన సిఆర్ డిఎ 46వ అథారిటీ సమావేశం ఉండవల్లిలో జరిగింది. మునిసిపల్ శాఖా మంత్రి పి. నారాయణ గారితో పాటు అధికారులు పాల్గొన్నారు. సిఎం చంద్రబాబునాయుడు గారి అధ్యక్షతన సిఆర్ డిఎ 46వ అథారిటీ సమావేశం ఉండవల్లిలో జరిగింది. మునిసిపల్ శాఖా మంత్రి పి. నారాయణ గారితో పాటు అధికారులు పాల్గొన్నారు..అమరావతి నిర్మాణంలో పాలు పంచుకునే సంస్థలకు మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు.ఉండవల్లిలోని ముఖ్యమంత్రి చంద్రబాబు నివాసంలో సీఆర్డీయే 46వ అథారిటీ సమావేశం జరిగింది. అమరావతి రాజధాని నిర్మాణం కోసం అవసరమైన మిగిలిన నిధులు వివిధ రూపాల్లో సమీకరించేందుకు సీఆర్డీఏ కమిషనర్

కు అనుమతిస్తూ అథారిటీ నిర్ణయం తీసుకుంది. పనులను ఎప్పటికప్పుడు పూర్తి చేసేలా మిగిలిన అవసరమైన నిధులను వివిధ ఫైనాన్సియల్ ఇన్

స్టిట్యూషన్స్ నుంచి సమీకరించేందుకు సీఆర్డీఏ కమిషనర్

కు అనుమతి ఇచ్చింది.

అసెంబ్లీ, హైకోర్టు భవనాల టెండర్లకు ఆమోదం తెలిపిన అథారిటీ, ఎల్ వన్

గా నిలిచిన సంస్థలకు లెటర్ ఆఫ్ యాక్సెప్టెన్స్ ఇచ్చేందుకు ఆమోదముద్ర వేసింది. అసెంబ్లీ బేస్

మెంట్+ జీ+ 3+ వ్యూయింగ్ ప్లాట్ ఫాంలు + పనోరమిక్ వ్యూ (బిల్టప్ ఏరియా 11.22 లక్షల చదరపు అడుగులు, ఎత్తు 250 మీటర్లు) అసెంబ్లీ నిర్మాణానికి టెండర్లలో ఎల్ వన్

గా నిలిచిన సంస్థకు లివోఏ ఇచ్చేందుకు అథారిటీ ఆమోదం తెలిపింది. హైకోర్టు బేస్

మెంట్ + జీ + 7 అంతస్తుల్లో నిర్మాణం, బిల్టప్ ఏరియా 20.32 లక్షల చదరపు అడుగులు ఎత్తు 55 మీటర్లు కాగా, ఎల్ వన్

గా నిలిచిన సంస్థకు ఎల్ఓఏ ఇచ్చేందుకు ఆమోదం తెలిపింది. ఇటీవల జరిగిన అథారిటీ సమావేశంలో, రాజధాని అమరావతిలో 40 వేల కోట్ల నిర్మాణ పనులకు సీఆర్డీఏ పచ్చజెండా ఊపింది. గత నెలలో సీఎం చంద్రబాబు అధ్యక్షతన జరిగిన సీఆర్

డీఏ సమావేశంలో ఆ మేరకు నిర్ణయం తీసుకున్నారు. రాజధానిలో నిర్మాణ పనులు దక్కించుకున్న కాంట్రాక్టు ఏజెన్సీలకు లెటర్ ఆఫ్ అగ్రిమెంట్

ఇచ్చేందుకు ఆమోదం తెలిపారు. అథారిటీ ఆమోదం పొందగానే ఆయా ఏజెన్సీలతో సీఆర్డీఏ అగ్రిమెంట్లు చేసుకోనుంది. లెటర్ ఆఫ్ అగ్రిమెంట్ పూర్తికాగానే రాజధానిలో పనులు ప్రారంభం కానున్నాయి.

రాజధాని అమరావతి గ్రామాల అభివృద్ధిపైనా దిశిదేశి దృష్టి సారించింది. రాజధాని గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనతో పాటు స్థానికులకు ఉపాధి, స్కిల్ డెవలప్‌మెంట్ ట్రైనింగ్ వంటి అంశాలపై ఇప్పటికే చర్చించారు.

దీంతోపాటు భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకుని అమరావతికి చుట్టు పక్కల ఉన్న ఉమ్మడి కృష్ణా, గుంటూరు జిల్లాల్లో అభివృద్ధి చేసేందుకు సీఆర్డీఏ ప్రణాళిక రచిస్తోంది. సమావేశంలో సీఎం చంద్రబాబు రాజధాని నిర్మాణానికి అందివచ్చే ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ సమావేశంలో మునిసిపల్ శాఖా మంత్రి పి. నారాయణ గారితో పాటు అధికారులు పాల్గొన్నారు.



# నేడు శ్రీ సీతారాముల కళ్యాణోత్సవం

### - 7న శ్రీ రామ పట్టాభిషేక మహోత్సవం, పూర్ణాహుతి

### - వైభవంగా శ్రీ అభయాంజనేయునికి అభిషేక

**ఇంద్రకీలాద్రి, ఏప్రిల్ 5, ప్రభాతవార్త** ఇంద్రకీలాద్రి ఘాట్‌రోడ్డుపై వేంచేసియున్న ఘాట్‌రోడ్డు నందు శ్రీ అభయాంజనేయ స్వామివార్లకు, ఇంద్రకీలాద్రి స్థిత క్షేత్రపాలక హనుమకు, అభిషేకం, నాగవల్లీ దళార్చన (తమలపాకు అర్చన) లను వైభవంగా శనివారం నిర్వహించారు. ఆదివారం శ్రీరామ నవమి పర్వదినం సందర్భంగా ఉదయం 10 గంటలకు శ్రీ సీతారాముల కళ్యాణోత్సవం నిర్వహిస్తామని ఇఒ కె రామచంద్ర మోహన్ తెలిపారు. ఏప్రిల్ 7న ఉదయం 9 గంటలకు పూర్ణాహుతి, ఉదయం 10.30 గంటలకు శ్రీ రాముల వారి పట్టాభిషేక మహోత్సవం నిర్వహిస్తామన్నారు. పుష్పార్చన టికట్లు భక్తులు ఆన్‌లైన్లో, దేవస్థానం ఆర్జిత సేవా టికెట్ల కౌంటర్లో పొందవచ్చన్నారు. - దుర్గమ్మకు వేదోక్తంగా పుష్పార్చన ఆదిపరాశక్తి, జగన్మాత దుర్గమ్మవారికి శనివారం ఎర్ర తామర, ఎర్ర గన్నేరు, సన్నజాజులు తో ప్రత్యేక పుష్పార్చన నిర్వహించారు. వసంత నవరాత్రోత్సవాల్లో భాగంగా వేద పండితుల మంత్రోచ్చారణల నడుమ దుర్గమ్మవారికి నిర్వహించే పుష్పార్చనకు సంబంధించిన పుష్పాలను నూతనంగా నిర్మించిన పూజామండపంకు మేళతాళాలు, మంగళవాయిద్యాలు, మంత్రపఠనోచ్చారణల నడుమ తీసుకొచ్చారు. అక్కడ దుర్గమ్మ వారు పుష్పార్చనలందుకుని భక్తులను అనుగ్రహించారు.

- నృత్యనీరాజనానికి ప్రశంసలు :

దుర్గమ్మవారికి శనివారం కళావేదికపై జరిగిన కూచిపూడి ప్రదర్శన భక్తులను ఆకట్టుకుంది. విజయవాడకు చెందిన కళాబృందం 25మంది వినాయకశబ్దం, అయిగిరినందిని, ముద్దుగారే యశోద, శృంగార లహరి, వినరోభాగ్యము తదితర కీర్తనలకనుగుణంగా పలు నృత్యరీతులతో ఆహుతులను ఆకట్టుకున్నారు. వారికి దుర్గమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలను అందించారు.

# నేటి నుంచి అఖిల భారత తపాలా ఉద్యోగుల సమావేశాలు

### జాతీయ, రాష్ట్ర నాయకులు స్వాగతం

**తొట్టం బేడు, ఏప్రిల్ 5 ప్రభాతవార్త** అఖిల భారత తపాలా ఉద్యోగుల సంఘాల(గ్రూప్-సి, పోస్టుమేన్, మరియు ఎంటిఎస్ మరియు ఎఐజిడిఎస్‌యు) శ్రీకాళహస్తి బ్రాంచి, ఈసందర్భంగా అఖిల భారత తపాలా ఉద్యోగుల సంఘం పోస్టుమేన్ మరియు ఎంటిఎస్ శాఖ రాష్ట్ర మహాసభలు నేటి నుంచి 8వ తేదీ వరకు పట్టణంలోని మహేష్ కళ్యాణ్‌సదన్‌లో నిర్వహించనున్నామని రిసెప్షన్ కమిటీ ప్రధాన కార్యదర్శి బి.శ్రీధర్‌బాబు, మాజీ వర్కింగ్ అధ్యక్షుడు కె.మురళీలు తెలిపారు. ఈసందర్భంగా ప్రధాన కార్యదర్శి బి.శ్రీధర్‌బాబు మాట్లాడుతూ నేటి నుంచి జరిగే బహిరంగ సభకు ఎన్ఎఫ్‌పిఈ కేంద్ర, రాష్ట్ర సంఘాల నాయకులు హాజరవడంతో పాటు చీఫ్ పోస్టుమాస్టర్ జనరల్ కె.ప్రకాష్, సీనియర్ సూపరిండెండెంట్ ఆఫ్ పోస్టాఫీస్ బి.నరసప్పలు హాజరు కానున్నట్లు తెలిపారు. ప్రస్తుత కేంద్రప్రభుత్వం తాను అధికారంలోకి వచ్చిన 2014 నుంచి కూడా పోస్టల్‌శాఖను కార్పొరేటీకరించడానికి అనేక ప్రయత్నాలు చేస్తోందని మాజీ కేబినెట్ కార్యదర్శి టిఎస్ఆర్ సుబ్రమణ్యం నేతృత్వంలో టాస్క్‌ఫోర్స్ కమిటీ ఏర్పాటు చేసి లాభదాయమైన పోస్టల్ సేవింగ్ బ్యాంగ్, పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్, స్పీడ్ పోస్ట్ పార్సెల్ వంటి విభాగాలను కార్పొరేట్ చేయడానికి ప్రత్యేక డైరెక్టరేట్లు ఏర్పాటు చేసిందనానరు. ఎన్ఎఫ్‌పిఎఫ్ అనుబంధ సంఘాలు దీనికి వ్యతిరేఖంగా పోరాటాలు, సమ్మెలు జరిపినందుకు కరోనా కాలంలో జరిగిన రైతుల ఉద్యమానికి మద్దతుగా ఫండ్స్ ఇచ్చారన్న నెపంతో ఎన్ఎఫ్‌పిఎఫ్ గుర్తింపును రద్దుచేసిందన్నారు. జార్ఖండ్ హైకోర్టు యూనియన్ గుర్తింపు రద్దును వ్యతిరేఖిస్తూ స్టే ఆర్డర్ ఇచ్చినప్పటికీ కేంద్రప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించి స్టే ఆర్డర్‌ను అమలు చేయలేదని వాపోయారు. అంతేకాకుండా బిజినెస్ టార్గెట్‌లపై తీవ్ర ఒత్తిడితీసుకురావడంతో గ్రామాల్లో ఉన్న మహిళా ఉద్యోగులు నలుగురు ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు. ఉద్యోగుల సమస్యలు మరియు కేంద్రప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తున్నాయన్నారు. 8వ వేతన సంఘం ఇప్పటి వరకు ఏర్పాటు కాలేదని, ఎన్‌పిఎస్, యుపిఎస్‌రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని తీసుకురావాలనే

డిమాండ్‌ఇంకా పెండింగ్‌లో ఉందన్నారు. పలు డిమాండ్లను పొందుపరచారు. సమావేశంలో రిసెప్షన్ కమిటీ ఛైర్‌పర్సన్ ఎస్‌కె.ఖుర్షీద్ బేగం, రిసెప్షన్ కమిటీ ప్రధాన కార్యదర్శి శ్రీధర్‌బాబు, వర్కింగ్ అధ్యక్షుడు కె.మురళీ, జె.మదన్‌మోహన్‌రెడ్డి, ఏఐపిఈయూ గ్రూప్ సి తిరుపతి డివిజన్ అధ్యక్షులు వై.శేషాద్రి, మధు, వెంకటేశ్వర్లు, కె.నాగయ్య, ఎస్‌సి.కిషోర్, రూపేష్, మునస్వామి, కిరణ్‌కుమార్, జి.సత్యనారాయణ, బాలాజీ, ఆర్ముగం తదితరులు పాల్గొన్నారు.




సమావేశంలో మాట్లాడుతున్న పోస్టర్‌శాఖ నాయకులు

# నందిగామ నియోజకవర్గంలో అభివృద్ధి పరుగులునందిగామలో గత ఐదేళ్లలో అభివృద్ధి జరగలేదు

## సిఎం చంద్రబాబు

**చందర్లపాడు,ఏప్రిల్5,ప్రభాతవార్తప్రతినిధి:** నందిగామ నియోజకవర్గంలో అభివృద్ధి పరుగులునందిగామలో గత ఐదేళ్లలో అభివృద్ధి జరగలేదని సీఎం చంద్రబాబు అన్నారు.శనివారం ఆయన నియోజకవర్గంలో ముప్పాళ్ళ గ్రామంలో అనేక కార్యక్రమాల్లో పాల్గొన్నారు.,ఈ సందర్భంగా మాట్లాడుతూ పాలకుల నిర్లక్ష్యంతో వేదాద్రి ఎత్తిపోతల పథకం పడకేసింది. వేదాద్రి లిఫ్ట్ ఇరిగేషన్ పనుల కోసం రూ. 15 కోట్లు విడుదల చేస్తాం. రైతులకుఇబ్బంది లేకుండా రైతు సంఘాల ఆధ్వర్యంలో ప్రతి ఎకరాకు నీరు అందిస్తాం. ఏటూరు, ముగులూరు కాజ్ వే పనుల కోసం రూ. 2 కోట్ల 20 లక్షలు విడుదల చేస్తాం. కంచకచర్ల మండలంలో స్థానికంగా బ్రిడ్జ్ ఏర్పాటుకు నిధులు మంజూరు చేస్తాం. సుబాబుల పంటకు గిట్టుబాటు ధర వచ్చేలా చర్యలు తీసుకుంటాం. అమెరికాలో పరిణామాల వల్ల ఆక్వా రంగం దెబ్బతినే పరిస్థితి నెలకొంది. ఆక్వా సాగుపై దృష్టిపెడతాం. అలాగే రైతులు పండించే ప్రతి పంటకూ గిట్టుబాటు ధర లభించేలా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుంది. ప్రతి ఇంటికి కుళాయి ద్వారా సురక్షితమైన నీరు, అర్హులకు ఉచిత కరెంటు, ఇండ్లపై సోలార్ రూఫ్ టాప్ ల ఏర్పాటు, ఇంటర్నెట్, మరుగుదొడ్ల నిర్మాణంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టింది. ఎస్సీ, ఎస్టీలకు 200 యూనిట్లు వరకూ కరెంటు ఉచితంగా ఇస్తున్నాం. ముప్పాళ్ల గ్రామంలోని ఎస్సీలందరూ 240 యూనిట్లు కరెంటు ఉత్పత్తి చేసుకునేలా రూఫ్ టాప్ సోలార్ ఏర్పాటు చేస్తాం. బీసీలకు కూడా రెండు కిలో వాట్లకు రూ. 20 వేల రూపాయిలు అదనంగా సబ్సిడీ ఇస్తాం. మూడు కిలో వాట్లు పెట్టుకుంటే రూ. 98 వేల సబ్సిడీ ఇస్తాం. అగ్రవర్ణాల వారు సోలార్ ఏర్పాటు చేసుకుంటే మూడు కిలోవాట్లకు రూ. 78 వేలు ఇస్తాం. పొలాల్లో పంప్ సెట్లకు సోలార్ ఉచితంగా పెట్టిస్తామని సీఎం చంద్రబాబు హామీ ఇచ్చారు.సభలో సీఎం మాట్లాడుతూ మార్గదర్శిబంగారు కటుంబం ఒక చరిత్రాత్మక కార్యక్రమం. ఇటువంటిది ప్రపంచంలో ఎక్కడా లేదు. ప్రభుత్వాలు సంక్షేమ కార్యక్రమాలు తీసుకురావడంతో పాటు ఆర్థిక సంస్కరణలు కూడా తీసుకొచ్చాయి. సంక్షేమ కార్యక్రమాలతో కొంత వెసులుబాటు వచ్చినా అసమానతలు తగ్గడం లేదు. ప్రజల జీవనప్రమాణాలు పడిపోతున్నాయి. పేదరికం వెంట తెచ్చుకుంటే వచ్చేది కాదు. తరతరాలు పేదరికంలోనే ఉంటూ ఇబ్బందులు పడుతున్నారు. పీ4 ద్వారా పేదలకు సహకారం అందుతుంది. భారతరాజ్యాంగ నిర్మాత అయిన అంబేద్కర్‌కు ఆ రోజుల్లో బరోడా మహారాజు ఆర్థిక సహకారం అందించారు. లండన్ వెళ్లి చదువుకోవడానికి చేయూతనిచ్చారు. దేశం మెచ్చుకునే మేధావిగా అంబేద్కర్ తయారయ్యారు. అబ్దుల్ కలాం లాంటి గొప్ప వ్యక్తి వెనక కూడా అయ్యంగార్ ఉన్నారు. కలాంను అయ్యంగార్ శిష్యుడిగా దగ్గరకు తీసుకుని గణితం, సైన్స్ నేర్పించి శాస్త్రవేత్త అవ్వడానికి సాయపడ్డారు. వివేకానందను రామకృష్ణ పరమహంస తీర్చిదిద్దార్శు అని సీఎం అన్నారు.

# శ్రీనివాస మైన్‌కి అక్రమ అనుమతులు రద్దు చేయాలి

**గూడూరు, ఏప్రిల్ 5 ప్రభాతవార్త :** మండల పరిధిలోని తుంగపాలెం సమీపంలో ఉన్న శ్రీనివాస మైనింగ్‌కు అనుమతులు ఇవ్వొద్దని మైనింగ్ భాగస్వామి తుమ్మ తాటి విజయ భాస్కర్ పేర్కొన్నారు. శనివారం గూడూరు పట్టణంలోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో సబ్ కలెక్టర్ రాఘవేంద్ర మీనాకి వినతి పత్రం అందచేశారు. ఈ సందర్భంగా మైనింగ్ భాగస్వామి తుమ్మతాటి విజయ భాస్కర్ మాట్లాడుతూ మైనింగ్‌లో కొంత భాగస్వాములుగా 2013వ సంవత్సరం నుండి కార్యకలాపాలు కొనసాగిస్తున్న మన్నారు. 2023వ సంవత్సరం నుండి తనకు తెలియ కుండా ఫోర్జరీ సంతకాలు సృష్టించి నన్ను తొలగించారన్నారు. ఇటివల తనకు ఎటువంటి సమాచారం ఇవ్వకుండా కొంత మంది అక్రమంగా మైనింగ్ చేస్తున్నా రాన్నరు. దీని వలన తాను నష్ట పోయాను అని ఆవేదన వ్యక్తం చేశారు. తాను మిగతా భాగస్వామ్యులు అయిన ప్రశాంత్ రెడ్డి, బోజీ రెడ్డి లను అడుగగా నీకు ఎటువంటి సంబంధం లేదు, నీ దిక్కున్న చోటు చెప్పుకో అని, కులం పేరుతో దూషించారని అన్నారు. తాను హై కోర్టులో రిట్ ఫిటీషన్ కూడా వేసాను అని, కోర్టు స్టే ఆర్డర్ ను కూడా లెక్క చేయకుండా అక్రమంగా మైనింగ్ కార్యకలాపాలు చేస్తున్నారని తెలిపారు. అధికారులకు గతంలో ప్రజాభిప్రాయ సేకరణలో విన్నవించామాన్నారు. ఇకనైనా ఉన్నతాధికారులు స్పందించి నాకు న్యాయం చేయాలని కోరారు.

ఈ విషయమై సబ్ కలెక్టర్ రాఘవేంద్ర మీనా మాట్లాడుతూ మైనింగ్ సంబంధించి ఈ డి తో మాట్లాడి సమస్యను పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామన్నారు. అదేవిధంగా మైనింగ్ ప్రాంతాన్ని పరిశీలించి న్యాయం జరిగేలా చూస్తామన్నారు.

అనంతరం గూడూరు డిఎస్పీ గీతా కుమారిని కలిసి వినతి పత్రం అందచేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి ఎస్సీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి మాతంగి కృష్ణ, తేజ, కేశవ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో టిడిపి గ్రాఫ్ పడిపోయింది

### వైసిపి రాయలసీమ ఇన్చార్జి సతీష్ రెడ్డి వెల్లడి



వైసిపి కార్యకర్తలు, నాయకుల సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి

**అనంతపురం, ఏప్రిల్ 5, (ప్రభాతవార్త బ్యూరో)** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎప్పుడు ఢిఫెన్స్ లో పడ్డా.. ఆయనకు ఎప్పుడు ఇబ్బంది కల్గినా.. షర్మిల వచ్చి మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ గురించి మాట్లాడుతుంటారని వైసీపీ రాయలసీమ ఇంచార్జి,మాజీ ఎమ్మెల్యే వేంపల్లి సతీష్ రెడ్డి వెల్లడించారు.. రాష్ట్రంలో టిడిపి గ్రాఫ్ పడిపోతూ వస్తుందని, ఎవరు ఏమి చేయలేరని ఆయన వ్యాఖ్యానించారు... వైసీపీ అధినేత , మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఈనెల 8న శ్రీ సత్య సాయి జిల్లా రామగిరి మండలం పాపిరెడ్డి పల్లె కు వస్తున్న నేపథ్యంలో ఉమ్మడి అనంతపురం జిల్లా వైసిపి నేతలతో శనివారం అనంతపురంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు.. రాప్తాడు మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి ఇంటిలో జరిగిన ఈ సమావేశంలో వైయస్ జగన్ పర్యటన విజయవంతం గురించి సమాలోచనలు చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ వేంపల్లి సతీష్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ షర్మిల చేసిన ఆరోపణలను తీవ్రంగా ఖండించారు. కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు షర్మిల చెబుతున్న ఆస్తులు పంపకాల విషయము దర్యాప్తు సంస్థల నియంత్రణ లో ఉన్నాయని.. ఆ ఆస్తులు ఇవ్వలేదంటూ దుష్ప్రచారం చేస్తున్నారని అన్నారు.. ఆస్తుల విషయము లో జగన్ మోహన్ రెడ్డి షర్మిల మధ్య కుదిరిన ఒప్పందం క్లియర్ గా ఉందని.. కానీ పచ్చ మీడియా ద్వారా కావాలనే జగన్ పై దుష్ప్రచారం చేస్తున్నారని సతీష్ రెడ్డి ఫైర్ అయ్యారు. చంద్రబాబు నాయుడు కు మేలు చేసేందుకే షర్మిల మాట్లాడుతున్నారని.. ఎవరెన్ని చేసిన టీడీపీ గ్రాఫ్ రోజురోజుకూ తగ్గుతోందన్నారు.. ఎంపీపీ ఎన్నికల్లో టిడిపి నేతలు ప్రజాస్వామ్యం కూనీ చేసే విధంగా వ్యవహరించాలని ఆయన దుయ్య పట్టారు.ఈనెల ఎనిమిదో తేదీన తమ నేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి బెంగళూరు నుంచి హెలికాప్టర్లో సి .కె .పల్లె కి వస్తారన్నారు. రామగిరి మండలం పాపిరెడ్డి పల్లె లో హత్యకు గురైన లింగమయ్య కుటుంబాన్ని పరామర్శిస్తారు అని ఆయన తెలియజేశారు.. రాప్తాడు మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ రామగిరి మండలం పాపిరెడ్డి పల్లెలో జరిగిన లింగమయ్య హత్య.. చివరి హత్య కావాలని.. అందుకే వైసిపి అధినేత జగన్ స్వయంగా ఈ హత్యా రాజకీయాలకు వ్యతిరేకంగా రంగంలోకి దిగారని అన్నారు. రాజకీయాలకు అతీతంగా అన్ని పార్టీల వారు అత్యా రాజకీయాలకు పులిస్టాప్ పెట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. వైసిపి నాయకులంతా ఐక్యంగా ఉంటామని, కార్యకర్తలకు అండగా ఉంటామని ఆయన వెల్లడించారు.మాకు కేసులు కొత్త కాదు, జైళ్లు, బెయిళ్లు కొత్త కాదని అన్నారు. టిడిపి నాయకులు అధికారంలోకి వచ్చినప్పటి నుంచి చేస్తున్న దౌర్జన్యాలు దోపిడీలను అడ్డుకునేందుకు ఎక్కడా వెనకాడబోమ్మన్నారు. 10 నెలలు భరించామని.. ఇక ఓర్చుకునే పరిస్థితి లేదన్నారు. హత్య రాజకీయాలకు వ్యతిరేకంగా వైయస్ జగన్ పాపిరెడ్డిపల్లికి వస్తున్నారని.. ప్రజాస్వామ్యవాదులు, మిగిలిన పార్టీ నాయకులు, పార్టీలకు, కులాలకు,మతాలకు అతీతంగా కలిసి రావాలని ఆయన విజ్ఞప్తి చేశారు... ఎస్పీలు చెప్పినట్లు కాకుండా ఎమ్మెల్యేలు చెప్పినట్లు పోలీసులు వింటున్నారు అనంత వెంకట్రామిరెడ్డి ధ్వజం .... ఉమ్మడి అనంతపురం జిల్లాలో పోలీసులు ఎస్పీలు చెప్పినట్టు కాకుండా ఎమ్మెల్యేలు, టీడీపీ నేతలు చెప్పినట్టుగా నడుచుకుంటున్నారని వైసీపీ జిల్లా అధ్యక్షుడు అనంత వెంకట్రామిరెడ్డి వ్యాఖ్యానించారు.. ఇటీవల జరిగిన ఎంపీపీ ఎన్నికల్లో జిల్లాలో పోలీసులే స్వయంగా ఎంపీటీసీలను టీడీపీకి అప్పగించే ప్రయత్నించారన్నారు. టీడీపీ నేతల డైరెక్షన్లో పోలీసులు పనిచేస్తున్నారన్నారు అని ఆయన ఆరోపించారు.

# జూనియర్ కళాశాలల్లో 455 అధ్యాపకులు సర్దుబాటు

**విజయవాడ ఏప్రిల్ 5 ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో 455 లెక్చరర్ల పోస్టులను హేతుబద్ధీకరిస్తూ ఇంటర్మీడియట్ విద్యాశాఖ డైరెక్టర్ కృతికా శుక్లా జారీ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా 214 పోస్టులను ఒక చోటు నుంచి మరో చోటుకు మార్పు చేయగా మరో 241 పోస్టులను కొత్తగా మంజూరు చేసిన 84 కళాశాలల్లో సర్దుబాటు చేశారు. ఏ జోన్ పరిధిలోని వారిని ఆ జోన్‌లోనే సర్దుబాటు చేశారు. చాలా జూనియర్ కళాశాలల్లో విద్యార్థుల సంఖ్య తక్కువగా ఉంది. మరోపక్క గతంలో మంజూరు చేసిన 84 కళాశాలల్లో విద్యార్థులున్నా కాంట్రాక్టు అధ్యాపకులతోనే నెట్టుకొస్తున్నారు. దీంతో గత మూడేళ్లలో విద్యార్థుల ప్రవేశాల ఆధారంగా పోస్టులను హేతుబద్ధీకరించారు. జోన్-1లో 87, జోన్-2లో 97, జోన్-3లో 94, జోన్-4లో 177 పోస్టులను ఒక చోటు నుంచి మరో చోటుకు మార్పు చేశారు. సరెండర్ చేసిన మిగులు పోస్టుల వివరాలను ఎస్టీఓలో నవీకరించాలని ఎక్కడికి సర్దుబాటు చేస్తే వారు అక్కడికి వెళ్లి చేరాలని డైరెక్టర్ ఆదేశాల్లో పేర్కొన్నారు. ఈ హేతుబద్ధీకరణ పూర్తయిన తర్వాత అధ్యాపకులకు బదిలీలు చేస్తారు. ఈ నెల చివరి వారంలో బదిలీలు ఉండే అవకాశం ఉంది.

# ఏడేళ్ల సమస్యకు పరిష్కారం: మాస్టర్ ప్లాన్ వేగవంతానికి సుగమనం ఇఓ పట్టుదల: కలెక్టర్ చొరవ

**శ్రీకాళహస్తి,ఏప్రిల్ 5 ప్రభాతవార్త** ఏడేళ్లుగా మాస్టర్ ప్లాన్ భూసేకరణలో ఒకే ఒక భవనం సమస్య జటిలంగా మారింది. ఆ భవనం యజమాని తనకు నష్టపరిహారం చాలదంటూ కోర్టులను ఆశ్రయించారు.ఈ సమస్య పరిష్కారానికి శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి బాధితునితో పలుమార్లు చర్చించారు. అయితే ఆయన తనకు పరిహారం నేటి ధరల ప్రకారం అందించాలని పట్టుపట్టారు. అయితే ఇఓగా బాధ్యతలు చేపట్టిన తరువాత రెండు నెలలుగా ఓ వైపు మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల పనులు చూసుకుంటూ మరో వైపు మాస్టర్‌ప్లాన్ అమలుకు అడ్డంకిగా ఉన్న సన్నిధివీధిలో ఒకే ఒక భవనం సమస్య పరిష్కారానికి పూర్తిగా దృష్టి పెట్టారు. ఒక వేళ యజమాని అంగీకరించినా తరువాత ఆ భవనంపై ఉన్న అప్పులు, వాటి పరిస్థితుల నివేదికలను తెప్పించుకున్నారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల ముందు రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి,రెవెన్యూశాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్,సమీక్షా సమావేశంలో దేవాదాయశాఖ నిధులు మంజూరు చేయటానికి సిద్ధమని ప్రకటించగా రెవెన్యూశాఖ మంత్రి తన శాఖకు చెందిన జిల్లా కలెక్టర్‌ను వెంటనే సమస్య పరిష్కరించాలని ఆదేశించారు. దాంతో ఇఓ బాపిరెడ్డి నెల రోజులుగా కలెక్టర్‌ను కమిటి సమావేశంను ఏర్పాటు చేయాలని అభ్యర్థించారు. జిల్లా కలెక్టర్ వెంకటేశ్వరన్ శుక్రవారం రాత్రి కమిటి సమావేశం ఏర్పాటు చేసారు. కమిటి సభ్యులతో పాటు లబ్ధిదారుని కూడా ఆహ్వానించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్పష్టంగా గతంలో కమర్షియల్ భవనాలు కోల్పోయిన ఏడుగురికి ఇచ్చినట్లే నష్టపరిహారం చెల్లిస్తామని స్పష్టం చేసారు. లేకుంటే తాము భూసేకరణకు వెళితే నష్టపోతారంటూ వివరించారు.ఈ నేపథ్యంలోభూమికి నాలుగురేట్లు పరిహారం చెల్లించుటకు, అలాగే కట్టడానికి రెండింతలు పరిహారం చెల్లించుటకు స్పష్టం చేసారు. ఒప్పించిన తరువాత నివేదికలను సిద్ధం చేస్తున్నారు. శనివారం దేవస్థానం అధికారులు ఈ నివేదికలను దేవాదాయశాఖకు పంపుటకు సిద్ధమయ్యారు.నెలాఖరుకు లబ్ధిదారునికి పరిహారం చెల్లించి భవనం పడగొట్టి మొదటి దశ పనులకు టెండర్లు పిలవటానికి సిద్ధం చేస్తున్నట్లు తెలిసింది. శ్రీకాళహస్తీశ్వరాలయంలో మాస్టర్‌ప్లాన్ అమలుకు గతంలో ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడు ఉన్నపుడు ప్రకటించారు.అప్పటిలో 2018 వరకు రూ.100కోట్లు నష్టపరిహారాలు చెల్లించి భూ సేకరణ గావించారు. కొత్తగా 3.54 ఎకరాల భూములను కూడా సేకరించారు.అయితే తరువాత వచ్చిన ప్రభుత్వంలో ఐదేళ్ళ పాటు ఈ సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోలేదు. కన్సల్టెన్సీల సమీక్షలకే ప్రణాళికలు మార్చటానికే ప్లాన్లకే సొమ్ములు ధార బోసారు తప్ప పట్టించుకోలేదు. ఈ ఫైలు దుమ్ముదులిపిన ఇఓ బాపిరెడ్డి బాధితునితో ఎన్నో సార్లు మాట్లాడారు ఎప్పటి కప్పుడు కలెక్టర్ దృష్టికి తెచ్చారు. ఎట్టకేలకు సమస్యను పరిష్కారించారు. ఇఓ చొరవను పలువురు అభినందించారు.

6-4P g7exHMNWJQE.qxd:6-4P g7exHMNWJQE.qxd 01/01/01 10:14 AM Page 1



# అణగారినవర్గాల హక్కుల కోసం బాబూజగ్జీవన్‌రాం అవిరళ పోరు



## నివాళులు అర్పించిన కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

**హైదరాబాద్, ఏప్రిల్ 5, ప్రభాతవార్త:** అణగారిన వర్గాల హక్కుల కోసం జీవితాంతం పోరాడిన వ్యక్తి బాబు జగ్జీవన్‌రాం అని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. శనివారం బాబుజగ్జీవన్‌రాం జయంతి సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యాలయంలో ఆయన చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి మాట్లాడుతూ దళితుల హక్కులను కాపాడుతూ, బడుగు బలహీన వర్గాలకు న్యాయం చేసే విధంగా పాలన అందించారని అన్నారు. ఆయన తీసుకొచ్చిన గ్రీన్ రెవల్యూషన్ స్ఫూర్తిగా వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి చేసే లక్ష్యంతో కేంద్రప్రభుత్వం అంకితభావంతో పని చేస్తోందని అన్నారు. బిజెపి ఆధ్వర్యంలో దేశ వ్యాప్తంగా భారత మాజీ ఉప ప్రధాని స్వర్గీయ బాబూ జగ్జీవన్ రామ్ జయంతి ఉత్సవాలను నిర్వహిస్తున్నామన్నారు. ఆయన ఒక గొప్ప విద్యావేత్త, సామాజిక స్పృహ కలిగిన మానవతావాది, పరిపాలనదక్షుడు, రచయిత, అభ్యుదయవాది అని అన్నారు. మొదటిసారిగా బిహార్ నుంచి శాసనసభ సభ్యుడిగా ఎన్నికై, ఉపప్రధానిగా దేశానికి సేవలు అందించారన్నారు. నైతిక విలువలు కలిగిన నాయకుడిగా తనకంటూ ప్రత్యేక స్థానాన్ని సంపాదించారన్నారు.

రక్షణశాఖ మంత్రిగా బాధ్యతలు నిర్వహిస్తున్న సమయంలో పాకిస్తాన్‌తో జరిగిన యుద్ధంలో కీలకపాత్ర పోషించారన్నారు. ఎమర్జెన్సీ సమయంలో ఇందిరాగాంధీ పాలనను వ్యతిరేకిస్తూ, రాజ్యాంగ స్ఫూర్తిని కాపాడుతూ అందరికీ సమాన హక్కుల కోసం పోరాటం చేశారన్నారు. ఆనాటి ఇందిరా గాంధీ హయాంలో ప్రజాహక్కులను కాలరాసి, సామాజిక ఉద్యమకారులను, పత్రికా విలేకరులను జైలులో పెట్టినప్పుడు ప్రజాహక్కులను కాలరాసిన కాంగ్రెసు పాలనను విభేదిస్తూ, స్వతహాగా రాజకీయ పార్టీని స్థాపించారని, ఆ పార్టీని జనతా పార్టీలో విలీనం చేసి ఉద్యమాన్ని విజయవంతంగా నడిపారన్నారు.

మొరార్జీ దేశాయ్ ప్రధానిగా ఉన్నపుడు ఉపప్రధానిగా పనిచేశారన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు చింతల రామచంద్రారెడ్డి, శాసనసభ్యులు డాక్టర్ హరీష్ బాబు, ఎమ్మెల్సీ మల్క కొమురయ్య, పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బంగారుశృతి, బిజెపి ఎస్సీ మోర్చా జాతీయ కార్యదర్శి ఎస్.కుమార్, ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొండేటి శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

## మల్కాజిగిరి నియోజకవర్గ సమస్యలపై మంత్రి శ్రీధర్‌బాబును కలిసిన ఎంపి ఈటల

**హైదరాబాద్, ఏప్రిల్ 5, ప్రభాతవార్త:** మల్కాజిగిరి నియోజకవర్గ సమస్యలను పరిష్కరించాలని రంగారెడ్డి జిల్లా ఇంచార్జి మంత్రి శ్రీధర్ బాబును ఎంపి ఈటల రాజేందర్ కలిసారు. అనంతరం ఈటల రాజేందర్ మాట్లాడుతూ మల్కాజిగిరిలో ఉన్న పలు సమస్యలను ఇంచార్జ్ మంత్రి దృష్టికి తీసుకుని వచ్చినట్లు తెలిపారు. పేదవాళ్ళ అడ్డా, కొత్తగా పెరిగిన సిటి మల్కాజిగిరి అన్నారు. తాగునీటి సమస్య తీవ్రంగా ఉందని, రోడ్లు లేవని, డబుల్ బెడ్ రూంలు కేటాయించినా వేరే వాళ్ళు ఉంటున్నారని, చెరువులు మురికి కూపాలుగా మారాయని అన్నారు. వీటిపై దృష్టి సారించి సమస్యలను పరిష్కరించాలని కోరినట్లు తెలిపారు. హైడ్రా వచ్చాక చాలామంది బ్లాక్‌మెయిలర్స్ తయారయ్యి డబ్బులు వసూలు చేస్తున్నారు. అటువంటి వాటి మీద దృష్టి పెట్టాలని కోరాము. నిజమైన పేదలు ఇబ్బంది పడుతున్నారని, చిన్న చిన్న దేవాలయాలు కూడా దేవాదాయ శాఖ కిందకి తీసుకొచ్చారు దానివల్ల ఎదురవుతున్న ఇబ్బందులు పరిష్కరించాలని కోరినట్లు తెలిపారు. డంప్ యార్డులు కూడా ఇబ్బంది పెడుతున్నాయి. సిటీకి నాలుగు వైపులా డంప్ యార్డులు పెట్టాలి, కానీ చెత్త అంతా బాలాజీ నగర్ పంపిస్తే అక్కడి ప్రజల ఆరోగ్యం పాడవుతుందన్నారు. నగరంలో కాంట్రాక్ట్ పనులు చేసినవారికి వెంటనే బిల్లులు చెల్లించాలని కోరాను. లేదంటే వారు పనులు చేయడానికి ముందుకు రావడం లేదన్నారు. తాను మంత్రిగా పనిచేసానని, సిస్టమ్ ఎలా పనిచేస్తుంది తెలుసునని, మంత్రులుగా సమస్యలు పరిష్కారం చేయాల్సిన బాధ్యత వారి మీద ఉంది. ప్రజలు ఇబ్బంది పడకుండా చూడాలని కోరినట్లు, దీనిపై మంత్రి సానుకూలంగా స్పందించారని తెలిపారు.



## డిజిపి కార్యాలయంలో ఘనంగా బాబూజగ్జీవన్‌రాం జయంతి వేడుకలు

**హైదరాబాద్, ఏప్రిల్ 5, ప్రభాతవార్త:** దివంగత ఉప ప్రధాని బాబు జగజీవన్ రాం జయంతి వేడుకలు శనివారం నాడు డిజిపి కార్యాలంయలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా జగజీవన్ రాం చిత్ర పటానికి శాంతి భద్రతల అదనను డిజి మహేష్ భగవత్ పూలమాల వేసి శ్రద్దాంజలి ఘటించారు. అనంతరం ఆయన మాట్లాడు తూ దేశ సుస్థిరత కోసం, బడుగుల బాగు కోసం బాబు జగజీవన్ రాం ఎంతో చేశారని అన్నారు. బాబు జగజీవన్ రాం గొప్ప స్వాతంత్ర యోధుడే కాకుండా అంతకు మించిన మానవతావాదిగా అందరి మన్నలను అందుకున్నారని మహేష్ భగవత్ తెలిపారు. ఉప ప్రధానిగా పనిచేయడంతో పాటు రక్షణ మంత్రిగా, దేశ నిర్మాణంలో ఎ నలేని సే వలు అందించిన ధీశాలిగా బాబు జగజీవన్ రాం చరిత్రలో నిలిచి పోతారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డిజిపి కార్యాలయ అధికారులు పలువురు పాల్గొన్నారు.

## బుల్డోజర్లతో తెలంగాణ హక్కులు అణిచివేసిన బిఆర్ఎస్ పాలకులు

### ప్రభుత్వ విప్ రామచంద్రనాయక్

**హైదరాబాద్, ఏప్రిల్ 5, ప్రభాతవార్త:** బుల్డోజర్లతో తెలంగాణ హక్కులు అణిచివేసిన బిఆర్ఎస్ పాలకులని రాహుల్‌గాంధీ పేరు ఎత్తడానికి సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్‌రావుకు అర్హతలేదని ప్రభుత్వ విప్ రామచంద్రనాయక్ అన్నారు. శనివారం సిఎల్‌పిలో ఆయన మాట్లాడుతూహరీష్ రావు నీ లేఖ పురాణం ఆపు అని సలహా ఇచ్చారు. పదేళ్ల పాటు ప్రతిపక్ష పార్టీలను, ప్రజా సంఘాలను, బుల్డోజ్ చేసింది మీరు కదా అని ఆయన నిలదీశారు. తెలంగాణ ప్రజల హక్కులపైకి బుల్డోజర్ల నడిపింది మీరేకదా అని అన్నారు. తెలంగాణ ఉద్యమకారుల త్యాగాలను, ఆకాంక్షలపైన బుల్డోజర్లు నడిపించింది మీరు, ఉద్యోగాలు ఇవ్వకుండా తెలంగాణ యువత ఆశలపైన బుల్డోజర్లు నడిపింది మీరు అని రామచంద్రనాయక్ అన్నారు. పదేళ్లలో వేల ఎకరాలు అమ్ముకుని, లక్షల ఎకరాల్లో అడవులను మాయం చేసింది మీరే అంటూ ఆపాదించారు. నూరు ఎలుకలు తిన్న పిల్లి తీర్థయాత్రలకు పోయినట్లు హరీష్ రావు తీరు ఉంది ఇప్పుడు రాజ్యాంగం నుంచి గురించి మాట్లాడే నైతికత హరీష్ రావుకు ఉందా..? అంటూ ప్రశ్నించారు. పదేళ్లలో ప్రతిపక్ష ఎమ్మెల్యేల ఇళ్లకు వెళ్లి ప్రలోభాల పెట్టి పార్టీఫిరాయింపులకు పాల్పడింది హరీష్ రావు కాదా? అని అడిగారు. మా రాహుల్ గాంధీకి నువ్వు రాజ్యాంగం నుంచి ప్రజాస్వామ్య హక్కుల గురించి చెపుతావా? పదేళ్ల ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసిన మీ మామకు లేఖలు రాయిఅని సూచించారు. ప్రతిపక్ష నాయకుడి గా ప్రజల సొమ్ము జీతం గా తీసుకుని ఫామ్ హౌస్ లో ఎంజాయ్ చేస్తున్న మీ మామను ప్రజల్లోకి రమ్మని బహిరంగలేఖలు రాయి అని అన్నారు. అవినీతి డబ్బు తో సోషల్ మీడియాలో చేస్తున్న నీచ ఫేక్ ప్రచారాలు ఆపమని కేటీఆర్ కు లేఖలు రాయాలని కోరారు. ప్రజా ప్రభుత్వం నడుపుతున్న రేవంత్ రెడ్డి పైన లేఖలు రాయడం హరీష్ రావు అవివేకానికి నిదర్శనం అని విమర్శించారు.

## డబ్బుల కోసం కన్నతల్లిని కడతేర్చిన కసాయి

**బీబీనగర్, ఏప్రిల్ 5, ప్రభాతవార్త:** డబ్బుల కోసం తాగిన మత్తులో కన్నతల్లిని కడతేర్చిన కొడుకు ఉదంతం బీబీనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కొత్త



తండాలో జరిగింది. సీఐ యం.ప్రభాకర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండలం కొత్త తండా గ్రామానికి చెందిన భానోతు మోజి(56) ను కన్న కొడుకు బానోతు శ్రీను శుక్రవారం రాత్రి తాగిన మత్తులో డబ్బుల కోసం గొడవపడి కొట్టి చంపినట్లు తెలిపారు. తేజావత్ హంకు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని నిందితుడు బానోతు శ్రీనును అరెస్టు చేసి భువనగిరి కోర్టులో ప్రవేశపెట్టి జైలుకు తరలించినట్లు సీఐ యం. ప్రభాకర్ రెడ్డి తెలిపారు.

## పాఠశాల స్థాయి నుంచే నాయకత్వ లక్షణాలు నేర్పించాలి

### ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు

**హైదరాబాద్, ఏప్రిల్ 5, ప్రభాతవార్త:** పాఠశాల స్థాయి నుంచే విద్యార్థులకు నాయకత్వ లక్షణాలను నేర్పించాలని, అప్పుడే సమాజాన్ని అర్థం చేసుకునే మంచి నాయకులు తయారవుతారని రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. శనివారం సన్ సిటీలోని గ్లెన్డేల్ అకాడమిలో నిర్వహించిన 'లీడర్ షిప్ డే 2025'కు ఆయన ముఖ్య అతిథిగా హాజ రయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యక్తిత్వ నిర్మాణంలో పాఠశాలలు కీలక పాత్ర పోషిస్తాయన్నారు. కేవలం మార్కులు మాత్రమే జీవితం కాదని, తమకు ఆసక్తి ఉన్న రంగంలో ప్రతిభ చూపేలా చిన్నారులను ప్రోత్సహించాలని తల్లిదండ్రులు, ఉపాధ్యా యులను కోరారు. ప్రతి చిన్నారిలో ఏదో ఒక టాలెంట్ ఉంటుందని ఇతరులతో పోల్చి వారిపై ఒత్తిడి తేవొద్దన్నారు. అబ్దుల్ కలాం మాటలను స్ఫూర్తిగా తీసుకొని విద్యార్థి దశలోనే గొప్ప లక్ష్యాన్ని ఎంచుకొని దాన్ని సాకారం చేసు కునేందుకు నిరంతరం కృషి చేయాలని విద్యార్థులకు సూచించారు. ప్రతి రోజు కొత్త అంశాలను నేర్చుకునేందుకు ప్రయత్నిం చాలన్నారు. టెక్నాలజీ రోజురోజుకీ కొత్త పుంతలు తరుణంలో వినూత్నంగా ఆలోచించాలన్నారు. అన్ని రంగాల్లో మెరుగ్గా రాణించేలా ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులను తీర్చిదిద్దు తామన్నారు. కార్య క్రమంలో జిఎస్‌జి డిప్యూటీ కంట్రీ డైరెక్టర్ అవ్నీష్ సింగ్, గ్లెన్డేల్ గ్రూప్స్ డైరెక్టర్ మీనూ సలూజా, లైఫ్ కోచ్ అండ్ మెంటార్ డా.కన్నన్ తదితరులు పాల్గొన్నారు.

## అణగారిన వర్గాల ఆశాజ్యోతి జగ్జీవన్‌రామ్

### పిసిసి చీఫ్ బొమ్మ మహేష్‌కుమార్‌గౌడ్



**హైదరాబాద్, ఏప్రిల్ 5,ప్రభాతవార్త:** అణగారిన వర్గాల ఆశాజ్యోతి జగ్జీవన్‌రామ్ ఎదుగుతూ భారత రాజకీయాల్లో తనదైన ప్రాముఖ్యతను సంతరించుకున్నారని టిపిసిసి చీఫ్ బొమ్మ మహేష్ కుమార్‌గౌడ్ అన్నారు. శనివారం గాంధీ భవన్ లో బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్ నివాళులు అర్పించారు. ఏఐసిసి సభ్యులు సంపత్ కుమార్ కూడా పాల్గొని నివాళ్ళు అర్పించారు. ఈ సందర్భంగా మహేష్ కుమార్ మాట్లాడుతూ దేశంలో ఎక్కడలేని విధంగా కులగణన చేసి సామాజిక సమానత్వంకు సామాజిక న్యాయంకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషిచేస్తున్నదని ఆయన అన్నారు. ప్రతిపక్షాల అవాస్తవాలను అసత్య ప్రచారాలను తిప్పి కొట్టాలని ఆయన కోరారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూము లపై వాస్తవాలు ప్రజలకు తెలియాలని ఆయన సూచించారు. హెచ్‌సియు లో ఏఐ టెక్నాలోజితో అసత్యాలను అనైతి కంగా సోషల్ మీడి యాలో ప్రచారం చేస్తున్నారని అన్నారు. రాజీవ్ యువ వికాసంపై యువతకు అవనగాహన కల్పించాలని మహేష్ తెలిపారు. జైబాపు, జైబీమ్ జైసంవిధాన్ కార్యక్రమంలో పాల్గొని జగ్జీవన్‌రామ్ ఆశయాలను ప్రజలకు వివరించాలని కోరారు. కష్టపడి పార్టీ సంస్థాగత అభివృద్ధికి దోహదం చేసినవారికి పదవులు వస్తాయని ఆయన సూచించారు. లోకల్‌బాడీ ఎన్నికల్లో యువత రాణించాలంటే ప్రజలతో సత్సాంబంధాలు ఉండాలని సూచించారు. క్షేత్రస్థాయిలో ప్రజలతో మమేకం కావాలి ఆయన కోరారు.

## హైదరాబాద్ నగరశివార్లలో యువకునిపై హత్యాయత్నం

### రాళ్లతో మోది దారుణంగా దాడి చేసిన నిందితులు

### స్థానిక నేత చొరవతో ఆసుపత్రికి చేరిన బాధితుడు

**హైదరాబాద్ (సరూర్‌నగర్), ఏప్రిల్ 5, ప్రభాతవార్త:** హైదరాబాద్ నగర శివార్లలో అర్ధరాత్రి సమయానికి ముందు ఓ యువకునిపై హత్యాయత్నం జరిగింది. గుర్తు తెలియని వ్యక్తులు రాళ్ళతో దారుణంగా మోది పరారుకాగా రక్తపు మడుగులో కొట్టుమిట్టాడుతున్న బాధితుడిని గమనించిన స్థానికులు 108 అంబులెన్ స్, పెట్రోలింగ్ పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఈ నేపథ్యంలో తీవ్రంగా గాయపడ్డ యువకుడిని ఉస్మానియా ఆసుపత్రిలో చేర్చగా ఐసియులో చికిత్స పొందుతున్న అతని పరిస్థితి కొంత విషమంగానే ఉంది. ఈ సంఘటన మీర్‌పేట్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని జిల్లెలగూడలో జరిగింది. వివరాల్లోకి వెళ్తే.. శుక్రవారం రాత్రి సుమారు 10.40 గంటల సమయంలో జిల్లెలగూడ ప్రధాన రోడ్డులోని సరూర్‌నగర్ మాజీ జడ్పీటిసి జిల్లెల నరేందర్‌రెడ్డి నివాసం ముందు ఉన్న రోడ్డుకు అవతలి వైపు గుర్తు తెలియని వ్యక్తుల చేతిలో రాళ్ళ దాడిలో తలకు తీవ్ర గాయమై రక్తమోడుతున్న ఓ యువకుడు కొట్టుమిట్టాడుతుండగా జరిగిన అలజడికి ఇంటి నుండి బయటకు వచ్చిన నరేందర్‌రెడ్డి 108కు, పెట్రోలింగ్‌కు సమాచారం ఇచ్చారు.

అంతకుముందు స్థానిక మీర్‌పేట్ పిఎస్‌కు ఓ మనిషిని కొద్ది సేపటి తర్వాత అక్కడికి చేరుకున్న సిబ్బంది బాధితుడిని ఉస్మానియా ఆసుపత్రిలో చేర్పించారు. ఆ తర్వాత బాధితుడు మీర్‌పేట్‌కు చెందిన పెండ్యాల విష్ణు(35) గా గురి ్తంచారు. ప్రస్తుతం అతను ఉసా ్మనియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.

**మాజీ జడ్పీటిసిపై పోలీసుల దురుసు ప్రవర్తన**

కాగా మానవతా దృక్పథంతో స ్పందించి బాధితుడి ప్రాణాలను కాపాడడానికి ప్రయత్నించిన స్థానిక జిల్లెలగూడ గ్రామస్తుడైన సరూర్‌నగర్ మాజీ జడ్పీటిసి జిల్లెల నరేందర్‌రెడ్డిపై మీర్‌పేట్ పోలీసులు ప్రవర్తించిన తీరు వివాదాస్పదమైంది. సంఘటన జరిగిన బాధితుడిని ఆసుపత్రికి తరలించిన తర్వాత వచ్చిన మీర్‌పేట్ పోలీసుల బృందం విచారణ జరుపుతున్న సమయంలో అనుచితంగా ప్రవర్తించడం విమర్శలకు దారి తీసింది. బాధితుడి సోదరుడు అక్కడే ఉండగా అప్రమత్తం చేస్తూ ఆసుపత్రికి వెళ్ళాలన్న నరేందర్‌రెడ్డిపై పోలీసులు ఆయనను అసభ్య పదజాలంతో దూషిస్తూ కాలర్ పట్టుకోవడం జరిగింది. దీంతో ఆయన సతీమణి జిల్లెలగూడ మాజీ సర్పంచ్ వనిత పోలీసులను నిలదీయంతో వారు వెనక్కి తగ్గారు.

**రాచకొండ కమీషనర్ సీరియస్.. విచారణకు ఆదేశం**

మీర్‌పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన ఉదంతపై పోలీసుల తీరుపై విమర్శలు రావడం, స్థానికంగా పేరున్న సౌమ్యుడైన మాజీ జడ్పీటిసి నరేందర్‌రెడ్డిపై పోలీసులు ప్రవర్తించిన అనుచిత వైఖరి విషయమై రాచకొండ పోలీస్ కమీషనర్ దృష్టికి రావడంతో ఆయన సీరియస్ అయ్యారు. ఈ నేపథ్యంలో పోలీసుల ప్రతిష్ట దిగజారే విధంగా జరిగిన ఘటపై విచారణకు ఆదేశించినట్లు సమాచారం. కాగా వనస్థలిపురం ఏసిపి కాశీరెడ్డి ఈ విషయమై విచారణ జరిపిస్తున్నారు. దీనిపై ఆయన స్పందిస్తూ అనుచితంగా ప్రవర్తించిన పోలీసులపై చర్యలు తీసుకుంటామని ఆయన వెల్లడించారు.

## రాహుల్‌గాంధీకి లేఖలు రాసే నైతికత హరీశ్‌రావుకు లేదు

### ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య

**హైదరాబాద్, ఏప్రిల్ 5, ప్రభాతవార్త:** తెలంగాణలో అభివృద్ధిపేరుతో విధ్వంసం సృష్టించి వెయ్యి ఎలుకలను తిన్న పిల్లి తీర్థ యాత్రలు చేసినట్లు గా హరీష్ రావు తీరు ఉందని, రాహుల్ గాంధీకి లేఖ రాసే నైతికత హరీశ్‌రావుకు లేదని ప్రభుత్వవిప్ బీర్ల ఐలయ్య అన్నారు. సిఎల్‌పిలో శనివారం విలేఖరులతో మాట్లాడుతూ హరీష్ రావు లేఖలు చూస్తుంటే నవ్వాలో, ఏడవాలో తెలియడం లేదని సందేహం వ్యక్తం చేశారు. పదేళ్ల రాష్ట్రాన్ని దోచుకుని హరీష్ రావు ఇప్పుడు సుద్దపూస మాటలు మాట్లాడుతున్నాడని ఎద్దేవా చేశారు. సిఎం రేవంత్ రెడ్డి ప్రజా పాలన చేస్తుంటే హరీష్ రావు రాహుల్ గాంధీకి లేఖలు రాస్తు నీతి మాలిన చర్యలకు పాల్పడుతున్నాడని విమర్శించారు.

రాహుల్‌గాంధీకి, కేసీఆర్ కుటుంబానికి నక్కకు, నాగలోకానికి ఉన్న తేడా ఉందని పోల్చినారు. ప్రజా పాలనను చూసి కడుపు మండి , ఓర్వ లేక హరీష్ రావు, కేటీఆర్ నీచ రాజకీయాలు చేస్తున్నారని ఆరోపించారు..అవినీతి డబ్బుతో సోషల్ మీడియా లో ప్రభుత్వం పైన తప్పుడు ప్రచారం చేయడమే వీరి పని అని అన్నారు. అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో చిత్తుగా ఓడించినా బుద్ధి మారలేదని అన్నారు. హరీష్ రావు ఖబడ్దార్ తప్పుడు ప్రచారం మానుకోకపోతేప్రజలు బుద్ధి చెప్తారు జాగ్రత్తఅని అన్నారు.

## సామాజిక న్యాయం, సాధికారత సమావేశంలో పాల్గొననున్న మంత్రి పొన్నం

### 7, 8 తేదీల్లో డెహ్రాడూన్‌లో చింతన్ శివిర్ సమావేశాలు

**హైదరాబాద్, ఏప్రిల్ 5, ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వం నిర్వహించనున్న సామాజిక న్యాయం సాధికారత సమావేశాల్లో రాష్ట్ర బిసి సంక్షేమం, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పాల్గొననున్నారు. ఈ నెల 7, 8 తేదీల్లో డెహ్రాడూన్‌లో జరిగే చింతన్ శివిర్ కార్యక్రమంలో మంత్రి పాల్గొననున్నట్లు మంత్రి కార్యాలయం పేర్కొంది. సమావేశాల్లో పాల్గొనడానికి నేడు(ఆదివారం) మధ్యాహ్నం ఉత్తరాఖండ్ వెళ్లనున్నట్టు మంత్రి కార్యాలయం తెలిపింది. సామాజిక న్యాయం సాధికారతపై కేంద్ర సామాజిక న్యాయ మంత్రి డాక్టర్ వీరేంద్ర కుమార్ అధ్యక్షతన ఈనెల 7, 8 తేదీల్లో డెహ్రాడూన్‌లో జరగనున్న చింతన్ శివిర్ కార్యక్రమంలో మంత్రి పాల్గొంటారు. చింతన్ శివిర్‌లో పాల్గొననున్న దేశ వ్యాప్తంగా వివిధ రాష్ట్రాలకు చేసిన వెనుకబడిన తరగతుల, షెడ్యూల్ కులాలు, షెడ్యూల్ తెగలకు చెందిన మంత్రులు రెండు రోజుల పాటు డెహ్రాడూన్‌లో జరగనున్న చింతన్ శివిర్‌లో తెలంగాణ ప్రజా పాలన ప్రభుత్వంలో వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అమలు చేస్తున్న పథకాలు, వారి సంక్షేమం, అభివృద్ధి, దేశానికి దిక్సూచిగా కులగణన, బిసిలకు రాజకీయ, విద్యా, ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్లు తదితర అంశాలపై మంత్రి పొన్నం ప్రభాకర్ సమావేశాల్లో మాట్లాడనున్నారు.

చింతన్ శివిర్ ద్వారా కేంద్ర ప్రభుత్వం సంక్షేమ శాఖల ద్వారా ఉన్న చట్టాలు, అమలు చేస్తున్న పథకాల్లో రాష్ట్రాలు, కేంద్రం కలిసి పని చేసే అంశంపై చర్చించనున్నారు. వెనుకబడిన తరగతులు, షెడ్యూల్ కులాలు, షెడ్యూల్ తెగలు, సీనియర్ సెటిజన్లు, ఆల్కాహాల్ వ్యసనం, మాదక ద్రవ్యాల దుర్వినియోగ బాధితులు, లింగ మార్పిడి వ్యక్తులు, యాచకులు, మాన్యువెల్ స్కావెంజర్స్, సంచార తెగలు, ఆర్థికంగా వెనుకబడిన వారు వైకల్యాలున్న వ్యక్తులు సమాజంలోని వివిధ విభాగాల ద్వారా సంక్షేమం కోసం వివిధ చట్టాలు పథకాల అమలుపై చింతన్ శివిర్ లో చర్చించి తగిన నిర్ణయాలు చేయనున్నారు.

## రాచకొండ పరిధిలో ఇద్దరు రౌడీలపై బహిష్కరణ వేటు

### కొత్వాల్ సుధీర్‌బాబు ఉత్తర్వులు జారీ



నగర బహిష్కరణకు గురైన ఇద్దరు రౌడీలు

**హైదరాబాద్, ఏప్రిల్ 5, ప్రభాతవార్త:** రాష్ట్రంలో చాలా ఏళ్ల తరువాత రౌడీలపై బహిష్కరణ వేటు పడింది. ఇంతకు ముందు హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలో ప లువురు రౌడీలతో పాటు ఒకరిద్దరు స్వాములపైనా వేటు పడడం తెలిసిందే. అయితే రాచకొండ పరిధిలో చాలా కాలం తరువాత ఇద్దరు రౌడీలను నగర బహిష్కరణ చేస్తూ పోలీసు కమిషనర్ గొట్టే సుధీర్ బాబు శనివారం ఆదేశాలు జారీ చేశారు. ఇందులో యాదాద్రి జిల్లా భువనగిరికి చెందిన రాజేష్ అలియాస్ మెంటల్ రాజేష్ (33) , రంగారెడ్డి జిల్లా మీర్‌పేట్‌కు చెందిన సురేందర్ అలియాస్ సూరి ఊరఫ్ మోహిన్ (21) వున్నారు. రాజేష్‌పై 19 కేసులుండగా ఇందులో నాలుగు హత్య కేసులున్నా యి. సూరిపై ఒక హత్య కేసుతో పాటు పలు ఇతర కేసులున్నాయి. వీరిద్దరు ఆయా ప్రాంతాలలో శాంతి భద్రతలకు విఘాతం కలిగి స్తున్నట్లు ఫిర్యాదులు అందడం తో దీనిపై సంబంధిత పోలీసు స్టేషన్ల నుంచి సమాచారం తెప్పించుకున్న తరువాత ఇద్దరిపై సెక్షన్ 261 సిటీ యాక్ట్ ప్రకారం నగర బహిష్కరణ వేటు వేస్తూ కమిషన ర్ సుధీర్ బాబు ఆదేశాలు జారీ చేశారు. నగర బహిష్కరణ వేటు పడడంతో ఇద్దరు రౌడీలు ఏడాది పాటు తాముండే ప్రాంతాలను వదిలి వెళ్లాల్సి వుంటుంది. ఎక్కడ వున్నామనేది స్థానిక పోలీసులతో పాటు అక్కడి పోలీసులకు సమాచారం ఇవ్వాల్సి వుంటుంది. ఏడాది వరకు తిరిగి సొంత ప్రాంతానికి రాకూడదు. ఒకవేళ వస్తే నేరు గా జైలుకు తరలిస్తారు. యేడాది తరువాత పోలీసులకు సమాచారం ఇచ్చిన తరువాతే రావాల్సి ఉంటుంది.

## ఢిల్లీ గర్జనతో కేంద్రంలో మొదలైన వణుకు




### ఈ నెలాఖరు హైదరాబాద్‌లో జాతీయ బిసి ప్లీనరీ

### బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల

**హైదరాబాద్, ఏప్రిల్ 5, ప్రభాతవార్త:** రాష్ట్ర అసెంబ్లీలో చేసిన బీసీ బిల్లును కేంద్రం ఆమోదించాలని దేశవ్యాప్తంగా జరిగే జాతి జనగణలో బీసీ కులగణన చేపట్టాలని ప్రధాన డిమాండ్లతో బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఏప్రిల్ రెండవ తేదీన ఢిల్లీలోని జంతర్ మంతర్ లో జరిగిన బీసీల పోరుగర్జన మహా ధర్నా ఊహించిన దాని కంటే ఎక్కువగా విజయ వంతమైందని బీసీ పోరుగర్జన ద్వారా కేంద్రం ప్రభుత్వానికి బీసీల తడాఖా చూపించామని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ అన్నారు. ఈమేరకు శనివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ ఢిల్లీలో నిర్వహించిన బీసీల ఆందోళనతో దేశం మొత్తం బీసీల గొంతును వినిపించగలిగామని, అలాగే అన్ని రాజకీయ పార్టీలను ఏకతాటి పైకి తీసుకు రాగలిగామని ఆయన తెలిపారు. పోరుగర్జన చూసి కేంద్ర ప్రభుత్వం బిసిలకు న్యాయం చేస్తారని భావిస్తే బీసీ డిమాండ్లు పరిష్కరించకపోగా ఎదురు దాడికి దిగడం చాలా బాధాకరమన్నారు.

ఇక బీసీ ఉద్యమాన్ని దేశవ్యాప్తంగా ఉధృతం చేయడానికి ఏప్రిల్ చివరి వారంలో హైదరాబాదులో 29 రాష్ట్రాల ఓబిసి ప్రతినిధులతో బీసీల రాజకీయ ప్లీనరీ నిర్వహిస్తామని మే నెల రెండవ వారంలో హైదరాబాదులో పెరేడ్ గ్రౌండ్లో పది లక్షల మందితో బీసీల యుద్ధభేరి బహిరంగ సభను నిర్వహించి ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు.

ఢిల్లీలో జరిగిన బీసీల ఒరుగజన మహా ధర్నాకు 16 రాజకీయ పార్టీలు 18 రాష్ట్రాల పార్లమెంట్ సభ్యులు 29 రాష్ట్రాల నుండి 32 మంది ఎంపీలు పాల్గొన్నారని బీసీ ఉద్యమ చరిత్రలోనే బీసీల మహా ధర్నాకు సీఎం రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి హోదాలో రావడం చారిత్రాత్మకమని గతంలో ఈ విధంగా ఏ ముఖ్యమంత్రి హాజరు కాలేదని ఆయన తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బిసి గర్జన మహా ధర్నాకు రావడంతో దేశవ్యాప్తంగా బీసీల చర్చ తీవ్ర స్థాయికి వెళ్లిందని ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో బిసి సంఘం నేతలు కనకాల శ్యాం, కుల్కచర్ల శ్రీనివాస్ ముదిరాజ్, తాటికొండ విక్రమ్ గౌడ్, మహిళా విభాగం ప్రధానకార్యదర్శి స్వర్ణ, సుధారాణి తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్ సమీప ప్రాంతాల్లో గ్రామీణ ఉపాధి హామీ పనులు బంద్

### ఫ్యూచర్ సిటీ ఎఫెక్ట్

**హైదరాబాద్, ఏప్రిల్ 5, ప్రభాతవార్త:** హైదరాబాద్ సమీపంలోని గ్రామీణ ప్రాంతాల్లో పేదలకు ఉపాధి హామీ పథకం ఆగిపోయే ప్రమాదం నెలకొంది. ఆ గ్రామాలను మున్సిపాలిటీల్లో, ఫ్యూచర్ సిటీ అథారిటీలో కలపడంతో ఈ పరిస్థితి ఏర్పడింది. కేంద్ర ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఈ పథకం గ్రామ పంచాయతీల్లోనే అమలు చేయాలి. ప్రభుత్వం యాచారం, కందుకూరు, కడ్తాల్, ఆమన్‌గల్, మహేశ్వరం మండలాల్లోని 76 గ్రామాలను ఫ్యూచర్ సిటీ అథారిటీగా చేసింది. అదే విధంగా మేడ్చల్ జిల్లాలోని 61 గ్రామ పంచాయతీలను మున్సిపాలిటీల్లో కలిపింది. ఆయా గ్రామాల్లో ఏప్రిల్ నెల నుంచి ఉపాధి హామీ పథకం నిలిపేయాలని పంచాయతీ రాజ్ శాఖ అధికారులు నిర్ణయించారు. దీంతో ఆయా గ్రామాల్లో ఏప్రిల్ నుండి ఉపాధి హామీ పథకం ఆగిపోయింది. ఈ పథకం ఆగిపోతే పేదలకు ఇబ్బందులు వస్తాయని రెవెన్యూ, పంచాయతీ రాజ్ శాఖల అధికారులు ప్రభుత్వానికి తెలిపారు. దీనికి ప్రత్యామ్నాయం చూడాలని కోరారు. ఉపాధి హామీ పథకం కింద పేదలకు 100 రోజుల పని దొరుకుతుంది.

ఇటీవల కేంద్ర ప్రభుత్వం తెలంగాణ, ఏపీలో ఉపాధి కూలీని రూ.300 నుంచి రూ.307లకు పెంచారు. దీంతో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కొత్త కూలి రేట్లు ఏప్రిల్ 1 నుంచి అమల్లోకి వచ్చాయి. రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల్లో చాలామంది ప్రజలు వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్నారు. వర్షాధార పంటలు మాత్రమే పండుతాయి.

మిగిలిన రోజుల్లో పని ఉండదు. అందుకే ప్రభుత్వం ఈ పథకం ద్వారా ఒక్కో కుటుంబానికి ఒక జాబ్ కార్డు ఇస్తారు. వ్యవసాయ పనులు లేనప్పుడు ఈ పథకం ఉపాధి కల్పిచడంతో పేదలకు ఆర్థికంగా సహాయపడుతుంది. రంగారెడ్డి జిల్లాలోని కందుకూరు, యాచారం మండలాలు, మేడ్చల్ జిల్లాలోని శామీర్‌పేట్, మూడుచింతలపల్లి మండలాల్లో ఈ పథకం ద్వారా చాలామంది లబ్ధి పొందుతున్నారు. ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ అథారిటీలో కలిసిన 76 గ్రామాలను కొన్ని సంవత్సరాల పాటు గ్రామాలుగానే పరిగణిస్తే ఉపాధి హామీ పథకం కొనసాగే అవకాశం ఉందని అధికారులు భావిస్తున్నారు. రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాలు పూర్తిగా హెచ్ఎండిఏ పరిధిలో ఉన్నప్పటికీ నిర్మాణ అనుమతులు ఇచ్చేటప్పుడు మాత్రమే హెచ్ఎండిఏ అధికారులు తమ అధికారాలను ఉపయోగిస్తున్నారు. మిగిలిన సమయాల్లో ఆయా గ్రామాల పరిపాలనను పంచాయతీ రాజ్, రెవెన్యూ శాఖలు చూసుకుంటున్నాయని అధికారులు చెబుతున్నారు.

ఇదే విధానాన్ని కొనసాగిస్తే కందుకూరు మండలంలో 34 గ్రామాలు, యాచారంలో 24 గ్రామాల్లో ఉపాధి హామీ పథకం కొనసాగించవచ్చు అని వారు అంటున్నారు. ఏదేమైనా మాకు ఉపాధి హామీ పథకం కింద పనులు కల్పించాలని ఆయా గ్రామ ప్రజలు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

ఆట

## ఫైనల్స్‌లో హితేశ్

### వరల్డ్ బాక్సింగ్ కప్ సెమీస్‌లో ఓడిన జదుమణి, విశాల్, సచిన్



**ఢిల్లీ:** ప్రతిష్ఠాత్మక వరల్డ్ బాక్సింగ్ కప్‌లో భారత యువ బాక్సర్, జాతీయ ఛాంపియన్ హితేశ్ ఫైనల్లోకి దూసుకెళ్లాడు. బ్రెజిల్ వేదికగా జరుగుతున్న ఈ వరల్డ్ బాక్సింగ్ కప్ టోర్నమెంట్ పురుషుల 70కిలోల విభాగంలో సెమీస్ బౌట్‌లో హితేశ్ 50 తేడాతో మకాన్ ట్రారోరె (ఫ్రాన్స్)పై అద్భుత విజయం సాధించాడు. ఆది నుంచే ప్రత్యర్థిపై పూర్తి ఆధిపత్యం ప్రదర్శించిన హితేశ్ పదునైన పంచ్‌లతో చెలరేగాడు. తద్వారా టైటిల్ పోరుకు అర్హత సాధించిన తొలి భారత బాక్సర్‌గా హితేశ్ నిలిచాడు. తుది పోరులో ఇంగ్లండ్ బాక్సర్ ఒడెల్ కమారతో హితేశ్ తలపడనున్నాడు. మరోవైపు పోటీలో ఉన్న ఇతర భారతీయులలో 50కిలోల విభాగం సెమీస్‌లో జదుమణి సింగ్ అసిల్బెక్ జలీలోవ్ (ఉజ్బెకిస్థాన్) చేతిలో ఓడగా, విశాల్ (90కి), సచిన్ (60కి) పరాజయం పాలయ్యారు. జదుమణి సింగ్ మండెంగ్ బామ్ మాజీ ఆసియా అండర్ 22 ఛాంపియన్ ఉజ్బెకిస్తాన్‌కు చెందిన అసిల్‌బెక్ జలిలోవ్‌తో పోరాడాడు కానీ 50 కిలోల సెమీఫైనల్లో 2-3 తేడాతో ఓడిపోయాడు. అలాగే 90 కిలోల సెమీఫైనల్లో ఉజ్బెకిస్తాన్‌కు చెందిన తురాబెక్ ఖబిబుల్లేవ్ చేతిలో విశాల్ 0-5 తేడాతో ఓడిపోగా, 60 కిలోల బౌట్‌లో సచిన్ పోలాండ్‌కు చెందిన పావెల్ బ్రాచ్ చేతిలో ఓడిపోయాడు.

## రిషబ్‌కు 12 లక్షల జరిమానా

### మ్యాచ్ ఫీజులో దిగ్వేశ్‌కు మళ్లీ కోత



**న్యూఢిల్లీ:** లక్నో సూపర్ గెయింట్స్ కెప్టెన్ రిషబ్ పంత్‌కు జరిమానా పడింది. ముంబై ఇండియన్స్‌తో జరిగిన మ్యాచ్‌లో స్లో ఓవర్ రేట్ కారణంగా అతనికి 12 లక్షల ఫైన్ వేశారు. ముంబైతో జరిగిన మ్యాచ్‌లో లక్నో జట్టు 12 రన్స్ తేడాతో నెగ్గింది. బౌలింగ్ జట్టు 90 నిమిషాల్లో నిర్ణీత 20 ఓవర్లు పూర్తి చేయాల్సి ఉంటుంది. అయితే 19 ఓవర్లు ముగిసే వరకు ఆ సమయం ముగిసిపోయింది. దీంతో లక్నో జట్టు చివరి ఓవర్‌లో 30 గజాల సర్కిల్ బయట ఒక ఫీల్డర్‌ను కోల్పోవాల్సి వచ్చింది. ఈ నేపథ్యంలో లక్నో జట్టు ఐపీఎల్ ప్రవర్తనా నియమావళి ఆర్టికల్ 2.22 ఉల్లంఘించినట్లు బీసీసీఐ ఓ ప్రకటనలో తెలిపింది. దీని ప్రకారం కెప్టెన్ రిషబ్ పంత్‌కు 12 లక్షల జరిమానా విధించినట్లు వెల్లడించింది. మరో వైపు లక్నో సూపర్ జెయింట్స్‌లోని బౌలర్ దిగ్వేశ్ రాతీకి రెండో సారి ఫైన్ పడింది. మ్యాచ్ ఫీజులో అతను 50 శాతం ఫైన్ కట్టాల్సి వచ్చింది. ఐపీఎల్‌లోని లెవల్1 ప్రవర్తనా నియమావళి కోడ్‌ను ఉల్లంఘించిన కేసులో అతనికి ఫైన్ వేశారు. నమన్ ధీర్‌ను ఔట్ చేసిన తర్వాత నోట్ బుక్ టిక్ సెలబ్రేషన్ చేయడంతో రాతీకి జరిమానా విధించారు. ఓ డీమెరిట్ పాయింట్ ఇచ్చారు. దీంతో అతని డీమెరిట్ పాయింట్ల సంఖ్య రెండుకు చేరుకున్నది. అంతకు ముందు పంజాబ్‌తో మ్యాచ్‌లోనూ అతనికి ఫైన్ పడింది.



## పాక్ ఘోర ఓటమి

### 3-0తో క్లీన్‌స్వీప్ చేసిన న్యూజిలాండ్

**న్యూఢిల్లీ:** న్యూజిలాండ్‌తో జరిగిన వన్డే సిరీస్‌లో పాకిస్థాన్ ఘోర ఓటమిని చవిచూసింది. ఇందులో ఒక్క మ్యాచ్ కూడా గెలవకుండా అవమాన భారంతో సిరీస్‌ను కోల్పోయింది. పాకిస్థాన్‌తో స్వదేశంలోని మౌంగనూయ్‌లో శనివారం జరిగిన మూడో వన్డేలో న్యూజిలాండ్‌లో ఘన విజయం సాధించింది. తద్వారా మూడు మ్యాచ్‌ల సిరీస్‌ను 3-0తో క్లీన్ స్వీప్ చేసింది. ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన పాకిస్థాన్ తొలుత బౌలింగ్ చేసింది. ఈ క్రమంలో బ్యాటింగ్‌కు దిగిన న్యూజిలాండ్ జట్టుకు ఆదిలోనే షాక్ తగిలింది. నసీం షా బౌలింగ్‌లో ఓపెనర్ నిక్ కెల్లీ 3 పరుగుల వ్యక్తిగత స్కోరు వద్ద ఔటయ్యాడు. అయితే మరో ఓపెనర్ రైస్ మరియూ, హెన్రీ నికోల్స్ కలిసి ఇన్నింగ్స్ చక్కదిద్దారు. రైస్ 61 బంతుల్లో 6 ఫోర్లు, 2 సిక్సర్లతో 58 పరుగులు చేసి అర్ధ సెంచరీ సాధించగా, నికోల్స 40 బంతుల్లో ఒక ఫోర్ సాయంతో 31 రన్స్ రాబట్టాడు. ఇక 4వ స్థానంలో బ్యాటింగ్ చేసిన డారిల్ మిచెల్ 53 బంతుల్లో 43 రన్స్‌తోను, టీమ్ సీఫర్ట్ 26 పరుగులతో రాణించారు. మిగిలిన వాళ్లలో కెప్టెన్ మైకేల్ బ్రేస్ వెల్ 40బంతుల్లో 59పరుగులతో అర్ధసెంచరీ చేసి ఆకట్టుకున్నాడు. కాగా అవుట్ ఫీల్డ్ తడిగాఉన్న కారణంగా ఈ మ్యాచ్‌ను 42 ఓవర్లకు కుదించగా, నిర్ణీత ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి న్యూజిలాండ్ 264 పరుగులు సాధించింది. పాక్ బౌలర్లలో ఆకిఫ్ జావేద్ అత్యధికంగా 4 వికెట్లు తీయగా, నసీం షా 2, షాహి మ్ అష్రఫ్,సుఫియాన్ ముకీమ్ ఒక్కో వికెట్ తీశారు. ఈ క్రమంలో లక్ష్య ఛేద నకు దిగిన పాకిస్థాన్ మరోసారి నిరాశపరిచింది. 40 ఓవర్లలో 221పరుగులు చేసిఆలౌట్ అయింది. ఓపెనర్లలో అబ్దుల్లా షఫీక్ 56 బంతుల్లో 33 రన్స్‌తో పర్వాలేదనిపించగా, ఇమామ్ ఉల్ హక్ (1) పూర్తిగా విఫలమయ్యాడు. అయితే బాబర్ అజం మాత్రం ఈసారి అర్ధ శతకంతో రాణించాడు. కివీస్ బౌలర్లలో బెన్‌సీర్స్ 9 ఓవర్ల బౌలింగ్‌లో 34 పరుగులే ఇచ్చి 5 వికెట్లు కూల్చాడు. జేకబ్ డఫీ 2, మైకేల్ బ్రేస్‌వెల్, ముహమ్మద్ అబ్బాస్, డారిల్ మిచెల్ ఒక్కో వికెట్ తమ ఖాతాలోవేసుకున్నారు. కాగా మూడో వన్డేలో ఓటమితో పాక్,న్యూజిలాండ్ పర్యటన పరాజయంతో ముగిసింది. అంతకు ముందు 5 మ్యాచ్‌ల టీ 20 సిరీస్‌లోనూ పాకిస్థాన్ న్యూజిలాండ్ చేతిలో 4-1తో ఓటమి పాలైంది.

## క్యూరేటర్లపై ఆరోపణలు

### ఓటములపై ఫ్రాంచైజీల కొత్త పల్లవి.. తాజాగా ఈ జాబితాలో లక్నో







**ఢిల్లీ:** ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)లో ఆడలేక మద్దెల ఓడె అన్న చందంగా పలు ఫ్రాంచైజీల పరిస్థితి ఉంది. జట్లులోని లోపాలు కవర్ చేసుకోలేక, ఓటములపై పిచ్ క్యూరెటర్లపై చెన్నై, కేకేఆర్, లక్నో తదితర ఫ్రాంచైజీలు ఆరోపణలు చేస్తున్నాయి. ఇప్పటికే పలు జుట్లు పిచ్‌లపై బురదజల్లగా, మరో జట్టు అసంతృప్తి వ్యక్తం చేసింది. తాజాగా తమ హోం గ్రౌండ్‌లో జరిగిన మ్యాచ్‌లో పిచ్ వల్లే తాము ఓడిపోయామని లక్నో సూపర్ జెయింట్స్ పేర్కొంది. ఇటీవల జరిగిని మ్యాచ్‌లో 8 వికెట్ల తేడాతో పంజాబ్ కింగ్స్ చేతిలో లక్నో ఓడిపోయింది. అయితే ఈ మ్యాచ్‌లో తాము పిచ్ స్పిన్నర్లకు సహకరిస్తుందని, అందుకు తగిన విధంగా సిద్ధమయ్యామని, అయితే ఆశ్చర్యకరంగా పేసర్లకు సహకరించిందని లక్నో కోచ్ జహీర్ ఖాన్ వాపోయాడు. లక్నో తమకు హోం గ్రౌండ్ అని, అందుకు తగిన విధంగా పిచ్ ఉండాలని కోరుకోవడం తప్పేమీ కాదు కదా అని ప్రశ్నించాడు. అయితే క్యూరెటర్లు మాత్రం స్పిన్‌కు బదులుగా పేసర్లకు సహకరించేలా పిచ్ రూపొందించారని, ఇది కరెక్ట్ కాదని వ్యాఖ్యానించాడు. దీనిపై క్యూరెటర్లతో మాట్లాడుతామని, భవిష్యత్తులో దీనిపై మరింత ఫోకస్ పెడతామని పేర్కొన్నాడు. ఇక పిచ్ గురించి లక్నో కెప్టెన్ రిషభ్ పంత్ కూడా అసంతృప్తి వ్యక్తం చేశాడు. తాము స్పిన్ కు అనుకూలిస్తుందని, అందుకు తగిన విధంగా పేసర్ ప్రిన్స్‌కు బదులు సిద్ధార్థ్‌ను తీసుకున్నామని, అయితే పేసర్లకు సహకరించేలా పిచ్ ఉండటంతో తాము నష్టపోయామని పేర్కొన్నాడు. నిజానికి ఇక్కడ తాము ఏడు మ్యాచ్‌లు ఆడతామని, తమకు తగిన విధంగా పిచ్ ఉండాలని కోరుకుంటున్నామని తెలిపాడు. రాబోయే రోజుల్లో పిచ్ క్యూరెటర్ల నుంచి మద్దతు లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశాడు. ఇక ఈ మ్యాచ్ లో పంజాబ్ పేసర్లు కలిసి 5 వికెట్లు తీశారు. ఇక ఈ సీజన్ లో ఇప్పటికే కొన్ని జట్లు పిచ్ రూపకల్పనపై ఆరోపణలు చేశాయి. తమకు తగిన విధంగా పిచ్ రూపొందించడం లేదని ఫిర్యాదు చేస్తున్నాయి. ఫస్ట్ డిఫెండింగ్ చాంపియన్ కోల్ కతా నైట్ రైడర్స్ ఈ అంవాన్నితెరపైకి తీసుకురాగా, ఆ తర్వాత చెన్నై సూపర్ కింగ్స్ కూడా ఇదే పల్లవి అందుకుంది. తమ హోం గ్రౌండ్ లోని క్యూరెటర్లకు ఆయ జట్లకు తగిన విధమైన పిచ్ లు రూపొందించడం లేదని పేర్కొంటున్నాయి. అయితే దీనిపై సోషల్ మీడియాలో నెటిజన్లు భిన్నంగా స్పందిస్తున్నారు. ఆయా జట్లలో లోపాలు సరిదిద్దుకోకుండా పిచ్ లపై ఓటమి నెపం నెట్టివేయడం కరెక్ట్ కాదని వ్యాఖ్యానిస్తున్నారు. ఏదేమైనా ఇలా సొంత గ్రౌండ్ లోని క్యూరెటర్లపై ఆరోపణలు చేయడం మాత్రం కాస్త సంచలనంగా మారింది. రాను రాను రోజుల్లో ఈ ఆరోపణలు ఏ మలుపు తీసుకోనున్నాయని చర్చ జరుగుతోంది.



## ఢిల్లీ మూడో గెలుపు

### 25 పరుగుల తేడాతో చైన్నై ఓటమి

**న్యూఢిల్లీ:** ఐపీఎల్ 18వ సీజన్‌లో అజేయంగా దూసుకెళ్తున్న ఢిల్లీ క్యాపిటల్స్ మూడో మ్యాచ్ లోనూ చెన్నై సూపర్ కింగ్స్‌పై హ్యాట్రిక్ విజయాన్ని సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన ఢిల్లీ 6 వికెట్లు నష్టానికి 20 ఓవర్లలో 183 పరుగులు చేయగా, లక్ష్య ఛేదనలో చెన్నై 20 ఓవర్లలో 5వికెట్లు నష్టానికి 158 పరుగులు చేయగలిగింది. దీంతో 25 పరుగుల తేడాతో క్యాపిటల్ మరో విజయాన్ని చవిచూసింది. చెపాక్ స్టేడియంలో శనివారం టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకన్న ఢిల్లీకి సీఎస్కే పేసర్ ఖలీల్ అహ్మద్ ఆదిలోనే షాకిచ్చాడు. డేంజరస్ ఓపెనర్ ఫ్రేజర్ మెక్‌గుర్క్(0)ను డకౌట్‌గా వెనక్కి పంపాడు. సున్నాకే వికెట్ పడిన వేళ కేఎల్ రాహుల్(), అభిషేక్ పొరెల్(33)లు దూకుడుగా ఆడి సీఎస్కేపై ఒత్తిడి పెంచారు. విధ్వంసక ఇన్నింగ్స్ ఆడుతున్న పొరెల్, రవీంద్ర జడేజా బౌలింగ్‌లో పెద్ద షాట్ ఆడబోయి పథిరనకు చిక్కాడు. పొరెల్ వెనుదిరగడంతో 54 పరుగుల వద్ద ఢిల్లీ రెండో వికెట్ కోల్పోయింది. 90 వద్ద ఢిల్లీ మూడో వికెట్ పడింది. అక్షర్ పటేల్ వెనుదిరిగాక కేఎల్ రాహుల్ గేర్ మార్చాడు. 33 బంతుల్లోనే అర్ధ శతకం పూర్తి చేసుకున్న రాహుల్ ఆ తర్వాత మరింత దూకుడుగా ఆడాడు. సమీర్ రిజ్వీతో కలిసి నాలుగో వికెట్‌కు 56 పరుగుల కీలక భాగస్వామ్యం నెలకొల్పాడు. ఢిల్లీ స్కోర్ బోర్డును ఉరికిస్తున్న ఈ జోడీని ఖలీల్ విడదీశాడు. ఆ తర్వాత ఎంట్రీ ఇచ్చిన ట్రిస్టన్ స్టబ్స్(21) రెండు ఫోర్లు, ఒక సిక్సర్‌తో జట్టు స్కోర్ 180 దాటించాడు. పథిరన వేసిన 20వ ఓవర్లో రాహుల్, ఫినిషర్ అశుతోష్ శర్మ(1)లు ఔట్ కావడంతో ఢిల్లీ 183 పరుగులకే పరిమితమైంది. ఢిల్లీ క్యాపిటల్స్ బౌలర్ల విజృంభణతో పవర్ ప్లేలో మూడు కీలక వికెట్లు కోల్పోయింది. ఢిల్లీ క్యాపిటల్స్ నిర్దేశించిన 184 పరుగుల ఛేదనలో టాపార్డర్ వైఫల్యంతో ఓటమి అంచుల్లోకి వెళ్లింది. తొలి ఓవర్లోనే రిటర్న్ క్యాచ్‌తో రచిన్ రవీంద్ర(3)ను వెనక్కి పంపాడు. ఆ షాక్ నుంచి తేరుకునేలోపే డెవాన్ కాన్వే(13)ను విప్రజ్ నిగమ్ బోల్తా కొట్టించాడు. ఆ కాసేపటికే మిచెల్ స్టార్క్ బౌలింగ్‌లో కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్(5) పెద్ద షాట్ ఆడగా బౌండరీ లైన్ వద్ద క్యాచ్ అందుకున్నాడు. దాంతో, 41 పరుగులకే మూడు వికెట్లు కోల్పోయింది. ఆపద్బాంధవుడు శివం దూబే(18), రవీంద్ర జడేజా(2)లు ఘోరంగా విఫలమయ్యారు. దూబే ఔట్ అయ్యాక విజయ్ శంకర్(68 నాటౌట్) అండగా ఎంఎస్ ధోనీ(30 నాటౌట్) చివరివరకూ పోరాడాడు. ఆరో వికెట్‌కు 84 పరుగులు జోడించినా ఓటమి తప్పించలేకపోయారు.

## వాణిజ్యం

## బిల్‌గేట్స్ సమక్షంలోనే మైక్రోసాఫ్ట్ ఉద్యోగుల నిరసన

**వాషింగ్టన్, ఏప్రిల్ 5:** మైక్రోసాఫ్ట్ సహ వ్యవస్థాపకుడు బిల్‌గేట్స్ సమక్షంలోనే ఉద్యోగులు నిరసన తెలిపారు. గాజా ఘర్షణ నేపథ్యంలో ఇజ్రాయెల్ మిలిటరీకి ఏఐ టెక్నాలజీని అందిస్తుండటాన్ని వారు వ్యతిరేకించారు. మైక్రోసాఫ్ట్ 50 వసంతాల సందర్భంగా ఆ సంస్థ ఏఐ సిఇఒ ముస్తఫా సులేమాన్ ప్రజెంటేషన్ ఇస్తుండగా ఈ పరిణామం చోటుచేసుకుంది. 50వ వార్షికోత్సవంలో భాగంగా మైక్రోసాఫ్ట్ ఏఐ అసిస్టెంట్ కోపైలట్ ప్రొడక్ట్ అప్‌డేట్స్ గురించి సులేమాన్ ప్రజెంటేషన్ ఇస్తున్నారు. అప్పుడు ఆడియన్స్‌లో బిల్‌గేట్స్‌తో పాటు మాజీ సిఇఒ స్టీవ్ బామర్ కూడా ఉన్నారు. సరిగ్గా ఆ సమయంలోనే ఓ ఉద్యోగిని లేచి.."ముస్తఫా ఇది సిగ్గుచేటు చర్య. ఏఐను మంచి కోసం ఉపయోగిస్తామని, ఆ దిశగా శ్రద్ధ వహిస్తామని చెప్తున్నారు. కానీ ఏఐ సాంకేతికతను ఇజ్రా యెల్ సైన్యానికి విక్ర యిస్తున్నారు. ఇప్పటి వరకు గాజాలో 50 వేల మంది మరణించారు. మారణహోమానికి మైక్రోసాఫ్ట్ సహకరిస్తోంది. ఇది ఆపేయండి" అని గట్టిగా కేకలు వేశారు. నిరసన తెలుపుతూ ఆమె వేదిక వద్దకు వస్తుండగా సులేమాన్ తన ప్రసంగాన్ని ఆపివేశారు. "నేను మీ మాటలు వింటున్నా. థాంక్యూ" అంటూ ఆ సిఇఒ బదులిచ్చారు. ఆమెను బయటకు పంపివేస్తుండగా.. పాలస్తీనా వాసులకు



మద్దతుగా ఉపయోగించే స్కార్ఫ్‌ను ఆమె వేదిక పైకి విసిరేశారు. ఇప్పుడు దీనికి సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. తర్వాత గేట్స్, బామర్, సత్యనాదెళ్ల వేదికపై ఉండగా మరో సారి నిరసన వ్యక్తమైంది. కాగా, హమాస్ చేసిన దాడికి ప్రతిగా 2023 అక్టోబర్ నుంచి గాజాలో ఇజ్రాయెల్ దాడులు చేస్తోంది. ఈ ఘర్షణతో గాజా ప్రజలు అత్యంత దుర్భర పరిస్థితులు ఎదుర్కొంటున్నా రు. దాదాపు 50వేల మంది ప్రజలు ప్రాణాలు కోల్పోయారు. ఈ మారణ హోమాన్ని ఆపేయాలని ప్రపంచవ్యాప్తంగా పలు దేశాలు పిలుపు నిస్తున్నాయి. ఇక ఘర్షణల్లో భాగంగా గాజా, లెబనాన్‌పై దాడి సమయంలో మైక్రోసాఫ్ట్, ఓపెన్‌ఎఐకి చెందిన ఏఐ సాంకేతికతను ఇజ్రాయెల్ సైన్యం ఉపయోగించిందని కథనాలు వెలువడ్డాయి. ఈ నేపథ్యంలో నిరసన లు చోటు చేసుకున్నా యి.

## ఇ-కామ్ ఎక్స్‌ప్రెస్‌ను కొనుగోలు చేస్తున్న డెలివరీ

**ముంబై, ఏప్రిల్ 5:** ప్రముఖ లాజిస్టిక్స్ కంపెనీ డెలివరీ తన ప్రత్యర్థి కంపెనీ ఇ-కామ్ ఎక్స్‌ప్రెస్ లిమిటెడ్‌ను కొనుగోలు చేయనుంది. రూ.1407 కోట్లకు ఆల్ క్యాష్ డీల్ రూపంలో కొనుగోలు చేయనున్నట్లు ప్రకటించింది. ఈ కొనుగోలు పూర్తయ్యాక ఇ-కామ్ ఎక్స్‌ప్రెస్, డెలివరీకి అనుబంధ సంస్థగా కొనసాగనుంది. నియంత్రణ సంస్థల ఆమోదానికి లోబడి ఈ కొనుగోలు ప్రక్రియ పూర్తవుతుందని డెలివరీ శనివారం తన రెగ్యులేటరీ ఫైలింగ్ లో తెలిపింది. ఇ-కామ్ ఎక్స్‌ప్రెస్, ఆ కంపెనీ షేరు హోల్డర్లతో షేర్ పర్చేజ్ అగ్రిమెంట్ కుదుర్చుకోవడానికి బోర్డు ఆమోదం తెలిపినట్లు పేర్కొంది. ఇ-కామ్ ఎక్స్‌ప్రెస్ కొనుగోలుకు కాంపిటీషన్ కమిషన్ ఆఫ్ ఇండియా ఆమోదం తెలపాల్సి ఉంటుంది. రానున్న ఆరునెలలో లావాదేవీ పూర్తయ్యే అవకాశం ఉన్నట్లు డెలివరీ అంచనా వేస్తోంది. ఈకొనుగోలు వల్ల కస్టమర్లకు ఇరు కంపెనీలు మరింత మెరుగ్గా సేవలందించే అవకాశం లభిస్తుందని డెలివరీ ఎండీ, సిఇఒ సాహిల్ బారువా తెలిపారు. డెలివరీతో భాగస్వామ్యం వల్ల మరింత వృద్ధి చెందేందుకు అవకాశం లభిస్తుందని ఇ-కామ్ ఎక్స్‌ప్రెస్ వ్యవస్థాపకులు కె సత్యనారాయణ పేర్కొన్నారు. ఒకే వ్యాపారంలో ఉన్న రెండు కంపెనీలు ఒక్కటవ్వడం వల్ల లాజిస్టిక్ ఇండస్ట్రీకి మేలు జరుగుతుందన్నారు. 2012 ఏర్పాటైన ఇ-కామ్ ఎక్స్‌ప్రెస్ సంస్థలో ప్రైవేట్ ఈక్విటీ సంస్థలైన వార్‌బర్గ్ పింకస్, పార్ట్‌నర్ గ్రూప్, బ్రిటిష్ ఇంటర్నేషనల్ ఇన్వెస్ట్‌మెంట్ సంస్థలు పూర్తిగా వైదొలగనున్నాయి. గతంలో ఐపిఒ కోసం దాఖలు చేసిన పత్రాల ప్రకారం, పార్ట్‌నర్ గ్రూపునకు 49.76 శాతం, వార్‌బర్గ్ పింకస్‌కు 27.13 శాతం, బ్రిటిషన్ ఇంటర్నేషనల్ ఇన్వెస్ట్‌మెంట్‌కు 10శాతం చొప్పున ఇ-కామ్ ఎక్స్‌ప్రెస్‌లో వాటాలు ఉన్నాయి. మార్కెట్ పరిస్థితులు అనుకూలంగా లేకపోవడంతో రూ.1200 కోట్ల ఐపిఒ ప్రణాళికను గతంలో రద్దు చేసుకుంది. అయితే ఐపిఒ పత్రాల్లో తన కార్యకలాపాలకు సమాచారాన్ని తప్పుగా చూపించిందంటూ డెలివరీ అప్పట్లో ఆరోపించింది. ఇప్పుడు అదే కంపెనీని కొనుగోలు చేస్తుండడం విశేషం.




## ట్రంప్ చర్యలతో యుఎస్‌లో ఉద్యోగాలుండవ్: జెపి మోర్గాన్

**వాషింగ్టన్, ఏప్రిల్ 5:** ఈ ఏడాదిలోనే అమెరికా ఆర్థిక వ్యవస్థ మాంద్యంలోకి ప్రవేశించే అవకాశం ఉందని ప్రముఖ బహుళజాతి ఆర్థిక సేవల సంస్థ జేపీ మోర్గాన్ అంచనా వేసింది. ఇంతకుముందు 40 శాతం ఉన్న ఈ అవకాశం ఇప్పుడు 60శాతానికి పెరిగినట్లుపేర్కొంది. అంతేకాకుండా దేశ స్థూల దేశీయోత్పత్తి (జిడిపి)పై తీవ్ర ప్రభావం పడే అవకాశం ఉన్నట్లు తెలిపింది. ప్రపంచ దేశాలపై యూఎస్ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధిస్తున్న ప్రతీకార సుంకాలే దీనికి ప్రధాన కారణమని జేపీ మోర్గాన్ సీఈవో మైఖేల్ ఫెరోలి పేర్కొ న్నారు. మాంద్యం వల్ల అమెరికాలో నిరుద్యోగ రేటు 5.3 శాతానికి పెరుగుతుందని దీనివల్ల అగ్రరాజ్యంలో ఉద్యోగాలుండవని అన్నారు. ప్రపంచదేశాల నుంచి యూఎస్‌కు వచ్చే దిగుమతులు 20శాతం కంటే ఎక్కువగా తగ్గే అవకాశం ఉందని యూఎస్ ఆర్థికవేత్త జోనాథన్ పింగిల్ పేర్కొన్నారు. రాబోయే త్రైమాసికాలలో జీడీపీలో దిగుమతులు 1986కు ముందు స్థాయిలకు తిరిగి వెళ్లే అవకాశం ఉంద న్నారు. అమెరికా నూతన సుంకాల విధానంపై ఫెడరల్ రిజర్వ్ ఛైర్మన్ జెరోమ్ పావెల్ సైతం ఆందోళన వ్యక్తం చేశారు. ట్రంప్ యంత్రాంగం అమలు చేస్తున్న సుంకాలు దేశా నికి గతంలో ఊహించిన దానికంటే చాలా ఎక్కువ ఆర్థికనష్టాన్ని కలిగిస్తాయన్నారు. బార్క్లేస్, బోఫా గ్లోబల్ రీసెర్చ్, డ్యూష్ బ్యాంక్, యూబీఎస్ గ్లోబల్ వెల్త్ మేనేజ్‌మెంట్ వంటి ఇతర పరిశోధనా సంస్థలు సైతం అమెరికా విధిస్తున్న కొత్త టారిఫ్‌లు అమెరికా ఆర్థికవ్యవస్థ పతనం చేసే ప్రమాదం ఉందని హెచ్చరిం చాయి. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత్ సహా అన్ని ప్రపంచదేశాలపై సుంకాలతో విరుచుకుపడ్డారు. తమతో వాణిజ్య లావాదేవీలు ఉన్న దేశాలన్నింటిపైనా ఆయన టారిఫ్‌లు వేశారు. భారత్ 27శాతం, వియత్నాం 46 శాతం, ఇజ్రాయెల్ 17 శాతం సుంకాలు విధించారు. అన్ని దేశాల వారూ తమ ఉత్పత్తులను అమెరికా మార్కెట్లో విక్రయించుకోవచ్చని, అయితే కనీసం 10శాతం సుంకం చెల్లించాలని ఆయన స్పష్టంచేశారు. మొత్తం 27 శాతం టారిఫ్‌లో 10 శాతం సుంకం ఏప్రిల్ 5 నుంచి అమల్లోకి రానుండగా, మిగతా 17 శాతం ఏప్రిల్ 10 నుంచి విధించనున్నట్లు తెలుస్తోంది.




## రూ.కోట్లు కురవాలంటే ఇవి చేయాల్సిందే..

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 5:** కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి పీయూష్ గోయల్ 'స్టార్టప్ మహాకుంబ్ 2025'లో చేసిన వ్యాఖ్యలు భారత స్టార్టప్ ఎకోసిస్టమ్‌లో చర్చకు దారితీశాయి. సంస్థలు డీప్‌టెక్ ఇన్నోవేషన్‌పై దృష్టిసారించడంలేదని, ఈ విభాగానికి వెంచర్ కేపిటల్ (విసి) నిధులు తగ్గిపోతున్నాయన్నారు. 2023లో డీప్‌టెక్ విసి ఒప్పం దాల్లో 11శాతం పెట్టుబడి విలువలో 13శాతం వాటాను కలిగి ఉన్నాయని, అయితే ఈ గణాంకాలు 2024లో వరుసగా 9శాతం, 6శాతంకు పడిపోయాయని తెలి పారు. 2025 ప్రారంభం నాటికి డీప్‌టెక్ వెంచర్ల మొత్తం విసి పెట్టుబడుల్లో 9శాతం మాత్రమే ఆకర్షించాయని పేర్కొన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, క్వాంటమ్ కంప్యూటింగ్, బయోటెక్నాలజీ, అడ్వాన్స్‌డ్ మెటీరియల్స్ వంటి అద్భు తమైన టెక్నాలజీలపై దృష్టి సారించే డీప్‌టెక్ రంగం లోని స్టార్టప్‌లు వెంచర్ కేపిటలిస్టులను ఆకర్షించ డంలో సవాళ్లను ఎదు ర్కొంటున్నాయి. ఈ విభాగంలోని స్టార్టప్‌లు తమ విలువను ప్రదర్శించడానికి, నష్టాలను తగ్గించడానికి పెట్టుబడిదారుల ప్రాధాన్యతలకు అనుగుణంగా వ్యూహాత్మక చర్యలను అవలంబించాలి.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No. 64861/96 , Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14